శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

సుల్తాన్‌బజార్, హైదరాబాద్. దక్కన్.

ధర్మఖండము

(ద్వితీయసంపుటము)

ఉండమలపల్లి భవానీశంకరసింద్ర

ప్రణీతపద్యకావ్యము

శ్రీ పిఠాపురసంస్థానాధీశ్వరుల యాజ్ఞ ననుసరించి

విమర్శకాగ్రణి

నడకుదుటి వీరరాజకవిగారిచే

పరిష్కరింపబడి

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాశాలయందు

ముద్రింపబడినది.

1931.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

షష్ఠాశ్వాసము

శ్రీకరమౌళికళాంక
ప్రకటనవశాముదినిరాశ్రితలోకా
నీకాంధకారశమన ద
ర్వీకరరాజన్యవలయ శ్రీగిరినిలయా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనదక్షుండగు సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు బృహస్పతి సురపతి కిట్లనియె. 2

క. రవితేజుండై ఘన హీర
గ్రావఘుండై గటార నతనియనుజుండు వంశే
జాతునిలోఁ బలగానిత్
సాటిముఁడై కనకశిఖరఁ వాగతిమాలిఖ్యారా. 3

మ. హరిదేవాలయపంక్తిఁ ద్రోచి హరివే
షాన్వితులన్ శ్రీహరి
స్మరణాసక్తుల నూర్ధ్వపుండ్రతులసీ
సన్మంజరీధారులన్
బరమామర్షత నొంచె విష్ణుహితదం
భక్తిక్రియల్ వేదశా
స్త్రరహస్యార్థము లుజ్జగించితిరి మీ
ర ల్దండ్యు లంచున్ వెసన్. 4

క. కమలాక్షునిభక్తుల రై
క్రమమున శివనిందసేయుకష్టులు మీరల్
శమనుఁడు దండించు మిమున్
శమనుఁడు నేఁ గాక యొండు శమనుఁడు గలఁడే. 5

ఆ. అనుచు విష్ణుభక్తు లగుమహీవిబుధుల
ఫాలభాగరచితభాసమాన
శృంగభంజనంబు చేసి బాధించె నా
దితితనూభవుండు ద్వేషపరత. 6

వ. అంతఁ గులవృద్ధులను బంధుమిత్రాదులను గనుంగొని
యిట్లనియె. 7

గీ. హరి మదగ్రజుఁ డగు హిరణ్యాక్షుఁ దునిమె
నతనిఁ గ్రిమ్మఱఁ దునుమక యాల దీ[illegible]

సర్వలోకాప్తి తజ్జయోపాయ మరసి
తెలుపఁదగు మాకు మీరలు గలఫలంబు. 8

వ. అనిన విని వారలు దేవా! నీ వెఱుంగనికార్యంబు
లెయ్యవి బలశౌర్యవంతుం డగు నీకు నింత విచారింప
వలయునె యైనను మానేర్చు తెఱంగున విష్ణుని జయించు
నుపాయంబు దెల్పెద మని యిట్లనిరి. 9

సీ. అఖిలలోకంబులు వ్యాపించి విష్ణుండు
వెలయు నాత్మవిభూతి విలసనమున
సద్ద్విజగృహముల దేవాయతనంబుల
యజ్ఞవాటముల ఋష్యాశ్రమముల
బిల్వవటాశ్వత్థవృక్షనివహముల ను
న్నారామభూముల యతులయందు
వేదశాస్త్రపురాణవిద్యాధ్యయనధరఁ
బావనస్థలుల బృందావనముల
సత్యవంతులయెడఁ బ్రియశాలికలను
వ్రతపరాయణు లగు విప్రవరులయెడల
ధర్మపరు లగు క్షత్రియోత్తములయెడలఁ
దరలకుండును విష్ణుండు దనుజనాథ. 10

ఆ. పుణ్యతీర్థములను భూరిసాలగ్రామ
పూజనముల సత్త్రభూములందుఁ

బుణ్యకర్మ లైన [illegible]
హోమహాబంధు విష్ణు [illegible]. 11

౪. పదునాల్గులోకముల నె
య్యది నిరతశ్రీసమృద్ధి నలరు మఱియు నె
య్యది ధర్మకర్మమూలం
బది హరిమఱియు మనుచుఁ దెలియు మసురాధీశా. 12

ఉ. వీరల నిగ్రహించుటకు
విష్ణు[illegible]యించుట యెట్లు గాన నీ
[illegible]రజనిచరేశ్వర బ
లోద్ధతి సాధుల బాధసేయుమా
[illegible]డబుట్టువు న
[illegible]లీల వధించినట్టి [illegible]
వైరము దీఱునే యకట
విష్ణుని [illegible]. 13

వ. కావునఁ జతుర్దశలోకములు శోధింపు మని బోధించిన
సంతసించి రక్కసుల[illegible] హారలకొర [illegible]గా
ననేకధనంబు [illegible]. 14

సీ. దండప్రచండ [illegible]
[illegible]
శతబాహు దశభుజ [illegible]
దీర్ఘో[illegible]

శుంభనిశుంభ కంఠీవక్త్ర వరుణోష్ణులి
వలలుభు క్రూరకుభకు క్రోగ్ర
ఘోరాక్ష వికట పక్షోలోచ నై కపా
ల శకర్ణ గజాధ రై కకాళు
దీర్ఘదంత ప్రభృతిఘోరదివిజవైరి
వీరులను సాధుబాధ గావింపఁ బనిచి
కదలెఁ దానును లోకము ల్గాకువఱువఁ
ఇటులచతురంగవాహినీసహితుఁ డగుచు. 15

చ. హరిపదభక్తులం గదసి
యాగతతు ల్విరసించి సజ్జనో
త్కరముల నొంచి దానములు
దం బడఁగించి లటాకపంక్తు లు
ద్ధురదురహంకృతిం గలఁచి
తోఁట లాగిం బడఁద్రోచి ధారుణీ
సురుల వధించి దైత్యులు వ
సుంధరఁ గ్రుమ్మరి రుద్ధతక్రియన్. 16

శా. ఆహిరణ్యకశిపుఁ డంత [illegible] లోకపాలురన్
సాహసక్రియ [illegible] సర్వలోకనరుదల్
డా హరించి యసురుబుల [illegible] క్తిఁ గొల్వ [illegible]
శ్యానహాదీప్తుఁ ద [illegible] . 17

వ. ఇత్తెఱంగునఁ జతుర్దశభువనంబులు జయించి తనవశంబు
చేసికొని బ్రహ్మాండంబునకు శిక్షకుండును రక్షకుండును
దానన్నై హరిం బరాజితుంగాఁ దలంచి యతనివశా
జయం బెల్లలోకంబులఁ జాటించి యుత్సవం బొనరించి
నేన జగన్నాయకుండ నని తలంచుచు నెదురులేక మదం
బునం బొదలుచుండె నిట్లుండి దురితవిపాకంబుకతంబున
నొక్కనాఁడు నిజనందనుం డగు ప్రహ్లాదుని రావించిన. 18

క. హరిభక్తుఁ డఖిలశాస్త్రా
ర్థరహస్యవిదుండు పూర్ణరజనికరకరో
త్కరవిమలుఁడు ప్రహ్లాదుఁడు
గురుగృహముననుండి వచ్చె గురుసన్నిధికిన్. 19

సీ. హరి రమాపతి సనకాదిమునిస్తుత్యుఁ
డనునెమ్మనంబునఁ దలఁచువానిఁ
కేశవాచ్యుతరామకృష్ణహరే యంచు
మించువేడుకఁ బఠియించువాని
జగము శ్రీహరిమయం బగు సత్యమని యెంచి
పులకాంకితాంగుఁడై పొలుచువాని
ననిశంబుఁ దనుఁగాంచు సజ్జనులైనను
బ్రాజ్ఞులఁ గావించు ప్రతిభవాని

తే. జలధిఁ దరఁగలు పోలె నీజగము లెల్ల
విష్ణునం దుండు నంచు భావించువాని

విపులతరశంఖచక్రచిహ్నములవానిఁ
గాంచెఁ బ్రహ్లాదు నపుడు రక్కసులఱేఁడు. 20

ఉ. ఆయన వచ్చువేళ నసు
రాధిపుఁ డెవ్వని నెందుఁ గాంచెఁ దా
నారెడ వానియందు హరి
యాకృతి గానఁగనయ్యె విస్మయుం
డై యతఁ డంత నన్న నది
రా వెఱపింపఁగ విష్ణుఁ డీగతిం
బాయక యిట్టిరూపియయి
వచ్చె నటంచుఁ దలంచె నెమ్మదిన్. 21

తే. వీఁడు హరిభక్తి మఱఁగెనో వీనిఁ జూడ
హరిఁ గనుంగొనునట్లుల యయ్యె నతని
చిహ్నములు దాల్చి వచ్చె నత్తుణమహిమ
విష్ణుఁ డరుదెంచెనో వీనివెంటఁ దగిలి. 22

తే. చతురమతి వేదశాస్త్రము ల్చదివెనేని
సిరులు వఱలఁగ యువరాజుఁ జేయువాఁడ
మద్విరోధికి భక్తుఁడై మసలెనేని
వీని నిప్పుడె శితుఁ గావింతుఁ బట్టి. 23

వ. అని తలంచి భస్మచ్ఛన్నాగ్నిచందంబునఁ దేజరిల్లుచు
నెదుట నిల్చిన కుమారుఁ గనుంగొని యద్దనుజవిభుండు

వత్సా యిన్నిదినంబు లీ యొజ్జలచేత నేమి విద్య లభ్యసించితివి విని
పింపు మనినఁ బ్రహ్లాదుఁ డిట్లనియె. 24

తే. జగము గలిగింప రక్షింప సంహరింపఁ
గర్త యగు హరి వ్రిశపాదకంబుకరణి
నాగిఁ జరాచరముల నిండియుండు ననుచుఁ
దెలియఁ జదివితి నీవిద్య దితిజరాజ. 25

వ. అనిన నతండు దత్సహచరులగు బాలకులం జూచి మీ
రిట్టి తెలంగునఁ జదివితి రనిన వార లిట్లనిరి. 26

క. హరియే తత్త్వము సత్యము
హరి జగముల నిండియుండు నాహరికంటెం
బర మేమియు లే దని యీ
సరణిం జదివితిమి రజనిచరకులతిలకా! 27

వ. అనిన విని క్రోధతామ్రాక్షుండై వారలం జదివించు
గురువులం జూచి యిట్లనియె.

క. మిము నమ్మి యాప్తు లనుచుం
గొమరునిఁ జదువంగ నిడినఁ గుత్సితమతి మ
ద్విమతునకు వశ్యుఁ జేసితి
రమరేఁగ మీ రాతతాయులై యిప్పాటన్. 29

వ. అని వారికి నుచితదండం బాచరించిన వార లిట్లనిరి. 30

ఉ. తావక శిష్యులం గనకఁ
మా గురుఁడై గుఱుఁ జదువు మాడు నే

వేళల విష్ణుకీర్తనము
విష్ణుకథాకథనంబుఁ జేయు ని
ష్ఠాళుని దండ నేమి పనుపుమఁ
బత్కుడ మోహనుజాధినాథ యు
న్మ్మలగు పిని కొన్న విని
మేమును నట్టిర నైతి మీ మనగా. 81

వ. మహాపాతకులైన వారిని దండింప లాభం బేమి నీకు నారని శిక్షింపు మనిన నతండును దద్వాక్యబోధితుం డై యజ్ఞాలుని శిక్షింపు మని కూరకర్ములైన భృత్యుల నియోగించిన వారును వాని బాధింపఁదొడఁగి రంత. 82

చ. శమనునివీటఁ బోలె దను
జపతిభువీటఁ దనర్చు యాతనా
సముదయము లెంతె విష్ణుపద
సారసభావనఁ జొక్కుచున్న యు
త్కుమరుఁడు దైత్యభృత్యకృత
ఘోరతరామితయాతనావళిం
దమకిక మంచుచే సహించు
దీధితి నైనఁడి నొప్పె నంతయున్. 83

తే. వాలి మఱి విశ్వ మంతయు విష్ణునందు
చూడ్కి నవ్యస్తమై శక్తిరూపభంగిఁ

గదిరె హరియే నిజంబు జగంబు మిథ్య
యనుచుఁ దలపోయుచుండె నయ్యర్భకుండు. ౪౪

ఉ. ఆదివిజారి వీరభటు
లందఱు నొక్కటఁ జేయుబాధ ప్ర
హ్లాదున కింతమాపుల జ
లంబు లెఱుంగున వ్యర్థమయ్యె నా
వేదన యించుకైనఁ బ్రభ
వింపఁగఁ జేయ కసల్పబోధమా
నాదివిదూరుఁడై పరగు
నాతని కాపద లంటనేర్చునే. ౪౫

సీ. మునియందుఁ గటికిమాలనియందు మదమత్త
గజమునందును మశకంబునందు
శత్రునగ్గమునందు మిత్రునగ్గమునందు
దీనునియందు భూజానియందు
మేదినీస్థలియందు మృదుశయ్యయందును
దారుపుత్రికయందుఁ దరుణియందు
స్తుతియందు శాపసంగతియందు సతిపదా
న్యునియందు మఱి లోభిజనునియందుఁ
తే. గాంచనమునందు లోష్టనికరమునందు
హీనవంశజునందుఁ గులీనునందు

మాదుపుణ్యుండవు నీచపద్మాంఘ్రులందుఁ
బరఁగు సమదర్శనస్థితిఁ బండితుండు. 86

వ. అట్లు భాషించి పిదప యక్కింకరు లహంకరణంబుఁ దక్కి
హరిపార్శ్వకిన్నరుం జేరి యిట్లనిరి. 87

మ. శరకుంతాసిముద్గరప్రముఖశ
స్త్రశ్రేణిచేఁ జెంది గీ
ర్వాణుల్ శ్రీహరిరథ్యకుర్కురకము
ఖ్యగర్గాదిసత్త్వాళిచే
నరుదారం గఱపించి నొంచితిమి దే
వా పెక్కుచందంబులన్
హరిభక్తుం డగు సిసుమారకుఁడు దే
యుక్తం జేముటనీ ధీరతన్. 88

ఉ. ఈగులు మూగి పేసటఁ
దాఁగి దహింపఁగఁ దక్క మత్తనా
గంబులు నొంపలేక వీరు
ఖడ్గము గైకొనియును మదియుక్త
ర్గంబులు మాకు బోధకము
లై కడుఁ బీడ యొనర్చు నీసుతుం
డంబుజనాభదాసుఁడు మ
హాత్ముఁడు గాక కోరమూర్తి జే. 89

చ. అనయముఁ గ్రూరకర్ముల మ
 హార్యశిలాగణకర్కశంబు మా
నసము మదీయరూపము స
 మస్తజగజ్జనభీతిదంబు మే
మనితరభేద్యవిక్రముల
 మార్కొ తెలుంగున నిట్టిమాకు నీ
యనఘునిసంగతిన్ మృదుల
 తాకరలీలఁ దనర్చె హృద్గతుల్. 40

వ. అని తెల్పిన నతండు క్రోధరక్తాంతలోచనుండును గలు
షీకృతమానసుండు నై భ్రుకుటినిటలతటంబున నటింప
హరిచరణస్మరణపరాయణుం డగు నాశాంబకు రావించి
యతనితో నిట్లనియె. 41

మ. హరిసేవారతి మాని నం గొలుచు పు
 త్రాళి యౌవరాజ్యంబు బం
ధురకారుణ్యత నిచ్చెదం దనయు లెం
 దుఁ ధర్మకాంతామతిఁ
ధరణిం గొల్వఁదగుం గురుం గురుఁడె తీ
 ర్థం బర్థముఁ ధర్మముఁ
గురుఁడే భర్తయు హర్తయుం గ్రియయుఁ బె
 క్కు ల్వల్క నిం కేఁటికిన్. 42

వ. అనినఁ బ్రహ్లాదుం డిట్లనియె. 43

ఉ. పుత్త్ర [illegible]
[illegible] తగువాఁడె తండ్రి; యు
[illegible]
[illegible] ప్రమత్తవాసవా
మిత్త్ర [illegible] నీకు
ముందఱ [illegible] దండ్రి కాదు; స
త్పుత్త్రుఁడు దండ్రిఁ దండ్రి తన
పుత్త్రుఁ [illegible] జేయు [illegible]. 44

తే. కులము వెలయించు తనయుండు గలిగెనేని
విత్తసముత్కర మంతయుఁ బ్రీతిఁ జెలఁగుఁ
గశ్యపుఁడు నిన్నుఁ గాంచి సౌఖ్యంబుఁ గానఁ
దర్యెఁ గ్రవ్యాద నీదుదౌష్ట్యంబుకతన. 45

క. కారాగారములం దిడి
కారించితి వాదితేయగణముల దివిష
న్నారులఁ గైకొంటివి యుం
దారాదిస్ఫారసారగరువులతో దర్పా. 46

చ. గురుఁడు సమస్తలోకముల
కుం గరుణావరుణాలయుండు శ్రీ
ధరుఁ డనిశంబు నాతనిము
దంబునఁ గొల్వక వైరివృత్తిచేఁ

బరగాదు తత్పదాంబురుహ
భక్తి భవాబ్ధికి నావ యమ్మహా
పురుషుఁడు పత్త్రపుష్పఫల
పూజితుఁడై యిడు వాంఛితార్థముల్. 47

తే. గాత్రమాత్రంబునకుఁ దండ్రి కారణంబు
గాని విద్యాప్రదుఁడైన ఘనుఁడె తండ్రి
హితము సేకూర్చు నహితంబు నే పడంచు
నతఁడు గెల్చును బహుళపుణ్యములఁ గాని. 48

వ. విద్యాశీలాదుల నుపదేశించునతండె తండ్రి దోషకారివై
యుండ నీ వెట్లు తండ్రి వనినం దండ్రి యిట్లనియె. 49

తే. ఏను దయ నన్ను బొసఁగి నిన్నుఁ గన్న
జీవనం బెట్లు గడచురా చెనఁటి నీకు
వ్యక్తి యెందాఁక నిలుచు నీవంతదాఁక
నను భజింపుము చెడనేల యధమశీల. 50

వ. అనినం గొడు కిట్లనియె. 51

తే. జననిగర్భములో నున్న సమయమునను
వృత్తిఁ గల్పించె నెవ్వఁ డవ్విభుఁడు శేష
జీవనోపాయకల్పన సేయలేఁడె
మఱచి నిద్రించునో లేక మొఱఁగిచనునొ. 52

వ. అనిన హిరణ్యకశిపుండు నారాజ్యంబున నుండక పొమ్మటంచు
కేనియుం జనక మానినఁ బ్రహ్లాదుం డిట్లనియె. 53

తే. ఇచట నుండుట యొంటిమి నేగుటయును
నాకు నొక్కసమం బగు నాసురారి
యనిశమును సర్వగతుఁ డయి యచ్యుతుండు
వెలయు నతనికి నాకును వేఱు లేదు. 54

వ. అనిన నతండు మదీయుండైన ధనం బంతయుం గొని
ధర్మంబు సలుపుచు నావగతుపక్షంబు విడువు మనినఁ
బ్రహ్లాదుం డిట్లనియె. 55

ఉ. ఏమి యొనర్తు నిచ్చటికి
నేఁగుదు నెద్ది గ్రహింతు నింక నే
నేమి దొలంగఁబాడఁ బర
మేశ్వరుఁ డంతట నిండియుండ నా
శ్రీమహిళేశుసేవమొదుఁ
జేకుఱు సౌఖ్యము లెందు నందునా
వేమఱు నాయనం బరిభ
వించుట పాతకహేతు వారయన్. 56

వ. అనిన నతండు దుఃఖంబుఁ దొలంగి మ్మఖమగు దృష్టి
యనహార్యాలాపంబులు మాని హితవచనంబులు పలుకు
మనిన నబ్బాలుం డిట్లనియె. 57

తే. దుఃఖ మటు గల్గుచోఁ దా దొలఁగవలయు
సుఖము గల్గిన మఱిగఁడా చొక్కవలయు

నాత్మసుఖదుఃఖహీంసత నతిశయిల్లి
నాత్మయే హరి హరి సేన యసురవర్య. 58

వ. జగదీశ్వరుం డైన హరి నెఱుంగు మిదియ హితోపదే
శం బనిన దివిజవైరి యిట్లనియె. 59

క. నీవు కులీనుండవు వి
ద్యావిదుఁడవు ఖ్యాతియుతుఁడ వతులజ్ఞాన
శ్రీవిలసద్బుద్ధివి మే
ధావివి నీ కిట్టిభ్రాంతి తగునె కుమారా. 60

వ. అనినం బ్రహ్లాదుం డిట్లనియె. 61

మ. త్రిగుణాతీతు హరిన్ భజించునతఁ డెం
తే సుప్రసిద్ధుండు జ్ఞా
నగరిష్ఠుండు గులీనుఁ డార్యుఁడు జగ
న్మాన్యుండు మేధావి యా
జగదాధారు నెఱుంగనాకు భ్రమ మే
చందంబునం జెందుఁ బొం
దుగ రూప్యభ్రమఁ జెందునే జగతి నెం
దున్ శుక్తి విజ్ఞాతకున్. 62

వ. అనిన నతండు నీవు బాలుండవయ్యు నిర్భయంబున
నాయెదుటఁ బ్రేలుచున్నవాఁడవు నిన్ను శిక్షింతు శిక్ష
వలన ననేకగుణంబులు గల్గు ననిన డింభకుం డిట్లనియె. 63

ఆ. బాల్యయౌవనాదిభావము లేనికిఁ
గాని యాత్మ కెపుడు గలుగ వరయ
భేదబుద్ధులకును భీతి సంధిల్లు ని
ర్భేదబుద్ధులకును భీతి గలదె. 64

వ. సర్వశిక్షకుం డైన పద్మాక్షునిచే శిక్షఁ గాంచి త్రిగుణా
తీతుండ నైతి నింక నాకు వెండియు గుణంబు లేచందం
బునం గల్గు ననిన విని దనుజభర్త యిట్లనియె. 65

క. మదబంధురసింధుర మది
యుదయుత నిను నొంపవచ్చె నర్భక నీ వీ
యదనం బఱవక నిల్చెద
వెదరా నినుఁ గాచు నెవ్వఁ డనుపమకరుణా. 66

వ. అనినం బ్రహ్లాదుం డిట్లనియె. 67

పంచ. ప్రపంచభేదబుద్ధిఁ ద్రాడుఁ బాము గాఁగ నెంచు వాఁ
డపారభీతిఁ బొందుఁగాక యద్వయోరునిష్ఠచేఁ
బ్రపూర్ణకామనీష గల్గఁ బాఱిపోవ నేఁటికిం
గృపాకరుండు నన్నుఁ గాచుఁ గేశవుండు వేడుకన్. 68

వ. అనిన నతండు క్రోధఘూర్ణితనేత్రుండై యోరీ విష్ణు
నవలంబించి బుద్ధిచాపల్యంబునం బ్రతికూలంబులు పలి
కెద నింతం జెం దుండుఁ జెల్లు మనవుడుఁ బ్రహ్లాదుం
డిట్లనియె. 69

తే. ఆతృణంబాది బ్రహ్మపర్యంతమైన
యబ్జజాండంబునందుఁ దా నవిరతంబు
హరి పరేశుఁడు పరిపూర్ణుఁడై వెలుంగు
సర్వగతుఁ డవ్యయుండు నిస్సంశయంబు. 70

వ. అనవుడు. 71

తే. హరియె సర్వగతుండు దా నయ్యెనేని
యతనిభక్తుఁడ వగుచు నీవలర్తుదేని
యీసభాస్తంభమునఁ జూపు మిప్పు డతని
ననుచు ధట్టించి పల్కె నయ్యసురభర్త. 72

తే. అంత భక్తార్తిహరుఁడైన హరి హిరణ్య
కశిపు వధియింపఁ దలఁచి యాగ్రహమ్ము చెలఁగ
నాసభాస్తంభగతుఁడయి యపు డొనర్చె
ఘనఘనామేయగర్జ యక్కజము గాఁగ. 73

చ. వితతశిఖాకలాపములు
వెల్వడెఁ గంభమునం జటచ్ఛటా
తతనినదంబులన్ విలయ
దావకృశానునిరీతిఁ దత్సభా
పత్ము లగ్ము రక్కసుల్ గ్గలఁగి
పాఱఁ దొడంగిరి భీతిఁ జెంది య
ప్రతిమ్మజతంబునన్ దనుజ
పాలకుఁ డొక్కఁడు దక్క నందఱున్. 74

ఉ. ఆయెడ దేవసంఘము ల
హార్యసమానవిమానరూఢులై
యాయుధమాసురప్రళయ
మాత్మలఁ గోరి వసించి రోడ్యులై
హాయనవీథి నంత నసు
రాంతకుఁ డుద్భవమయ్యె భర్తునిం
గాయ నహోమయం బయిన
కంబమునం గ్ నరసింహమూర్తియై. 75

శా. అంభోధు ల్గలఁగగ్ శిలోచ్చయము లూ
టాడన్ దిశ ల్వ్రస్సె ది
క్కుంభీంద్రంబులు ద్రుగ్గఁ గ్రుంగఁబడియెం
గుంభీనసస్వామి య
య్యంభోజాప్తుఁడు మాసెఁ గ్రోశయుగుడై
ఘస్తంభసంభూతుఁడై
యంభోజాక్షుఁడు నారసింహవపురు
ద్యచ్ఛ్రీ విజృంభింపఁగన్. 76

వ. ఇట్లు ఘోరాకారుండును దంష్ట్రాకరాళవదనుండును
నిశాతవజ్రనఖాయుధుండును గహాకహాట్టహాసత్రాసిత
భువనత్రయుండును విలయకాలధూమకేతుజ్వాలాజాలాభీ
లాంగుండును దుర్నిరీక్షుండును నై నృసింహావతారం బావి
ర్భవించిన. 77

తే. దితిజుఁ డత్తఱిఁ జిత్రపుత్త్రికతెఱఁగున
నుక్కు దఱఁగియు ధైర్యసంయుక్తిఁ గలిమి
ఖడ్గఖేటకహస్తుఁడై కవిసె నతనిఁ
బవనసఖుమీఁదఁ జను శలభంబుపోలె. 78

శా. తక్షుఃకుంజరుఁ బట్టి తెచ్చి నరహ
ర్యక్షుండు దిగ్భిత్తులన్
తూత్కాక్షిచ్ఛవి నిప్పు లుప్పతిల నూ
రుస్థాయిఁ గావించి త
త్కుక్షిచ్ఛేదన మాచరించె నఖర
క్రూరాసిధారాహతిన్
రక్షించెన్ భువనంబు లిప్పు డని గీ
ర్వాణుల్ ప్రశంసింపఁగన్. 79

శా. భక్తోక్తిప్రతిపాలనార్థి యగుచు శుం
భన్నారసింహాకృతిన్
నక్తంచారి గతాసుఁ జేరి త్రిజగ
న్నాథుండు గోత్రధరంబునన్
రక్తం బొక్కుచు దిక్కుల న్నినుచుచున్
రాగిల్లి తద్రక్తసం
సిక్తాంగుం డయి ప్రొబ్బె నంత విలయా
చ్ఛర్యాప్తిచండంబునన్. 80

చ. అభిరతి నప్సరోవనిత
లాడిరి తోడన దుందుభు ల్గుభుల్
గుభు లని మ్రోయఁజేయుచును
గ్రొన్ననవాన లెసంగ నిర్జరుల్
సభయమున నిల్చి సన్నుతు లొ
నర్చిరి పంకజనాభుఁ బద్మినీ
విభుఁడు ప్రభం జెలంగఁ జెలి
విం దనరారె సమస్త దిక్కులున్. 81

క. ఆనరకేసరి యప్పుడ
ద్దానవునిం ద్రుంచి దిగ్విశానము లడలన్
దా నద్భుతగతిఁ గ్రోధము
మానక విలయదవదహనుమాడ్కిఁ జెలంగెన్. 82

వ. అనిన నింద్రుండు హిరణ్యకశిపునిం ద్రుంచియు నరహరి మరలం గ్రోధి యగుటకుం గారణం బెయ్యది యానతి మ్మనిన గురుం డిట్లనియె. 83

ఆ. తనదుభక్తుఁ డైన దనుజార్భకుని యార్తి
దలఁచుచునికిఁ గ్రోధకలితుఁ డయ్యె
నచ్యుతుండు తనయునార్తిఁ దలంచిన
తండ్రి క్రోధి యగుటఁ దనరునట్లు. 84

వ. సాత్త్వికియు, రాజసియు, తామసియు నన భక్తి మూఁడు విధంబు లై పరగు నందు. 85

శా. శంభుద్వేషులు దోషదూషితులు హిం
సాతత్పరుల్ క్రోధులుం
గుంభత్కర్మవిదూరులుం బుధజన
స్తోమక్రియాదూషణా
రంభగ్రస్తులు నైన భక్తులు సురేం
ద్రారాతులీ విష్ణుఁ డా
దంభాచారుల దుష్కృతాంకులవలెం
దాఁ గన్గొనుం నిష్కృపన్. 86

మ. ఫలకాంక్షారతిఁ గర్మము ల్సలిపి ద
ర్పక్రోధమాత్సర్యులై
యలవోకం హరిపూజసేయుచును భో
గాసక్తులై యుండువా
రు లలిన్ రాజసభక్తు లెంతయును గ్రూ
రు ల్గావసవా వారి స
న్నుతినాత్ముం డగుణాత్మపుత్రిలగతిం
బాటించు నెల్లప్పుడున్. 87

మ. నిరహంకారులు నిర్వికారు లనఘుల్
నిర్మత్సరుల్ సత్యవా
[illegible] నిత్య[illegible]కర్తవ్యవంతుల్
నిర్దంభవేషుల్ నితం

తరవిజ్ఞానులు హింస్రసమేతులు సదా
నందుల్ ధరన్ సాత్త్వికుల్
హరి తద్భక్తుల సత్కారులవలెన్
హర్షించి కాంచుం దయన్. 88

ప్రహ్లాదుండు సాత్త్వికభక్తియుక్తుండు గావున హరికి బ్రియుం డయ్యె నంత సురగణంబు లాప్రహ్లాదుని లక్ష్మీదేవిం బురస్కరించుకొని వచ్చి యానరసింహదేవుని నిట్లని స్తుతియించిరి. 89

జగదుద్భవస్థితిసంహారకారిణే
ఫాలేక్షణాయ తుభ్యం నమోస్తు
సకలభూతగ్రహోచ్చాటనహేతవే
ఫణిభూషణాయ తుభ్యం నమోస్తు
నిత్యాయ విష్ణవే నీరజబంధుచం
ద్రాగ్నినేత్రాయ తుభ్యం నమోస్తు
పరయంత్రహరణాయ హరయే విపాగ్నిస
ర్పనిషూదనాయ తుభ్యం నమోస్తు
వ్యాఘ్రచర్మాంబరాయ తుభ్యం నమోస్తు
భయదదంష్ట్రాయుధాయ తుభ్యం నమోస్తు
ప్రబలదైత్యాంతకాయ తుభ్యం నమోస్తు
పాహి నో నారసింహ తుభ్యం నమోస్తు. 90

తరవిజ్ఞానులు హింస్రసమేతులు సదా
నందుల్ ధరణి సాత్త్వికుల్
హరి తద్భక్తుల సత్కుమారులవలెన్
హర్షించి కాంచుం దయన్. 88

వ. ప్రహ్లాదుండు సాత్త్వికభక్తియుక్తుండు గావున హరికి
బ్రియుం డయ్యె నంత సురగణంబు లాప్రహ్లాదుని లక్ష్మీ
దేవిం బురస్కరించుకొని వచ్చి యానరసింహదేవుని
నిట్లని స్తుతియించిరి. 89

ద. జగదుద్భవస్థితిసంహారకారిణే
హ్రీంలక్షణాయ తుభ్యంనమోస్తు
సకలభూతగ్రహోచ్చాటనహేతవే
ఫణిభూషణాయ తుభ్యంనమోస్తు
నిత్యాయ విష్ణవే నీరజబంధుచం
ద్రాగ్నినేత్రాయ తుభ్యం నమోస్తు
పరయంత్రహరణాయ హరయే విషాగ్నిస
ర్పనిషూదనాయ తుభ్యంనమోస్తు
వ్యాఘ్రచర్మాంబరాయ తుభ్యంనమోస్తు
భయదదంష్ట్రాయుధాయ తుభ్యంనమోస్తు
ప్రబలదైత్యాంతకాయ తుభ్యంనమోస్తు
పాహి నో నారసింహ తుభ్యంనమోస్తు. 99

తే. గీ. మీనకచ్ఛపకిటినర మృగతనువులు
దాల్చి తిఁక వటుభృగుకులోత్తంసరామ
బలజినోత్తమకల్కిరూపములు దాల్చఁ
గలవు జగములు మనుప రక్కసులఁ దునుమ. 91

వ. దేవా భవదీయవదనగుహానిర్గతశిఖిశిఖాసందోహంబులు లోకంబులకు బాధ యొనరించుచున్నయవి దేవకంటకుం డగు హిరణ్యకశిపుండు నిహతుం డయ్యె దేవకార్యంబు సఫలంబయ్యె నింక నీయుగ్రకోపం బుపసంహరింపుము శరణాగతుల మగు మమ్ము మనిచి జగంబులకు శుభంబు గలిగింపు మని యనేకవిధంబులం బ్రస్తుతించి దండప్రణామంబు లాచరించిన దరస్మితసుందరవదనారవిందుండై యద్దేవుం డిట్లనియె. 92

క. ఈదనుజుఁ దునుముటకుఁ బ్ర
హ్లాదహితార్థముగ నే నయస్తంభంబుం
భేదించి యవతరించితి
నో దేవతలార భీతి యుడుగుఁడు మీరల్. 93

తే. గీ. అనుచుఁ బల్కి ప్రసన్నత నలరు నమ్మ
హాత్ముఁడాపలికుబు వాక్కు నబ్జగేహ
యుటఁ దదీయాంగసంగసుఖానులబ్ధి
సురల కభయప్రదుం డయ్యె హరియు నంత. 94

పృథ్వి. మహర్షులు ప్రహృష్టులై మహితవేదసూక్తంబులన్
మహామతి నుతించి రమ్యనుజకేసరిన్ వార్ధిజా
సహాయు సురదుందుభుల్ చదల మ్రోసెఁ గల్పావనీ
రుహచ్యుతసుమావళీరుచిరవర్షసామగ్రితోన్. 95

క. ఆదేవుఁ డతులకృపఁ బ్ర
హ్లాదునిఁ జేరంగఁ జీరి యసురాధిపుఁ డు
న్మాది హతుఁడయ్యె నిర్భయుఁడ
వై దగుతనపూర్వకర్మపరిపాకమునన్. 96

ఉ. యాచకు దాతఁ జేయు నతి
హర్షితు దుఃఖితుఁ జేయు నెంతయున్
నీచుని రాజుఁ జేయుఁ దరి
ద్రీనవమన్మథు వృద్ధుఁ జేయుఁ దాఁ
గాది దృఢాంగు రోగయుతుఁ
గా నొనరించు నమాన్య మాన్యగా
నేచి యొనర్చుఁ గాలగతి
హేళిమెయిం దురితక్రమోద్ధతిన్. 97

తే. అట్టికాలాత్మకుండ నేన యదియుఁ గాక
యాత్మ యంతటఁ బరిపూర్ణమై వెలుంగ
బాధ్యబాధకవృత్తు లేవగిదిఁ బుట్టు
నవియు మాయాకృతంబులై యలరుఁగాక. 98

వ. కావున నీవు తండ్రికి వగపకుండు మని పలికి యరుణార.

విద్ధదస్సుందరం బగు నిజహస్తంబున నతనియంగంబు నిమిరి
కృతార్థుం గావించి శైత్యధ్యానవరాజ్యంబునకుఁ బట్టాభి
షిక్తుం గావించి సురగణంబులం గనుంగొని మీరలు
నిజస్థానంబులకుం జని సుఖంబున నుండుండు యుష్మ
త్కృతంబైన స్తోత్రంబున కేను బ్రీతుండ నైతి నీస్తో
త్రరాజం బెవ్వండు పఠియించు నతండు దురితవిముక్తుం
డగు నని యానతిచ్చి మఱియు నిట్లనియె. 99

చ. స్థిరమతి నెవ్వఁ డేనియు నృ
సింహా నృసింహా నృసింహా యంచుఁ దా
నిరవుగ నెల్లవేళ జపి
యించు నతండు నృసింహమూర్తియై
వరగును వానిఁ గన్గొనినఁ
బాఱుఁ బిశాచనిశాచరగ్రహో
త్కరవరమారికాగణము
తద్దయు భీతిలి ఘాతకోట్లతోన్. 100

మ. అరి మిత్రుం డగు దుష్టనాగచయముల్
హారంబులై చెల్వగుఁ
బరమాపద్వితతుల్ తొలంగు శుభసం
పల్లాభసంసిద్ధి యౌ
నరపాలుం డతివశ్యుఁడై మెలఁగు న
న్నన్ ముక్తి పాణిస్థితిం

బొరయుశ్ శ్రీనరసింహనామపఠనఁ
బొల్పొందు మర్త్యాళికిన్. 101

వ. అని యానతిచ్చె నని చెప్పి గురుం డిట్లనియె. 102

తే. నరులబంధంబు లూడ్చుట నారసింహు
డనఁగ విఖ్యాతిఁ జెలువొందె నమ్మహాత్ముఁ
డానృసింహపదస్మరణాఢ్యు లైన
మర్త్యు లనిశము పూజ్యు లమర్త్యులకును. 103

తే. మఱి నృసింహాయుతాతురీమనుజపంబు
సేయుమనుజున కిష్టార్థసిద్ధు లెసఁగు
ననఘులీల నృసింహనామాప్తిఁ బఠించు
నట్టినరుఁడు జీవన్ముక్తుఁ డగు విభుండు. 104

తే. ఘననృసింహవిగ్రహమును గాంచి మర్త్య
నవనిజాలత్వర్గాన సహితుఁ డై తత్సహాయు
నాత్మఁ దలఁచినఁ ఘోరఘాధాదు లణఁగి
మార్గమున లాభలబ్ధి ధాత్రీ వరుఁడు. 105

ఆ. ఈనృసింహచరిత మేప్రొద్దు భక్తితో
వినుచునుండు నట్టిమనుజవరుఁడు
నిఖిలదురితతతుల నిరసించు స్వర్గలో
కమున నధివసించు నమలచరిత. 106

వ. అనిన నింద్రుం డిట్లనియె. 107

క. ఉరువైరాగ్యాన్వితుఁడై
పరగియు దైత్యమణి యైన ప్రహ్లాదుఁడు శ్రీ
హరిదత్తరాజ్యరమ యే
కరణిం బాలించెఁ దెల్పఁగాఁ దగు ధిషణా. 108

వ. అని యడిగిన గురుం డిట్లనియె. 109

ఉ. ఆతఁడు రాజ్యలక్ష్మిఁ గని
యంతన తొంటివిరక్తి డించి తా
నాతటి నింద్రియప్రతతి
నాఁపఁగఁజాలక భోగలోలుఁడై
భూతల మేలుచుండె సిరి
పొంపిరివోవఁగఁ జిత్తనిగ్రహ
ఖ్యాతిఁ జెలంగ శర్వునకుఁ
గాక పొసంగునె యొందు దేహికిన్. 110

తే. అవని దున్నక పండెఁ ధేనువులు పిదికెఁ
బాలు, జలవహ్నితస్కరబాధ లెడలెఁ
బౌరు లెల్లరు హర్షసంపదఁ జెలంగి
రవనిఁ బ్రహ్లాదుఁ డేలు నయ్యవసరమున. 111

ఉ. భాసురదివ్యమాల్యపట
భవ్యవిభూషణభూషితాంగుఁడై
యాసవశర్కరాజ్యపల
లాంసలుఁడై రమణీమణీరతి

వ్యాసవిలాసరస్ మలయు
    జాగరువర్చః దనర్చి తా నవి
ద్యాసముపేతుఁడై పొదలె
    నాతఁడు భోగరసప్రమత్తతస్. 112

తే. అతనికి విరోచనుం డను *నాత్మజాతుఁ
డొదవె నతనికి బలి యమ్మహోద్ధతునకు
బాణుఁ డుదయించె నీగతి బలిసి రసుర
లొక్కఁ డొక్కఁడె జగముల నొడువఁజాలి. 113

ఉ. తక్కటిదైత్యపుంగవు ల
    తండ్రిబలోద్ధతిఁ దర్పసహాయులై
తక్కక యుద్ధశౌండు లతి
    దర్పితులై కొదు రెండు లేక యే
దిక్కునఁ జారకైరి మెలఁగ
    దివ్యులు †దాపసమానతావళుల్
పొక్కఁ దొంగి రెంతయును
    బూర్వగతిం బయవిహ్వలాంగులై. 114

క. నానాభావసమన్వితు
లై నిత్యము భోగభుక్తి నలరుచు దర్పా
ధీనమతి నుద్ధతిఁ బొరసిరి
దానవులు హిరణ్యకశిపుతనుజులు లనంగన్. 115

---

* శాత్మజుండు, [illegible] † [illegible]

వ. అత్యవసరంబున నొక్కనాఁడు. 116

ఉ. చారుతటిల్లతాలలిత
శారదమేఘ ఘనం గఠోరశృం
గారజటాచ్ఛటాకలిత
గౌరతనుద్యుతి చెంగలింపఁగా
నారదుఁ డేఁగుదెంచె గగ
నంబుననుండి సమీరణాహతిం
దారి విపంచి మొరఁది హరి
తత్త్వమహత్త్వము లుగ్గడింపఁగన్. 117

తే. పింగళజటాప్రభాజాలపీతచేల
మృగమదాసితవల్లకీశ్రీశమూర్తి
దనరెఁ దత్పాండురాంశుసుధాసముద్ర
మధ్యశయనక్రియామేయమహిమ చెలఁగ. 118

క. కృష్ణాజినోత్తరీయుం
దుష్ణాంశుప్రతిమతేజుఁ దురుతరవిద్యా
నిష్ణాతుఁ డఖిలవంద్యుఁ డు
కృష్ణస్మరణాఢ్యుఁ డతఁడు కృతకృత్యుఁ డిలన్. 119

తే. అటు యదృచ్ఛాగతుండయి యంత దివ్య
మునికిఁ బ్రహ్లాదుఁ డెదురుగాఁ జని నమస్క
రించి యుచితాసనం బిడి యుంచుభక్తి
నాతిథేయార్హసత్క్రియ లాచరించె. 120

చ. అతిథిగృహాగతం బయిన
యన్నము యధ్వరవేళ యన్నమే
పితృమునివర్యతీర్థసుర
బృందసమాగమవేళ యన్నమే
మతులకుఁ జేయునర్చలు ర
మాహృదయేశ్వరుఁ జెందుఁ దత్తిక
స్కృతి సుకృతంబు నాయువును
శ్రీయు హరించు మనుష్యకోటికిన్. 121

ఆ. అతిథిపూజఁ దనివి యలరించు నేగృహ
మతనిగృహము సద్గృహాఖ్య నమరు
నతఁడు విముఖుఁ డైన నమరులు మునులును
విముఖు లగుదు రింక జేయు నేమి? 122

క. కావునఁ బ్రియ్యోద్దుం డి
ద్దేవమునిం బూజసల్పి ధృతి సంతుష్టుం
గావించి యంత బలద
ర్పావిలమతి నిట్టు లనియె నారదునితోడన్. 123

క. సూర్యగతిఁ లోకముల న
వార్యగతిన్ సంచరించు వట్టివి నీ వా
ర్యార్యమతి నీవెఱుంగని
కార్యగతు ల్గలుగ వీజగంబులయందున్. 124

వ. సచరాచరంబైన త్రైలోక్యంబున సుకృతం [illegible]

రక్షోగణంబులలోన న న్నాదరించువీరుం డొక్కరుండును
లేఁడు కలిగెనేనియుఁ జెల్లుము వానిం జయించెద నిజ్జ
గంబుల కేన ప్రభుండనై శిక్షణరక్షణంబు లాచరించుచు
సర్వవంద్యుండ నై వర్తిల్లుదు సమానాధికరహితుండ
నిగ్రహానుగ్రహదక్షుండ నేన యని గర్వంబుగాఁ బలికిన
విని యమ్ముని తనమనంబున. 125

ఆ. ఇతఁ డభేదబుద్ధియుతుఁ డయ్యు హరిభక్తుఁ
డయ్యు రాజ్యమత్తుఁ డైనకతన
జ్ఞానహీనుఁ డయ్యె జగతి నైశ్వర్యమ
త్తునకు జ్ఞానసిద్ధి యొనరు నెట్లు. 126

తే. సంగమాత్రన జ్ఞాన మడంగిపోవు
ననినచో రాజ్యలక్ష్మీమదాంధుఁ డైన
నరున కేరీతి నబ్బు జ్ఞానంబు నడఁచు
వస్తు వొక్కటి సిరికంటె వసుధఁగలదె. 127

వ. రాజ్యధనోన్మాదనిమిత్తంబునను స్త్రీద్యూతాసవనిమి
త్తంబునను కులరూపవయోవిద్యానిమిత్తంబునను వినాశ
కారణం బై మదం బుదయించు నిస్మృత్తజ్ఞాననై రాజ్యుం
డగు నితనికిఁ దత్త్వమార్గం బుపదేశించి బోధింప నేల
పాషండపాపాచారదూషకజార చోర పిశున రాజ్యశ్రీ ధన
పరిమత్తకోపనుల బోధించిన భస్మన్యస్తహవ్యంబును
జలలిఖితాక్షరంబునుంబోలె నిరర్థకం బగు శ్రీమదాంధు

నకు దారిద్ర్యంబ పరమౌషధం బని విచారించి యన్నా 128
రదుం డిట్లనియె.

తే. అనఘ దైత్యేంద్ర వైకుంఠ మనఁగ నొక్క-
వీడు చెలువొందుఁ దత్పతి విష్ణుదేవుఁ
డతఁడు రక్షఃకులాంతకుఁ డహితగర్వ
భంజనుఁడు భక్తలోకైకరంజనుండు. 129

ఉ. ఆతఁడు శంఖచక్రధరుఁ
డామరమౌళిచిరత్నరత్నవి
ఖ్యాతగభస్తిరంజితప
దాంబుజుఁ డంబుదనీలవిగ్రహుం
డాతతశౌర్యశాలి శర
(ణాగతవత్సలుఁ) డంబుజాతసం
జాతనుతుం డశేషదను
జప్రభుమర్దనుఁ డెన్నఁ జూచినన్. 180

ఆ. మఱి హిరణ్యకశిపు మధుకైటభుల హిర
ణ్యాక్షు నుక్కడంచె నదియుఁగాక
యతఁడు జగములందు వ్యాపించి యుండు ము
నీంద్రచిత్తనిలయుఁ డీశ్వరుండు. 181

శా. దేవద్రుప్రకరప్రకీర్ణమును సం
దీప్తాచ్ఛరత్నాలయ

శ్రీవిస్ఫూర్తి నిరస్త సోమతపనా
ర్చిర్మాలితేజంబునై
భావాతీతమహోచ్చకాంచనమయ
ప్రాసాదసంకీర్ణమై
యావైకుంఠము పోల్చ నప్సరల శ్రీ
యంబై జగద్వంద్యమై. 182

క. ఘనసారమృగమదాదులు
వినుమీ రాసులయి పొల్చు విష్ణునిపీటఁ
ఘనతరరత్నవిమానము
లనుపమగతి ఠీక్కఁ గైకొనఁ గాదె విలసిల్లుఁ. 183

మ. హరిణీనేత్రలు సింహమధ్యలు శుకీ
వ్యాహారిణుల్ కంబుకం
ధర లంభోదవిసీలవేణులు శర
ద్రాకేందుబింబాననల్
కరిణీయానలు పల్లవోష్ఠలు తటి
ద్గౌరాంగులాపోలిసుం
దరులావృత్తపయోధరల్ నటనగాం
ధర్వవివాళపీనల్ గదుఁ. 184

వ. కడిందిబలంబు గలదేని యచ్చటికిం జని సాధింపు మని
పల్కిన నద్దేవమునిం జూచి యతం డవ్వైకుంఠపతి నట్ల
గెల్చెద విజయానందసందోహశాలి నగు నన్ను వీక్షింపు

మని పల్కి యతని సనిచి మణికాంచనమయంబును
ముక్తావితానసంయుక్తంబును రత్నతోరణభూషితంబును
గంబరాగశిలాబద్ధరంజితంబును రత్నసోపానమండితం
బును యోజనాయామవిస్తారంబును త్రిభువనసారవస్తు
ప్రశస్తవిభవంబును తేజోమయంబును నైన నిజసభాభ
వనంబున రత్నసింహాసనాసీనుండై యొక్కయెడ సనక
సనందన వసిష్ఠ వాలఖిల్య పులస్త్య పులహ క్రతుము
ఖ్యఋషులును నొక్కయెడ యక్ష రాక్షస దేవగణంబులు
నొక్కయెడ మహీపాలురును నిజముఖవిన్యస్తదృష్టులై
హరిదాలీనగాత్రిషాంబులరీతిం గొలువ వేత్రహస్తులు
సాహోనినాదంబుల సాచ్చరింపఁ బేరోలగంబుండి
రక్కసులం జూచి యిట్లనియె. 185

తే. ఏను వైకుంఠపురముపై నిప్పుడు దాడి
వెట్టి తద్విభు గెల్చి యవ్విభవవితతిఁ
గొని యశేషసితభోగంబు లనుభవింతు
నీయుపాయంబు నారదుఁ డెఱుఁగఁ జెప్పె. 186

క. లోకంబుల బలవంతుఁడు
నాకంటె నొకండు గల్గ నా విని చిత్తం
బేకరణి సుస్థిరం బగు
శోకగ సుఖనిద్ర యెట్లు చొప్పడు నాకున్. 187

వ. అని పలికి. 188

క. అభియాతిగర్వభిద్దుం
దుభి సటవఁగఁ బనిచి దంతి తురగరథాళీ
సుభటావృతుఁ డై దనుజ
ప్రభుఁడు గదలె నతులబలపరాక్రమ మెలయన్. 139

వ. అర్ణవపరివృతుం డైన వరుణుండునుం బోలె ననేకసహ
స్రాక్షౌహిణీయాతుధానబలపరివృతుం డై చని నాకంబును
సత్యలోకంబును నతిక్రమించి విష్ణులోకం బైన వైకుం
ఠంబుఁ దఱిసి తత్పురోపకంఠోపవనంబుల నకుంఠితో
త్కంఠత దీపింప విడిసిన. 140

తే. అపుడు పురవాసు లాతెఱం గరసి కోట
గవను లిడి తాళము ల్వైచి ఘనతరాయు
సార్గళంబులు గట్టిగా ననువుపఱిచి
ద్వారసంరక్షణస్థితిఁ దనరి రంత. 141

తే. ఉపవనంబులు భంజించి యుగ్రదనుజుఁ
డపుడు శతయోజనోన్నతం బైనకోట
యెక్కఁజాలక యాచుట్టు నొక్కమొగిని
విడిసి యుక్కునఁ బీడ గావింపఁ గాంచి. 142

వ. తత్పురరక్షకు లైన పార్షదవీరవరు లనేకకోటు లతినిప్రా
యంబు లైనయంగారంబులు వర్షించుశతఘ్నిప్రముఖ
శతసహస్రాయసపరుషయంత్రంబులు పన్నియు లోష్ట
పాషాణవర్షు లగు దంచనంబు లెత్తియుఁ దప్తతైలకటా

హంబులు నిలిపియు ననేకసైన్యంబులఁ బ్రాకారంబుల
చుట్టు రక్షణార్థంబు నిలువ నియమించియు వ్యూహా
నాథు లగు ప్రద్యుమ్నానిరుద్ధవాసుదేవసంకర్షణులరయొ
ద్దకుం జని యిట్లనిరి. 143

మ. ఘోరాకారులు లంబనాసికు లతి
క్రూరు ల్మషీవర్ణు లం
గారాక్షుల్ వికృతైకకర్ణచరణు
ల్గవ్యూతితుంగాంగకుల్
శూరు ల్దైత్యులు జంగమాద్రు లన నె
చ్చోనుండియో వచ్చి ప్రా
కారప్రాంతవనాంతరద్రుమతతుల్
ఖండించి రత్యుగ్రతన్. 144

క. వాహీను లంతటఁ బోవక
బాహాబలలీల వెలయఁ బ్రాకారం బా
రోహించి ఘోరయంత్రశి
లాహతులను నొచ్చి చుట్టు నలమిరి మఱియున్. 145

క. ఆరాక్షససేన లకూ
పారముగతి నవధి లేక భాసిల్లి చతు
ర్ద్వారంబు లందు నిల్చి ర
పారబలుల్ దృఢకవాటపాటనపటిమన్. 146

ఆ. పూర్ణశీతభానుపాలుపున్న ధవళాత
పత్త్ర మబ్బలాధిపతికి బను రె
వ్యజనవీజనములు వలారెడు నద్దురా
త్మకు నుపేక్షసేయఁ దగునె మీకు. 147

వ. అని తెల్పిన వార లిట్లనిరి. 148

తే. వెలువకుఁడు పురరక్షోధమునకు నల్పుఁ
డితఁడు ప్రహ్లాదుఁ డను దైత్యపతి రమేశ
దత్తసామ్రాజ్యుఁ డయ్యుఁ బ్రమత్తుఁ డయ్యె
నతులభోగమదోన్మత్తుఁ డగుటకతన. 149

క. శ్రీమదాంధ్రజ్యమదాంధులు
కామాంధులు నొక్కటే యకార్యముఁ గార్యం
బేమియుఁ గానరు సౌఖ్యం
బీమహిఁ గోరుదురు హితుల నెల్లఁగొంగలడే. 150

వ. రాక్షసులకు నధర్మగుణంబు నైసర్గికం బని పల్కి వార
లప్పుడ యసంఖ్యాతబలసమన్వితులై చని దూరక్కను
లం దలపడి రంత. 151

క. సరిపోరి రుభయసేనలు
శరముద్గరపరిఘపరశుశస్త్రాఘాతులం
గరి కరి హరి హరి యరదం
బరదము భటుఁడును భటుండు గవిసిరి మునుసన్. 152

వ. అంత వాసుదేవుండు ప్రహ్లాదునిఁ బ్రద్యుమ్నుండు విరోచనుని సంకర్షణుండు బలి ననిరుద్ధుండు బాణుని మార్కొని ద్వంద్వయుద్ధం బొనరించి యనేకశస్త్రాస్త్రంబుల నొప్పించి విరథులం గావించి సమరపరాఙ్ముఖులం జేసి తక్కటిసేనలకుం గవిసి వజ్రంబునం గదలి తరుషండంబులం ద్రెంచులీలం బడవైచి విజయంబు నేకొని మరలి పురంబున కేతెంచి వ్యూహనాథులు లక్ష్మీకాంతునకుఁ దద్వృత్తాంతం బాద్యంతంబును విన్నవించిన నబ్భగవంతుం డిట్లని యానతిచ్చె. 153

మ. నరసింహాకృతిచే హిరణ్యకశిపు
న్మర్దించు నవ్వేళఁ ద
త్పరివారం బగు దైత్యబృందములు మ
త్ప్రాంతంబున న్నిల్వలే
క రయోదగ్రతఁ బాఱి రా ఖలులు లో
కంబు ల్వెతం గుంద దు
ర్భరబాధాకరు లైరి మీఱి భువికిన్
భారంబు సంధిల్లఁగన్. 154

తే. వారి నేరీతిఁ దునుమంగ వలయునొక్కొ
యనుచుఁ దలపోయ నారదమునివరేణ్యు
ప్రేరణంబునఁ బ్రహ్లాదుఁ డీరసమున
భోగమదమత్తుఁ డగుట వేవేగ వచ్చె. 155

క. ఈదనుజపరిభుఁ డగుప్ర
హ్లాదుఁడు మద్భక్తియుక్తి నలరియు రాజ్య
శ్రీదప్పితుఁడై జ్ఞానం
బేది బలాన్వితుఁ డగుచు ని ట్లరుదెంచెన్. 156

వ. కల్యాణగుణాస్పదు లైన మద్భక్తులకు నేన గతి దుర్గతిం బొంద నర్హులు గారు కావున మీరలు మదీయం బైన యాయుధపంచకంబుఁ గొని చని ప్రహ్లాదుండుదక్కఁ దక్కనరక్కసుల నుక్కడంచి యతనిపై శంఖోదకంబు చల్లి సుజ్ఞానవంతుం జేసి చనుదెం డనిన వారలు నట్ల మరలి వచ్చునెడ. 157

సీ. అసురాధిపతియు నిజానీకినుల నెల్లఁ
బురిగొల్పి వారితోఁ బోరొనర్పఁ
గదిసి యథాపూర్వగతి ద్వంద్వయుద్ధమ్ము
వెలసిల్లె గజముల బృంహితములు
వాజిఘోషలు రథవరనేమినినదంబు
వీరులయట్టహాసారవంబు
పృథుధనుష్టంకారభేరీవిరావముల్
గగనదిగంతరగహ్వరములు
నిండ శరకుంతముద్గరభిండివాల
తోమరాద్యాయుధంబులఁ దుములసమర

మాచరించిరి యిరువాగు నపుడు బలర
జోంధకారంబు దిక్కుల నాక్రమించె. 158

సీ. అపుడు వ్యూహాధినాయకులు రాక్షసయూథ
నాథులఁ గ్రోధసనాథు లగుచుఁ
గొందఱ నందకకూరధారాహతిఁ
గొందఱ శంఖనిర్ఘోషనిహతి
శార్ఙ్గధనుఃక్షిప్తశరవృష్టిఁ గొందఱ
నటఁ గొందఱ సుదర్శనాభిహతిని
బ్రతతకామోదకీప్రహతులఁ గొందఱఁ
బరిమార్చి ప్రహ్లాదు విరథుఁ జేసి
దర్పితుని వానిఁ బుత్రపౌత్రప్రపౌత్ర
సహితముగఁ గట్టి పైచి పార్షదులు వొగడ
విజయమంగళకాహళవితతి మొరయ
జితవిరోధులు డించిరి క్షితిభరంబు. 159

తే. అంత లజ్జితుఁ డైన ప్రహ్లాదుఁ జూచి
వాసుదేవుఁడు దరహాసభాసురాస్యుఁ
డగుచు నీజ్ఞాన మెచ్చట నడఁచి తౌర
భోగమత్తుఁడవై మూఢబుద్ధిఁ దనరి. 160

క. అని శంఖతీర్థజలమా
యనఘుఁడై జల్లుటయు ననఘుఁడై యతఁ డజ్ఞా

సనివృత్తుఁ డయ్యె మధుభం
జనుకృపఁ గనుపారలకును జడమతి గలదే. 161

వ. ఇట్లు జ్ఞానవంతుండై ప్రహ్లాదుండు వాసుదేవునిం గనుం
గొని దేవా నాయపరాధంబు క్షమియింపుము దానవు
లకు బుద్ధి గలదే వారలు ధార్మికు లని విశ్వసింపం
దగదు చాపల్యంబును నాపకారిత్వంబును స్వామిద్రో
హంబును నసహిష్ణుత్వంబును మొదలు నైసర్గికగుణంబులు
దురాత్ములకు ధర్మగుణంబును స్నేహంబును వాత్సల్యం
బును బంధుత్వంబును గలుగ నేర్చునె యని దండప్రణా
మం బాచరించి యతనిచే ననుజ్ఞాతుండై నిజరాజ్యం
బున కేతెంచి పుత్త్రుం డగు విరోచనుని రాజ్యంబున
కభిషిక్తుం జేసి వీతరాగుండై హరిపూజ సేయుచుఁ గృతా
ర్థుం డయ్యె నిది ప్రహ్లాదుచరిత్రంబు దీని వినినం జది
విన సర్వపాపంబులు దొలంగు నని చెప్పిన. 162

తే. విని బలాసురదమనుఁ డోయనఘవర్య
శ్రీవరాహనృసింహులచేతఁ బొలిసి
దితిజు లిద్దఱు నేమైరి తెలియఁజెప్పు
మనినఁ జిత్రశిఖండిసందనుఁడు పల్కె. 163

క. వారలు వెండియు దానవు
లై రావణకుంభకర్ణు లనఁ బుట్టుదు రి.

ద్ధారుణిఁ గైకసి యను సుర
నారీమణికిం బులస్త్యునకుఁ గ్రూరాత్ముల్. 164

క. వారలకు ననుజయై తగు
దారుణముఖి శూర్పణఖ మదనగురుభక్తి
శ్రీరమ్యుఁ డంత గల్గు ను
దారుండు విభీషణుండు దశకోదరుఁడై. 165

ఆ. కడిఁది కుంభకర్ణుకాయంబు త్రిశతయో
జనసమున్నతంబు శక్ర వినుము
బ్రహ్మకడకు నొక్కపర్వకాలంబున
జనకుతోడ నరుగుచునుఁ దలంచు. 166

ఉ. ఆతనిఁ జూచి బ్రహ్మయు భయాతురుఁడై తను వెల్ల మూసి నీ
వీతతి వచ్చినట్టిపని యేమియొ చెప్పు మనంగ నబ్జసం
జాతునితోడ నిర్దయ రయంబున నుంకుచు వేఁడఁబోయి తా
నాతఁడు నిద్ర యిమ్మనిన నబ్జజుఁ డట్ల యొసంగు నవ్వుచున్. 167

ఆ. అపుడు వానిజనకుఁ డతిదుఃఖితుం డైన
నబ్జగర్భుఁ డితఁ డాఱునెలలు

కొక్కఁడు లేచు నురుభుజబలయుతుం
డనుచు నెల వొసంగఁ జను నతండు. 168

ఉ. రావణకుంభకర్ణులు ది
రంబుగ నుగ్రతపంబు సేసి వా
ణీవరుచే వరంబుగొని
నిర్జరమానవదానవావళిం
జేపడి నుక్కడంతు రట
శ్రీదుని గాదని యాతఁ డేలు లం
కావరపట్టణంబు గొని
క్రౌర్యమునన్ వసియింతు రచ్చటన్. 169

ఉ. ఆవరపట్టణంబు మణి
హర్మ్యవితానవిరాజితంబు స
ప్తావరణప్రకాండసము
దంచితకాంచనచిత్రగోపురం
బావృతసింధుబంధురము
నై విలసిల్లి త్రికూటనామక
గ్రావమునం జెలంగు సుర
రాజ సురాసురదుర్విభేద్యమై. 170

ఉ. ఆదనుజాధినాథునిప్రి
యాంగన మంగళగాత్రి [illegible]

ద్రోదరి నాఁగఁ దత్సుతుఁ డ
త్యోన్నతుఁ డింద్రజిదాహ్వయుండు ని
న్నాదనుజుండు గెల్వఁగలఁ
డాదశకంఠునియూథపుల్ ప్రహ
స్తాదు లవక్రవిక్రమస
మగ్రు లుదగ్రబలాఢ్యు లెన్నఁగన్. 171

ఆ. నిజసమాను లైన రజనీచరావళి
బలసి తను భజింపఁ బంక్తికంఠుఁ
డఖిలలోకములకు నార్తి యొనర్పు ని
ర్జరులు విష్ణుకడకు నరిగియంత. 172

క. సతులు న్నుతులుం జల్పిన
వితతకృపాదృష్టి శౌరి వీక్షించి జగ
త్పతి గుశల మడుగ రావణ
కృతబాధలు దెల్పుదురు రమేశ్వరుతోడన్. 173

చ. దనుజుని యుల్లసద్గతి స
దా కనవ్రాదుచు నంబుదంబు లిం
పునఁ గలయంపిఁ జల్లు శిఖి
పొందుగఁ బాక మొనర్చుఁ జందురుం
డనుపమతాపహారి యగు
నాఁగి నిదాఘమునందు మాల్యముల్

పనుపడుచుఁ బుతూత్కారము
ఘాసిల్లఁ జేసి యురుగఁ హిమాగరిన్.

ఉ. అంబుజగర్భుఁ డద్దనుజు
నాత్మజులం బఠియించు వేదముల్
తుంబురునారదు ల్గడఁగి
తోరపుమీటలు తిత్తి పొత్తి ని
త్యంబును బాడుచుండఁగను
పాలిటియుం డిగ్దళాళి దాసకృ
త్యంబులు నిర్వహింపుచు భ
యంబున వర్తిలం జేవసేయుచున్. 175

క. పనులయెడ వేళదప్పిన
ననువుగఁ బనిసేయకున్న ననురాధకు లీ
ఘన నీసురనికరములఁ
ఘనగతి నొరపుదురు ముష్టిఘాతోద్ధతులన్. 176

క. నందనవనసంస్థితహరి
చందనకుసుమాశపాదితాదితపుల్
పొందుగఁ జెటికి యమందా
నందముతం దనదుచెరట నాట్యం గడిమిన్. 177

క. అని విన్నవింప వారల
ననుకంపాదృష్టిఁ జూచి తోడ యుట్లను న

ద్దనుజునియెడ భయమేటికి
వినుఁడీ రచియింతు సౌఖ్యవృత్తాంత మిఁకన్. 178

ఉ. పూతమసీమ పంక్తిరథు
పుత్త్రుఁడ నై జనియింతు రామవి
ఖ్యాతిఁ జెలంగి లక్ష్మణస
హాయతఁ గౌశికు యజ్ఞపాలనం
బాతతిఁ జేసి గౌతముపత్ని
యాంగన శాపవిముక్తఁ జేసి నే
సీతఁ బరిగ్రహింతుఁ బుర
జిద్వరచాపము వంచి మెల్పునన్. 179

తే. పరశురామునిఘనబాహాబలముఁ గుంచి
దూషణుని ఖరుఁ ద్రిశిరునిఁ దుంచి యాట క
బంధుఁ బొలియించి పంకజబంధుతనయు
నేలి వాలి జయించి యింపెసఁగ నంత. 180

ఉ. భ్రాతృసమేతు నాదివిజ
బాధకు రావణు సంహరించి సా
కేతపురంబుఁ జేరి ముని
కీర్తితకీర్తిఁ జెలంగి పొంగి నే
భూతనయాన్వితుండ నయి
భూతల మేలుదుఁ బన్నొకండువే

లాతతవత్సరంబు లట
నాత్మపదంబున కేఁగుదెంచెదరా. 181

వ. అని పలికి భగవంతుం డంతర్ధానంబుచేయు, నిక్కడ వాల్మీకి రామాయణంబుగా రచియింపఁగలం డారామాయణశ్రవణపఠనంబుల దురితముక్తియు శుభావాప్తియు నగు నివ్వాల్మీకి యఖిలజగద్ధితార్థంబు తపంబుసేయు చున్నవాఁ డితనివలన భయంబు వలవ దని యనేక విధంబుల బోధించిన గురునివాక్యంబు లాకర్ణించి హృష్ట చిత్తుండై సురపతి భీతిఁ దొఱంగి యగ్గురుం బూజించె ననిన విని శౌనకుండు రామాయణశ్రవణపఠనఫలం బుపదేశింపు మనిన సూతుం డిట్లనియె. 182

ఆ. వేదవేద్యుఁ డైన విష్ణుండు దశరథ
పుత్త్రుఁ డగుచుఁ బుడమిఁ బుట్టుకతనఁ
బ్రాఁకి వేదవితతి రామాయణాకృతి
వామలూరుజన్మువలనఁ గలిగె. 183

క. గాయత్రీమంత్రాన్విత
మై యిరువదినాల్గువేల సమరిన శ్రీరా
మాయణము వినినఁ జదివిన
శ్రీయుతులకు నఘము డిందుఁ జెందు శుభంబుల్. 184

వ. ఇందుల కుదాహరణం బైన యొక్కయితిహాసంబు గల దది యెట్లనిన. 185

ఆ. విప్రవర్యుఁ డొకఁడు వేదవేదాంగపా
రగుఁడు గలఁడు దొల్లి రామభక్తుఁ
డామహామహుండు రామాయణంబు ప
ఠించు ననిశమును భుజించు వెనుక. 186

చ. అతఁడు ధనార్జనమ్మునకు
నై నిజశిష్యసమేతుఁడై ద్విజ
ప్రతతులఁ గూడి పోవుచు న
రణ్యపథంబున నొక్కచోట న
చ్ఛతరజలాంచితం బయిన
చారుతటాకతటంబునందుఁ దా
నతులబుభుక్షు నన్నవచ
నార్థము నిల్చెఁ గృతాత్మకృత్యుఁడై. 187

ఆ. వండి యుచితనియతి వడ్డించుకొనువేళ
నచటివటతరువును నాశ్రయించి
మెలఁగు బ్రహ్మరాక్షసులు ఘుటిరూపముల్
దాల్చి వచ్చి రపు డుదగ్రబలులు. 188

శా. కక్షాలంబితదండకుండికులు స
త్కాషాయవస్త్రావృతుల్
దాక్షాతీతవచస్కు లచ్ఛతనులి
స్తుస్వచ్ఛభూతుల్ యతుల్

వృక్షచ్ఛాయల నిల్చి యక్షసరముల్
సే పాణులం ద్రిప్పుచున్
భిక్షాం దేహి యటంచుఁ జేరి రపుషా
పృథ్వీసురాభ్యాశముల్. 189

తే. యతికరంబున జల మిడి యంత భిక్ష
మొసఁగి నెండియుఁ దగ జల మొసఁగనలయు
నటఁ దదన్నము మేరుతుల్యంబు తజ్జ
లంబు లంబుధిసమములై దంబుమీఱు. 190

క. కావున యతులకు నబ్బా
దేవుఁడు భిక్ష యిడి తృప్తిఁ దేలిచి తానుం
బావన మతి భుజియించె ధ
రావిబుధులతోడఁ దత్సరః ప్రాంతమునన్. 191

వ. అంత నతండు వాల్మీకికృతంబైన రామాయణంబు పఠి
యించుటకు నవ్వటభూరుహప్రాంతంబున నాసీనుండై
యున్నంత. 192

ఆ. మనము వీరి మ్రింగ ననువు విచారింపఁ
దార వచ్చి యిచటఁ దారసిల్లి
రీవటాంతికమున నిది కార్యసిద్ధికిఁ
గారణంబు మనకుఁ గలిగె భుక్తి. 193

క. అని బ్రహ్మరాక్షసులు తమ
మనముల నూహించి వారి మన్నిగొనఁగ న

ల్లసఁ జనుచో నవ్విప్రుం
డనఘుఁడు రామకథఁ జదువ నాయితపడుచున్. 194

తే. శ్రీనిధి సకలాభిదమ్ముని శేముషీ
మహిమ సకలలోకమాననీయు
సలిలజాక్షిప్రాణేశు సకలజనుల రాము
మానొఁ గొలుచుఁ గీశనేత నిపుణు. 195

ఉ. రంగదభంగమాగళత
రంగభుజంగముల నింగిగంగ నా
లింగన మాచరించుకొను
లీలఁ జెలంగెనువార్ధి దాఁటి సీ
తాంగనశోకభీకరద
వాగ్ని వెసన్ హరించి లంకఁ ద
త్సంగతి నిగ్రహించు సుర
సన్నుతుఁ గొల్చెద నాంజనేయునిన్. 196

క. ఎచ్చట రామునికథ దగు
నచ్చట సుఖవారిపూరితాత్ముం డగుచున్
నిచ్చలు భక్తిన్ మ్రొక్కెడు
నచ్చతురుని వాయుపుత్త్రు నభివర్ణింతున్. 197

ఆ. అనుచు నాందిఁ జదువ యతివేషధరు లయి
చేరి విప్రవరులచెంత నున్న

పాఱుటసుర లెల్లఁ బఱచిరి భీతిచే
ననిలసూనుపేరు వినినమాత్రి. 198

క. హనుమంతునకుం బీఠం
బనువుపఱచి చదువఁదొడఁగె నతఁడు పవిత్రం
బును ముక్తిదంబు నగు రా
మునిచరితం బఖిలభూతములు వెఱఁగొందన్. 199

తే. శ్రోత్రజనరంజనప్రౌఢి నాతఁ డిట్లు
చదువుచున్నంతఁ దత్కథాశ్రవణకలన
నలరి బహువాన్మహానోకహంబు డిగ్గి
వేగ చనుదెంచె బ్రహ్మరక్షోగణంబు. 200

శా. న్యగ్రోధావనిజాతసంశ్రయులు బ్ర
హ్మఘ్నుల్ మహాకాయు ల
త్యుగ్రాకారులు విప్రవేషు లఘుక
ర్మోద్యుక్తు లత్యంతసూ
క్ష్మగ్రీవాఢ్యులు బ్రహ్మరాక్షసు లుద
గ్రస్ఫూర్తి నేతెంచి యు
ష్యగ్రక్షోణి వసింప విప్రులు భయ
భ్రాంతాత్ములై రందఱున్. 201

వ. అంత నందుఁ బెద్ద యగు రక్కసుం డవ్విప్రునకు నిట్లనియె.

చ. వెలువఁగసేల మీకు పృథి
వీసురసత్తమ తుటుమ్మఁ గొంచి యి

త్రుటి భవదుగ్రాఘనక
ఘాశ్రీవణంబున రాతుసత్వముల్
దొలఁగిరి యింక మే మమర
దూతవినీతవిమానపంక్తు లిం
దలమును నెక్కి పోయెదము
నాకమునన్ వసియింప నింపుగన్. 203

క. శ్రీరామాయణపఠనా
పారీణు న్నిన్నుఁ గాంచి భాషించి చనం
గోరి యరుదెంచితిమి నీ
కారుణ్యము మముఁ బవిత్రగాత్రులఁ జేసెన్. 204

వ. సత్పురుషులతోడ సంభాషించుటయుఁ దత్సహవాసంబును స్వర్గాపవర్గంబులకుఁ గారణం బగు దురితవిముక్తియు నగు నిందులకు నేను దృష్టాంతం బనిన విని యవ్విప్రుండు మీ రెట్టికర్మంబున నిట్లు బ్రహ్మరాక్షసులైతి రని యడిగిన వాఁ డిట్లనియె. 205

ఆ. వె. ఓమహానుభావ నే మును వేదశా
స్త్రార్థవిదుఁడనైన యవనిసురుఁడ
లేమిచేత నొగిలి భామినీపుత్త్రులఁ
బ్రోవ వెరవు లేక పొలుపు దఱఁగి. 206

వ. తులాచార్యుండనై పదియార్వురు ఋత్విగ్జనంబులు నేను దులాపురుషంబు ప్రతిగ్రహించి యనంతధనవంతుండ

నై నితాంతలోభాక్రాంతమతిఁ బ్రవర్తిలుచు. 207

చ. అతిథులఁ బూజఁ దన్ప నిల
యాగతులైన యతీంద్రులన్ దిర
స్కృతి యొనరింతు నంజలియుఁ
జేయక కేవలదర్శవేళలన్
బితృతతికి న్నివాపజల
బిందుల నైనను దృప్తిసల్ప నే
నతులితలోభదీనమతి
నై ఖలవృత్తి మెలంగుదుం దగన్. 208

ఉ. శ్రీదవినోదసంపదఁ గు
సీదమహావ్యవహారమేదురా
మోదముసందడిన్ ధనస
ముత్కరవాంఛఁ జెలంగి [illegible] నే
వేదము శాస్త్రముం జదువు
వేడుక యూడిచి పుణ్యతీర్థయా
త్రాదులు దేవతార్చనము
నగ్నిసపర్యయుఁ జేయ మానితిన్. 209

క. గాయత్రి వేయిమాఱులు
పాయక నిత్యము జపింపఁ బాపము లడఁగున్
గాయత్రీమంత్రమునకు
నేయెడ నెక్కుడగుమంత్ర మిలపైఁ గలదే. 21

చ. పది జపియింప నేకజని
పాపము నూఱు జపింపఁ బూర్వజ
న్మకృతముం దొలంగు గరి
మంబున వేయిటినిం జపించినం
గురు యుగత్రయోపచిత
కల్మషము ద్రొలఁగించు మంగళా
స్పద యగు వేదమాత ఘన
పాతకజాలవనాగ్నికీలనై. 211

ఆ. వె. అనఘ వేదజనని యైనగాయత్రి క
సాధ్య మైనపాపచయము గలదె
యాజపంబు సల్పు నతఁడు జీవన్ముక్తుఁ
డద్దియుఁ జేయనేర నైతి నకట. 212

వ. ఉగ్రదానప్రతిగ్రహంబుకంటెం గర్మవర్జనంబునం బా
పంబు ద్విగుణంబయ్యెఁ దత్కారణంబున ఋత్వికసహి
తంబుగా బ్రహ్మరాక్షసుండనై యిమ్మఱ్ఱి నాశ్రయించి
దురంతక్షుత్పిపాసాతురతం బరిభ్రమించుచుండితి. 213

క. ఇట మునుపట నొకనాఁ డి
వ్వటనికటము చేర విప్రవర్యుఁ డొకఁడు వ
చ్చుటయుం గనుఁగొని యేము
త్కటమతి నతనిం వధింపఁ దలఁచితి మంత్రన్. 214

క. అపు డతఁడు జితేంద్రియుఁడుం
జపశీలుఁడు ధర్మయుతుఁడు సదయాత్ముఁడు గ
ర్మపరుండు నగుటఁ జేరక
యపారభీతిం దొలంగి యరిగితిమి వెసన్. 215

వ. శ్రుతివిరుద్ధకర్మంబులును విధిహీనం బగుకర్మంబులుఁ జే
యువారలఫలం బనుభవించుచుందుము మఱియు. 216

తే. గీ. అలికి ముగ్గు ఘటింపని యవనియందు
జనులు భుజియించు నన్నరసంబు మేము
మున్ను మెసఁగుదు మన్నీరసాన్నకుంఠ
జనులు భుజియించిపోవుదు రనఘవర్య. 217

వ. ఇట్లున్నవారము బ్రహ్మకల్పంబునందుం బాయని మా
దురితంబు రామాయణశ్రవణకారణంబున నష్టం బయ్యె
నని పల్కి యవ్విప్రులు గనుంగొన దారుణశరీరంబులు
విడిచి దివ్యదేహంబులు ధరియించి విమానంబు లెక్కి
నాకంబునకుం జని రంత నాభూసురుండు నచ్చెరువు నొం
దుచు యథేచ్ఛం జనియె నని సూతుం డెఱింగించిన. 218

తే. గీ. అంత నాశౌనకాదు లోకైకసచ్చరిత
రావణుఁడు కుంభకర్ణుఁడు రాముచేతఁ
బొలిసి యెచటఁ జనించిరి తెలుపు మనిన
సూతుఁ డిట్లని పలికెఁ బ్రఖ్యాతఫణితి. 219

క. ధారుణిఁ బుట్టిరి వెండియు
వారలు శిశుపాలదంతవక్త్రాహ్వయులై
వారిఁ దునుమ యదుకులమున
శ్రీరమణీశ్వరుఁడు పుట్టె శ్రీకృష్ణుండై. 220

వ. శిశుపాలుండునుదిర్నేత్రచతుర్భుజంబులతోడ నుదయించిన,

ఆ. ఎవ్వఁ డెత్తికొనఁగ నివ్వాలుదిక్కృతవే
షం బడంగు నతఁడె చముపు వీని
ననిన నారదోక్తి విని తల్లి యుండఁగ
చేతి కిచ్చు చుండెఁ జేయిచాని. 222

క. ఒకనాఁడు కృష్ణుఁ డయ్యీ
ర్భకు నంటఁగ నెక్కు దగఁ గరంబులు నిటలా
లకమును నడంగె హరి వా
నికి నరి యగు నని తదంబ విజవరాలిఁ దలఁకన్. 223

తే. హరికి మేనత్త యైన యావూర్ణిశక్తి
తనయు మనుపు మఁటంచుఁ బ్రార్థన యొనర్పఁ
గ్రమగతి శతాపరాధముల్ తునుము దాఁకనత్తు
ననుచు నానతి యొసఁగె నాయనఘమూర్తి. 224

సీ. హరి దేవకీపుత్రుఁడై నందగోకులం
బున నిల్చి పూతన మనికి మాన్చి
శకటతృణావర్తబకమహోజగరవ
త్సాదులం దునిమి దావాగ్ని యార్చి

కాళియాహిపుఁ దోలి కేల గోవర్ధన
గిరి యెత్తి ధేనుకాసుర వధించి
జంగమస్థావరసకలప్రపంచంబు
వేణుగానామృతవృష్టిఁ దన్పి
సద్వశామధ్యమత్తగజంబువోలె
సఖిలగోపాంగనావృతుఁ డగుచుఁ దనరి
యర్కకన్యాతటాంతవనాంతరమున
రాసకేళిమహోల్లాసభాసి యయ్యె. 225

వ. అనిన విని శౌనకాదు లాగోపకాంతలు మోహాక్రాం
తలై హరిం గూడి క్రీడించుటకుం గారణం బెయ్యది
చెప్పు మనిన సూతుం డిట్లనియె. 226

క. నీలేందీవరసురవర
నీలఘనశ్యాము రాము నిర్జరనుతు సీ
తాలక్ష్మణయుతుఁ గనుఁగొని
శ్రీలక్ష్మియు మునులు మోహశిలితమతు లై. 227

వ. ఒక్కనాఁడు దండకారణ్యవాసి యగు నద్దేవునిసన్నిధి
కేతెంచి యిట్లనిరి. 228

శా. నీసౌందర్యవిలాసభాసురతనూ
నిర్వాంచనాలింగనా
శ్రీసౌఖ్యం బెదఁ గోరి వచ్చితిమి ని
ర్ణిద్రాసురాగోద్ధతిం

బ్రాలిసూనాంబకశంబబాణహతి ధై
ర్యస్ఫూర్తి యూటాడె మ
మ్మోస్రసగ్వేశ యనంగసంగరసము
ద్యోగాబ్ధి నోలార్పనే. 229

ఆ. అనినఁ జెవులు మూసికొని రాముఁ డమ్మౌని
నరులఁ జూచి పురుషుఁ బురుషుఁ డెందుఁ
గనయునింత గలదె ననని జాతిభ్రంశ
కాఖ్య మైన దురిత మది తలంప. 230

వ. అదియునుంగాక బాల్యంబునం బలాత్కారంబున నజ్ఞానంబునం జేయంబడు పాపంబునకు నిష్కృతి గలదు గాని బుద్ధిపూర్వకంబుగం జేసిన పాపంబునకుఁ బ్రాయశ్చిత్తంబు గలుగనేరదు విశేషించియు మీరు మునిశ్రేష్ఠులు జ్ఞాననిధులు నగుట నీతివిరుద్ధమనోరథంబు మీకుం గొలఁగాదు తపోధనంబు రక్షించుకొనుండు చనుం డని పల్కిన వార లిట్లనిరి. 231

ఆ. నీయనుగ్రహమున నిఖిలబంధమ్ములు
నూడిపోవు నింక నొందుబంధ
మెట్లు గల్గు మాకు నే మెట్టు లయినను
నిన్నుఁ జెందెదము వినీలదేహ. 232

తే. ఈశ్వరుఁడ వవ్యయుండవు శాశ్వతుఁడవు
సర్వగతుఁడవు గర్తవు సర్వసాక్షి

వనఘ నీయాత్మ యెఱుఁగని యర్థ మెద్ది
మామనోరథ మీడేర్చి మనుపవలయు. 233

క. అనిన విని రాఘవుం డా
మునులం గని యాఁడుదనమునఁ గృష్ణుండనై
జనియింతు నప్పుడు మీరా
రినకోరిక దీర్చి మీకుఁ బ్రీతి ఘటింతున్. 234

క. మునులార మీరు గోపాం
గన లయి జనియించి నన్నుఁ గవయుఁడు మీరుం
గన నెల్ల ధేనుగణమై
గని మొదలు మహీయుతులఁ గల్యాణమతిన్. 235

తే. అని పలికి పద్మపద్మయాసనముఁ జూచి
నీవు రుక్మిణి వై జనియించు మధుర
యవనిపుల గెల్చి నినుఁ బెండ్లి యగుదు నంద
జగు మదీయాంగసంగసౌఖ్యంబు నీకు. 236

వ. అది గావున నేకపత్నీవ్రతస్థుండ నైన నే నిప్పు డిప్పుడు
పరియింతు ననినఁ గోపించి లక్ష్మీదేవి యిట్లనియె. 237

ఆ. నీమనోహరాంగనిత్యసౌఖ్యంబు నే
నభిలషింప నన్ను నాదరింప
వైతి నీమనంబు రాతిది నీవును
రాయి వై వసింపు రఘుకులేశ. 238

వ. అనిన రామభద్రుం డిట్లనియె. 239

శా. శీతేందీవరదాయనేత్రి వినుమా
నీపల్కు తథ్యంబుగా
సాలగ్రామశిలాకృతి న్మలఁగెడ
న్శశ్వత్పవిత్రస్థితిన్
మేలై సర్వజగద్ధితార్థముగఁ ద
న్మిశ్రింబు లేశాప్లుతిం
జాలం గల్గు నశేషతీర్థసలిల
స్నానక్రియాపుణ్యముల్. 240

మహాస్రగ్ధర. ఆసాలగ్రామదానం బఖిలభువనదా
నాదిపుణ్యైకతుల్యం
బాసక్తి న్నెను శంభుం దజుఁడును నిజమ
ధ్యస్థితిన్ లీలఁ గ్రాలన్
భాసిల్ల న్నిచు [illegible] బలసి తవుల ని
ష్పాట నీటం దొలంపం
దానవ్యుత్పద్ధవృత్తిం దనరు నెపుడు త
త్ప్రిస్తరం బంబుజాక్షీ. 241

ఆ. అట్టి దివ్యశిలకు నావాహనంబు ను
ద్వాసనంబు లేదు తదభిషేక
జలకణంబు తత్ప్రసాదంబు పాదజా
దులు గ్రహింపఁదగదు జలజనేత్రి. 242

వ. అని పల్కి రామచంద్రుండు వారల నందఱ ననిచి యుత్త

చ్ఛం జనియెఁ దత్కారణంబునం గృష్ణుండు వేత్రతలం
గూడి క్రీడావినోదంబులం గ్రీడించె నంత. 243

క. కంసప్రేరితుఁ డగుచు నృ
శంసుఁడు కేశి యను రజనిచరుఁ డశ్వంబై
హింసామతి రాఁగ యదూ
త్తంసుఁడు ఖండించి వైచెఁ దత్తనువు ధరన్. 244

ఆ. అంతఁ గృష్ణుఁ బిల్వ నక్రూరుఁ డక్రూర
మతిఁ జెలంగ నందు మందిరమున
కరుగు దెంచెఁ గంసుఁ డనుపంగ గోద్దోహ
నావసరమునందు సర్వగతిని. 245

క. అక్రూరచరితుఁ డగుహరి
యక్రూరునిప్రార్థనమున నగ్రజయుతుఁడై
విక్రమసంపద వెలయ మ
హాక్రూరునిఁ గంసుఁ దునుమ నరిగె మధురకున్. 246

ఉ. హారిరథాధిరూఢుఁ డయి
యంబురుహాంబకుఁ డంబుదాభుఁ డ
క్రూరుఁడు తోడ రా మధుర
కుం జనుచు న్నిజవిశ్వరూప మిం
పారఁగఁ జూపి యాతనిఁ గృ
తార్థునిఁ జేసెఁ గళిందనందనీ

సారసనంచరన్మధుప
జాలసమంచితగానలోలుఁ డై. 247

తే. అంత సాయాహ్న సమయంబునందుఁ దత్పు
రాంతికోపవనావని నధివసించె
వనజనయనుఁ డవ్వార్త కంసునకుఁ జెల్పి
చనియె నక్రూరుఁ డాత్మీయసదనమునకు. 248

క. అరుణోదయమున సీరియు
హరియుం గృతకల్యకృత్యు లయి నిరతిశయ
స్ఫురణంబున నా మధురా
పురికిం జని రాజమార్గమున వచ్చుతఱిన్. 249

మ. మదమత్తద్విపరాజయానుల లస
న్మాణిక్యభూషాఢ్యులన్
సదసన్మధ్యుల సంచరత్తుహినకృ
ష్ణత్విడ్భృదచ్ఛాంగులన్
మృదులశ్యామపిశంగవాసుల దర
స్మేరాస్యులం దత్పురీ
సుదతుల్ సూచిరి రామకృష్ణుల సుధాం
శుబిభ్రద్రోచిష్ణులన్. 250

ఉ. వీథుల వీథులందు నలి
వేణులు వేణువినోదిఁ జూచు చం

భూధరచుంబిచంద్రమణి
పుంజితకుంజితహైమవిస్ఫుర
త్సౌధము లెక్క వారికను
దమ్ములు శోభిలె నల్లగల్వలన్
మాధవుఁ డేఁగుదేర గరి
మంబునఁ దోరణ గట్టిరో యనన్. 251

క. అజ్ఞాతగంధి యపు డొక
కుబ్జాంగన గంధసారకుంకుమపరిపూ
ర్ణాబ్జమణిపాత్రి మరుణక
రాబ్జంబునఁ బూని చనఁగ హరి సరసోక్తిన్. 252

క. సేమం బొదవు స్త్రీకుం
గామిని మా కిమ్ము యక్షకర్దమ మన న
బ్భామిని మదిఁ బొదలి యదు
గ్రామణి సౌందర్యగరిమ గని విస్మితయై. 253

తే. చక్కఁదనమున వన్నెకు నెక్క దీవ
యలఁదుకొమ్మని యొసఁగె నయ్యలరుఁబోఁడి
సాంద్రచందనచర్చానుచర్చఁ దేలి
హారియు నయ్యింతిఁ గరుణించు నాత్మఁ దలఁచె. 254

తే. అది స్వభావముచే నింతి యదియుఁగాక
దాసి యాచారవర్జిత దాని కొసరి

శ్రీవిభునిఁ జందనమున నర్చించుసుకృత
మాసరోజాక్షిభాగ్య మే మనఁగవచ్చు. 255

తే. వాఙ్మనఃకర్మధర్మైకవర్తనమున
నలరి నిర్మలబుద్ధిచే నలిననయనుఁ
బూజసల్పినఁ గోర్కు లప్పుడ ఫలించు
గంధ మొసఁగి త్రివక్ర యిం పొందినట్లు. 256

తే. పూర్వజన్మంబునందు సపూర్వలీల
నెంత దప మాచరించెనో యీత్రివక్ర
కాకయుండిన భగవంతుఁ గంతుజనకు
నీశ్వరు నెఱింగి సిరిగంద మొ ట్లొసంగు. 256

చ. తనదొరయానయుం దొఱఁగి
తగ మరి పేదిన మానవణస్థితిం
దనరఁగ గంధ మిచ్చి పని
పూనుచు నా మనిపెంగ శుభాత్మురాలై
మొనసి యదూత్తమోద్యమున
మున్నతభక్తి మెలంగెనేని యు
మ్మనుజు నుమాధవుండును ర
మాధవుఁడుం గృపఁ బ్రోవకుందురే. 257

క. పై దలిపదమునఁ బదమిడి
యూదటఁ దచ్చుబుకసీమ నంగుళు లిడి యా

శ్రీదయితుండు నిగుడించిన
మోదంబున నదియు రుచిరమూర్తి వహించెన్. 258

తే. కుబ్జవంకలు దీరిచి కోర్కెలొసంగి
యబ్జనాభుండు గంసునియంబరములు
మడంకలుగం జేసికొని వచ్చుచెడుగురజకు
నడిగె మాకిమ్ము చేలమ్ము లనుచుం బ్రీతి. 259

వ. ఆరజకుండు రామకృష్ణుల కిట్లనియె. 260

ఉ. కోరంగం జన్నె దుష్టమతిం
గోకలు బాలిశులార మీర లా
భీరులు గ్రామ్యవస్తువుల
పేరు నెఱుంగరు మీకు వస్త్ర మా
హార మసారవల్కలము
లంబరముల్ వనచారు లోట నీ
సారెకుం దప్పుం గాచితి వె
నం జనుం డిర్వురు జీవితార్థులై. 261

క. రాజార్హ దివ్యవస్తువు
లోజం గాఱింపంగూడ దురుబుద్ధులకున్
రాజపరితికూలకళా
యోజన తత్పాత్రమైత్రియును మానందగున్. 262

క. నృపమంత్రిత కార్యంబుల్
కపటస్థితి బయలుసేయంగా వలవదు త

న్నృపసదాగలితో నెప్పుడుఁ
చపలమతిఁ మాటలాడఁ జనదు బుధునకున్. 263

క. పొంగకరజనులు నృపులకు
నారయ నేకాంతమిత్రు లటుగావున మీ
కోరిక నావలనన్ విని
మారాజు సహింపఁ డిపుడు మాట లికేలా. 264

క. బాలుఁడు చందురుఁ డెప్పను
పోలికఁ గోరితిరి కంసభూపతివలువల్
మే లగుజీవితముపయిన్
జాలి దొఱఁగనేము మీకు బాలిశులారా. 265

తే. అనుచు విపరీతగతిఁ బల్కు నధమరజకు
ముష్టిహతి నుగ్గుగావించి ముఖ్యవస్త్ర
తతులు రాముఁడు దాను సన్మతి ధరించి
తక్కటివి గోపకుల కిచ్చె దనుజభేది. 266

క. మక్కువనాగరయువతుల
దృక్కుముదము లలర రామదేవుఁడు దానుం
స్రక్కారునియింటికిఁ జని
తక్కక యచ్యుతుఁడు పువ్వుదండలు గొనియెన్. 267

ఉ. అంతటఁ బౌరకాంతలు గృ
హాంతరకార్యము లుజ్జగించి న

త్ప్రాతమతిఁ గనుంగొనిరి
పుష్పవహాభయశఃప్రతాపవి
స్ఫీతుల సింహశౌర్యుల న
కేతకళంకుల శోభనాంగులన్
భ్రాతల రామకేశవుల
రత్నవిభూషణభూషితాంగులన్. 268

* సుగంధివృ. పాత్రరంబుజాతనేత్రు భాను తేజు నీలజీ
మూతమేచకాంగు విశ్వమోహనాసితాలక
వ్రాతసంవృతాస్యుఁ బీతవాసుఁ గృష్ణుఁ గాంచి య
జ్ఞాతగంధు లెల్లఁ జిత్రజాతకృత్రచిత్రలై. 269

క. మదనోన్మాదభ్రాంతిన్
మదవతులు కనుంగవలును మానసవృత్తుల్
యదునందనుపై నిడి య
య్యదనఁ దగిరి సాలభంజికాకారములన్. 270

ఉ. ఆరయ మేకవన్నెపులు
లట్ల యదూద్వహులు అంత ఘోరవై
రారివిమర్దనక్రియకు
నాయితమై చనిరంగమంగళ
ద్వారము జొచ్చి రంతకు ఐట
దర్పితులం దమఁ గాంచి సైనికుల్

* [illegible]

ఘోరనముల్ మృగేంద్రముల
బిట్టు గనుంగొనులీల నుల్కఁగన్. 271

తే. తాళసాలోన్నతంబును స్థూలతరము
యోగయోగార్చితంబును నైనధనువు
విఱిచి తత్ఖండములఁ గంసవీరభటులఁ
జదిపి నన్నయుఁ దానును జక్రపాణి. 272

వ. అంత హతశేషు లైన భటులు కంసు డగ్గఱి యిట్లనిరి. 273

ఆ. దీప్తపాండునీలదేహు లమానుషా
హీనసత్త్వు లిద్ద ఱేఁగుదెంచి
భటుల మూఁడుకోట్లఁ బరిమార్చి యాగీయ
ధనువు ఖండములుగఁ దునిమి రధిప. 274

ఆ. అబ్ధికూపములకు హర్య్యక్షములకు
ములకు క్షీరనీరములకుఁ గల్గు
నంతరంబును ద్విౕ యమ్మహాసింహాదు
రాశ్రములకు మాకు రాజవర్య. 275

వ. అని చెప్పిన విని కంసుండును క్రోధోద్దీపితమానసుండై దలపోయు
చుండె. 276

తే. అతనిపాలికి నారదుఁ డరుగుదెంచి
నర్హసత్కారమొంనరించి యనఘవర్య
వివ్రపితృమాతృబంధువిద్వేషబుద్ధి
యెట్టికారణమున నాకు నెలయ జెప్పుము. 277

తే. హరిహరాదులభక్తిఁ బాసి యూని
వనతటాకాదిభంజనపాంథ గోఅలేఁ
బాధకర్మలతో వైరి బరిభవించి
నామనం బేఁటి కిట్టిచందంబు నొందె. 277

చ. అన విని దేవమౌనివరుఁ
డాతని కిట్లనుఁ గాలనేమి నాఁ
జను దనుజుండ వీవు మును
సారసనాభునిచే హతుండవై
విను మిపు డుగ్రసేనపృథి
వీపతికిం దగ క్షేత్రజుండవై
యొనరితి కంసనామమున
నుగ్రబలాఢ్యుఁడవై ధరాధిపా. 278

ఆ. విప్రవిష్ణుబంధువిద్వేషణము ననా
చారజారచోరసౌహృదంబు
ప్రాజ్ఞమాతృపితృతిరస్కారణంబును
జారసంభవులకు సహజగుణము. 279

వ. నీవు జారజుండవు రక్కసుండవుం గావున నిట్టిదుర్గుణవిశిష్టుండవైతివి విష్ణుండు కృష్ణుండై జనియించి నిన్నుఁ దునుముట కరుగుదెంచినవాఁ డిందులకుఁ బ్రతీకారంబు విచారింపు మని తెల్పి నారదుం డరిగిన యనంతరం బాకంసుండు చాణూరముష్టికు లను మల్లులను గువల

యాపీడం బనుగజంబును గృష్ణవధార్థంబు నియోగించి
తానును మహోత్సేధసౌధం బారోహించి రామకృష్ణులం
బిలిపించిన. 280

ఉ. పేరులు రామకేశవులు
వింధ్యధరాధరబంధురంబు దు
ర్వారమదాష్టకాస్వితము
వారిజబంధుసుధాంశునిగ్రహో
దారవిధుంతుదగ్రహావి
ధాముహుమూర్ధ్వదిశాప్రసారణ
స్ఫారకరాంచితంబు నగు
సామజరాజముం గాంచి రయ్యెడన్. 281

ఆ. అమదావళంబు నాధోరణప్రియు
క్తమున దానవారి దాసవారిం
దడిసి బృంహితములం దారాపథం బెల్లం
బగుల నెదిరి మీఁది కెగయుటయును. 282

క. పుష్కరనయనుఁడు నిజకర
పుష్కరమునఁ గుంభమధ్యమునఁ బొడువ వెసన్
బుష్కరమార్గమునంటన్
బుష్కర మొగయించి తుండి భూస్థలి మొగ్గన్. 282

చ. వెలి పొకయింతలేక యుదు
పీరుఁడు వారణఘోరదంతముల్

పెటికిఁ దదీయపాలకునిఁ
బీఁచమడంచి నిశాటకోటి సం
దటిఁ జెగటార్చి యన్నయును
దాను మహోద్ధతి రంగభూమి న
త్తైటిపి నెదుర్చుమల్లుల వ
ధించి వసించిరి తద్ధరాస్థలిన్. 285

వ. ఇట్లల్పమృగంబుల సింహంబులుంబోలెఁ జాణూరముష్టి
కుల మడియించి రనంతరం బావోరులు వారల నుద్దేశించి.

ఉత్సా. వీర లాశ్వినేయు లొక్కొ విధుదినేశమూర్తులో
ఘోరరక్షోవినుందరుల్ ప్రమత్తనాగయానులో
భీరవీరు లిట్టివారె పృథ్వి నెన్న నిమ్మహా
పూరుషు ల్దలంప నాదిపూరుషోత్తమాకృతుల్. 286

మ. అని చంద్రోదయఘూర్ణమానజలధి
వ్యాఘోషలీలన్ జనుల్
ఘనులం దాలఖగాంకులం బొగడ న
క్కంసుండు హీనసామతిన్
దనయోధావళిఁ జీటి యాకుమతులన్
ఘట్టించి పొం ద్రోయుఁ డీ
వనసంచారులు మత్సమీపమున ని
ల్వం బాత్రులే కుత్సితుల్. 287

చ. అన విని దంష్ట్రతాడితను
    హాహి తెఱంగునఁ గ్రోధియై జనా
ర్దనుఁడు తనుఁ వెసం గదియఁ
    దావసృశానునిలీల వచ్చి న
య్యనఘునిఁ గంసుఁ డుగ్రునిశి
    తాసిఁ జలంబున వైచె వైవ దా
నిన కొని వానిమస్తకము
    నెట్టన దుంచె సరోజనాభుఁడున్. 288

వ. అంత. 289

క. సీరదవర్ణునిఁ బొడుచు
శారదనారదపటీరచంద్రాంశుసుధా
పారదనిభశుభవర్ణుఁడు
నారదముని నింగి నిలిచి నాట్యము సల్పెన్. 290

క. మధురాపురభేదనమున
మధుసూదనుఁ డుండె జనకమాతృయుతుండై
మధురత బాంధవులం గా
మధుగభిమతధనవితీర్ణిమహిమఁ దనుపుచున్. 291

సీ. అంత జరాసంధుఁ డాకంసవధయు శ్రీ
    పతి వసుదేవునిసుతుఁ డగుటయు
నిఖిలరాక్షసకోటి నెఱిఁ గూల్చు ననియు నా
    రదమునివలన సర్వంబు నెఱిఁగి

యేను మున్నుగఁ గృష్ణు నెదిరించి గెల్చిన
రాక్షసనివహంబు భ్రమరఁ గాంచు
నని తలంచుచు ననేకాక్షౌహిణీపరి
వృతుఁడై బలోద్ధత రేణుపటలి
కడిసి మిన్నును మన్ను నొక్కటిగ నదుక
దనుజవంశాటవీచ్ఛిదాదక్షురూక్షు.
నందనందనపరశువు సవ్యసమర
శాణమున వాఁడి గావించుజాడ నరిగె. 292

వ. ఇట్లరిగి మధురాపురంబు నిరోధించె నంత. 293

తే. ఫలము దునుకలు చేసి సపత్ను లిరువు
రొకట భక్షింప మాసవశకలయుగము
గలిగె జర యనునది వానిఁ గలయ నదుక
నట జరాసంధుఁ డనునాఖ్య నమరె నంత. 294

వ. అని నారదమునీంద్రుచే విని కృష్ణుండు. 295

ఆ. సింహబలుఁడు భీమసేనజరాసంధ
బకసుయోధనులు నపారబలులు
తుల్యసత్త్వు లగుటఁ దుంచు వీరల భీముఁ
డేను వీనిఁ దునుమ నేల యనుచు. 296

ఉ. రాముఁడు కేశవుండు మధు
రాపురి వెల్వడి యేఁగుచెంచి ను

త్రిపురసుధామరప్రహిత
ధన్వశిలీముఖమండలాగ్రము
[illegible]మిలదివ్యశస్త్రచయ
ముఖ్యయతూణశతాంగసంగతిన్
నొప్పుమపదంబునం డిగ న
యౌన్నతిం గైకొని రుద్ధతక్రియన్. 297

చ. పరబలవార్ధిఁ జొచ్చి యరి
భంజను లుగ్రగదాప్రకాండనం
ఖరగాసచక్రఖడ్గహాల
కార్ముకముక్తమహాశరాహతిన్
హారుల మతంగజంబుల శ
తాంగములన్ భటకోటులం బొరిం
బొరి నుఱుమాడి రక్తజల
పూరనదుల్ పరగించి రుక్కునన్. 298

క. రంగస్థలిఁ దగునటులకై
బం గమరఁగఁ జిత్రవేషరాజితు లగుచున్
రంగద్గతిమాతంగతు
రంగశతాంగతలిఁ జదివి రహి నాడి రటన్. 299

తే. కృష్ణకార్ముకనిర్ముక్త హేమపుంఖ
కాండములు వైరివీరనికాయకాయ

కాండములఁ జొచ్చు టొప్పును జండలీల
వామలూరుతతుల్ సొచ్చుపాము లనఁగ. 800

తే. మత్తదంతావళములు తామరసనరసి
నాడు తెఱఁగునఁ గ్రీడించి రమ్యహోత్మ
లభటాళి నిజాభిముఖ్యము భజించి
యగ్గిపై బడుశలభంబు లట్ల మఱియు. 801

వ. ఇట్లిరువదియక్షౌహిణులు నుగ్గాడి యంత భగ్నశాఖం
బైన వృక్షంబునుంబోలె నున్న జరాసంధునకుఁ గవిసి
ఘోరయుద్ధం బొనర్చి రందు బలుండు హాలముసలం
బులు పూని వానిం జెగటార్ప నుంకించి గగనవాణిచేత
నివారితుండై వాని విడిచి విజయుండు గైకొని పురంబు
ప్రవేశించె నంత. 802

తే. ఆజరాసంధుఁ డెప్పటియట్ల బలము
లెక్కుడుగఁ గూర్చుకొని యిర్వదొక్కమాఱు
సమర మొనరింప సైన్యంబు సమయఁజేసి
యతని నొక్కనిఁ బోనిచ్చు నచ్యుతుండు. 803

వ. ఇట్లు ధారుణీభారంబు నివారించుచు వారిజాక్షుండు
మధురానగరంబున నున్నంత నొక్కనాఁడు నారదుండు
కాలయవనునియొద్దకుం జని యతనిచేఁ బూజితుండై
యిట్లనియె. 804

క. జనకుఁడె గురుఁడుం దైవము
జనకుఁడె సద్బాంధవుండు జనకాజ్ఞాపా
లన మొనరించుచు మెలఁగిన
యనఘాత్ముఁడు పుత్త్రుఁ డనఁగ నలరుం ధరణిన్. 805

ఆ. క్షితి నపుత్త్రకునకు గతి లేదు సౌఖ్యంబు
నొందఁ డెందునైన నిందఁ జెందుఁ
బుత్త్రవంతుఁ డఖిలపూజ్యుండు వానికి
నిదియె త్రిదశలోక మెట్టెఁగికొనుము. 806

ఉ. యాదవు లాత్మవంశగురు
నాథ్యుని గర్గమునీంద్రుఁ జూచి యి
వ్వేదజడుండు షండుఁ డవ
విత్రితగాత్రుఁడు వీనిముట్టఁగాఁ
గాదు నిరర్థకుం డఖిల
కర్మబహిష్కృతుఁ డంచు నార్యమ
ర్యాదఁ దొలంగి మత్తు లయి
హాస్యరసోక్తిఁ దిరస్కరించినన్. 807

వ. ఇట్లవమానితుండై. 808

క. గర్గుం డాయాదవులన్
దుర్గుణవంతు లని వారి్ఁతు శ్లిక్షింప జగ
త్సర్గస్థితిలయకారణు
భర్గున్ మది నిల్పుకొని తపం బొనరించెన్.. 809

తే. దినదినము లోహచూర్ణంబుఁ దినుచు నిట్టు
లుగ్రతప మాచరింపఁగ నుగ్రుఁ డింపు
దవులఁ బ్రత్యక్ష మగుచు యాదవులఁ ద్రుంచు
నాత్మజు నొసంగె నమ్ముని యాత్మఁబొంగ. 810

క. గర్గుం డట దాసీసం
సర్గం బొనరింప నీవు జనియించితి దు
ర్మార్గుల యదుకులజన్ముల
దోర్గర్వ మడంగఁజేయ ధూర్జటికరుణన్. 811

తే. అంత ననపత్యుఁ డగు నొక్కయవననృపతి
మనుప నటఁ గాలయవనసమాఖ్యఁ జెంది
తీవు జనకునియాజ్ఞ దదీయభక్తిఁ
జలిపి కీర్తి వహింపుము శాశ్వతముగ. 812

తే. యదుకులంబున శ్రీకృష్ణుఁ డనఁగఁ బుట్టి
మధుర నున్నాఁడు దానవమదవిభేది
కంసుఁ దునిమె జరాసంధుగర్వ మడఁచె
నిపుడు శిశుపాలుఁ జెగటార్ప నిచ్ఛగించె. 813

వ. యాదవవినాశంబునకు గర్గునివలన జనియించిన మహా
బలుండవు యాదవులు మధురాపురంబునఁ గృష్ణపాలి
తులై యున్నవారు వారిని జయింపు మని చెప్పి నార
దుం డరిగిన. 814

చ. యవనుఁడు క్రోధదీప్తుఁ డగుచు
యవనవీరులు మూఁడుకోట్లతో
జవగతి వచ్చె సాగరము
చందమునన్ మధురాపురంబుపై
నవల జరాసుతుండును మ
హాబలసంవృతుఁడై కడంగి వె
న్దవులఁగ సర్వయాదవక
దంబములం దమియించునీసునన్. 815

సీ. అతఁడు గర్గాచార్యసుతుఁ డుగ్రుఁ డనుచు శ్రీ
ధన్వుఁ డాత్మ నెంచి యుద్ధవునిఁ జూచి
విప్రకోప మనిష్టవిధికి హేతువు పరి
హాసంబు సేయంగ నగునె వారి
యాదవు లెల్లఁగ నుపహసించిరి గర్గ
నాయన కోపాగ్ని యవనరూప
మున వచ్చె నే వీనిఁ దునిమినఁ గినియు న
మ్మునివరుం డేక వీనిఁ దునుమకున్న
యాదవులఁ బిల్కుమార్చు నీయవనుఁ డేచి
యాజరాసుతుండును వచ్చి యాజి కొనరె
దీని కెయ్యది నీతి చింతింపు మనిన
నుద్ధవుం డిట్టు లను మధురోక్తు లమర. 816

వ. దేవా నీ వెఱుంగనియర్థం బెయ్యది భవత్సన్నిధానంబున

సమరాచార్యుండును బలుక సముద్ధుండై రైనను జెప్పెద.

ఆ. నీలవర్ణ మధుర నీ వుండి యీరాజ రా
తనయుం గోడం ఖోరం దగవు గాదు
కాలయవను నీవు ఖండింప వలవదు
గర్గకోపవహ్ని గలయు నలము. 818

వ. పదంపడి చేయవలసిన కార్యంబు సేయుం డనిన మెచ్చి
యుద్ధవునిం దనబహిఃప్రాణం బని మన్నించి నంత. 819

చ. వననిధిమధ్యదేశమున
ద్వారక యను పురి సంఘటింపు మీ
వని యదునందనుం డడు దన
కానతియిచ్చిన విశ్వకర్మ యు
వ్వననిధినూత్నరత్నముల
వారణం గైకొని చిత్రలీల నే
పున రచియించెం బట్టణము
పూర్వతరం బయి డంబు మీఱంగన్. 820

చ. అది తగు దేవదానవదు
రాసదహాటకవప్రదీప్రముం
సదనమణిప్రభాస్తమిత
సాంద్రనిశాతిమిరక్రమంబు శా
రదశశికౌముదీవిశద
రత్నవితానవిరాజితంబు న

భ్యుదితరవిప్రభాచ్ఛమణి
పుష్కలతోరణమండితంబు లై. 821

క. స్వర్గమునకంటె మిగులు ని
సర్గవిభావైభవమున జనములు గొలువన్
వర్గత్రియి యరుదే యప
వర్గంబును సంఘటించు ద్వారక యెపుడున్. 822

ఉ. ఆపురిసౌధవీథుల వి
హారము సల్పు విలాసినీమణుల్
పావలచేతినూనియల
పాటునఁ గాళిమఁజెందె నంచు న
భ్రాపగలోని పద్మరజ
మాళశిఖింబముమీఁద రాచి తా
రేపున నిత్యఁ జూచుఁతతి
నేమఱుపాటునఁ బోవు చంద్రుఁడున్. 823

తే. చంద్రశాలల విహరించు చంద్రముఖుల
జడలయందంబు వీక్షించి చంద్రసూర్యు
లడఁగి యడఁగియుఁ బోవుదు రప్పురమున
బహువిధుంతుదతనులతాభ్రాంతు లగుచు. 824

క. ఆరవిసోములు చనుటకు
ద్వారంబులు రెం డమర్చి వరణమున కలం

కారార్థంబుగ వెండియు
ద్వారద్వితయంబు త్రిదశవర్ధకి నిల్పెన్. 825

తే. యంత్రపాంచాలికాతతి కమరసతులు
గగనసరిదబ్జకలికలు గానుకిచ్చి
మేడలకుఁ జేర నవియు మాటాడకునికి
విన్ననై చన నగుదు రవ్వీటినతులు. 826

చ. అరుణమయూఖబింబము ర
యంబున నంబరవీథి నేఁగఁ ద
త్పురవరసౌధకేతుహతి
బొందునఁ జిల్లులువోయెఁ గానిచో
నరు దగునట్టి ఘోరసమ
రావనియందు నవార్యశౌర్యులై
పరగిన యోధబృందములు
పల్మరు దూఱఁగ దారిగల్గునే. 827

మ. అగరూద్యద్ఘనధూపధూమ మిభచ
ర్మాచ్ఛాదనప్రక్రియన్
మిగులన్ స్వర్ణది శీర్షసన్నిధిగ నె
మ్మిన్ శోణమాణిక్యకుం
భగణప్రాంశురుచుల్ జటాపటలిగాఁ
బ్రత్యక్షభర్గాకృతిన్

మగరామేషలు తత్పురాంతరమునన్
భాసిల్లు సచ్ఛచ్ఛవిన్. 328

సీ. పరిఘజలంబు లాడఁ జని
పన్నగకన్యలు డేలి యిచ్చు సుం
దరమణిహారము ల్గొని ము
దంబున సౌధము లెక్కి సౌరసుం
దరులకు నిచ్చి వారొసఁగు
నాకమహీజసుమాళి భోగిసుం
దరులకు నిత్తు రిం పమరఁ
దత్పురకాంతలు మైత్రి పెంపునన్. 329

తే. తత్పురోద్యానవాటికాంతరమహీజ
వితతి యొప్పుదు సుమముల విఱ్ఱవీఁగ
మగుడ దోహదధూపము ల్మగువ లిడుదు
రానకమినొక్కొ కడు ముగ్ధ లగుటనొక్కొ. 330

క. వరపద్మవితరణంబున
గురుకవితతి మనిచి మధురగుణసంగతిచే
సరసులు సరసులక్రియ సు
స్థిరగతిఁ బురి నమరు సచ్ఛజీవనమహిమన్. 331

వ. ఇట్లత్యంతరమణీయంబుగాఁ బురంబు నిర్మించిన. 332

తే. మధుర మున్నజనంబు లేమఱి సుషుప్తిఁ
జెంద వారల ద్వారకఁ జేర్చు మనుచు

యోగివంద్యుండు హరి నిజయోగమాయ
కానిపించిన నదియును నట్ల చేసె. 883

వ. మధురావాసు లందఱు ద్వారకానగరంబున సుఖంబున
నుండి రంత ననంతుండు జరాసంధునితోఁ బోర బల
రాము నియోగించి తా నయ్యవనునిం దలఁపడి కొండొ
కదడవు సమరంబుసేసి యోడినతెఱంగునం బఱచి
ముచికుందుం డను రాజర్షి నిద్రించుచున్న గుహఁ జొచ్చి
యం దొకకోణంబున డాఁగి యుండె వాఁడును వెను
వెంటన తగిలి యాగుహలోని కరిగి నిద్రించుముచికుం
దునిం గాంచి ముకుందుండకాఁ దలంచి. 884

క. ఓరీ యాదవ నాతో
ఘోరాజి యొనర్చి యలసి కూర్కెదవే యి
ద్దారుణగుహ నాముందట
నేరీతిం బఱవవచ్చు నెఱుఁగవు కంటే. 885

క. అని నిజపదహతిచే న
య్యనఘునిఁ దాఁచుటయు నాతఁ డప్పాటన మే
ల్కని యలిగి చూడ వాఁ డం
తన భస్మీభూతుఁ డగుచు ధారుణిఁ ద్రెళ్లెన్. 886

ఉ. అంతట శంఖచక్రధరుఁ
డాతునకుం దఱిఁ గౌస్తుభప్రభా ..

కాంతదిశాంతుఁడై నిలువఁ
గన్గొని చాఁగిలి మ్రొక్కి లేచి దై
త్యాంతక కృష్ణ యాదవకు
లాంబుధిపూర్ణసుధామయూఖ శ్రీ
కాంత భవత్పదాబ్జములు
గాంచి కృతార్థుఁడ నైతి నీశ్వరా. 337

వ. అని వెండియు నమ్ముచికుందుండు. 338

తే. జలచరక్రోడహరివటుజామదగ్ని
కమలహితకులబలజినకల్కిముఖ్య
దివ్యమూర్తులు ధరియించి దితిజసమితిఁ
జమపుపోఁద్రోచు నీకు మ్రొక్కెద ననంత. 339

క. వారిధరవర్ణ పరమా
ధారా కుక్షిస్థలోక తామరసాక్షా
వారినిధిశయన హరి గిరి
ధీరా రక్షింపు మమ్ము దితిజవిపక్షా. 340

క. కంసాంతకాయ నిర్జర
సంసన్మకుటమణివిహితచరణాయ యదూ
త్తంసాయ మునిమనోబ్జరి
రంసాభృంగాయ కృష్ణరాయ సమస్తే. 341

వ. అని వినుతింప మెచ్చి హరి
యమ్ముచికుందునిఁ జూచి నీమనం

ఋనఁ గల కోర్కిఁ జెల్లు ముది
పొందుగ దుర్లభమైన నిత్తు నా
విని నిను నిట్లు గాంచియును
వెండియుఁ గోరిక యెట్లు గల్గు నో
వనజదళాక్షుఁ డైన నప
వర్గ మొసంగి కృతార్థుఁ జేయవే. 842

వ. అనిన హరి యిట్లనియె. 843

తే. జ్ఞానమునఁ గాని ముక్తి పొసంగనేర
దీవు క్షత్త్రియుఁడవు మృగయావినోద
మహిమఁ బెక్కుమృగంబుల మన్నిగొంటి
వకట హింసాపరుండు మోక్షార్హుఁ డగునె. 844

తే. మద్యమాంసాశనులకుఁ బ్రియమతి రాజ
తతికిఁ గైవల్య మబ్బునే ధర్మశీల
శాంతిదాంత్యాదియుతులకు సాత్త్వికులకు
నతులవైరాగ్యమతులకు నబ్బుఁగాక. 845

వ. అది గావున నాదర్శనంబు గల్గుటంజేసి నీకు జన్మాంతరం
బున ముక్తి గల్గు నని యానతిచ్చిన నమస్కరించి ముచి
కుందుండు బదరికాశ్రమంబునకుం జనియె జరాసంధుం
డును హరిం బరాజితుంగాఁ దలంచి నిజస్థానంబునకుం
బోయెఁ గృష్ణుండును రామసహితుండై వచ్చి ద్వారకా
పురంబును బ్రవేశించె నంత కలహప్రియుం డైన నారదుం

డొక్కనాఁడు శిశుపాలునొద్దకుం జని సత్కృతుండై
యుట్లనియె. 346

చ. గుణవతియున్ మనోరమయు
గుర్వనుకూలినియున్ మనోజ్ఞభా
షిణియును సుందరాంగియు సు
శీలయు బాలికయుం బతివ్రతా
మణియును నైన భార్య గల
మానవుఁడే శుభవంతుఁ డట్టి ల
క్షణవతి లేని హీననరు
జన్మము నిష్ఫల మెన్ని చూచినన్. 347

సీ. వినుము కుండినపురంబున భీష్మనరపతి
పుత్త్రి రుక్మిణి యను పువ్వుఁబోఁడి
గలదు సాక్షాల్లక్ష్మి కై వడి సర్వల
క్షణలక్షితాంగి యక్కాంతఁ బెండ్లి
యై కృతకృత్యుండ వగు మని నారదుం
డాశీఁగించి చన నమ్మహీశుఁ డపుడ
బంధువర్గంబులఁ బనిచి యక్కన్నియ
నడిగించి తత్సోదరానుమతిని
నెల్లి లగ్నం బనుచు నిశ్చయించి కదలి
తను జరాసంధముఖ్యమిత్త్రవ్రజంబు

బలసి చనుదేర కుండినపట్టనంబు
జేరి వైవాహికోత్సవశ్రీఁ దనర్చె. 848

వ. నారదుండును రుక్మిణీదేవిసన్నిధికిం జని యిట్లనియె. 849

చ. తగినమగండు నీకు నని
తా మునితాపహరుండు కృష్ణుఁ డా
నగధరుఁ బూర్ణశీతకిర
ణప్రతిమాననుఁ బీతవాసు న
త్యగణితచిద్విలాసు జల
జాయతలోచను బంధమోచనుం
దగ వరియింపు మింక నొరుఁ
బాపకరుణ్ వరుఁ గోర నేటికిన్. 850

వ. అనిన విని రుక్మిణి మున్నె కృష్ణునిం గోరియున్నదిగావున
నద్దేవముని కిట్లనియె. 851

క. ద్వారకకుం జని నారద
సారదయాప్రేమ వెలయ జలజోదరుఁ గం
సారిం గృష్ణునిఁ గని నా
కోరిక వచియించి యతనిఁ గూర్పుము నన్నున్. 852

తే. ద్విరదపతిఁ గాచె వైకుంఠపురి వసించి
తనిపెఁ దలిదండ్రులను గంసుఁ దునిమి వైచి
రావణునిఁ ద్రుంచె జానకీరమణిఁ బ్రోచె
హరికి ననుఁ గాచు టరుదె సంయమికులేశ. 853

క. అని నిజకుచమధ్యస్థిత
ఘనముక్తాహార మపుడు కంజాతాక్షుని కి
మ్మని యొసఁగి యనుప నారద
మునియుం ద్వారకకు నేఁగె మోద మెలర్పన్. 354

ఉ. నీరజబంధుబింబకమ
నీయతనుద్యుతి చెంగలింప న
న్నారదుఁ డేఁగుదెంచి యదు
వందనుఁ గన్గొని యర్ఘ్యపూజ లిం
పారఁగఁ గాంచి రుక్మిణికి
నాత్మఁ బొసంగినకోర్కెఁ దెల్పి తా
నారమణీమణిప్రహిత
హార మొసంగె నుదారవైఖరిన్. 355

ఉ. హరియును గంఠదేశమున
నామణిహారముఁ దాల్చె రుక్మిణీ
తరుణిఁ గవుంగిలించినవి
ధంబునఁ దత్తరళోత్తమంబు త
ద్గురుకుచకుంభసంకుమద
కుంకుమపంకసుగంధబంధుర
స్ఫురణము నొందుటన్ విరహ
పుష్కలతాపము దీఱఁజేయఁగన్. 356

ఉ. ఆమునివర్యుఁ డంత జల
జాయతలోచనుతోడఁ బల్కె స
ద్భామిని నగ్రిజుండు శిశు
పాలుని కీయఁ బ్రతిజ్ఞనేయఁ దా
నామున నట్లు పెండిలికి
నాయితమై యతఁ డేఁగె నోయదు
గ్రామణి సంతసంబున జ
రాసుతముఖ్యనృపాలకోటితోన్. 857

తే. దేవ యాచంద మెఱిఁగి యాడేవి యొక్క
పలుకు నీ కెఱిఁగింపంగఁ బనిచె ననిశ
హారికి నప్పలుక్కు వినుతమి యల మోఁ బతికిఁ
దరుణిపలుకులు భువిసుధాధార లగుట. 858

సీ. దండకాటవిలోన దయ నానతిచ్చిన
పలుకులు వాటింపు పద్మనాభ
కులదేవయాత్రకై గుడికి నే తెంచి నే
సంటికఁ బూజింతు నప్పు డరసి
కడిఁది సింగము జంబుకమ్ములఁ జోఁదోలి
యాత్మభాగము గొనునట్లు వచ్చి
భూపాలకుల నెల్లఁ బోఁద్రోలి నన్నుఁ బ
రిగ్రహింపుము దేవ కేప వచ్చి

యనుచు సద్ద్విసందేశ మమరమూని
తెలుపఁ బులకాంచితాంగుఁ డై జలజనేత్రుఁ
డప్పుడు గరుడనిపై నెక్కి యతఁడుఁ దానుఁ
జనియెఁ గుండినపట్టనంబునకుఁ బ్రీతి. 359

తే. అంత బలరాముఁడును జతురంగసైన్య
కోటి గొలువఁగ వెన్నునిఁ గూడ నరిగెఁ
గృష్ణుఁ డవ్వార్త యప్పుడు రుక్మిణికిఁ దెలుప
నారదునిఁ బంచి కుండిననగరి సొచ్చె. 360

క. వనజేక్షణునకు నెదురుగఁ
జని తోడ్తెచ్చెన్ విదర్భజనపతి వినయం
బునఁ దనుఁ గృతకృత్యునిఁగా
మనమునఁ దలపోయుచును సమగ్రప్రీతిన్. 361

సీ. అభ్రంకషస్ఫటికాశ్మవప్రంబుచే
విధుమణిప్రాసాదవితతిచేత
జాతరూపనిబద్ధసదనబృందంబుచే
నవ్యముక్తావితానములచేత
నాగవల్లీదళపూగీఫలాళిచే
రమణీయమణితోరణములచేత
బహుళవస్తుసమృద్ధిపణ్యవీథికలచేఁ
బ్రవిమలకమలాకరములచేత

నందనోద్యానతులితవనములచేత
సమితచతురంగవాహినీసమితిచేతఁ
దత్పురమతల్లి సురపురితల్లి యనఁగ
నంత యదుకాంతు నద్భుతాకారింతుఁ జేసె. 862

తే. దేవమునియును రుక్మిణీదేవితోడ
దేవదేవుఁడు వచ్చినతెఱఁగుఁ దెల్పి
హర్ష వారిధి నోలార్చె నంతఁ బౌర
తరుణు లుత్కంఠ గదుర సౌధమ్ము లెక్కి. 863

ఉ. శ్యామలకోమలాంగు జల
జాతదళాయతనేత్రుఁ గౌస్తుభ
శ్రీమణిశోభితుం బురుష
సింహునిఁ గాంచనవాసు వీరల
క్ష్మీమహనీయుఁ గృష్ణుఁ గని
శ్రీరమణీమణిఁ బోలు రుక్మిణీ
కామిని కీవిభుండు దగుఁ
గాంతయు నీతనిపత్ని గాఁదగున్. 864

తే. ఇద్దఱకుఁ దుల్యసౌందర్య మెంచిచూడఁ
దగినదాంపత్య మిదియ యుద్ధరణిలోన
నీపతీమణిరూపవిలాసలక్ష్మి
కితఁడె తగినమగండు పర్వేందువదన. 865

వ. అని చెప్పికొని రంత పౌరలోక వివిధ రాజు లెల్లరు రుక్మి

ణీహరణంబునందు నిరాశులై రి హరియును రుక్మిణిచేసి నసమయంబు ప్రతీక్షించుచుండె నంత. 366

ఉ. ఆమఱునాఁడు రుక్మిణియు
నర్హవిధిం గయిసేసి యుబ్బునం
గామునిపూజ్యరాజ్యరమ
కై వడి వచ్చెఁ గడానిపల్లకిన్
సామజరాజవాజిభట
సంఘ మసంఖ్యము గొల్చి రా సఖీ
స్తోమసమేతయై త్రిపుర
సుందరిమందిరసీమ చేరఁగన్. 367

సీ. పూర్ణచంద్రోదయఘూర్ణమానార్ణవ
ధ్వనుల వాదిత్రనిస్వనము లెసఁగఁ
బణ్యపుణ్యాంగనల్ ప్రస్తుతు లొనరింప
సన్యోన్యసమ్మర్ద మరయ కాత్మ
సుందరవదనారవిందవీక్షానంద
కందాత్ము లగున్నృపనందనాళి
కట వేత్రహస్తపరిహారవారచ్ఛిన్న
హారముక్తామణుల్ తార లట్లు

వింత గొలుపంగ నయ్యాదుకాంతుఁ దనదు
స్వాంతమున నిడి దేవినిశాంతమునకుఁ

గాంత వచ్చె నఖిజనాక్రాంత యగుచుఁ
గాంతతరలీలఁ గంతుపూబంతివోలె. 868

క. దేవళము సొచ్చి యపు డ
ద్దేవి యుచితనియతి వెలయ దృఢతరభక్తిన్
దేవోపచారముల న
ద్దేవిం బూజించి ప్రస్తుతింపందొడఁగెన్. 869

చూర్ణిక. జయజయానితంబబింబలంబిసింహాసనస్తనభ్రమభ్ర
ద్వేణీబంధనిధ్యానయోగసముద్యోగ సమాకులగళత్సుధా
రసవతంసితసుధామయూఖరేఖాంశుసంవృతమేదురమేచక
కచనిచయభారే ముఖారవిందసౌందర్యకల్లోలినీవలమాన
మీనమిథునవిలాస విలోలకర్ణాంతాయతనయనతరంగిత
కరుణాసారే సమంతతోన్నతకేశపాశధ్వాంతసంతానాగ్రి
యాతిపరిబద్ధతరుణారుణారుణకిరణోత్తమలీలాలసత్సీ
మంతసిందూరరేఖాపరిధానే, బంధూకపరిసూనారుణ
పరిధానే, రాకాశశాంకవిజయనిజసుషమాసమావృత
తత్కీర్తిప్రతాపడంబరవిడంబినాసామౌక్తికశోణమాణిక్య
తాటంకప్రభావిభాసితవదనే, సారఘుసనారవీటికాపాటల
దాడిమీబీజవిలాసభాసురరదనే, ఆతామ్రమదచ్ఛదా
భరణచ్ఛవిచ్ఛటాన్యక్కారాంగీకృత పార్శ్వద్వయసేవక
భావపరివాళపల్లవతల్లజ శంకాకృదభంగుర పాటలిమ గంగ
న్మృదులబాహులతాకలితే, వరాభయపాశాంకుశవర్తికా.

తామరసాతిలలితే, సాధకయూథదారిద్ర్యవిద్రావణానల్ప
విశ్రుతైశ్వర్యకల్పనాకల్పవల్లీమతల్లికే, జంభారికుంభి
కుంభగరిమకుచకుంభభారసముత్పదసన్మధ్యవల్లికే, గభీర
నాభీసరోవరశ్యామరోమావళీకుల్యాసముద్భూతడిండీర
ఖండమండలీసౌభాగ్యసందేహాకృత్తారహారభూషితే, హ్రా
ల్లేఖామనుపఠనతత్పరమునిజనసమస్యాశోషితే, అపంగ
మంగళశంఖలావణ్యధురంధరబంధురకంధరాబద్ధదేవచ్ఛం
దాదిముక్తావళీసమ్మిళితమాంగళ్యసూత్రే, పత్రపాశ్యాగ్ర
పద్మరాగమణిప్రసరత్ప్రభాభ్రమదకోకనదచ్ఛాయానము
ద్దీపితనిటలభాగాంచన్నేత్రే, రత్నాకరమేఖలానగరిమధురీణ
శ్రోణీఫలకసమంచితరత్నాకరమేఖలాభాళకళ్యరుచికమ
నీయే, చంద్రికాదరహాసభాసురముఖచంద్రశోభాయమా
ణీయే, స్తంబేరముకుంభస్థలద్వైధనిర్వ్యాజసాధ్వనిజఘనాభ
వైభవసమాత్తద్విజయవిభాసితసుస్నిగ్ధరంభాస్తంభసము
ల్లసదూరులతే, పద్మాసనదళకమలమార్దవ్యశ్యాసీనపదాశిత
యుతే, జగత్త్రయవిజయోద్యమమకరధ్వజకాళశోణమణి
తూణవిభ్రమభృన్మంజుజంఘాప్రకాండే, చండముండా
ద్యఖండాఖండలారిచండదోర్దండఖండనప్రవీణబాణకాండే,
పురందరసుందరీముఖ్యబృందారకదారబృందచికురనికర
ఘటితరాజీవరాగమణిగణనీరాజితాంఘ్రినీరజాత గుంజ
న్మంజుమంజీరవిరాజితే, ద్వాదశదళాంచదనాహతకమల

సపర్యాచతురసమయమతనిరతపరిపూజితే, కలకంఠకుల
కంఠ కాకలీచంచత్పంచమస్వరప్రపంచితవిపంచీక్వణనకా
లోచ్ఛ్వదరణన్మణికంకణాంకితకరసరసిజకాంతికాంతే, యో
గీంద్రస్వాంతైకనిశాంతే, సుధాసింధుమధ్యభద్రకల్పద్రుమ
రాజిరాజన్మణిద్వీప చింతామణి సుందరమందిర విహారిణి,
శుంభనిశుంభ విదారిణి, శర్వదసర్వరవిలాసరంజితమహే
శ్వరి, సకలభువనేశ్వరి తే నమస్తే నమస్తే నమః. 870

ఆ. అనుచుఁ బ్రస్తుతించి యార్య! నాకార్యంబు
సంఘటింపు మనుచుఁ జాఁగి మ్రొక్కి
కుండినేంద్రతనయ గుడిలోన వెలువడి
వచ్చె వెంచ్చి యెల్లవారుఁ జూడ. 871

క. అటమున్న రామకృష్ణులు
చటులధ్వజినీకదంబసహితు లగుచు న
చ్చట నిల్చిరి ద్విరదసమ
త్కటగతిఁ దద్రాజకన్యకాగ్రహణేచ్ఛన్. 872

ఆ. తరుణి మరలి వచ్చుతఱిఁ జూత మనుచు రా
జన్యు లెల్ల నాత్మసైన్యసమితి
గొలువ నిలిచి రంత మొలుపుగఁ దొలకరి
మెఱుపుచంద మమర మెలఁత వచ్చె. 873

మత్త. వ్యోమయానము లెక్కి నిర్జర
యూథముల్ గగనస్థలిం

చేసెను నిల్చి కసఁగా సురారివి
ఖేది కృష్ణుఁడు రాజక
న్యామణిన్ వెసఁ బట్టి తెచ్చి శ
తాంగసంస్థితఁ జేసె న
బ్భూమిపాలకు లెల్ల చిత్రిత
పుత్రికాకృతి నుండఁగన్. 374

ఉ. అప్పుడు చూచి భూమిపతు
లాత్మలఁ గ్రోధ మబాధలీలచే
నుప్పతిలంగ రాదవుఁ డ
యో నృపకన్య గ్రహించె బల్మి నే
మిప్పుడ వీనిఁ జుట్టుకొని
యాతర్పణిన్ విశిఖింపకున్న చో
నొప్పమి వచ్చు నుగ్రరణ
యోధుల కూరకయుండఁ జెల్లునే. 375

క. గెలిచిన భీష్మకకన్యక
గలుగుఁగా వడసినను ద్రౌదివకాంతిలతో స
చ్చలు చెలిమి గలుగు మనకిఁకఁ
దలఁకఁగ నేమిటికి కూరతరులకు ననికిన్. 376

తే. సమర కుశలరిపు జాలని క్షత్రియుండు
నాత్మకర్మంబు సల్పని యవనిసురుఁడు

కడిఁది పరలోకసౌఖ్యంబుఁ గాంచలేరు
వసుధ నిర్గంధకుసుమముల్ వార కారె. 877

వ. అని సమయంబు చేసికొని యుద్ధంబునకుఁ గవిసి రంత. 878

తే. బలుఁడు గృష్ణునిఁ జూచి యుప్పదఁలిఁ గొనుచు
నీవు ముందఱ నేఁగు మే నిపుడు వీరి
గర్వ మడఁచెద లాంగలాగ్రప్రహతుల
గోరఁ జేరదు పనికిని గొడ్డశేల. 879

సీ. అని పల్కునంతలో నభియాతివీరులు
గదిసి గదాశూలఖడ్గబాణ
హతుల నొంచుచుఁ జుట్టు నలమిన బలకృష్ణు
లాబలంబులతోడ నని యొనర్చి
యందఱఁ దెగటార్చి యట జరాసుతశిశు
పాలాదినృపతులఁ బాఱఁ దఱిమి
రంత భీష్మకనందనాగ్రణి రుక్మి యం
డ్యదుపతిపై రోష మడర నలిగి
బవర మొనరింప దేవకీపట్టి వాని
గర్వ మడఁగించి పెడకేలు గట్టివైచి
విశిఖ మొక్కటి గొని వాని విశిఖుఁ జేసెఁ
జెలువగవు మోముఁదమ్మిపైఁ జిగురులెత్త. 880

వ. అప్పుడు రుక్మిణీదేవి హరి వానిప్రాణంబుల కలుగు నని
శంకించి యిట్లనియె. 881

తే. ఈతఁ డపరాధి యగు నైన నితని మనిచి
భ్రాతృభిక్ష నా కొసఁగుము పద్మనేత్ర
సాపరాధుల రక్షించు టరుదు గాక
యనపరాధుల రక్షించు టవని నరుదె. 882

క. అని రుక్మిణి ప్రార్థింపఁగ
వనజాక్షుఁడు వల్కె వీని వైరూప్యయుతున్
గొనిచనియెద ద్వారకలో
ఘనతర కేళీమృగంబుగాఁ జేయుటకున్. 883

క. పాలసుఁడై యీతఁడు శిశు
పాలునకుం హితముఁ గూర్చి పలుమఱు నన్నుం
గేలి యొనరించె నైనను
బాలింపుదు వీని నీదుప్రార్థన నబలా. 884

వ. ఇట్లు పల్కుచుండె నంత. 885

చ. హలియును నంతలోన నభి
యాతిబలంబులఁ బిల్కుమార్చి యా
జలజదళాక్షుఁ జేరఁ జని
చయ్యన రుక్మినిఁ గాంచి కృష్ణ యి
బ్బలియుని నీగతిం వికృత
భావునిఁగా నొనరింపఁ జెల్లునే
యులిపి నటంచు బంధనము
లూడిచె సాంత్వనపూర్వకంబుగన్. 886

వ. ఇంక హరితోడ సన్నద్ధుండై విగ్రహింపవచ్చు మని యనిచిన
వాడునుం బోయె నంతట గృష్ణుండును రుక్మిణీబలభద్ర
సహితుండై నిజబలంబులు గొల్వన ద్వారకకు వచ్చి
కృతం బైన ద్వారశ్రీని బ్రవేశించి కవిగాయకవంది
మాగధస్తుతిరవంబును శంఖభేరీమృదంగకాహళవీణావేణు
ప్రముఖవాద్యనినాదంబులును నేకీభవింప నడనడ గణికా
సహస్రంబులు లాస్యంబు లాచరించుచు వేగుపౌర
స్త్రీలు కుసుమవర్షంబులు వర్షింప నిజమందిరంబున కేగు
దెంచి దేవకీవసుదేవులకు నమస్కరించి రుక్మిణీ బరిణ 887
యంబు గావించి యుండునంత.

సీ. పాకారిముఖ్యదిక్పాలకుల్ వసువులు
గంధర్వనాగయక్షవ్రజంబు
వామదేవవసిష్ఠవాలఖిల్యసనంద
నాత్రిగౌతమనారదాదిమునులు
నట మేనకానసూయారుంధతీముఖ్య
దివ్యపతివ్రతాస్త్రీగణంబు
చిత్రరేఖాఘృతాచీపుంజికస్థలా
రంభాదినిఖిలాప్సరఃప్రతతియు
నవనిఁ గల రాజపుత్త్రులు నవనిసురులు
హరితలంపున వైకుంఠపురమునుంబు.

నిర్మలము విశ్వకర్మవినిర్మితంబు
నైన ద్వారక కేతెంచి రర్థిఁ గతులు. 388

వ. అప్పుడు మహావైభవంబున గర్గానాత్మ్యానుమతంబున
కృష్ణుండు రుక్మిణీదేవిం బాణిగ్రహణం బాచరించి యనం
తరంబ వైవాహికోత్సవదిదృక్షాసమాగతసురమునిభూ
సురభూపాలకాదిసకలజనంబుల జాంబూనదాంబరహార
మణిభూషణాన్నోదకాదిదానంబులఁ దృప్తులం గావించి
యుడుగర లొసంగి నిజస్థానంబుల కనిచి యంతఁ 389

చ. హరుఁడును గౌరియుం [illegible]
మాద్రియు మేనయు వార్ధియుం బరి
ద్వారయునుబోలెఁ గృష్ణుఁడును,
[illegible] రుక్మిణీ
తరుణియు సంతతంబును ము
దంబునఁ గేళిరసైకలోలతం
గర మనురక్తి సౌఖ్యరమఁ
గాంచి వసించిరి ద్వారకాపురిన్. 390

వ. అనిన నైమిశారణ్యు లనంతరకథావృత్తాంతం బెట్టిదియ్యె
నని యడుగుటయు. 391

శా. దుగ్ధాంభోధినిమంగనంగతపలాం
ధోపిరశ్రీరక్షోర్మిసం

---

* [illegible]

దిగ్ధాపాటలకైటభారిశర వృ
క్ష్మాభృన్మహాకార్ముకా
దృగ్ధామాహతసూనసాయక తను
శ్రీఖండపంకాంకిత
స్నిగ్ధస్వచ్ఛశరీరతోషితభవా
నీమానసాంభోరుహా. 892

చతుర్విధకందము.
గోరాజగమన దురితవి
దారా వారాశితూణ దక్షమఖారీ
తారేశమకుట హార ఫణి
హారా నీరేజకాండహర భవదూరా. 893

స్వాగత. ముగ్ధచంద్రధర ముక్తిద వ్యాఘ్రా
స్పృగ్ధరాపట విరించనశీర్ష
స్రగ్గుణీన భవజాలతమిస్ర
ప్రాగ్ధరోదయవిభాకరమూర్తీ. 894

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యోదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కందపురాణంబున ధర్మఖండం
బను ప్రబంధంబునందు
షష్ఠాశ్వాసము.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

సప్తమాశ్వాసము

శ్రీరమణీశ్వరనయనాం
భోరుహపరిపూజితాంఘ్రిపుష్కరనయన
శ్రీరంజితభువనాథ యు
మారమణీసంగతాంగ మల్లయలింగా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రఖ్యాతుం డగు సూతుండు శౌనకాదిమునుల కిట్లనియె నక్కాలంబున సత్రాజిత్తుం డనురాజు సూర్యునింగూర్చి పరమదుష్కరం బగుతపంబు సేయం దొడంగె. 2

ఆ. అంబికయును భానుఁ డంబికాసూనుండుఁ
గొలుచువారలకును గోర్కు లొసఁగి
యామయంబు లడఁచి యంతరాయములఁ బోఁ
ద్రోలి మనుపుదురు విశాలకరుణ. 3

ఆ. వేయిమాఱు లాదిగాయత్రి జపియింపఁ
దగు నుపాసకులకుఁ దత్పరమతి
నట్లు సలుపకున్న నమ్మంత్రగతి కుక్కు-
టాగ్రనిహితహేమమట్లు చెడియు. 4

వ. గాయత్రి జపియించి పదంపడి యిష్టమంత్రంబులు జపి
యించిన ఫలదంబు లగు ననంతరంబ హోమంబును విప్ర
సంతర్పణంబును జేయనగుం గావున సత్రాజిత్తుం డట్ల
తత్కర్మంబు లాచరించుచుం దపంబుసల్ప వరదాభయహ
స్తుండును శంఖచక్రాభిశోభితుండును హారకేయూరకిరీట
కుండలాన్వితుండును హిరణ్మయతనుండును నగు
భానుండు ప్రసన్నుండైన దండప్రమాణంబు లాచరించి
యిట్లని స్తుతియించె. 5

సీ. గ్రహపతయే హేమకందుకరూపాయ
తిమిరహంత్రే జగద్దీపకాయ
లోకబాంధవే పంకజహస్తాయ
పద్మినీపతయే ప్రభాకరాయ
రవయే రమాధిపబ్రహ్మశంకరాకారాయ
పరమాత్మనే జగద్బాంధవాయ
శ్రుతిమూర్తయే జగద్ధితచారిత్రాయ ద్యు
మణయే చిదానందమందిరాయ

నమదనుం దేహనాశాయ శాశ్వతాయ
సర్వకర్మాఘసాక్షిణే శర్మదాయ
భాస్కరా యాంఘ్రిపద్మయశస్కరాయ
భాసవే లోకచక్షుషే తే నమోస్తు. 6

ఉ. ఒక్క తురంగమంబు మఱి
యొక్క రథాంగము గల్గునట్టితే
రొక్కటఁ బిచ్చుకుం టతిగ
యొద్ధతి రొప్పఁగ నంబరస్థలిన్
మక్కువ నేఁగుచుం దివస
మానము తప్పకయుండఁ జేయునీ
యక్కజమైనవింతఁ గొని
యాడఁగ నెంతటివార మన్యయా. 7

వ. అనుచుం బ్రార్థించిన నద్దేవుండును వరం బడుగు మను
టయు. 8

ఆ. అంగశోషణంబు లగువ్రతములు క్షితి
దానముఖ్యనిఖిలదానవిధులు
యాగయోగతతులు నన్నియుఁ బుత్త్రసం
జననపుణ్యమునకు సాటి యగునె. 9

వ. కావున సంతానం బొసంగు మనిన నట్లకాక యని ప్రసే
నుం డనుకుమారుని సత్యభామ యనుకన్యకను శమంత

కమణియును నిచ్చిన సత్రాజిత్తుండును లబ్ధమనోరథుండై
సుఖంబున నుండె నంత. 10

చ. నలినదళేక్షణుండు గణ
నాథునిఁ బూజ యొనర్చి సంతసం
బెలయఁగఁ దచ్చతుర్థినిశి
నిందునిఁ గన్గొని సందియుంబుసం
గలఁగుచు దేవమౌనివరుఁ
గాంచి గణేశచతుర్థిఁ జందురునిం
బెలుచనఁ జూడఁగూడ దని
పెద్దలు పల్కి రిదేమి తెల్పుమా. 11

తే. అనిన నారదుఁ డిట్లను నబ్జనాభ
యీగణేశచతుర్థి గణేశుఁ గొలువ
గరిమ నావత్సరమున విఘ్నంబు లణఁగు
నని గణేశుఁ బూజింపుదు రవనిజనులు. 12

చ. నలినదళాక్ష మున్ను గణ
నాయకుఁ డందఱుఁ జేయు భక్తిపూ
జలు గొని పాయసాన్నమును
శర్కరయుక్ మఱి లడ్డుకంబులుఁ
ఫలములు మోదకంబులు న
పారముగా భుజియించి యంతఁ దా

నలసత నేఁగె మోదకము
హస్తమునం గొని యల్లనల్లనన్. 13

ఆ. బొజ్జ మోనలేక పోవు హేరంబుని
దానఁగుఁ గాంచి యచ్చతుర్థియందుఁ
నగఁ బ్రదోషవేళ నగియెఁ బక్కున హరి
ణాంకుఁ డపుడు హాస మాఁపలేక. 14

వ. అంత నేకదంతుండు నిజలంబోదరభారంబుఁ గాంచి నవ్వుటగాఁ దెలిసి యామృగలాంఛనుం గని యోరీ సౌందర్యగర్వంబునం గన్నులుగానక యుపహసించితివి గావున నిన్నుం గనుంగొనినవార లపయశంబునం బొందుదు రని శపియించె నంత నమరగణంబులు చంద్రశేఖరు సన్నిధికి నేతెంచి యిట్లనిరి. 15

చ. కరినదనుండు శాప మిడె
కైరవమిత్రున కిప్పు డాతనిం
బొరిఁ గనుఁగొన్న దుర్యశము
వొందు మముం బరమేశ యీనిశా
కరుఁ దుదయింపకుండిన జ
గంబులు నాశము నొందుఁ గావునన్
స్థిరకరుణాప్తి నీయుడరుఁ
దీటిచి ప్రోవుము మమ్ము నందఱన్. 16

ఆ. అనుడు హరునియాజ్ఞ నాశాపవిధికి దు
ర్వ్యాదఁ జేసె నప్పు డచ్యుతుండు
నాగశేషుదినమునందు నిందునిఁ జూచు
వారి కపయశంబు వఱలు ననుచు. 17

వ. అమ్మహాత్ముం డట్లు వ్యవస్థం గల్పించెం గాని శాపనిస్తా
రణోపాయంబు సేయఁడయ్యె నయ్యచ్యుతుండవు నీవ
కావె కావున నీకు దుర్యశఃప్రాప్తి గాఁగలయది భవత్క
థాకథనంబున జనంబుల కపయశంబు నివర్తించు నని
తెల్పి నారదుం డరిగిన. 18

సీ. అంత సత్రాజిత్తుఁ డంబరమణిదత్త
మణి కంఠమునఁ దాల్చి మధువిరోధి
సభ కేఁగుదెంచిన సభ్యులు తన్మణి
ఘృణికలితాంగు నానృపతిఁ జూచి
వనమాలిఁ గనుఁగొన వచ్చినదినమణి
యని తలపోసి రయ్యదుపతియును
గడు విస్మితాత్ముఁడై కౌస్తుభమణికంటె
నమ్మణివిహారఁ దేరాన పూని
దాని నడిగించె నప్పు డుద్ధవునిచేత
నాతఁ డదియును నిత్యంబు జాతరూప
వర్షి యగుటను మది ధనవాంఛ దొరఁగు
నొసఁగఁడాయె నప్పుడు పరిత్తమునను. 19

సీ. హరి కొసఁగక యట్టి మృగవ్యాఘ్రం బరణ్యాని
కరిగె రథారూఢుఁ డగుచు నంత
వాసవమణిదత్త వరమణి దాల్చి స
త్రాజిత్సుతుండును వాజి నెక్కి
చనియె వెంబడిన యాసాయమాహ్నమును గ్రూర
మృగముల వేఁటాడి మొగులు పన్ని
పెళపెళ నుఱుముచుఁ బెనువాన గురియ న
వ్వర్షబాధార్తిచే వడఁకునట్టి
నృపభటరథాశ్వమాతంగనికరసహితుఁ
డగుచు నిజపురి కేతెంచె నచ్యుతుండు
నటఁ బ్రసేనుని నొక్కహర్యక్షమాఁగి
తునిమి యమ్మణిఁ గైకొని చనియె నంత. 20

ఆ. అచ్ఛభల్లనాథుఁ డమ్మణిఁ గొనియె సిం
గంబు నడిచి యంతఁ గపటవృత్తి
నాప్రసేనుఁ దునిమి హరియించె మణి యని
హరికి నింద వఱలె నచట నచట. 21

క. తనకౌస్తుభమణికంటెన్
ఘనమా యాదిత్యవరదకమలాక్షునకున్
ధనతృష్ణఁ గానియె నవనిన్
ధనలోభికి ధర్మమును నధర్మము గలదే. 22

ఆ. ధనము మీఁదివాంఛఁ దల్లిని దండ్రిని
భ్రాతృవృద్ధజనులఁ బరిభవించుఁ
దవిలి నరుఁడు బుద్బుదప్రాయ మైనకా
యంబు నిత్య మనుచు నాత్మ నెంచి. 23

వ. అని. 24

ఉ. ఈగతి ద్వారకానగరి
నిండుల నిండుల వీథి వీథులన్
నైగమవృద్ధు లెల్ల యదు
నందను నింద యొనర్చుచుండ న
న్నాగశయానుఁడుం దనమ
నంబున నెంతయుఁ గుందుచున్ యదృ
చ్ఛాగతుఁ డైన నారదున
కంజలిచేసి ప్రియోక్తు లొప్పఁగన్. 25

క. లోకంబులఁ గలవార్తలు
మాకుం దెల్పు మన నతఁడు మాధవుతోడన్
నీ కెఱుఁగఁబడనియర్థము
లోకంబులఁ గలదె యఖిలలోకాధీశా. 26

ఉ. వినను విన్నవించెదఁ గృ
తాంతసభం గనినట్టివింత వి
జ్ఞానిధి చిత్రగుప్తుఁ డని
శంబు జనంబులపుణ్యపాపముల్

డా నియతిఁ లిఖించు నెడ
ద్వాపరకలోపలిమర్త్యకోటికిం
బూనినపాప మొక్కటి పరి
పూజ్యమతిఁ లిఖియింపఁ జెచ్చెరన్. 27

ఆ. జనునిపుణ్యపాపసముదయంబులు ప్రీతి
రాత్రియును దదీయగాత్రయష్టి
నీడ వోయి తెల్ప నెటి చిత్రగుప్తుండు
వ్రాయుచుండు ధర్మరాజునొద్ద. 28

క. మహిలోభంబున సతిని
గ్రహియించెఁ దుని మెం బ్రిసేనుఁ గృష్ణుం డని ప
ట్టణజనులు లేనిపాపము
గణుతించిరి నిన్నుఁ గూర్చి గరుడతురంగా. 29

వ. అట్టిమిథ్యాభిశంసనదురితంబు వారలయింద్రియాధిదేవ
తలు ధ్యానరూపంబున వసియించి మొటించిరఁ జిత్ర
గుప్తుండు లిఖియించె నీవు నిమ్మిథ్యారోపణపాపంబు
నిర్వాపణంబు సేయుందగు నాత్మకృతంబును నారోపితం
బును ననం బాతకంబులు రెండు తెఱంగులం బ్రవర్తించు
మిథ్యారోపితపాపుండు వ్యవహారదక్షుండు గా నేర్చునే
యదియునుంగాక జపాకుసుమసాన్నిధ్యంబున స్ఫటికంబు
రక్తవర్ణం బైనయట్లు దురాత్ములసహవాసంబునఁ బురు
షుండు కీడొందుఁ గావున నీవును నీదుష్టప్రజలసహవా

సంబు చేసి విశ్వసింపం దగదు వెండియు. 30

తే. వసుధ నల్పున కుత్కృష్టవస్తులబ్ధి
జీవనాశకరంబు ప్రసేనుఁ డడవి
గెడసె మణికారణంబునఁ గేసరియును
సమసె సమ్మణికతన ఋక్షపతిచేత. 31

క. ఆజాంబవంతుచే ని
ర్వ్యాజమతిం దానిఁ దెచ్చి రహిం సీవిడఁ ద
ద్రాజన్మణికతమున స
త్రాజిత్తుఁడుఁ దెగు నీక శతధన్వునిచేతన్. 32

వ. ఆశతధన్వుండును నారత్నంబు కారణంబుగా నీచే నిహ
తుం డగు నమ్మణి నిన్నుం జేరఁగలదు. బలవద్భాగ్యం
బైన రత్నంబు నీచులం జేరునె యని శుభోదర్కవృత్తాం
తం బెఱిఁగించి నారదుం డరిగె నంత. 33

చ. హరి మఱునాఁడె రేపకడ
యాదవసంఘముతోడఁ జొచ్చి ని
ర్జరముని తెల్పుకైవడి
చాయన యేఁగుచు నయ్యగణ్యముం
గరికిరిసింహఖడ్గవృక
కాసరసంచరణానుగుణ్యముగన్
దురణికరప్రతారణవి
ధానవిధాంధతమిస్రగణ్యముగన్. 34

ఆ. అట్లు సొచ్చి నిహతు లైనపి్రసేన కే
సరులచొప్పుఁ గాంచి జాంబవత్ప
జాంకితాధ్వసీమ నల్లన యేఁగి త
ద్బిలముఁ జూచి యచట నిలిచి యంత. 85

వ. నిజాప్తులం గనుంగొని యిట్లనియె. 86

ఉ. ఆయువు నూఱువత్సరము
లందు సగంబు సుషుప్తిచేఁ జెడుఁ
బాయును బాలకస్థవిర
భావములన్ మఱి సాము యౌవన
శ్రీయుతుఁడై వధూమణుల
క్రీడలజాడలఁ జొక్కి నింకఁ దా
నేయెడ నాచరించు నరు
డిద్ధమహోమతి ధర్మకర్మముల్. 87

తే. ధర సదాచారరతుఁడైన నరునియాయు
వణఁగు విదగ్ధుటాంబువు ననుకరించి
యొగి సదాచారి యపమృత్యువును జయించి
మను శతాబ్దము లమరసమానుఁ డగుచు. 88

తే. అందఱకు జీవితంబుపై నాస బలియు
నయిన నయశోధురంధరుం డైన నరుని
తనువు వ్యర్థంబు వాఁ డెంతదడవు మనిన
నేమి ధనవంతుఁ డైనను నేమియుఱవు. 89

వ. కావున నాకుం బ్రాపించినదుర్యశంబుఁ బాపికొనుటకు
మణిఁ దేనరిగెద నంధకారబంధురంబును సురాసురాగ
మ్యంబును నైన యబ్బిలంబు మీకుం జొర నశక్యంబు
నారాకఁ బ్రతీక్షించి యుండుం డని వారల నందఱ
నచ్చట నిల్పి యబ్బిలంబుఁ జొచ్చి చని జాంబవంతుని
ప్రోలు గని యంత. 40

క. సింగము ప్రసేనుఁ దునిమెం
సింగంబుం జాంబవంతుచే హత మయ్యెం
రంగయిరపట్టి ! వగవకు
మంగళకర మీశమంతమణి నీయదిరా. 41

చ. అని శిశురోదనప్రశమ
నార్థము పాడిన దాదిపాటఁ దా
విని మది సంతసం బొదవ
వెన్నుఁడు శంఖము మ్రోయఁజేసెఁ ద
ద్ఘనతరనిస్వనంబు లయ
కాలఘనాఘనగర్జచందమై
మొనయఁగ జాంబవంతుఁడు స
మున్నతసంశయసంకులాత్ముఁడై. 42

ఉ. ఈనినదంబు నన్ను దయ
నేలిన శ్రీరఘురాముశంఖన

ద్ధ్వానముఁ గైవడిఁ శ్రవణ
దారుణకారణలీలఁ బొల్చు ము
న్నా నినదంబు తా విని ని
జాత్మఁ గలంగి తూలంగి పాఱె దు
ర్మాని దశాననుం డమర
మానవిమర్దనకుర్దనుం డనిన్. 43

ఉ. ఆరఘురామదేవుఁడు స
మాగతుఁడయ్యెనో యటంచు నేఁగి యా
భీరుఁడు రుక్మిణీవిభునిఁ
జూచి యమానుషశౌర్యుఁ డీతఁ డా
క్షీరసరిద్వరాలయుఁడొ
శ్రీబదరీతరుషండమండితా
గారవిహారియో యొరుఁడొ
గాఁ డని విస్మితుఁ డయ్యె నంతయున్. 44

మ. అతనిం గృష్ణుఁడు గాంచి వీఁడు విధిబ్రహ్మాం
భారంభవేళాసము
చ్ఛ్రితలీలాజనితుం డఖండితబల
శ్రీశోభితుండై రయో
ద్ధతి హేమాద్రిఁ బ్రదక్షిణించి వినిచెం
దచ్ఛృంగరాజంబు జా

నుతలాఘాతములన్ మెలంగు ధర
సెందున్ భగ్నజానుద్విభగా. 45

చ. తతబలగర్వితుం డితని
దర్పము శిక్ష యొనర్ప నేన కా
కితరులచేతఁ గా దనుచు
ఋక్షబలాధిపుఁ డాఁకి యుద్ధ మ
ప్రతిహతశౌర్యదీప్తుఁ డయి
పద్మదళాక్షుఁ డొనర్చె నంతఁ దా
నతఁడును మల్లయుద్ధగతి
నాహరితోడఁ జెసంగెఁ గ్రొవ్వుసగా. 46

వ. ఇట్లన్యోన్యవిజిగీష నేకవింశతివాసరంబులు ఘోరయుద్ధం బొనర్చి రంత గోపాలముష్టిఘాతప్రతాడితుండై నొచ్చి భల్లూకనాయకుం డతివిస్మితుండై యితఁడు సాక్షాద్విష్ణుండు గాని ప్రాకృతమనుజుండు గాఁడని నిశ్చయించి నీ వెవ్వండ వెద్ది కారణంబున వచ్చితని యడిగినఁ గృష్ణుండు గణేశచతుర్థీచంద్రదర్శనసంభవదుర్యశఃపంకసంక్షాళనార్థం బరుగుదెంచితి నని నిజవృత్తాంతం బంతయు వివరించిన జాంబవంతుండును సంతుష్టమానసుండై జాంబవతి యనుకన్యకామణియు శమంతకమణియు నొసంగి యనుప మరలి ద్వారకఁ జేరెంచి. 47

క. సుత్రామనంద్యుఁ డాహరి
సత్రాజిత్తునకు నొసఁగె సన్మణి కరుణన్
మిత్రామాత్యస్థవిర
క్షాత్త్రియబుధబంధునృపతిసూనులయెదుటన్. 48

వ. అప్పుడు సత్రాజిత్తుండును మనమునందున. 49

ఉ. లోభము క్లేశకారణము
లోభముచేతనె ప్రాణహాని యౌ
లోభికి దుర్యశం బొదవు
లోభ మనర్థకరంబు లోభి దాఁ
బ్రాభవహీనలీల గురు
బంధుబుధాళిఁ దిరస్కరించుఁ బో
లోభసమన్వితుండు భువి
లోఁ గడు నిందితుఁ డౌఁ దలంపఁగన్. 50

క. వైభవము గలిగెనేనియు
లోభికి సౌఖ్యంబు సున్న లోభ మవిద్యా
లాభప్రద మగుఁ గావున
లోభము విడువఁదగు ధరణిలో మనుజవరుల్. 51

వ. అని మున్ను గృష్ణుండు మణి యడిగిన నొసంగ కుండిన
తనలోభంబును నిందించి వెండియు సద్దేవుని కారుణ్యంబు
వడయుటకు నుపాయంబు విచారించి. 52

క. దానములలోనఁ గన్యా
దానంబును మేదినీప్రదానము విద్యా
దానము నుత్తమములు దురి
తానీకము నడఁచు నాపుడు నతిఫలదములై. 53

వ. అందు. 54

తే. ఇవల నూఱుతరంబులు నవల నూఱు
తరములును నట్టణము పుణ్యతరులఁ జేయు
కన్యకాదాత దత్పుణ్యగణన సేయ
వశమె భూరజ మెన్నంగ వచ్చుఁగాక. 55

తే. మాతృపితృదారకులములమనుజవితతి
కక్షయస్వర్గ మొసఁగుఁ గన్యాప్రదాత
యెన్నిగింజలు తిలరాశి కన్నివత్స
రములు తానును నాకలోకమున నుండు. 56

క. ఇనమండలపర్యంతము
నొనసినయవరాశి గింజ లెన్ని యగుం దా
నును నన్నివత్సరము లు
బ్బునఁ గన్యాదాత త్రిదివమున వసియించుఁగా. 57

వ. కావున.

సీ. ఎవ్వానియూరుపు లెల్ల వేదంబులు
వివిధాగమాదిసద్విద్య లెల్ల

నేమహాత్మునిదివ్యనామాంకపఠనంబు
పాపనిర్వాపణప్రాపకంబు
శ్రీకరం బెవ్వానిచిరతరకీర్తి యె
వ్వాఁడు సురమునిబృందవందితుండు
చరణాంబుతులసికాదళమాత్ర మొసఁగిన
నెవ్వండు సాయుజ్య మిచ్చుఁ దవిలి
యట్టిపురుషోత్తమునకు విశ్వాధిపతికిఁ
గన్య నిచ్చి కృతార్థతాగరిమఁ గాంచు
ననుచుఁ దనపుత్త్రి సత్యభామాఖ్య నాశ
మంతమణితోడ నొసఁగె శ్రీకాంతునకును. 59

వ. శ్రీకృష్ణుండును సత్యభామాజాంబవతుల మహావైభ
వంబున వివాహం బయ్యె నంత. 60

సీ. దివ్యసంయమిచిత్తభవ్యకంజాతప్ర
భాకరుం డాశ్రితశ్రీకరుండు
దారుకావనమానిదారికామానస
చోరకుం డంహోవిదారకుండు
జగదుద్భవస్థితిసంహరణోదార
కర్దనుం డంగజమర్దనుండు
జూటజూటకుడుంగసత్సుమాయితనిశా
నాయకుం డపవర్గదాయకుండు

శంకరుఁడు భక్తలోకవశంకరుండు
వారణామరరిపుఖర్వవారణుండు
హారుఁడు శ్రీశైలజామనోహారుఁడు ప్రేమ
నాముకుందునిఁ జూడంగ నరుగుదెంచె. 61

వ. అప్పుడు వివాహవైభవదిదృక్షాసమాగతు లైన బ్రహ్మా
దులును పురందరాదిబృందారకబృందంబును నయ్యిందు
ధరునకు వందనంబు లాచరించిరి నందనందనుండును
షోడశోపచారంబుల నద్దేవునిం బూజించె నంత నమ్మహా
దేవ్రం డందఱం గనుంగొని. 62

సీ. తగ నభోమణి శమంతకమణి సత్రాజి
దవనిపాలున కిచ్చు టాది గాఁగఁ
బద్మాక్షుఁ డీసత్యభామఁ బెండిలియగు
టిది తుదిగా నిమ్మహీయచరిత
మెవ్వఁ డేనియును గణేశచతుర్థి న్మృ
గాంకునిఁ గాంచినయట్టివేళఁ
దలభక్తి నొడువఁ దత్సంబంధదుర్యశః
కలుషంబు వానికిఁ గాక తొలఁగు
ననుచు నానతి యిచ్చిన నమరవరులు
యక్షగంధర్వులును సనకాదిమునులు
నందనందనుఁడును సదానందగరిమఁ
జెంది నుతియించి రప్పు డాశ్రీగిరీశు. 63

వ. అంత నయ్యీశ్వరుం డొట్టి వేల్పులందఱును ధర్మశేషప్పం
జని రని చెప్పి సూతుం డిట్లనియె. 64

ఉ. ఈకథ విన్నమానవుల
 కీప్సితము ల్సమకూరుఁ బాపని
ర్మోకవిముక్తి యౌఁ జెలఁగి
 ముక్తి కరస్థితవర్తి యౌ మహా
నీకఫలంబు గల్గు కమ
 నీయచిరాయురుపేతులై సుఖ
శ్రీకలితాత్మవర్తన న
 శేషశుభోన్నతిఁ గాంతు రుర్వరన్. 65

వ. అని చెప్పి వెండియు నిట్లనియె నట్లు హరి మఱియు
నేవురురాజకన్యకల వివాహమై ద్వారకానగరంబున
నుండునంత నరకాసురునిచేత బాధితులై సురమునిగణం
బులు శరణు నొందినఁ దద్వధార్థం బరుగ నిశ్చయించి
వైనతేయునిం దలంప నప్పుడాంబ. 66

మ. శరకుందేందుతుషారపారదసుధా
 స్వచ్ఛాననాబ్జుండు గ
ర్వ్బురధాత్రీధరతుంగసంహననుఁ డు
 త్ఫుల్లాబ్జనేత్రుండు భా
స్కరతేజఃప్రథితుండు తండనఖర
 ప్రస్ఫోటిపక్షబలుం డాశుగ

స్ఫురదుద్యద్గతి నేగుదెంచె వినతా
సూనుం డనూనోద్ధతిన్. 67

చ. హరి నరకాసురుం గెలువ
నాయితమై తగ సత్యభామతో
గరుడని నెక్కి కౌస్తుభవి
కస్వరభాస్వరదీధితు ల్విభా
కరకరదీప్తులన్ మలపఁ
గాఁ జని తత్పురపాలకున్ మురా
సురుని వధించె నాబలని
షూదనముఖ్యులు సంతసింపఁగన్. 68

మ. వరసీజేక్షణుఁ డంత భీషణగతిన్
శంఖంబు పూరింపఁ ద
ద్వరకల్పాంతఘనాఘనస్తనితదు
ర్వారారవస్ఫూర్తిచే
ధరణీసూనుఁడు క్రోధదీప్తుఁ డగుచుం
దామోదరుం దాఁకి సం
గరసంక్రీడ యొనర్చె దారుణగదా
ఖడ్గాస్త్రశస్త్రోద్ధతిన్. 69

మత్త. రామరావణులట్లు నిర్జర
రాజవృత్రులయట్లు సం

గ్రామకేళి యొనర్చి రయ్యెదు
రాజదైత్యులు గొంతసే
పామెయిం దగ సత్యభామ ము
రాంతకాజ్ఞ నొనర్చె నా
భూమిపుత్త్రనిశోధ యుద్ధ మ
పూర్వవిక్రమవైఖరిన్. 70

ఉ. అవనితాలలామము ర
యంబున నంబుధరంబు వర్షధా
రావళి యద్రిపైఁ గురియు
నట్లు కదంబకదంబకంబు ల
ద్దేవవిరోధిపైఁ గురియ
దీకొని వాఁడును ఘోరబాణముల్
దేవిపయిన్ వెసం బఱపె
దేవత లచ్చెరు వొందఁ గన్గొనన్. 71

శా. ఆరామామణి వానిఁద్రుంచుట తృణ
ప్రాయంబుగా నెంచి ప
ద్మారామాధిపునాజ్ఞ లేమి నియతిం
దత్కార్యమున్ మాని భ
ద్రారూఢస్థితి నట్లుకాదె ధరఁ బ
త్యాజ్ఞాసముల్లంఘన

ప్రారంభంబు పతివ్రతాయుతులకెల్ల
బాపహారిణి కథా॥ 72

సీ. పతియాజ్ఞ దాఁటినసతులపుణ్యం బగ్నిఁ
గార్పాసగిరి యట్లు గ్రాఁగిపోవుఁ
బ్రాణేశు వంచించునది యన్యపానవి
హీనతఁ విధవయై యెపుడుఁ గుందుఁ
బతియె దైవము కులసతులకుఁ దత్సేవ
యిహపరసౌఖ్యంబు లిడుచునుండు
జగతిఁ బాతివ్రత్యసమధికతప మర్థిఁ
దపములలోన నుత్తమతపంబు
భర్తృసేవాదిహీనయై పరగునట్టి
తెఱవఁ బ్రోవఁగ నోపఁ డెచ్చోఁ దైవ
పతియె దైవంబు గురుఁడును బతియె తీర్థ
మతివలకు నొండుధర్మంబు లవనిఁ గలవె. 73

చ. హరియు శరాసనంబుఁ గొని
యాసరకాంతులఁబోలు మార్గణో
త్కరము నిగుడ్చి పోఁడుమ నడిఁ
గన్గొని పాల్పుగళస్థమైన ద
ర్ధుపము బుభుక్షుఁ దీర్చెనొన
దోషముగతిఁగా విజయంబు గోరి ము

ద్గరశరఖండితవాలములఁ
గవ్వఁ బోరిరి [illegible]బుద్ధినై. 74

తే. వ్యాళనకులంబు లాఖుబిడాలములును
నాగపంచాస్యములు ఘూకనాగములును
బోలెఁ బోల్చిరి దానవపుంగవుండు
నబ్జనాభుండుఁ బోరాడునవసరమున. 75

క. శరసంధానము మోక్షము
కరవరలాఘవము [illegible]
స్మరణంబును నుద్ధతియును
స్థిరతయు ధీరతయు నరసె శ్రీవిభునందున్. 76

మ. కరకంజాంచితశార్ఙ్గకార్ముకము చ
క్రిపరిక్రియం బొల్ప నా
హరి దిగ్భాగగనాంతరాళము శర
వ్యాప్తంబు గావించెఁ ద
చ్ఛరసంధానవిమోక్షణాంతరము లెం
చన్ లేక భూపుత్త్రుఁ డ
చ్చెరువొందెం బెగడొందె దుర్భరబల
శ్రీముక్తుఁ డయ్యెన్ మదిన్. 77

చ. అరుదుగ మేరుమందరహి
మాచలముల్ [illegible]

నిరతముఁ గ్రొవ్విసట్టి ధర
నేసుతఁ దంబుధివేలవోలె శ్రీ
ధరుని నతిక్రమించుటకుఁ
దానొకయింతయుఁ జాలఁ దయ్యె నా
హరియును జక్రముం దలఁచ
నయ్యసురాధముఁ ద్రుంపఁ బంపునన్. 78

ఉ. నీరజబంధుకోటికమ
నీయమహోమహసీయముఁగా సహ
స్రారసమన్వితంబుఁ బ్రళ
యానిలతుల్యమహారవోర్జిత
శ్రీరమణీయమున్ దనుజ
శిక్షణదక్షము భక్తలోకమం
దారము నై ప్రసంగిన సు
దర్శనచక్రము వచ్చెఁ జెచ్చెరన్. 79

తే. హరి తపం బొనరించిన హరుఁడు మెచ్చి
యాసుదర్శన మొసఁగె నత్యంతకరుణ
నదియు హరిచే నియుక్త మై యసురసమితిఁ
ద్రుంచి తత్కరమున కరుదెంచు మరల. 80

క. చక్రము దారితదానవ
చక్రము శతపత్త్రనయనసవ్యాశ్రయమై

చ్ఛత్రము పాలితధరణీ
చక్రము వేగ చనుదెంచె సాధిష్ఠగతిన్. 81

తే. కృష్ణుఁ డాచక్ర మప్పుడు కేలఁ బట్టి
త్రిప్పుచుఁ ద్రిలోచనునిమాడ్కిఁ దేజరిల్లెఁ
బ్రళయవేళార్కతేజు నాప్రభునిఁ జూచి
జగము లన్నియు ఝల్లి సంచలించె. 82

ఉ. ఆదనుజుండు యజ్ఞకిటి
యంగనిదాఘువయఃకణాప్తిచే
మేదినిఁ బుట్టెఁ గావున స
మిద్ధబలోద్ధతు వాని సత్యభా
మాదయితుండు పుత్త్రుఁ డని
మన్నన త్రుంపఁదలంచె నట్ల యౌఁ
గాదె తనూజుఁడైనఁ గృపఁ
గాతురె క్రూరుని ధర్మవర్తనుల్. 83

వ. అప్పుడు నరకాసురుండు శ్రమంబునం గుందక మనఃఖే
దంబుఁ జెందక క్షుత్తృష్ణాలస్యాదిరహితుండై యుద్ధం
బొనరింప వతనిధైర్యస్థైర్యబలమహత్త్వంబులకు మెచ్చి
కృష్ణుం డతనితో నీ కిష్టంబైన వరం బడుగు మిచ్చెద
ననిన నతం డిట్లనియె.

సీ. అపవర్గ మడుగ నే నచ్యుత యది దైన్య
యాచ్ఞాదిగుణముల నబ్బఁగలదె

ధరణి నిష్టాపూర్తధర్మము లేస్సెయిండి
ఫలయిచ్చు దేహాంల భ్రమలఁ బెట్టి
యమ్ముక్తిఁ గాంక్షింప నారాయణుఁడు నీవ
చేయుదు వీవ శేషి చెప్ప నేల
మందునిఁ గాంచిరనేకులకుబలైరి బ్రహ్మ
సంయమీంద్రులయి సురసమితి కోయు

నైన నీచేత హతులైన యట్టివార
లందఱు భవత్పదంబున నధివసింతు
రట్లు గావున ముక్తి నే నభిలషింప
నీదుక్రోధంబె వరమయి నివ్వటిల్లు. ౮౫

సీ. అయినను నేకటి యుండిగాద నీవు న
న్నీ వాసరమున జయించి వెలయు
దావానలమునఁ దైలాభ్యంగ మొనరించు
నరులకు నెల్లను నరకబాధ
లేకుండ వర మిమ్ము లోకేశ యని పల్కి
నిబిడపాపౌఘసంహతి నిగుడఁ గేయు
హారియును గుపితాత్ముఁడై చక్రిసిహారి న
న్నరకామరారాతి శిరముఁ దునిమె

నంత నచ్చర లెల్లను నాట్యంబు సల్పి
రమరగణములు కుసుమవర్షంబు గురిసి

రథులదిశలుఁ బ్రసన్నత నతిశయిల్లె
రావణప్రధనావసరమునఁబోలె. 86

వ. అప్పుడు హరివల్లభ యైన భూదేవి సాకారయై చతుర్భు
జయును శాలిశుప్రముఖసస్యాధిదేవతాసమన్వితయు నై
యిందీవరకుశకంబులు కరంబులం దనర మత్తమాతంగగ
మనంబునం జనుదెంచిన మన్నించి కృష్ణుండు తత్పుత్రుం
డగు భగదత్తునిం బ్రాగ్జ్యోతిషపురంబున నభిషిక్తుం
జేసె నంత. 87

తే. ఆశ్వయుజకృష్ణపక్షమహాత్రిమోద
శనిధూదయవేళ నశేషజనులు
చెలఁగి యభ్యంజనక్రియ సేయవలయుఁ
దైలమున నారకవ్యథ దానఁ దొలఁగు. 88

ఆ. ఆదినంబునందు నభ్యంజనము లేని
మూర్ఖజనుఁడు నరకమున వసించుఁ
దైల మభ్యజనమ్ము దద్దర్శనముచేసి
హరి భజించె నేని యఘము లడఁగు. 89

వ. అని లోకోపకారార్థంబుగా మునుప్రా నరకుండు గోరిన
తెఱంగున వరం బొసంగి భూదేవిం బ్రీతాత్మం జేసె
నంత నబ్జాభ దేవత సదకానురానీతషోడశసహస్రరాజక
న్యకల ద్వారకాపురంబునకుం గొనిచని పాణిగ్రహణం

బాచరింపు మని తెల్పిన భగవంతుం డట్ల సమ్మతించి
యానరకాసురునిపురంబుఁ బ్రవేశించె నంత. 90

ఉత్సా. మారకోటిసుందరుం బ్రమత్తనాగయానుఁ బం
కేరుహాక్షు విపులవక్షుఁ గృష్ణుఁ గాంచనాంబరున్
నీరదాసితాంగుఁ జూచి నృపకుమారికామణుల్
భూరితేజు నమ్మహాత్ముఁ బొందఁగోరి రాత్మలన్. 91

వ. ఇట్లు మోహించిన పదియాఱువేవురు రాజకన్యలం గొని
కృష్ణుండు ద్వారకాపురంబున కేతెంచి యంత. 92

సీ. యువతుల నందఱ నొక్కలగ్నంబున
నుద్వాహ మగుటకు నుత్సహింప
నావధూమణులకు హాటకాగారముల్
వేర్వేఱ రచియించె విశ్వకర్మ
నాకమహీజ చింతామణి సురగవీ
ప్రముఖవస్తువులతో బలవిభేది
యరుదెంచె బహుసహస్రాంబుజాక్షీమణీ
యుగపద్వివాహమహోత్సవాప్తి
నలరునట్టి కృష్ణుఁ డని విస్మితాత్ము లగుచుఁ
దరలివచ్చిరి స్వర్గపాతాళమర్త్య
వాసు లందఱుఁ దద్వైభవంబు గనఁగ
నఖిలలోకంబులకు ముదం బావహిల్లె. 93

ఆ. హరియు నపుడు గర్గు నాచార్యకృత్యంబు
నడుపు మనిన నతఁడు నాదుశక్తి
కొలఁదిఁ జల్పువాఁడ గోవింద యనిన న
య్యంబుజాయతాక్షుఁ డల్ల నగుచు. 94

ఉ. ఒక్క కవేదియందుఁ దగ
నొక్కకగర్గమునిన్ సృజించి తాఁ
గ్రిక్కున నట్ల వ్యాసముని
గౌతమనారదముఖ్యమౌనులన్
బెక్కువగా సృజించి యటఁ
బెంపునఁ దాను బెక్కురూపులై
యక్కజమైనలీల నుప
యామవితర్దిక లెక్క నొక్కటన్. 95

వ. అత్తెఱంగున విశ్వరూపధరుండై యద్దేవుండు షోడశసహ
స్రరాజకన్యకల నేకలగ్నంబునఁ బాణిగ్రహణం బాచ
రించిన సమ్మోహనంబుఁ గాంచి యఖిలదేవమునిగణం
బులు నితాంతవిస్మయాక్రాంతస్వాంతులై కొనియాడు
చుండి రాసమయంబున నారదుండు తద్వైభవంబు విలో
కించి కృష్ణుం డొక్కరుండు నిందఱు సుందరుల నొక్క
ముహూర్తంబున నేచందంబునఁ బరిణయం బగునో
యని తత్ప్రకీర్తనాసక్తిం బ్రదిమ్మరుచు వీణాపాణులును గాన
విద్యాప్రవీణులు నతుల[illegible] నన్నేకసహ[illegible],

సరిసారదులం గాంచి విస్మితుండును లజ్జాకలితుండును
ఖిన్నమానసుండును నై పదంపడి. 96

క. తనవీణియ యొకచో మ
న్ననిచినఁ బాఁ డగుట దాని నాఁగిఁ డెచ్చుటకుఁగా
జని తానేఁడబ్బ్యేఁ బరిత గృహ
మున నొక్క తెలుంగురంగు పూనుకలతమునఁ. 97

ఉ. నారదుఁ డట్లు శేషభవ
నంబులు గ్రుమ్మరి పెక్కు కృష్ణులన్
నారదులం గనుంగొని మ
నంబున నచ్చెరువంది కుంది ప
ల్మారును వీణ దూరదయుచు
మాటికిఁ జింతఁ గలంగి కుంగి దు
ర్వారతరభ్రమార్తుఁ డయి
వచ్చినచోటికి వచ్చెఁ గ్రమ్మఱన్. 98

క. ఏ నారదుండఁ గానో
పూనినసావీణ యెందు వోయెనొ మున్ను
జ్ఞానం బేమయ్యెనో యని
యానారదమౌని లజ్జ నతిఖిన్నుండై. 99

ఉ. వారిజనాభమందిర ము
నన్నిగతిం జోరఁబోయి యొక్కచో

వారక ద్వారపాలకని
వారితుఁడై యట నిల్చి నే నహో
నారదమౌని నన్న, నగి
నారదు లింద సహస్రసంఖ్యఁ; లో
చోరుఁడ నారదుం డయినఁ
జూపు విపంచి యటంచు వారలున్. 100

చ. మును దనుఁ గాంచి పూజలు స
మున్నతభక్తిది జాలఁ జేయు న
మ్మనుజులు నీచుఁ గన్గొనిన
మాడ్కిఁ దిరస్కరణం బొనర్పఁ బెంపున్
వినుతియుఁ జేయ లేకఁ గని
విన్నఁదనంబున నబ్జగర్భునిం
దనుఁడు చరించుచుండె భువ
నంబుల వెంబడి వీణ యూరకన్. 101

ఉ. గానరసైకలోలుఁ డయి
కంజదళాక్షుఁడు పిల్వఁబంచెఁ బ్రి
జ్ఞానిధి! నీదువీణియ వె
నం గొనిర మ్మని యొక్కరుండు న
న్నా న మొనర్చి తన్నిలువ
నారదుఁ డాత్మనివారి దేమి ల

జ్ఞానిరతిం దిరస్కరిణి
చాటున నీఁగెను వాఁడు నవ్వఁగన్. 102

తే. అత్తెఱంగున విష్ణుమాయార్ణవమున
మునిఁగి తిరిమ్మరుచుండె నమ్మునివరేణ్యుఁ
డిట్లు సుజ్ఞానవంతులు నెఱుఁగ రనిన
నిట్లు జడమతు లమ్మాయ * నెఱుఁగఁగలరు. 103

వ. అని చెప్పి సూతుం డిట్లనియె. 104

ఉ. అతఁడు మున్ను కృష్ణుని మ
హామహిమంబుఁ బరీక్షఁజేసి తా
నీతెఱఁగయ్యెఁ గావున న
హీనగుణాఢ్యుని నవ్వఁడేని దు
ర్నీతిఁ బరీక్షసేయు నత
నిం బెడబాయు సమస్తలోకవి
ఖ్యాతియు భూరితేజము న
ఖర్వమనీషయు శ్రీయు నాయువున్. 105

చ. అతిథుల వేదవిత్తముల
సర్థిజనంబుల నార్యవర్యులం
గృతకమతిం బరీక్ష యొన
రించుటకంటెఁ దృణాదిభక్షుణ

---

* తెఱుఁగుబాటు.— పా.

స్థితిఁ బోలుపొందు నీచపశు
జీవనముల్ గడు మేలు వెండి సం
తతవిషభక్షణవ్యథయుఁ
దాఁ గడు మే లగు నెల్లభంగులన్. 106

వ. అవధరింపుఁ డది యట్లుండె నట్లు గుచేలుఁడు దుఃఖించి లేచి వచ్చుచుండ నారదుం
జూచి కరుణాకరుండును భక్తవత్సలుండును నగు భగ
వంతుండు వృద్ధబ్రాహ్మణరూపంబునం జనుదెంచి వీణాయ
యున్నచో ప్రవేశింగించి మాయాయవనికాపసరణం
బొనరించిన నతండును బరికృతిస్థుండై యనేకవిధంబులఁ
బరిస్తుతించె నంతఁ బరిణయవీక్షాగతచతుర్దశలోకనివా
సులకు వివిధమణిభూషణాదు లొసంగి సత్కరించి యనిచి
గోవిందుం డాయుందరుల నందఱం గూడి క్రీడింపం
దొడంగె వెండియు. 107

క. నాయింట నుండుఁ గృష్ణుఁడు
నీయింటం గలఁడె తెల్పు నెలఁత యనఁగఁ దా
నాయింటికిఁ జూపున్ సతి
శ్రీయుత సుఖవృత్తిఁ జేయు శ్రీవల్లభునిన్. 108

చ. ఒకసతితో రమించు మఱి
యొక్కసతిం గడగూడి పల్కు నొం
డొకతరుణీమణిం గలసి
ద్యూతి మొనర్చు విలాసలీల వే

నొకసతి గేహసీమఁ దన
యుం గృత లాలన మాచరించు నొం
డొకసతికిం గృహోపకర
ణోత్కరముల్ ఘటియించు నర్మిలిన్. 109

సీ. ఒకయింటఁ బుత్త్రిని నువలాలన మొనర్చు
నొకయింట భోజనయుక్తి నొసరు
నొకయింట సుతవివాహోద్యుక్తిఁ దిమ్మరు
నొకయింట మధుమధురోక్తిఁ దనరు
నొకయింట గానరసోత్సాహరసికుఁ డౌ
నొకయింట సుఖనిద్ర నొనరఁ జేయు
నొకయింట సద్వ్యాళి ముఖుసుపోకకు నాఁడు
నొకయింట సద్గోష్ఠి * నోలి మెలఁగు
షోడశసహస్రయువతులతోడ నిట్లు
క్రీడలాడుచు నుండె నాకేశవుండు
తన్మహాతత్త్వ మెఱుఁగంగఁ దరము కమల
జాదిసురవరులకు సనకాదులకును. 110

క. ఈపావనకథఁ జదివిన
నోపికతో వినిన శుభసమున్నతి వెలయున్
బా[illegible]
శ్రీపతికారుణ్య మొలయు శ్రీలనుజాలకున్. 111

---

* నోలి మెలంగు—పాఠాం.

సీ. అంత బాణాసురు నని గెల్చి తత్పుత్త్రి
యగునుషాకన్యక నర్థ్మిసరణి
నాత్మపౌత్త్రుం డైన యనిరుద్ధునకుం బెండ్లి
గావించి యట ద్వారకాపురమున
నక్రూరవసుదేవహలధరోద్ధవముఖ్య
హితవృద్ధజనపురోహితసమేతుం
డై సుధర్మాఖ్య సభాంతరాళంబునం
జెలంగి సింహాసనాసీనుం డగుచుం

గొలువు గూర్చుండి కవిబుధగోష్ఠి సలుపు
నాయదూత్తముం బుండరీకాక్షుం జూడ
సమరనాయకుసనుపుస నరుగుదెంచె
నారదుండు గానవిద్యావిశారదుండు. 112

క. ఆనారదునకు వైద
ర్భీనాథుండు పూజ యాచరించినం బ్రీతుండై
నుతియించి పదంపడి
యానిర్జరవరుని యిట్టు లనియె మృదూక్తిన్. 113

తే. చేవ శిశుపాలునాజ్ఞచే ద్విజులు మఖము
లాచరింపక దుర్మార్గులై సకలస
త్క్రియ్రాసా ర్తిం గలంగిరి సురగణములు
తత్పురోడాశభుక్తిచేం దనరలేమి. 114

తే. దేవ పంచమహాయజ్ఞతృప్తి లేమి
నఖిలమునిపితృసుర లనాహారకలన
నలఁగిరి ద్విజాళి స్నానసంధ్యావిహీను
లగుచు శ్రోత్యక్తవిధదూరు లగుటఁ జేసి. 115

క. భూదేవకర్మముల బ్రి
హ్మాదిసురలు తృప్తినొంది యతులితజవస
త్త్వాదిసమన్వితులై రో
గాదు లడఁగి దీప్తదేహు లగుదురు కడిమిన్. 116

ఉ. బాలిశబుద్ధియైన శిశు
పాలుఁడు వేదవిరుద్ధకర్ములన్
లాలన మాచరించి మద
లంపటవృత్తి మెలంగు దాన దే
వాలయదేవతాప్రతిమ
లర్చ యొనర్చుజనంబు లేమి బ్రా
హ్మాలి మహిం బడెన్ ద్విజు ల
మాన్యత నొందిరి కర్మహీనులై. 117

వ. కావున నప్పాపాత్ముని సంహరించి లోకంబులు రక్షింపు
మని పురందరసందేశం బెఱింగించి యద్దివ్యముని వెం
డియు నాకలోకంబునకుం జనియె నంత సమరసభామ
ధ్యంబున నున్న పాండురాజతని కిట్లనియె. 118

తే. ఓమహాత్మ యుధిష్ఠిరభీమవిజయు
నకులసహదేవనాములు నాదుసుతులు
మున్ను శతశృంగపర్వతమున వసించి
యిపుడు వారెచ్చటికిఁ జని రెఱుఁగఁజెపుమ. 119

వ. దేశాంతరసాంగత్యంబున నయ్యుఁ బుత్త్రమోహంబుఁ దొ
అంగఁజాలకున్నవాఁడఁ గావునం దద్వృత్తాంతంబుఁ
దెల్పు మనుటయు నారదుం డిట్లనియె. 120

సీ. నీతనూజాతు లజాతారిముఖ్యు ల
నూనసంయమిసేవ్యమాను లగుచు
జననీసమేతులై శతశృంగగిరినుండి
కరిపురికి [illegible] కరము వేడ్క
సురసరిత్తనయవిదురలాలనంబులఁ
సుయోధనాదులతోడఁ గూడి క్రీడ
లాడుచు నుండి రయ్యవసరంబున [illegible]
లందఱిలోపల [illegible]
బలయుతుం డగుటఁ గాంచి [illegible] దలంచి
వ్యాళములచేతఁ గఱపించి క్ష్వేళ [illegible]
కృష్ణరక్షితుఁ డగువాని గెలువలేక
యాత్మలోఁ గుందె ధార్తరాష్ట్రాగ్రజుండు. 121

వ. ధృతరాష్ట్రుండును బుత్త్రమోహంబున దుర్యోధనుఁడు
సేయుకృత్యంబులు నివారింపఁడయ్యె నంతఁ గృపాచార్యు

నొద్ద రాజకుమారు లందఱు విలువిద్యఁ గఱచుచునుండి
రయ్యెడ. 122

ఉ. పాండవకౌరవాభకులు
పట్టణబాహ్యవనాంతరంబునం
గందుకకేళి సల్పునెడఁ
గాంచనరత్ననిబద్ధమైన యా
గందుక మొక్కనూతఁ బడఁ
గాంచి తదుద్ధరణం బొనర్చె ద్రో
ణుం డను విప్రముఖ్యుఁడు ధ
నుష్కలితోరుపృషత్కపంక్తులన్. 123

ఆ. వేదశాస్త్రముఖ్యవిద్యాన్వితుని ధను
ర్వేదవిదుని ద్రోణు నాదరించి
భీష్ముఁ డాత్మపౌత్రబృందంబునకు నెల్ల
కార్ముకాదివిద్యఁ గఱపఁ బనిచె. 124

చ. అతఁడును రాజసూనులకు
నందఱకున్ వివిధాస్త్రశస్త్రసం
తతు లుపదేశ మిచ్చి ప్రథ
నప్రతిబాధ్యులఁ జేసి యంత ను
ద్ధతబలవంతుఁ* డైన ద్రుపద
దక్షితిపాలకుఁ బట్టి తేర నం

---

*బత్తు — పాఠాం.

చిత్రగతిఁ బంచె వీరభట
సింధురసైంధవబంధుకోటితోఁ. 125

తే. తొల్లి తన నవమానించె ద్రుపదుఁ డనుచుఁ
బగ మనంబున నిడి వానిఁ బట్టి తేర
గురుఁడు పనిచినఁ బాండవకురుకుమారు
లందఱుఁ దదాజ్ఞఁ దలమోచి యరిగి రంత. 126

వ. ద్రుపదభూనాథురాజధానియైన కాంపిల్యనగరంబునకుం
జని యతనితోఁ బోరం బొనర్చి శత్రుసహితంబుగాఁ
బరాజితులై మరల నరుగుదెంచి రంత నర్జునుం డొక్క
రుండును ద్రుపదుం బట్టి తెచ్చుటకుం బ్రతిజ్ఞచేసి చని
వానితో మహాయుద్ధంబుచేసి రూడించి పెడకేలు గట్టి
గురునకు దక్షిణగా నిచ్చిన. 127

సీ. గురుఁడును ద్రుపదుఁ గన్గొని యుల్లసములోడ
విడిచిన నప్పు డప్పుడమిఱేఁడు
కడు లజ్జితుండయి కాననంబున కేఁగి
యచట దుష్కరతపం బాచరింప
హరుఁడు ప్రసన్నుఁడై యడుగుము వర మన్నఁ
గుంభసంభవు గెల్చు కొమరు నొకని
నర్జునునకుఁ బత్ని యగుపుత్త్రి నొక్కతె
నడిగి తద్వ్రతమున ననలకుండ

మున జనించు ధృష్టద్యుమ్నుఁ [illegible]
గృష్ణ యనుకన్యఁ గాంచి ప్రహృష్టచిత్తుఁ
డయ్యె నయ్యింద్రతనయు బాహాపరాక్ర
మంబుఁ గొనియాడి రఖిలజనంబు లుర్వి. 128

చ. కరిపురవాసు లందఱును
కర్ణసుయోధనముఖ్యులం దిర
స్కరణ మొనర్చి యర్జునుని
సాధితసద్గురుకార్యశౌర్యధీ
గరిమ నుతింపఁ జొచ్చిరి ని
కామముదన్వితచిత్తవృత్తులై
కెరలిన వీఁడు నన్నయిన
గెల్చు నటంచుఁ దలంచె ద్రోణుఁడున్.

క. సురసరిదాత్మజుఁ డపు డ
న్నరునిభుజాబలమునకు మనంబునఁ దగ న
చ్చెరు వంది నాదుశిష్యుఁట
నరిసూదనుఁ డితఁడె యనుచు నభినందించెన్. 130

ఉ. ఈవిధి నింద్రసూనుఁడు గురు[illegible]
[illegible]యిషఁగఁ గర్ణసుయోధనాదియో
ధావళి సిబ్బితిల్లఁగ [illegible]
[illegible] ధృతరాష్ట్రుఁ డోడ న

త్యావిలచిత్తులై తెలుప
నాతఁడు పుత్త్రిమతానువర్తియై
భావమునం దలంకి యట
పాండుతనూజులఁ జేరి యిట్లనున్. 181

ఆ. భూరితేజులార వారణావతపుర
వరమునకును మీర లరుగుఁ డదియు
నఖిలవైభవాఢ్య మై సస్యసంపూర్ణ
మగుచు ధర్మకృజ్జనాప్తి నలరు. 182

మత్త. వారణావతపట్టణంబు నివాసభాగ్యము మీకు నో
ధీరవిక్రములార మీర లతిత్వరం జని యందు నిం
పారఁ దద్విషయాఖ్యసాలనమాచరింపుఁడనంగ న
వ్వీరు లప్పురి కేఁగి రప్పుడు ధీరమ్యనిధానతన్. 183

సీ. అపుడు సుయోధనుం డెలిమిలు మీఱుచుఁ దై
శాబలకర్ణదుశ్శాసనాది
మంత్రిదుర్మంత్రనిరూపణ వారణా
వతపట్టణమున జతుర్గృహములు
రచియింపఁ బనిచె నారాజనుల్ లయ్యిండ్ల
నేమఱియున్న దహింపఁదలఁచి
యంత నప్పాండవు లాలక్కయిండ్లలో
నధివసింపఁగ విదురానుమతిని

ఖనకుఁ డొక్కఁడు ధర్మజుకడను *వచ్చి
క్రోధకీలితుఁ డైన దుర్యోధనుండు
సేయుదుర్మంత్ర మంతయుఁ జెప్పి వారు
వెలువడఁగ నొక్కబిలము గావించె నచట. 184

వ. కృష్ణాంగారకచతుర్దశినాఁటి నడురేయిఁ దద్బిలద్వారం
బున జననీసహితులైన పాండవుల వెలువరించి ఖనకుం
డరిగెఁ దదనంతరంబ యాలాక్షాగారంబున వారలు
నిద్రించియున్నవార లని తలంచి. 185

చ. తొడరి సుయోధనప్రహిత
దూతజనంబులు తద్గృహంబు లు
బ్బడర దహించి రట్టితఱిఁ
గారసి పౌరులు సంభ్రమించి యు
జ్జడమతు లైన సూతసుత
సౌబలకౌరవనాథముఖ్యులం
గడుకొని నిందసేయుచు ని
కామశుగార్తిఁ గలంగి రయ్యెడన్. 186

ఆ. అయుతదంతిసత్త్వుఁ డనిలతనూజుండు
నడువలేక నిదుర జడత నొందు
సోదరులను దల్లి నాదట మోచుక
యరిగెఁ జీకటనకె యతిరయమున. 187

* వచ్చి—[illegible]

చ. అనిలసుతుండు గండున మ
హావిపినంబున వీతభీతుఁడై
యనిలజవంబునన్ క్రమము
నాఁకలి దప్పియుఁ జెంద కేఁగేఁ దాఁ
జనుసెడ నూరువేగహతి
సాలలతావళి విుగ్గి డిగ్గనం
బొనుఁగువడం బదాహతుల
పొందునఁ బ్రస్తరపంక్తి నుగ్గుగన్. 138

తే. ఇట్లు యామద్వయంబున నిరువదేను
యోజనంబులు గడచి సూర్యోదయావ
సరమునం దొకవటతరుచ్ఛాయ డించె
నన్నదమ్ములఁ దల్లి నయ్యనిలజుండు. 139

ఉ. అంత హిడింబ నాఁగ నొక
యాసురకామిని యేఁగుదెంచి దు
ర్దాంతబలాఢ్యు భీము నవ
తామరసాయతచారులోచనుం
గంతుమనోహరాంగుఁ గని
కాంతవకుంతనిపీడితాంగియై
చింతఁ గలంగి యాయనకుఁ
జేతులు మోడ్చుచు నల్ల నిట్లనున్. 140

సీ. అనఘ యిప్పని హిడింబాసురుం డనునొక్క-
యసురకుఁ జెల్లెల నాయగ్రజుండు
భక్షణార్థము మిమ్ముఁ బట్టి తెచ్చుటకు న
న్నంపిన నిచటికి నరుగుదెంచి
నవయౌవనాంగుఁ గందర్పప్రతికాశ
లావణ్యగణ్యవిలాసకలితు
నినుఁ గాంచి మోహించి నిలిచితి నాదుప్రా
ణంబులు నీయధీనములు చేసి
కావున మనోజబాధితఁ గావు మన్ను
నిప్పు డాక్రూరదానవు నేపడంచి
కాననస్థలి నిష్కంటకప్రసిద్ధిఁ
దనరఁ జేయుము నీకు భద్రంబు లొదవు. 141

వ. అని పల్కునెడ. 142

ఉత్సా. అనుజ రాక మసలె ననుచు నసుర గినిసి దాని న
మ్మనుజవరుల నొక్కపెట్ట మన్మిగానఁగఁ జేర న
య్యనిలసుతుండు వానిఁ దాఁకి యతులముష్టిహతుల న
ద్దనుజుతోడఁ బోరుసల్పె ధైర్యశౌర్యశాలియై. 143

వ. ఇట్లు కొండొకతడవు ఘోరయుద్ధంబుచేసి. 144

ఆ. అంత ముద్గరాభిహతి దధికసంరంభంబు
నగుచు నడఁచు లీలఁ బవనపుత్రుఁ

డశనివల్పముష్టిహతి హిడింబాసురుఁ
* మస్తకంబు వ్రచ్చి మడిచె నపుడు. 145

క. విజయుం బీగతిఁ గైకొని
విభయాగ్రజుఁ డగ్రజునకు వినతుం డగుచుఁ
నిజజననియాజ్ఞచే నా
రజనిచరాంగన వరించి రతిఁ గరఁగించెన్. 146

వ. అప్పు డదియును. 147

మ. అచలప్రాంశువిశాలవిగ్రహుని శ
స్త్రాస్త్రఘనిష్ణాతుఁ గా
మచరుం బంక్తిశిరోధసన్నిభు మహా
మాయున్ బలోదగ్రు రా
త్రిచరాగ్రేసరు వజ్రికర్కశతనున్
ధీరున్ గభీరున్ ఘటో
త్కచుఁ డన్ పుత్త్రునిఁ గాంచె భీమువలనన్
ద్రాఘిష్ఠబాహార్గళున్. 148

వ. అంత. 149

చ. జతుగృహము దహించి విల
సద్గతి భ్రాతలు పోయి రెల్ల దు
ర్మతి యగు కౌరవప్రభుఁ డ
మ్మాత్యులు దానును సంతసిల్లెఁ బ్రీ

---

* మస్తకం బగల్చి—పా.

స్తుతమతు లైన పాండునృప
సూనుల నేమము విన్కఁ జేసి స
న్మతి విదురుండు సంతసిలి
మాటె మదిం దదుదంత మంతయున్. 160

సీ. అంత వేదవ్యాసునను శాసనమునఁ బ్ర
భాత్మజుల్ విప్రవేషాఢ్యు లగుచు
రహి నేకచక్రపురముఁ జేరి యందొక
భూవిబుధాలయంబున వసించి
వేదము ల్చదువుచు విప్రగేహంబుల
భిక్షము ల్దేర నాపృథయు నందు
సగము భీమున కిడి సగము దా రేవురు
భుజియించుచుండ నప్పురజనములు

భసితసంఛన్నపావకప్రతిము లైన
వారిఁ గన్గొని ధారుణీభారహరణ
చతురమతు లైన దేవాంశసంభవు లని
తలఁచి పరమాన్నభిక్షలఁ దనిపి రెలమి. 161

ఆ. అట్లు భీమసేనుఁ డందఱు దెచ్చిన
సరసభుక్తరాశి సాము దినియు
నుండఁడు దృప్తినొంద నుపవసించినగతిఁ
దుంధిలుండు గాన దోఁగు నొంది. 162

సీ. అయ్యగ్రహారంబునందు బకాభిఖ్యుఁ
డసుర యజస్రంబు నవనిసురుల
దినము నిల్వరుస నొక్కనిఁ దిను నవ్వార్త
విని పాండవులు వానిఁ దునుమనను వు
మది విచారించి యొక్కదినంబునందు ని
జావాసదుండైన యవనిసురున
కాబకారాధనం బావశ్యకంబైన
యగ్రజానుజ్ఞచే ననిలసుతుఁడు
విప్రపుత్త్రుని మరలించి వివిధభక్ష్య
భోజ్యములు నెక్కి యన్నసంపూర్ణమైన
శకట మారోహణముచేసి చనియె దనుజుఁ
గడవి భూసురసమితి రక్షింపఁబూని. 153

వ. ఇట్లేలామరీచిరామఠసంస్కృతవ్యంజనాన్వితంబును భక్ష్య
పూర్ణంబును నైన యన్నశకటం బెక్కి చని బకాసుర
స్థానంబు చేరి యయ్యన్నంబు భక్షించుచుండ నాసమ
యంబున. 154

తే. రక్కసుఁడు భీమసేను తెఱంగుఁ గాంచి
దండతాడితభోగిచందమునఁ గనలి
దండిహరివాయువులలో నొకండు గాని
యితఁడు మనుజుండు గాఁ డని యిచ్చ నెంచె. 155

చ. అడరెడు రోషభీషణుల
సత్తులు నిప్పులు ఉప్పతిల్ల ని
క్కడు వెసఁ గాలఁ దాఁచుటయుఁ
గొంకక రక్కసుఁ డిక్కఁ జూడ క
వ్వడ ముడి యిక్షుఖండము ల
వారణ మెక్కుడు వారణేంద్రుఁడై
పడి మొనవెం దదన్నము ల
వంబును జిక్కఁ గయుంచ మెందుగన్. 156

ఉ. ఈవిధి నిష్టమొప్ప భుజి
ఝుంచి మహాజవసత్త్వశాలియై
పావని వానిఁ దాఁకి దృఢ
పార్ష్ణిహతిన్ వెసనొంచె నంత న
ద్దేవవిరోధియుం దిరిగి
దీకొనిమొం దగ నిట్టు లిద్దఱున్
భూవర ! తుల్యవిక్రమతఁ
బోరొనరించిరి భీమవైఖరిన్. 157

వ. ఇత్తెఱంగునం గొంతదడవు మల్లయుద్ధంబుసేసి. 158

మ. వృకతుండుం డతిరోషదీప్తుఁ డయి దో
ర్వీర్యం బవార్యంబుగా
బకునిం గిటఁగిరాటి గొప్పగొని వి
షత్తుల్యభారిక్రూరుఁడై

యకలంకస్థిరకీర్తిశాలికి నజా
తారాతిక్షీణ మొక్కి యం
బకు సమ్మోద మొనర్చి తమ్ములను సం
భావించె నెమ్మిఁ జగతి. 159

ఆ. ఏకచక్రనగరి నీగతి ద్విజులకు
హితముఁ గూర్చి వార లెలమి నుండి
రంత ద్రుపదనృపతి యాత్మజాతకు స్వయం
వరము సాటఁ బంచె నరవరేణ్య. 160

తే. అన్నుయోత్సవమునకు రాజ్యమునఁ గల్గు
నరవరేణ్యులు కాంపిలినగరమునకుఁ
జనిరి చతురంగవాహినీసహితు లగుచుఁ
దరుణి వరియించునాసచేఁ దత్తఱమున. 161

సీ. కౌంతేయు లేకచక్రపురావనీసుర
సహితులై విప్రవేషములతోడ
సన్నార్థు లగుగతి నరుగుచు మార్గమ
ధ్యమున నంగారపర్ణాభిధాను
గంధర్వు నిర్జించి కాంపిలీనగరంబు
జేరి యందొకకుంభకారసదన
మున వసియించి రయ్యవసరములలోన నీ
భర్తునిఁ గాంచి యాబ్రాహ్మణుండు

మఘవసన్నిభుఁ డీతఁ డీమత్స్యయంత్ర
ఛేదనం బొనరించి యీపృథునితంబ
బింబఁ బాంచాలనృపకన్యఁ బెండ్లియాడు
ననుచుఁ బలికిరి తమలోన నాఢ్యజనులు. 162

ఆ. అపుడు ద్రుపదనృపతి యంబరతలమున
యంత్రమత్స్య మొకటి యనువుపఱిచి
తాళతరుసమానధనువును శరములుఁ
జూపి నిఖిలరాజసుతులఁ జూచి. 163

సీ. ఈవిల్లుమోపెట్టి యెవ్వఁడేనియు నేను
మార్గణంబుల యంత్రమత్స్యలక్ష్య
ఛేదనం బొనరించుఁ బేర్మి నాతండె నా
కన్యకు వరుఁ డని కడఁగి పలుక
నృపతు లాకాంతఁ బరిగ్రహింపఁగఁ బూని
యావిల్లుమోపెట్ట నలసులైన
నంత నర్జునుఁ డొకయంబకంబున మత్స్య
యంత్రంబు ఛేదించి యాశుభాంగిఁ
గొనియెఁ దదనంతరమ కర్ణకురుకులేశ
ముఖ్యనృపు లోర్వఁజాలక పెనసి పోర
భీమవిజయులు తద్వీరబృందములఁ బ
రాజితులఁ జేసి రుగ్రతరాజిలోన. 164

ఉ. ఆవిధి గెల్చి యొక్కఫల
మబ్బె నటంచు నరుండు వెల్వ వి
శేపురుఁ బంచికొం డని య
హీనదయామతిఁ బల్కె యంత రా
జీవదళాక్షిఁ గృష్ణఁ గని
చిత్తమునం గడు విన్ననై పృథా
దేవి దలంకె భీముని యుఁ
ధిష్ఠిరునిం గవలం దలంచుచున్. 165

ఉత్సా. భీమబలులు పాండుసుతులు భిక్ష లెత్తి తేర నా
శ్రీమనోజ్ఞవేషఁ గృష్ణఁ జేటి కుంతి యిందులో
సామ భీమున కిడి కడమసగము నాలుపాళ్ళుగా
నోవిఁ జేయఁ మనుచుఁ బల్కె నున్నయాద్వరుం డినన్. 166

క. ఆగుణవతియును నట్లు వి
భాగము లొనరించి యిడఁగఁ బవనసుతుం డా
చ్ఛాగతి భుజియించియుఁ దా
నోగిరమున కాసచేయుచుండు బుభుక్షన్. 167

ఉ. వీరలు రాజనందనులో
విప్రులొ సత్వరలీల నేఁగి నీ
వారసి రమ్మటంచు ద్రుప
దావనిభర్త తనూజుఁ బంప న

వీరవరుండు పాండవుల
భృత్యుడు కాఁడునకులుండు కాంచి యీ
ధీరులు భూరివిక్రములు
దేవసమానులు లటంచు నెంచుచున్. 168

శా. అన్యవ్యూహాభిదానుచింతనము దా
హార్దోత్సాహోహావిధుల్
జన్యోపాయము నస్త్రశస్త్రనియతుల్
జ్ఞానొందఁ గౌంతేయు ల
న్యోన్యంబు న్వచియింపఁ బోంచివిని తా
నయ్యామినిన్ వీరు రా
జన్యుల్ భూసురవేషధారు లని ధృ
ష్టద్యుమ్నుఁ డెంచెన్ మదిన్. 169

వ. మీ వేషంబుల విపరీతత్వంబును భాషావిశేషంబుల రాజ
త్వంబును దోఁచుచున్నయది యట్టియమానుషకర్మకర
ణంబు విప్రజాతికిం గలుగున ధైర్యగాంభీర్యాదిగుణం
బులకతన క్షత్త్రియు లగుట సిద్ధంబు మీర లెవ్వ రని
యడిగినఁ బాంచాలనందనునకు ధర్మనందనుం డిట్లనియె. 170

ఆ. ఏను ధర్మజుండ నీతండు భీముండు
వాఁడు విజయుఁ డల్లవారు కవలు
వినుము జ్ఞాతిజనులు వేధింప విప్రరూ
పమున వెడలి వచ్చితిమి రయమున. 171

క. అని తమయుదంత మంతయు
వినుపించినఁ బొంగి పాండవేయులఁ దగ వీ
డ్కొని ధృష్టద్యుమ్నుఁడు సని
జనకునకుం దెలిపె వారిచరితం బెల్లన్. 172

మత్త. అరసి తాలిమి ద్రుపదుండు జనాభికాంక్షితకార్య ము
య్యారె నేఁడు ఫలించె నంచుఁ బ్రహర్షితాత్ముఁడై సపత్
వారణాశ్వరథాంగభూషణవస్త్రహాటకచేటికా
దారవస్తువితీర్ణిఁ దన్పెఁ బృథాతనూజుల నర్మిలిన్. 173

తే. అంత సర్వజ్ఞుఁ డగుకృష్ణుఁ డాన్నృపాల
మణులు ద్రుపదునిపురి నుండుటయుఁ దెలిసి
యఖిలయాదవనికరంబు లలరి కొలువ
నరిగెఁ బైతృష్వసేయుల కలయఁజేయు. 174

క. హరి పాండవేయులకుఁ గరి
హరిరథమణికనకభూష లర్పించెఁ శ్రీ
వరుకరుణ గలుగునరులకు
నరయ నలభ్య మగువస్తు వవనిం గలదే. 175

చ. అపుడు గృహాగతుం డగుజ
నార్దనుఁ గన్గొని సంతసిల్లి నా
తపము ఫలించె నన్నియును
ధన్యతఁ గాంచె మదీయమందిరం

విప్రుడు పవిత్రుఁడయ్యెఁ బర
మేశ్వర నీవరుడే నటంచు నా
ద్రుపదమహీతలాధిపుఁ డ
దుక్కాని పూజ యొనర్చె వేడుకన్. 176

శా. విద్వద్వందితుఁ డంబుదాసితమహా
వేషుండు గృష్ణాజినాం
చద్వ్యాసుండు సమస్తవేదపటలీ
శాస్త్రార్థసంధారణా
చిద్విద్యావిశదుండు పింగళజటా
శ్రీభాసురాంసుండు కృ
ష్ణద్వైపాయనుఁ డాపృథాత్మజులఁ గా
న న్వచ్చె సచ్ఛోటికన్. 177

శా. పారాశర్యమహామునిన్ ద్రుపదభూ
పాలుండు వీక్షించి స
త్కారం బింపుగఁ జేసి నీదుపదరు
ద్దృక్శ్రీపరాగాప్తిఁ జ
స్సారం బావనమయ్యె మద్గృహము ధ
న్యం బయ్యె మద్వంశముల్
నీరాకన్ మునివర్య యంచుఁ బొగడె
న్నిష్కిల్బిషార్ద్రోక్తులన్. 178

తే. అపుడు మునివరునిఁ గన్గొని యమ్మహాము
నింద్రమఁ డీపాండవేయుల కేవ్వరకును
బెండ్లిసేయుము నీపుత్రిఁ బేర్మి ననిన
నమ్మహీపాలకుఁడు సంశయాత్ముఁ డగుచు. 179

తే. అచ్చెరువు నొంది యిట్లను నతనితోడ
ననఘ మీయానతికిని మాఱాడ వెఱతుఁ
గాని యొక్కనెలంతకుఁ గాంతు లేవు
రగుట యేయుగములనైన నవనిఁ గలదె. 180

వ. అనిన నంతఁ గృష్ణుండు మునివరున కిట్లనియె. 181

ఉ. మాతృఋణోపదేశగరి
ష్ఠ నృప యీనృపసూను లేవురు
న్నీతనుజాతఁ బెండ్లియయి
నెమ్మిఁ బొసంగిన నొగ్గు గాదు మ
న్నీతరళాయతాక్షి పతు
లేవురు గల్గఁ దపంబు సల్పఁ దా
నీతఱిఁ దత్తపంబు ఫలి
యించె వివాహ మొనర్పు మర్మిలిఁ 182

వ. అని యిట్లు.

క. కృష్ణద్వైపాయనుఁడుం
గృష్ణుండును ననుమతింపఁ గృతి ముని[illegible]

కృష్ణమృగశాబలోచనఁ
గృష్ణ నొసఁగఁ బాండవులకుఁ గృప చెలువొందన్. 184

ఉ. ఈవిధి ధర్మజప్రముఖు
లేవురు సౌఖ్యవర్తియునాజ్ఞచే
ద్రోపదిఁ బెండ్లియై మఱి ద్రుపదు
ప్రోలి వసింపఁగ సత్కథలంగు చా
రావళి చెప్పఁగా విని కు
మారాత్ముఁడైన సుయోధనుండు చిం
తావిలమానసుండయి వ
భాంతరసంస్థితుఁడై రయంబునన్. 185

క. ద్రోణకృపభీష్మవిదుర
ద్రౌణిశకునికర్ణసోమదత్తశలాద్య
క్షీణపరిజ్ఞామాత్య
శ్రేణిం గని పల్కెఁ గార్యశీలితమతియై. 186

తే. వింటిరే పాండవులు విప్రవేషధారు
లగుచు ద్రౌపదిఁ బెండ్లాడి రఁటఁగ వింటి
వారిఁ గెల్చునుపాయంబు మీర లరసి
మద్ధితార్థులై తెలుపుఁడు మసల కిపుడు. 187

వ. అనిన శాంతనవుం డిట్లనియె. 188

క. కృతపుణ్యులఁ బాండవులం
గృతకమతిన్నిరు చేయుటకిదు దప్పులగున్

కృతమగులు యాగధర్మ
స్తోత్రములు యమునంగ వినుము ధరణినాథా. 189

ఉ. ఎచ్చటఁ బాండవాత్మజు ల
హీనగతిన్ వసియింతు రింపుగా
నచ్చట వర్షము ల్గురియు
నచ్చట భూరుహము ల్ఫలించుఁ దా
నచ్చట భూమి సస్యవతి
యై కడు సొంపగు ధేనుసంఘముల్
నిచ్చలు నచ్చటం బిదుకు
నిర్మలదుగ్ధము లధ్యయుస్థితిన్. 190

తే. వితతధనధాన్యసంపద విఱ్ఱవీఁగి
ప్రజలు ధర్మాభినిరతులై బ్రతుకుఁ గాంతు
రఖిలవిప్రులు వేదశాస్త్రానురక్తి
నుందురు వారు వసియించునుర్వియందు. 191

సీ. దివిజసన్నిభులు కౌంతేయులు మునుపు సేవ
సేయుకృత్యంబులఁ జక్కఁబడిరి
కాంపిలీనగరిలోఁ గలన ద్రుపదునిసుతఁ
గెలువఁడే నృపతులఁ గ్రీడి యొకఁడు
యతనిశౌర్యంబు నీ కగపడినదియె యిం
ట్లత్యంతబాహుబలాఢ్యులైన

యమ్మహామహీశులకు హరి మాతులేయుండై
సతతంబు భద్రము ల్సంఘటించుఁ
దత్సహాయంబుకలిమి గంధవహాదిత్య
హుతవహోగ్రప్రభామహాభ్యుదయతేజు
లైరి పాంచాలపతియుఁ గన్యాప్రదాత
యగుట నుజ్జ్వలగతిఁ దత్సహాయుఁ డయ్యె. 192

వ. మఱియును. 193

మ. నరనారాయణు లాదిమాను లరవిం
దభవోద్భవప్రార్థనన్
ధరణీభారము వాపఁ బుట్టిరి నితాం
తస్థేమసంశోభితుల్
నరుఁ డప్పార్థుఁడు నందనందనుఁడునా
నారాయణుం డమ్మహా
పురుషుల్ సౌహృదవృత్తి వర్తిలుదు రిం
పు ల్మీంపి యన్యోన్యమున్. 194

ఆ. విను మజాతశత్రుఁ డనఘుఁడు ధర్మజుఁ
డతని కహితవీరు లవనిఁ గల్గ
రట్లు గల్గిరేని యభివృద్ధి నొందరు
వానిమహిమ యెన్నవశమె చెప్పుమ. 195

ఉ. భీముఁడు భీముఁ డాజుల గ
భీరపరాక్రముఁ డర్జునుండు సం

గాత్రమవిశారదుం డహిత
గర్వితమస్తకనుండు చాపవి
ద్యావమహాసీయుఁ డదిత్రిభ
ద్దైత్యులు మాదిరిసతతు ల్దలంపఁ డా
నామహితాత్ముల న్మనువు
నచ్యుతుఁ డర్మిలి నెల్లవేళలన్. 196

చ. హరి పరమేశ్వరుండు సఖుఁ
డై నిరతంబునున్ జేసిన వైభవ
స్ఫురణము గన్న పాండునృప
సూనుల శౌర్యము గల్గనేర్చునే
కురుకుల వింతయున్ గనవఁ
గోరితి నేనిదుం షారిఁ దెచ్చి సు
స్థిరతఁ బోసంగి యుండుటిటు
సేయుక తక్కనఁ గీడగుం దుదన్. 197

వ. అని పల్కిన విని యుధిష్ఠిరుడు కర్ణుం డిట్లనియె. 198

ఆ. భీష్మ నీవు ధర్మబృందంబు లెఱుఁగుదు
గాని తెలియఁగ విచిత్రకార్యగతులు
వృద్ధ వగుట నీకు నిట్టి ధర్మములం దెల్ప
వేళ గాని యుద్ధకాల మగునె. 199

క. నీయుద్ధనైపుణియు జా
హ్నేయుత శక్తియును గాన ఫలమెక్కి నిపుడుం గాం

తేయులకు వెఱచితివి నీ
కాయుర్వృద్ధి యగు నింటి కరుగుము వేగన్. 200

చ. వెఱచినవారిమాటలు వి
వేకధురీణులు విందు రెల్లము
న్నెఱుఁగవె పాండునందనులఁ
గృష్ణుఁడు నాద్రుపదుండుఁ ద్రోణుగా
నెఱిఁ జనుదెంచి రేనియును
నే నొకకోలన వారినెల్ల నే
ర్పెఱ నుఱుమాడి నైపెదఁ గ
డిందిమగంటిమి యుల్లసిల్లఁగన్. 201

వ. అనిన యప్పలుకులకుం గనలి కృపాచార్యుం డిట్లనియె. 202

తే. కర్ణ నీ విట్లు వల్కెదె గంగపట్టి
నతనికిని నీకు గిరిసర్షపాంతరంబు
ద్రుపదుఁ బట్టంగ నేఁగిన యపుడు నీదు
శౌర్య మేమాయె కరిగె నిజంబు సెప్పుమా. 203

వ. నరపాలపరిషన్మధ్యంబునం బెద్దలం బరిభవింప నలంతివి
గాని సంగ్రామరంగంబునఁ బలాయితుండవు గాక ధను
ఃకౌశలంబు వెల్లడిసి నిలువంగలిగితివే యని పలికినం
గ్రోధించి దండశూకంబుగతిఁ గోపించి కర్ణుం డిట్లనియె.

ఆ. భూమిసురుఁడ వీ వపూర్వవిప్రయుండవు
గలద్దె సభల నీకుఁ గార్య మొకటి.

కోరు ఖడ్గధారఁ గువలయాధీశ్వరుఁ
డాజ్యధారఁ గోరు నవనిసురుఁడు. 205

మత్త. బాలు బాలుఁడు వృద్ధు వృద్ధునిఁ బ్రస్తుతించుజగంబునన్
బాల వృద్ధుఁడ పోట నీగతి సంస్తుతించితి భీష్మ నీ
బాలిశత్వము చెల్లునయ్యెఁ గృపా నృపాలసభాస్థలిం
జేరి తేల తలంగు నీకిది పిండివంటలరాశిగా. 206

క. అని పలుకుసూతసూనునిఁ
గనుఁగొని దండాహతాహికైవడి నైజ
గ్గస లేచి శాంతి యుండఁగ
విన నాతనిఁ బల్కెఁ గోపవివశుం డగుచున్. 207

ఆ. వృద్ధసేవ సల్పువిధము ప్రాజ్ఞత
లేదు నీకు నొక్కలేశ మైన
నోరి! కురునృపాలు ద్వారంబునందుఁ గా
లేయకంబుగతిఁ గూయు టిట్లు. 208

వ. అని పట్టం బొటిచెటికి రాధేయుని పోరుగమకించిన
దుర్యోధనుండు లేచి కృతాంజలియై దేవవ్రతకుంభసంభ
వాశ్వత్థామకృపాదులకుం బ్రియంబుఁ జెప్పి యాకలహం
బు మాన్చె నంత విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 209

ఉ. నీతివిదుండు ధీరుఁ డవి
నింద్యచరిత్రుఁడు వృద్ధసేవి పరి

ఖ్యాతబలుండు దేవసతి
దాత్మజుఁ డాయనబుద్ధి విన్కి మా
రీతఁడె నీకుఁ బుత్త్రులకు
నెంతయు సౌఖ్యముఁ గొందుఁ గావ నీ
భ్రాతృసుతాళి నైన దయల
పాండవులన్ దయఁ జెచ్చు టొప్పుగన్.

ఉ. నీతివిదూరుఁ డుద్ధతుఁడు
నింద్యచరిత్రుఁడు వృద్ధమానసం
జాతతరోపదూషితుఁ డ
[illegible] నైనవాఁడు జా
మాతులపుత్త్రుఁ డైన గరి
మన్ సభ కర్హుఁడు గాఁడు ధారుణీ
నేత తదీయనీతి విని
నవ్వగలం బ్రాగులున్ ధరాధిపా. 211

క. దండితసనము లింగాంబులు
[illegible] గలది [illegible]
[illegible] గ[illegible]
[illegible] 212

మ. అని బోధించిన సాంబికేయుఁడు [illegible]
[illegible]

తనుసుతుండును నీవు మాకు శుభసం
ధాతల్గఁగా నిరంతర
ప్పినచందంబునఁ జేయువాఁడ వని సం
ప్రీతాత్ముఁ గావించి యా
ఘునునిం బంచె నపారవిక్రముల న
క్కౌంతేయులం జేరఁగన్. 213

ఉ. పనిచిన నయ్యశోధనుఁడు
పాండుకుమారులపాలి కేఁగి య
ర్హనియతిఁ బూజ నొంది ధృత
రాష్ట్రనిదేశ మొప్పఁగఁ జెప్పి య
య్యనఘుల దేవకులతన
మన్వితులన్ ద్రుపదపుత్రితోడయుం
తనుమతిసేయఁ దోడుకొని
హస్తిపురంబున కేఁగుదెంచినన్. 214

శా. దుందుభికాహళప్రముఖ
తూర్యనినాదము లొక్కపెట్టు బిట
ట్టుండి సమస్తభూధరగు
హాకుహరావళులం బ్రతిధ్వనుల్
గ్రిందుకొనన్ [illegible]
[illegible] గొల్వ [illegible]

---

* [illegible] గొల్వఁబడ్డ—పాఠము.

క్రిందఁ బ్రాభవంబునఁ బు
రంబు ప్రవేశ మొనర్చి రానృపుల్. 215

ఉ. ధీయుతు లత్యుదారులు యు
ధిష్ఠిరముఖ్యులు కుంభజన్మగాం
గేయకృపాంబికేయుల క
కృతిప్రమభక్తి నమస్కరించి రా
ధేయసుయోధనాదుల న
తిప్రమదంబున గౌరవించి తా
రాయెడ నుండి రార్యనిచ
యం బనుకంప బహూకరింపఁగన్. 216

క. ఈతెఱఁగున వారలు కం
జాతాక్షసమేతు లగుచు సభనుండఁ దఱిన్
నీతివిదుఁడు విదురుఁడు ప్ర
ఖ్యాతఫణితిఁ బలికె నంబికాసుతుతోడన్. 217

సీ. నీతమ్ముఁ డగుపాండునృపనందనుల్ సత్యప్ర
తిజ్ఞులు నీకు విధేయు లండ్రుఁ
బ్రాజ్ఞులు [illegible]
లతులపరాక్రము లార్యహితులు
నగుట దజ్జనకాంశ మగురాజ్య మొసఁగి వా
రలఁ గూడి మనుము నిర్వ్యాజకలన

నిది భీష్మగురుకృపకృష్ణముఖ్యులకు న
భిమతమును ధర్మక్రియంబుఁ దలఁప
గర్ణఝంఝాప్రభంజనకలితమై సు
యోధనానల మీయుగ్రఘోరవిపిన
మంతయును దహించుఁ గావున నయ్యురువుర
బుద్ధి వినక కౌంతేయులఁ బ్రోవు మనఘ. 218

క. కావునఁ గుంతీసుతులకు
నీ వింద్రప్రస్థనగర మిమ్ము సుఖేచ్ఛన్
భూవర తనయాన్వితుఁడ
వై వెలయుము కీర్తిశోభివై విశ్వమునన్. 219

చ. అని విదురుండు చెప్పుటయు
నాధృతరాష్ట్రుఁడు కుంభజన్మశాం
తనవకృపాదిసజ్జనవి
తానము లుల్లసిల్లఁగఁ బాండునం
దనులకు నర్ధరాజ్యము ము
దంబున నిచ్చె ననంతరంబ యా
య్యనఘు లశేషబాంధవస
మన్వితులై చని రాద్యసమ్మతిన్. 220

క. ఇంద్రవిభవమున నీగతి
నింద్రప్రస్థంబు చేర నేఁగఁగ నదియున్

రుందరిమృగాకీర్ణంబై
సాంద్రలతాగుల్మసాలసంవృత మగుటన్. 231

వ. కనుంగొని ధర్మనందనుండు. 223

మ. ధృతరాష్ట్రుం డతిశోకమూర్ఛితుండు భా
రతభాగదానోదధి
స్థితి నీకానన మిచ్చె జ్ఞాతిజను లీ
స్సీ జ్ఞాతిసద్వైభవ
స్థితి సైరింపఁగ నోపువారె పలుకుల్
నవ్యామృతాసారముల్
మతి దీప్తాగ్నిమయో నగోత్రులకుఁ ద
న్మాహాత్మ్యము లెవ్వంతలే. 223

ఆ. ఇమ్మహోగ్రవిపిన మెల్ల పురంబుగాఁ
జేయువాఁడ ననుచుఁ జింతఁ గలఁగి
యంబుజాయతాక్షు నడిగిన నమ్మహా
పురుషుఁ డనియె ధర్మపుత్త్రితోడ. 224

క. నను నెఱిఁగి పూజసల్పిన
యనఘులకుఁ వాంఛితార్థకార్థము లబ్బుఁ
వినుము నను మించువాత్రిం
బెనయఁగ నేతాదృశఁడు గల్గునే విశ్వమునన్. 225

తే. అనఘ మధ్యాహ్నవేళ సమాగతుండ దగు
నతిథి ననుఁ గా నెంచుచు వినా మతని బూజ

సేయు ధర్మాత్ముఁ డుజ్జ్వలశ్రీసమృద్ధిఁ
బ్రబలు నతిథిని మించుపాత్రంబు గలదె. 226

తే. విభవముకొలంది నొసఁగక వితతలోభ
కలితుఁ డగు మానవుండు దుర్గతులఁ జెందు
మఱియు నాతండు నూఱుజన్మములదాఁక
నతిదరిద్రితచేఁ గుందు నవనినాథ. 227

తే. కొంచెమైనను ఘనమైనఁ గుతిలపడక
పాత్రభూతున కిచ్చుట పాడి మనుజుఁ
డన్నజలదానకుశలవాక్యములఁ జెల్చి
యాచకులయాస దీర్పంగ నగు నృపాల. 228

క. పాత్రప్రదానమహిమకు
ధాత్రీశ్వర యల్పమైన దానధికంబౌఁ
బాత్రంబ సేని వన్ను న
కృత్రిమగతిఁ బూజసేయు మిచ్చెదఁ గోర్కుల్. 229

చ. అనవుడు వన్యమూలక ఫ
లాజ్యపయోదధిముఖ్యవివ్యవ
స్తునికర మిచ్చి ధర్మజుఁడు
లోచనాథునిఁ బూజసేసె న
య్యనఘుఁడు ప్రీతుఁడై యపుడ
యామరపఙ్క్తిఁ జూచి పాండునం

దనులకు నొక్కపట్టణ మం
దారగతిఁ గ్సృజియింపు మిా వసఁగ. 280

క. అపు డాతఁడు నింద్రపు
స్థపురము నిర్మించె శిల్పచాతురిచే నిం
ద్రపురవరలక్ష్మి మిగిలిన
యపరిమితశ్రీసమృద్ధి నలరారంగఁ. 281

ఉ. హాస్తిపురంబు దానిపది
యూఁటవపాలునుఁ బోలదన్న ద
వ్యస్తుసమృద్ధిచే నిదియె
స్వర్గపురం బని సర్వభూభుజుల్
ప్రస్తుతిచేసి రన్నగరిఁ
బాండునృపాలక! యంత ద్వారకా
వాస్తునియామఁ గైకొని భ
వత్సుతు లందు వసించి రెల్లనఁ. 282

ఆ. అట్టు లప్పురమున ననుపమై శ్వ
కలితు లగుచుఁ దనరి రలఘుమహిమ
ధరణినాథ నీదుతనయుల కిజగ
త్రయి నసాధ్య మెద్ది తలఁచి చూడ. 283

వ. అని తెల్పిన పాతకునకుఁ బాండురా జిట్లనియె. 284

ఆ. కర్మదూరులకును ధర్మేతరులకు స్వ
ర్గంబు చొరఁగరాదు బ్రహ్మపుత్ర

ధర్మనిర్ణయమునకు నిర్మత్సరులకును
సత్ప్రదేశకలన దీనరు నందుఁ. 285

సీ. [illegible] ప్రజనార్చితపటుప్రశ్యలభ్యమై
యమరసంయమిగలోకనముననైనఁ
దారతమ్యంబునఁ ద[illegible]
[illegible]
యమరేంద్రసింహాసన[illegible]
దగియె హ[illegible]
ఘనమదాంధులనైన నాక్రమించు [illegible]
కునికి నిర్జరసభ నున్నవాఁడ.
నట్లు గావున మత్సుతుం డైనధర్మ
రాజునొద్దకు నీ వేగి రాజసూయ
యాగ మొనరింపఁ బనుపు మీ వతని దాన
శక్రనగరవ వసింపెద సంయమీంద్ర. 236

క. అని పాండుఁ డనుచ నారద
ముని యింద్రప్రస్థనగరమ్మున కరిగి పృథా
తనయాగ్రణిఁ గనుఁగొని యా
యనఘునకు జనకునినిదేశ మంతయుఁ జెప్పెన్. 237

క. యమునందనుఁ డప్పు డానం
దమశోభితు నాజ్ఞ మౌళి నమరిచి ముదనా

గమ్యగతి సలుపుచు నయ్యా
గము సేయఁగఁ బూని మానిఁ గని యిట్లనియెన్. 238

ఆ. ఒక్కఁడు సేయుధర్మ మొనరంగ నన్యున
కెట్లు పొందు సన్మునీంద్రచంద్ర
తలఁప నితరునకును ఫలమిచ్చునేనియుఁ
గర్త కెట్లు ధర్మగరిమ వెలయు. 239

క. సర్వజ్ఞుండవు నీవుదక్కం దక్కనవా రోప కీసంశయంబు
పాపవే యని యడిగిన నతనికి నారదుం డిట్లనియె. 240

తే. ధర్మసూక్ష్మంబుఁ జెప్పెద ధర్మరాజ
వినుము తథ్యంబు నీపల్కు వేఱ యొకఁడు
సేయుపుణ్యంబు లితరులఁ జెంద నైనఁ
దనయుఁ డొనరించు సుకృతంబు జనకుఁ జెందు. 241

చ. తనయుఁడు సల్పుసత్క్రియకుఁ
దండ్రియ కర్త యగుం జగంబునన్
మును పతి భార్యగర్భము న
మున్నతవైఖరిఁ జొచ్చి పుత్త్రుఁడై
జననము నొందుఁ దాన విల
సద్గతిఁ దండ్రియనూ కుమారుఁడై
తనువగు వార లిద్దఱకు
భేదము లేదు తలంచి చూచినన్. 242

తే. దీపమునఁ బుట్టు వేఱొండుదీపమట్లు
జనకువలనఁ దనూజుండు సంభవించు
నట్లు గావున ధర్మాత్ముఁడైన సుతుఁడు
తండ్రిఁ దరియింపఁగాఁ జేయు ధరణినాథ. 243

క. తనయుం డఘగ్రగతుఁడై
జనకునిదుర్గతులఁ జేర్చు జనములు సుతులన్
మును పెక్కండ్రం గోరుదు
రసభూ యుం దొకఁడు సుకృతి యగునో యనుచున్. 244

క. పాపముసేయుదు పౌత్రుఁడు
పాప మిహాముత్రదైరి పాపాత్మునితో
నేపొందఁ జెలిమిసేసిన
యాపురుషుఁడు తత్సమానుఁ డగు నిక్కముగన్. 245

సీ. అఘకర్ముఁ డగువాఁడు యమలోకమున కేఁగి
యందు నారకదుఃఖ మనుభవించి
వెండియు ధరఁ బ్రభవించి తద్వాసన
నెనసి కుందుచు నుండు నెట్టు లనిన
నసివ శ్రవణవాని యగుసట్టి మనుజుండు
వికలాంగుఁడై ప్రభవించుఁ జూపె
తప్తతైలకటాహసుప్తుఁ డామర్త్యుండు
రాజయక్ష్మఁ గృశించు రాజతిలక

మఱి నిరుచ్ఛ్వాసగతుఁ డైన యూపవృంతు
శ్వాసరోగాఢ్యుఁ డగుచు నిట్లు జగతిఁ బుట్టి
భూరిపూర్వాఘసంసారకారణమునఁ
బాప మొనరించుఁ గ్రమ్మఱఁ బంచజనుఁడు. 246

సీ. కావునఁ జిత్తవాక్కర్మకృతం బైన
పాపంబుఁ బాపంగఁ బ్రాదితంబు
గౌతమీపుష్కరగంగాదినదులలోఁ
జేయంగఁ దగు నట్లు చేసెనేని
వేఁచినగింజల వెస నంకురంబులు
గలుగనిరీతిఁ బ్రాగ్జన్మకలుష
వాసన యణఁగు భూవల్లభ యట్లు వాఁ
డుచ్చిత్తశుద్ధాత్ముఁ డగుచు నుండు
వెండి దురితంబు లొనరింప కుండవలయు
ధర సహంకారధనలోభదర్పతలనఁ
గలుష మొనరించి మరల దుర్గతి వసించుఁ
గలుషభోగవిరామంబు గలుగ దెప్డు. 247

తే. నీవు హరిభక్తుఁడవు ధర్మనిపుణమతివి
రాజసూయంబు సేయుము రాజవర్య
యజ్ఞకర్మంబు ధర్మంబునందుఁ బెద్ద
యఖిలలోకాధిపూజ్యుఁ డయ్యజ్ఞకర్త. 248

శా. సామామ్నాయనినాదమేదురము శ్రీ
వైహాయోపుశకామాశృత
వ్యోమస్థానము భవ్యభావ్యవిభవా
కాంతాతిశ్రీరమాభాగ్యగత
శ్రీమన్నిర్జరసంఘసంకులము నై
చెన్నొందుఁ జన్నంబు శ్రీ
రామాజాని కనంతహర్షకరమై
కాగిల్లు సర్వేశ్వరా. 249

తే. భాస్కరునియందుఁ దెలిదీవి బదరికావ
నమునఁ గలశాబ్ధి వైకుంఠనగరి మాని
చిత్తముల సుందరకరణి లక్ష్మీధవుండు
సవనవాటిక నుండు నెన్నంగ నరయంబు. 250

వ. కావున మఖం బొనరించి హరిం బ్రీతాత్ముఁ జేయు మని
తెల్పి నారదుం డరిగిన. 251

ఉ. ఆయత తేజుఁ డైనయట్టి
యానతి జన్నముల్ సేయఁబూని తా
నామొద ధర్మసూనుఁడు త
దధ్వరకార్యము నిర్వహింపఁ జ
క్రియనుఁడే సమర్థుఁ డని
యాత్మఁ దలంచి యనంతరంబ యా

త్రైయుజనాథునిం బిలువ
దూతజనంబులఁ బంచె నర్మిలిగా. 252

తే. ద్వారవతి కేఁగి వారలు వాసుదేవుఁ
గాంచి ధర్మజుఁ డనిపినక్రమము దెల్ప
నపుడు శిశుపాలుపై దండయాత్రసేయఁ
బయనమై యున్కి నెఱ్ఱుందు బలునిఁ జూచి. 253

క. ఆర్య సుహృత్కార్యము సుర
కార్యంబును నొక్కసారి గదిసెన్ ధీచా
తుర్యమునఁ దెల్పు మిం దే
కార్యము సేయంగ నగు జగద్ధిత మునరగా. 254

తే. అనిన విని యూపలంబవైత్యారి వల్కె
నిపుడు శిశుపాలుఁ దెగటార్చు టిదియ మేలు
ప్రబలతరుఁ డగునభిరాతి పైని గలుగ
నిదురవచ్చునె కంటికి నీరజాక్ష. 255

క. హాలహాలి నజాండభాండం
బులు చక్కడఁచెద నరాతిఁ బొడుచుట యరుదే
నిలుకడ్రము సేనలఁ జైద్యుం
బొలియించెద సేన యరిగి పురుషవ్రవరా. 256

వ. అని పలికిన. 257

క. అద్ధీరవరుని నడిగిన
పద్ధతిఁ దను నడుగఁ గార్యభాగజ్ఞుండై

బుద్ధిం గీప్పటి కిన యగు
నుద్ధవుఁ డిల్లనిదియె నయ్యదుదూద్వహుతోడన్. 258

ఉ. ఉర్కుఁడు తేజమునం జలధి
యంబులు గోరినమాడ్కి విశ్రుతో
దర్కమహాఫలజ్ఞుఁడవు
తామరసాయతనేత్ర నీవు మ
త్కర్కశ భాషణాశ్రవణ
కాంతుఁ డొనర్చితె నీదుసన్నిధిం
దర్కశ శాపవిభుఁ డగు
దైవతమంత్రియుఁ బల్కనేర్చునే. 259

ఉ. ఐనను నాకుఁ బోలినక్రి
య న్వివరింతు ముఖంబు సేయఁగాఁ
బూనిరి పాండునందనులు
భూనుత వైఖరిఁ దత్క్రియాయాసం
భాన మొనర్చు తే తోఁకఁడు
దక్షుఁడు గల్గునె నీవుదక్క నీ
మేనమలందు లార్యజన
మిత్రులు వారలఁ బ్రోచు టొప్పగున్. 260

వ. కౌంతేయులు నీయధీనులు గావున నచ్చటికిం జని తదీయా
ద్వారకార్యభారంబు వహింపందగు నదియునుం గాక. 261

ఉ. పంకజపత్త్రనేత్రి శిశు
పాలుఁడు సభ్యుల కేఁగుడెంచుఁ గూ
లంకషగర్వదుర్వహబ
లంబున నిన్నుఁ దిరస్కరించి ని
శ్శంకఁ జెలంగు రాజవరి
షద్గతు నాఖలచిత్తు మత్తు నా
వంకను త్రుంపరాదె సుర
వార ముదారముదబ్ధిఁ దేలఁగన్. 262

క. కావున ధర్మజుపాలికిఁ
బోవుట నీతి యని తోఁచెఁ బొలుపొందఁగ నా
భావంబున నట మీఁదట
దేవరచిత్తంబు సర్వదేవప్రవరా. 263

వ. అని తెల్పిన. 264

క. ఉద్ధవుని మెచ్చి లోకశు
భోద్ధనసంధాత పూరుషోత్తముఁ డయ్యా
గోద్ధరణసిద్ధమతిచే
సద్ధర్మజుపాలి కరిగి సామాత్యుండై. 265

వ. అప్పుడు. 266

ఉత్సా. భ్రాతృసహితుఁ డగుచు ధర్మరాజు వాసుదేవు వి
ఖ్యాతభక్తిఁ బూజసల్పి యాగకరణవాంఛ నా

కీర్తిం జనించెఁ దన్మహీయధర్మ మీవు సం
ప్రీతి నిర్వహింపు మనుచుఁ బేర్మి నేఁడు నాయనఘా. 267

వ. కృష్ణదేవుండును విశ్వంభరాభారహరణంబునకు నిదియె
బీజం బని విచారించి యిట్లనియె. 268

ఆ. అనఘ రాజసూయయాగంబు సేయంగఁ
దలఁచితేని విశ్వధాత్రిఁ గలుగు
నవనిపతుల గెల్చి యరిగొనవలయు ని
య్యదియె ధర్మమునకుఁ గుదురు తలఁప. 269

క. మున్ను జరాసంధనృపుఁ
మన్నిఁ గొనఁగవలయు వాఁడు నడఁచియుఁ గృప నీ
జన్నమున హావిర్భాగము
లన్నిర్జరు లంద రతిభయాన్వితు లగుదుర్. 270

క. అని పల్కి ధర్మనందను
ననుమతిఁ గొని పవననందనార్జునయుతుఁడై
చనియెన్ భూసురవేషం
బున హరి మగధాధినాథుపొంక మడంపన్. 271

క. అద్వారంబున నరిగి గృ
హద్వారముఁ జేరి యమ్మహాత్ములు ముగురున్
విద్వన్మాత్ర న్నిలిచిన
సద్వారస్థితుఁడు చెప్పె ధరణిపుతోడన్. 272

సీ. ఆజరాసంధుఁడు సనిశంబు భూసుర
వరులఁ బూజ యొనర్చువాఁడు గాన
నలరి చిత్తంబునఁ దలఁచె నిట్లని వీరి
వాంఛితార్థము లియ్యవలయు నిపుడ
వైశ్వదేవక్రియావసరసమాగతా
తిథివర్గములయాశ దీర్పఁ బాడి
సమయసంప్రాప్తుల విముఖులఁ గావించు
జీవనంబునకంటెఁ జావు మేలు
ఫలితమాధుర్యధుర్యఫలంబు లొసఁగి
తరువు లైనను బ్రాణుల దనుపుచుండు
వది తదీయస్వభావంబ యాగుణంబు
మాదృశుల కెల్ల బోధింప మతము గాదె. 273

వ. అని తలపోయుచుండె ననిన విని శౌనకుండు సూతున
కిట్లనియె. 274

ఆ. అఖిలధర్మవితతి యవనిపై నిలుపంగ
నవతరించినట్టి యంబుజాక్షుఁ
డతిథిపూజ సల్పు నతిధర్మయుతు మగ
ధేశు నేల దునుమ నిచ్ఛయించె. 275

వ. అని యడిగిన సూతుం డిట్లనియె. 276

సీ. పరదారహరణంబు పరవంచనంబును
నిజకులోచితకర్మనిరసనంబు

సాగ్నిష్ఠసద్బృందసంపరిత్యాగంబు
సంతతదుర్జనసంగ్రహంబు
సకలజగజ్జాలసంక్షోభకరణంబు
భూరినిజోదరపూరణంబు
సనిమిత్తహింసనపాపానుచింతనములు
నిర్దయత్వము వృద్ధనిందనంబు
నెవ్వనికి నైజగుణము లాహీనమనుజుఁ
డట్టిసుకృతంబు సల్పిన నేపడంగు
భస్మవిన్యస్తహవ్యంబుభంగి యగుచుఁ
గరటిభుక్తకపిత్థంబుకరణి యగుచు. 277

వ. జరాసంధుండు జగత్సంతాపకరుండై దుర్వృత్తిం బ్రవర్తించుఁ గావున నద్దేవునికారుణ్యంబునకుఁ బాత్రుండు గాఁ డమ్మౌ నది యట్లుండె నట్లుతం డప్పురుషప్రకాండుల డగ్గఱం జని ప్రాంజలి యై యాతిథేయం బైన యిష్టాన్నం బొసంగి సంతుష్టులం గావించెదం గొనుం డని ప్రార్థించిన వానికిఁ గృష్ణుం డిట్లనియె. 278

మ. సురవిద్వేషివి సర్వభూభుజుల నం
క్షోభింపఁగాఁ జేయు ది
ద్ధరకున్ దుర్భరభారభూతుఁడవు మి
థ్యాదృష్టి వీక్షాపణో

త్కారముల్ సమ్యగ్గరాదు మాకుఁ గదు నిం
ద్యం బైన నీయన్న చే
కరణిన్ గ్రాహ్యము నీమనం బిరవు ని
ష్కారుణ్యసంపత్తికిన్. 279

తే. సత్కులీనతయును మదుసలితనంబు
సిరియుఁ గలిగిన దుష్టుండు శిష్టుఁ డగునె
సాధుసజ్జనమానసశల్యతుల్యుఁ
డైనమనుజుండు సాధు వెట్లనఁగఁ బరగు. 280

వ. అనిన విని యాతం డిది దానసమయంబు మీకెద్ది గావ
లసిన నిచ్చెద నడుగుం డనినఁ గృష్ణుండు శక్తి గలదేని
మాతోఁ గయ్యం బొసరింపు మని పలికిన నగి వాఁ
డిట్లనియె. 281

శా. మీర ల్విప్రులు శక్తిహీను లధము
ల్తుల్యప్రాన్నసూపాజ్యముల్
గోరంగాఁ దగుఁ గాక మాదృశులతోఁ
ఘోరాజి చేయ న్మదిం
గోరం జన్నె వసుంధరాధిపులతోఁ
క్షోణీసురు ల్వీరులై
పోరం జేటుదురే మనం దలఁచినం
బొండింక మీయిండ్లకున్. 282

క. సమరముసేయఁగ నాతో
సము లెందును లేరు మీ రశక్తులు రణరం
గమున న్నిలువ సమర్థులె
యమితబలోదగ్రు నన్ను నాఁగంగలరే. 283

తే. కలహ మొనరించుకోరిక గలిగెనేని
యట్ల కావింతు విప్రవేషాఢ్యు లగుచు
నేఁగుదెంచితి రిందు మీ రెవ్వ రేమి
పనికి నింతయుఁ దెలియంగఁ బలుకవలయు. 284

వ. అనిన వానికిఁ గృష్ణుం డిట్లనియె. 285

ఉ. భీముఁ డితం డితం డహిత
భీముఁడు ఫల్గునుఁ డేను గృష్ణుఁడన్
శ్రీమను రాజసూయ మొన
రింపఁగ దీక్ష వహించె ధర్మజుం
డేము తదాజ్ఞ ని న్గెలువ
నిచ్చటికిం జనుదెంచినార మి
ట్లామఘులీల కెన్నఁ బ్రథ
మాంగము దుర్జనశిక్ష గావునన్. 286

వ. అనిన విని యతండు దండతాడిత భుజంగంబుభంగిఁ
బొంగి యప్పికంగచేలునిం గనుంగొని. 287

సీ. ఓహో సుయోధనుం డోకయూ రొసంగిన
బ్రతుకుధర్మాత్మజుపనుపుచేతఁ

జనుడెంచితే నీవు సత్యంబు పలికితి
చనుఁ జను నీకు సజ్జనవతికిని
శమనాత్మజుఁడు నీవు సమరపరాఙ్ముఖు
లెంతయు దుర్బలు లేమి చెప్ప
యుద్ధరంగమున మునొ్నకడి వెంటియుఁ బాండ
వులఁగూడి నను గెల్వఁ దలఁచితొక్కొ

యహహా నీసత్త్వ మెఱిఁగినయదియె తలఁప
బాలుఁ డబలుండు నరుఁడు గోపాల వీఁడు
కలను గావింపఁ జాలఁ డిక్కడిఁదిబలుఁడు
భీముఁ డొకరుండె నాతోడఁ బెనఁగ వలఁతి. 288

క. అని పలికి మగధనాథుం
డనికిఁ బిలువఁ బవనతనయుఁ డాయితమై గ్ర
క్కున నెదిరి పోరెఁ గిరీడియు
వనజదళాక్షుఁడును హర్షవననిధిఁ దేలన్. 289

తే. సమర మొనరించి రప్పు డయ్యమితబలులు
సమబలంబున భీమవిక్రమునిరాఢి
నమరగణములు వ్యోమయానములు నిల్చి
సమవధానత వీక్షించి సంభ్రమింప. 290

ఉ. ఒండొరుఁ గిట్టి పట్టుచును
నొండొరుఁ బాయుచు డాయుచున్ మహా

ద్దండతలప్రహారహతిఁ
బద్దయు బద్దరిలంగఁ జేసి దో
శ్చండిమఁ జూపుచుం దదగ
జమ్ములచందమునం జెలంగి యా
దండిమగ ల్పెనంగిరి ఖు
రపదతాడనవీవనోద్ధతిన్. 291

వ. ఇట్లు ఘోరయుద్ధంబు సేయునెడ. 292

ఉ. గంధవహాత్మజుం డపు డ
ఖండితసత్త్వసమగ్రతన్ జరా
సంధు మహోగ్రకాయము వ
నం బెనువృక్షులు చేసి పైచి త
ద్బంధుల కెల్ల సాధ్వసము
దార్కొన బిట్టుగ నార్చె నర్వది
క్సింధురకర్ణము ల్వగులఁ
గృష్ణుఁడు జిష్ణుఁడు సంతసిల్లఁగన్. 293

వ. ఇట్లు భీమసేనుండు జరాసంధుమేను రెండువ్రయ్యలుగాఁ జీరివైచె ననంతరంబ వాఁడును జర యనురక్కసిచేత సంధింపఁబడి లేచివచ్చె. 294

తే. బవర మొనరింపఁ గదిసిపట్టి వాని
నట్ల చీరిన పెండియు నధుకొనివచ్చెఁ

జెలఁగి పలుమాఱు నీగతిఁ జీరివైవ
నడుముకొని వాఁడు గ్రిక్కుఱ బడి యొనర్చె. 295

వ. అంతఁ బకునోకొండవయుద్ధంబునందు. 296

తే. పవనజుఁడు చూడఁ దృణము చేఁబట్టి చీరి
యవల నీవలఁ బడ వైచె నచ్యుతుండు
తత్ప్రకారంబు గని వానితనువుఁ జీరి
వైచె నత్తున్క లీవ లావలఁగ నతఁడు. 297

వ. అప్పుడు సురలు పరమహర్షంబునఁ గుసుమవర్షంబులు గురియించుచు నిర్భయంబున వర్తిల్లి రిట్లు విజయంబు గైకొని విజయాగ్రజుండు తమ్మికొలంకునం గ్రీడించు మత్తకరిం బురుడించె నంత. 298

చ. అనిలజుచేత నిట్లు మగ
ధావనిపుం దునిమించి తద్గృహం
బునఁ జెఱ నున్న భూపతులఁ
బొల్పమరన్ విడిపించి వాని నం
దను సహదేవుఁ దత్పదము
నం దగ నిల్పి తదీయసూత్నర
త్ననికరముఖ్యవస్తువులు ము
దంబునఁ గైకొని శౌరి గ్రక్కునన్. 299

తే. అనిలజార్జునసహితుఁడై యరుగుదెంచి
యమ్ముతనూజునిఁ గని మగధాధినాథుఁ

దనుజున్వృత్తాంత మాద్యంతమును వచింప
హర్షవారిధి నోలాడి యతఁడు పల్కె. 800

సీ. జగదీశ నీకు నసాధ్యంబు గలదె నీ
నిశ్వసితంబులు నిగమవితతి
కర్తవు భోక్తవు గారయితవు నీవ
ఫలదాయకుఁడ వగు ప్రభుఁడ వీవ
నీయనుగ్రహమున నిఖిలాపదలు మున్ను
గడచితిఁ బ్రఖ్యాతిఁ గాంచఁగంటి
రాజసూయమహాధ్వరంబు సేయించి మ
జ్జనకు వాంఛాపూర్తి సలుపు మింక
శంఖచక్రగదాహస్త జలజనేత్ర
భూతభావన భూతేశ పీతవసన
ద్వారకావాస కేశవ వాసుదేవ
నన్ను రక్షింపు మిదె నీకు నతి యొనర్తు. 801

వ. అనిన భగవంతుం డిట్లనియె. 802

ఆ. దుష్టనృపుల నెల్లఁ దునుమక రాజసూ
యాధ్వరంబు సాగ దవనిపాల
యప్రమేయసత్త్వు లవనిపుల్ రావణ
సములు పెక్కు గలరు జగతిలోన. 803

క. ఆరావణుఁ దునుముటకై
శ్రీరాముఁడు రవితనూజుఁ జేపట్టి సునా

సీతసుతుఁగా వాలిం గపి
వీరుని సమయించె నొక్కవిశిఖముచేతన్. 304

వ. రాఘవుం డవ్వాలిం ద్రుంచి త్రిలోకవిజయుం డగురావ
ణుండు సమరమునవాఁడగా నూఱకుండె దవ్వాలిపరాక్రి
మాతిశయుం బాకర్ణింపుము. 305

చ. వనినిధిఁ గ్రుంకి యూర్ధ్వగ
వల్లభుఁ డొక్కట సంధ్యవార్చుచుం
దనపయిఁ దాఁకిపెట్టు బల
దర్పితు రావణుఁ బంకఁబట్టి చ
య్యన నిజవాలరోమమున
నంటఁగఁగట్టి రయంబునం జతు
ర్వనధుల ముంచెఁ దత్సుభట
వర్గము దోమలలీలఁ దూలఁగన్. 306

వ. అంతఁ బులస్త్యప్రార్థితుండై యంభోజసంభవుం డారా
వణు విడువు మని వాలిపాలికి నొక్కదూతం బంపిన.

ఆ. భాతమీఁద నలిగి తల్లోక సంబంధిఁ
గలుపువాఁడ ననుచుఁ గపివరుండు
తోఁకఁ జుట్టఁబెట్టి ద్రిప్పుచుండు క్రిత్తి
యరుగుదెంచెఁ దాన యంతవికడకు. 307

శా. ఆకంజోద్భవుప్రార్థనంబునఁ బ్లవం
గాధీశ్వరుం డంతఁ ద

శ్లోకోన్మూలనవాంఛ మాని యట శ్రీ
లోకేశునత్తఁ సురా
నీకారిఁ జలంధరుఁ దివిచె నం
శే ద్విరదప్రద్రింపం
కాకారిప్రముఖామరౌఘములు దగ
బల్మాలు గీర్తింపఁగన్. 809

ఆ. పృథులలోకబంధకీదనె జర్జి
తాంగుఁ డగుచుఁ బోయి యసురభర్త
కొంచి సర్వలోకవితతి బాధించె దు
ర్జనుఁడు శత్రుఁ జెంది సాధుఁ డగునె. 810

ఆ. పరవిహింసనంబుఁ బాపవర్తనమును
జగతి ఖలుల కెన్న సహజగుణము
లట పునర్భవంబు నందియుఁ బరహింస
మానలేరు వారు మనుజనాథ. 811

వ. పతివ్రతయైన యంబిక పురుషు ననువర్తించునట్లు సాధు
త్వంబును ఖలత్వంబును జన్మజన్మాంతరంబులందు బాయక
ప్రాపించు ఖలులకు నిహపరసుఖంబులు దూరంబు లగు. 812

క. ఆరావణుండు రాముని
చే రణమున నిహతుఁ డగుచు శిశుపాలుండై
ధారుణి జన్మించె దురా
చారుండును భూరిసత్త్వసంపన్నుఁ డౌనై. 813

వ. జరాసంధుండు హతుం డయ్యె శిశుపాలుండు మడిసిన వాఁడుగాఁ దలంపు మిఁక దుర్యోధనదుశ్శాసనకర్ణ శకునిశల్యప్రభృతి నరపతం లీక్ష్మాకారణంబున హతు లయ్యెద రనిన విని ధర్మజుఁ డిట్లనియె. 814

ఆ. అజరాసుతుండు హతుఁ డైనఁ జూద్యశ-
కూరిరధరణిపతులు కోటి గలరు
వారి నెల్లు గెలువవచ్చు నాయనుజు ల
ప్పనికిఁ బూనఁగలరె పద్మనాభ. 815

వ. అనినం గృష్ణుం డిట్లనిరెు. 816

శా. రాజవ్యాజమునం జనించు దనుజ
వ్రాతంబులం ద్రుంప నం
భోజప్రోద్భవుచేతఁ బ్రార్థితుఁడనై
పాల్పొంది కృష్ణాఖ్యచే
నే జన్మించితి యాదవాన్వయమున
న్విశ్వేశ్వరుం డైన యం
భోజాక్షుండఁ జుమీ మెఱుంగు మిది నా
భూపాలచూడామణీ. 817

తే. అజుఁడు సృజియింపఁ బాలనం బాచరింతు
నేను; హరియించు శంభుఁడు నృపవరేణ్య
హరుఁడు నాశక్తిఁ గాని ప్రోచు నరసి జగము
లేను హరుశక్తిచే హరియింతుఁ జూడ. 818

ఉ. అక్షయదివ్యవిగ్రహుల
దైత్య హారులుగా నీ
శిక్షణరక్షణక్రియలు
చేయుదు మెందును పూర్వభంగి నీ
రాక్షసరాజరాజి సమ
రంబునఁ గీటకకోటిఁ బోల నే
శిక్షణ మాచరింతు నృప
శేఖర చింతిలు గుంగ నేటికిన్. 319

తే. శివునిఁ బూజించి నను వెలిసేయునతఁడు
శివుని దూషించి నన్నుఁ బూజించునతఁడు
తామసులు వార లిరువురు ధరణిలోన
లేదు హరునకు నాకును భేద మధిప. 320

క. శ్రీశైల కాశికాది
క్షేత్రంబుల నిరువురము వసింపుదు మెలమిన్
సత్త్వాశ్రితులం బ్రోచి జ
గత్త్రయిఁ గల దుష్టమతుల ఖండింతు మొగిన్. 321

క. శివుఁ డర్జునుండు ధరణీ
ధవ నే నారాయణుండ దైత్యవధార్థం
బవని నుదయించితిమి యి
ట్లవినాభావంబు మాకు నను బాసి నెపుడున్. 322

వ. అని యాజ్ఞయిచ్చి భగవంతు [illegible] కలి
ప్రతిఘటిత [illegible] ర్థం బనిచెను. 828

ఉ. నిర్జరరాజనందనుఁడు
[illegible]
[illegible]
[illegible]
[illegible]
౮౭౮ [illegible] దర్పుని బోర నయించి తన్మహీ
[illegible] నిచ
యుంబులు [illegible] మగంటిమిన్. 828

ఆ. అట చనంగఁ గొంద ఱవనిపు లివ్విరుఁ
దొడరవళ్ళఁడు మనకు ద్రోణుఁ డనువఁ
బట్టి తెచ్చె నట్టి! పాంచాలనాయకు
సంగరాంగణమున భంగపఱిచె. 825

తే. యంత్రిమత్స్యంబు భేదించి యవనిపతుల
నాజి నోడించి పరిణయం బయ్యెఁ గృష్ణ
సమరపతి ఖాండవం బేర్చె ననుచు భీతిఁ
జెంది కప్పం బొసంగి పూజించి రతని. 826

వ. అంత. 827

ఉ. కొందఱు రాజనందను ల
కుత్సితదర్ప మెలర్పఁ జేరి సం

క్రిందననందనుం డొకరి
కయ్యె మునర్చిరి తత్పరాక్రమం
బెందును మున్నెఱుంగమి మ
దేభశతాంగతురంగపంక్తితో
నందఱు నైకమత్యమున
నాహవదోహలతన్ రయంబునన్. 328
ఉ. అర్జునకీర్తిశాలియును న
యానయశౌర్యవిదుండు నైన య
య్యర్జునుఁ డాన్నృపాలకుల
నందఱ ఘోరరణంబులోన వి
స్ఫూర్జితలీలచే గెలిచి
పుష్కలనిష్కమణిప్రతాన ము
ఖ్యోర్జితవృత్తి వారిచేత
నొప్పుగఁ గైకొని యేఁగె గ్రక్కునన్. 329
వ. ఇత్తెఱంగున నుత్తరీయు లగు ననేకదేశాధిపతుల నోడిచి యనంతకాంచనమణిగణరాసు లప్పనంబు గొని హిమాచలంబును మానససరోవరంబును నతిక్రమించి యక్షకిన్నరగంధర్వనివాసదేశంబుల కరిగినం దత్రత్యు లగు ద్వారపాలకు లర్జునున కిట్లనిరి. 330
క. మనుజులకుఁ జొర నశక్యం
బనఘా యుద్దేశ మింక నవలఁ జనకు మే

పని కిచటి కరుగుదెంచితి
వినుపింపుము పీడు తెఱఁగు విస్పష్టముగన్. 831

ఆ. అనుచు ధర్మరాజయాగార్థమై దిగ్జ
యంబుసేయ నిటకు నరుగుదెంచి
నాఁడ నర్జునుఁడ ధనంబు దత్ప్రీతిగా
నొసఁగి తద్వశగతి నుండుఁ డీరు. 832

వ. అనిన. 833

ఆ. వారు నుల్లసిల్లి వానవి కమితహి
రణ్యరత్నరజతరాసు లొసఁగి
రట్లు గెలిచి ధనముపార్జించి యతఁడు ధ
నంజయాఖ్యఁ దనరె నాఁటఁగోలె. 834

వ. ఇత్తెఱంగున నుత్తరదిఙ్నరేంద్రుల గెల్చి నరుం డనేకనర
ఖరోష్ట్రకరిహరిశతవాహ్యం బైన ధనంబు దెచ్చినం
జూచి ధర్మజుండు. 835

క. నిజభుజబలమున ధరణీ
భుజులం దుర్జయుల గెలిచి భూనుతగతిచే
విజయము నొందితి గావున
విజయాఖ్యవహింపు మీవు విశ్వములోనన్. 836

వ. అని యతని మన్నించె నదనంతరంబ. 837

ఉ. ధీచరితుం డదభ్రరవి
తేజుఁడు వాయుసుతుండు ధీరతఁ

ప్రాచికి నేఁగి యందు శిశు
పాలముఖావనిపాలురం ద్రియా
మాచరులన్ జయించి గరి
మన్ మణిహాటకముఖ్యవస్తులు
గ్రీవచర *ఖేచరప్రతతి
విస్మయ మందఁగఁ దెచ్చె గ్రక్కునన్.

ఉ. దక్షిణదిగ్జయార్థము ము
దం బడరన్ సహాదేవుఁ డేఁగి వి
శ్వక్షితినాథులం దొడరి
వశ్యులఁగా నొనరించి వారిచే
సక్షయహేమరత్ననిచ
యంబులు గైకొని నిల్చెఁ ధర్మధరా
ధ్యక్షునిమీఁదఁ బోయిన న
తండును బోరె నవార్యశౌర్యుఁడై. 339

వ. ఇట్లు మాహిష్మతీపురపతి యగునీలుంతో మహాయు
ద్ధంబు సేయునెడ. 340

ఆ. అతని యల్లుఁడైన యగ్నిదేవుఁడు సహ
దేవుసైన్యసమితిఁ దీవ్రశిఖల
నేర్పఁబొచ్చె దాని నెఱిఁగి యుర్వీరుండు
ప్రస్తుతింపఁ దొణఁగెఁ బవనసఖుని. 341

---

* కిరణప్రతతి—పాఠాం.

ఉ. హవ్యము మోచి తెచ్చి యజ
    రాళికి హాళి సెలంగ నిచ్చుటన్
హవ్యవహాఖ్యచే వెలసి
    తాగమసంతతి సంతతంబు నీ
దివ్యమహాత్మ్యలీల గను
    తింపఁగ నాహవనీయగార్హప
త్యావ్యయదక్షిణానలన
    మాఖ్యఁ జెలంగుదు వాశుశుక్షణీ. 842

క. మారుతసఖ నీకు నమ
స్కారము ధర్మజుఁడు సేయు క్రతుకర్మం బిం
పారఁగ భవదర్థమె కా
యారయఁ దద్విఘ్నకరణ మది యుచితంబే. 843

చ. అని వినుతింప హవ్యవహుఁ
    డప్పుడ మామకుఁ దెల్పి పాండునం
దనునకు రత్నకాంచనవి
    తానము లెంతయుఁ బ్రీతి నిచ్చినం
గొని విజయాఢ్యుఁడై యతఁడు
    కుంఠితవైభవ మొప్ప లంకకుం
జనిచె దశాననానుజుని
    ప్రాల్చి వ్యాప్తుల శౌర్యదీప్తులన్. 844

క. ప్రణిధిముఖంబున నానృప
మణి వచ్చుట తెలిసి యమరమాన్యుండు విభీ
షణుఁడు తన*పాలఁ గల ధన
మణినికరము కర మొసఁగె నమందవిభూతిన్. 345

వ. ఇవ్విధంబున నపాచీదిగ్విజయం బొనరించి సహదేవుం
డును నిజపురంబున కేతెంచె నిట్లనుజానీతదిగ్జయోపార్జి
తానంతకనకమణిరాసులఁ గాంచి యుధిష్ఠిరుం డత్యంత
హర్షితస్వాంతుం డయ్యె నంత. 346

తే. హరియును ననేకధన ముపాయన మొసంగ
నిట్లు సంపన్నుఁడై యాతఁ డీధనంబు
సద్ద్విజాధీన మొనరించి జలజనాభ
యీక్రతుక్రియ తగ నిర్వహింపు మనిన. 347

వ. కృష్ణుం డతనిం జూచి. 348

క. చేయుము క్రతూత్సవం బెడ
చేయక భద్రంబు లెల్లఁ జేకుఱు నీకున్
నీయనుజన్ములు నేనును
ధీయుత ప్రత్యూహసమితి ధృతిఁ దొలంగన్. 349

తే. అనిన ధర్మజుఁ డానందవనధిఁ దేలి
దేవకీనందనునిఁ బ్రస్తుతించి యమ్మ

* ప్రోలఁగలిగిన—పా. ఖాం.

హాపురుషునాజ్ఞ నధ్వరాయతనమునఁ బ్రి
వేశ మొనరించె సముచితవిభవ మొనఁగ. 850

ఉ. ఆతఱి హృద్యవాద్యనిచ
యంబులు మ్రోయ నమేయధీయుతుల్
గాలవనారదాత్రిభృగు
కశ్యపకౌశికధౌమ్యముఖ్యవి
ఖ్యాతమహామునీంద్రు లఖి
లాగమశాస్త్రపురాణపారగుల్
ధాతృసమాను లా నృపవ
తంసుని దీక్షితుఁ జేసి రిమ్ముగన్. 851

తే. పైలధౌమ్యులు హోతలై పరఁగి రంత
దాల్చె బ్రహ్మత్వ ముప్పరాశరసుతుండు
యాజ్ఞవల్క్యవసిష్ఠాదు లైనమౌని
వర్యు లధ్వర్యులైరి భావంబు లలర. 852

వ. మఱియు వీరలపుత్త్రపౌత్త్రులును శిష్యవర్గంబులును దత్త
త్కర్మకరణంబునకుం జాలువడి రట్లందఱుఁ బుణ్యాహంబు
సేయించి యుచితవిధులం బ్రవర్తిల్లుచుండి రంత. 853

మ. అహితాహంకృతిభంజనప్రథితబా
హాస్థేమసంపన్నుఁ డా
సహదేవుం డపు డర్థాధిపతియై
జ్ఞం దనకౌశలం బంది [illegible]

క్షుహీపై నాల్గుచెఱంగులం గల జగ
న్న్మాన్యావనీదేవుల౯
మహీభృద్వర్యుల వైశ్యశూద్రుల నికా
మప్రేమ రావించినన్. 354

వ. ఇట్లు వచ్చిన నానాదేశాగతజననికరంబులు ధర్మరాజు
చేత నుచితసత్కారంబులఁ గాంచి రంత. 355

తే. అపుడు ధర్మజునానతి హాస్తిపురికి
నరిగి నకులుండు ద్రోణకృపాదిగురుల
నాపగేయాంబికేయాదు లైన సర్వ
కురుకదంబంబు నెల్లఁ దోడ్కొనుచు వచ్చె. 356

చ. బహుమణిభూషణంబులు న
పారధనంబులుఁ దెచ్చి యుప్పితా
మహధృతరాష్ట్రసూతసుత
మద్రమహీశసుయోధనాదు ల
మ్మహిపతి కిచ్చి యందు గరి
మ౯ వసియింపఁగఁ జూచి యచ్యుతా
ద్వహుఁడు సపర్యలం దనిపి
వారల నెల్ల బహూకరించుచున్. 357

వ. మఱియు ద్రుపదజయద్రథభగదత్తశిశుపాలాదిమహీపాల
కులును బలభద్రానిరుద్ధబభ్రుసారణసాంబగదసాత్యకి

ప్రద్యుమ్నచారుదేష్ణాదు లైన యదువృష్ణివీరులును
జతురంగబలసంపన్నులై యేతెంచి రనంతరంబ. 858

ఆ. నర్తకీజనములు నటులును వేనవే
లరుగుదెంచి రమ్మహాధ్వరమున
కంత వారి నెల్ల నఖిలవాంఛితద్రవ్య
సమితి దనియఁగఁ బనిచె శమనసుతుఁడు. 859

సీ. అతులితభక్ష్యభోజ్యాధికారంబున
వడి దుస్ససేనుఁ గట్టడ యొనర్చి
యుర్వీసురావళి నుచితార్హణక్రియఁ
దేలింప గురుపుత్త్రుఁ బాలువెట్టి
యఖిలరాజన్యుల నరసి పూజింపంగఁ
బటుమతి సంజయుఁ బాదుకొల్పి
వివిధకృతాకృతవిజ్ఞానకలనకు
ద్రోణగాంగేయుల దొరలఁ జేసి
రాజు లిడు కానుకలు గొన రాజరాజు
సర్వనియతి నియోగించి యవనిసురుల
కపరిమితదక్షిణ లొసంగఁ గృపునిఁ బనిచె
నఖిలధర్మవిదుండు ధర్మాత్మజుండు. 860

వ. మఱియు విదురాదిసుహృజ్జనంబు లం దగువారల సర్వో
పనుల నిలువ నియమించి భూసురుల కనేకశతసహస్రా
యుతధేనుమణికనకాన్నదానంబు లొసంగుచు యథోక్త

విధి రాజసూయం బాచరించె నిట్లు దినపంచకంబును
గడచినయనంతరంబ యాఖవదినంబునందు. 361

తే. అఖిలమానివరేణ్యులు నవనిపతులు
సర్వథాభంగి సమాసీను లైనఁ జూచి
యగ్రపూజ యిం దెవ్వరి కాచరింపఁ
బోనగు నని శాంతనవు ధర్మపుత్త్రుఁ డడుగ. 362

వ. అద్దేవవ్రతుం డిట్లనియె. 363

తే. సర్వయజ్ఞమయుండును సర్వగతుఁడు
మానిహృత్పద్మసద్మండు దానవారి
పద్మనాభుండు దేవకీపట్టి దక్క
వేఱొకఁడు పూజనీయుఁడే ధారుణీశ. 364

వ. కావున సర్వలోకనమస్కృతుండును నిగ్రహానుగ్రహ
దక్షుండును నగు కృష్ణదేవుఁ బూజింపు మనవుడు నట్ల
యద్దేవుం బూజించిన. 365

తే. యమతనయుచేతఁ బూజితుఁ డై విహాయ
సమున గ్రహజాలమధ్యభాస్కరునికరణి
ననుపమాచ్ఛచ్ఛవిస్ఫూర్తి నతిశయిల్లె
నంబుజాక్షుండు రాజసభాంతరమున. 366

సీ. అప్పుడు శిశుపాలుఁ డత్యంతకుపితుఁ డై
యాపగేయునిమీఁద నాగ్రహించి

వీఁడు వృద్ధుఁడు శాస్త్రవిదుఁడు గాఁ డవనీశ
ధర్మం బెఱుంగఁడు ధర్మజుండు
దలఁకె యీదపుణకుఁ దదొబ్బథితుం డయి
సహదేవుఁడును బూజ సంఘటించె
సత్యప్రతిజ్ఞులు శాస్త్రజ్ఞులును నగు
రాజుల నెల్లఁ దిరస్కరింతు
రెటు యపూజ్యులు పూజ్యులు నగుదు రెచటఁ
బూజ్య లవమానసనాప్తిచేఁ బొలుతు రెపుడు
నచట దుర్భిక్షభయమరణాదికములు
సంభవిలు నిక్కనం బిది శాస్త్రసరణి. 867

తే. పెద్ద లుండంగ నీచులఁ బిలిచి తెచ్చి
పూజసేయు టనర్థంబు బుధజనంబు
లందు నర్థవినాశంబు నపయశంబు
శ్రమము నరకంబుఁ గర్తకు సంభవించు. 868

వ. అని పల్కి శిశుపాలుండు. 869

క. తనవాసి యెఱుఁగనేరని
జనములయిండ్లకును బోవఁ జనఁగా దని ది
గ్గన లేచిపోవ నపు డా
తని మరలఁగఁ దెచ్చె ధర్మతనయుఁడు నెమ్మిన్. 870

వ. అప్పుడు భీష్ముండు శిశుపాలు నుద్దేశించి ధర్మపుత్త్ర

నీతో నీసారమేయంబు వోయిన సేమి యగు నేల
యూరార్చి తెచ్చి తనిన వాఁ డిట్లనియె. 371

మ. తల మొల్లం గడుఁ దెల్లఁగా నరసినం
తం బెద్దవే నీవు నీ
బలము దృష్టియుఁ బుష్టియుం బొలిసె ని
ర్భాగ్యుండవై పుత్త్రదా
రలఁ బోషింపఁగ నోప కీగతి నిర
ర్థబ్రహ్మచర్యవ్రతం
బిలపైఁ దాల్చితి రాజ్యభారకథ నీ
కెం దైన సిద్ధించునే. 372

క. ఇల నృపుల గెలువ నేరువు
గల దింతియ కాని నీకుఁ గార్యాకార్యం
బుల నెఱుఁగఁ బోలునే రా
జులసభ నార్యగతిఁ బలుకఁ జొప్పడియున్నే. 373

వ. నీ వుపదేశించు ధర్మంబు ధర్మరాజునకు నీకునుం గాని రాజవర్యులకు సమ్మతంబు గాదు శుల్కాచారపరిభ్రష్టులును రసవిక్రయోపజీవులు నైన యాదవుల నధికులంగా నెన్నందగునే యనినం గోపించి సహదేవుం డిట్లనియె. 374

ఉ. యాగఫలప్రదుం డగు జ
నార్దనుఁ బూజ్యునిఁగాఁగఁ జెప్ప ని

త్యాగముపారగుండు సరి
దాత్మజుఁ దప్పులుకు ల్సహింపలే
కీగతి దుష్టభాషణము
లెవ్వఁడు పల్కిన వానిమౌళిపై
వేగము వామపాద మతి
విస్ఫురితలీల ఘటింతు నీసభన్. 875

క. ఎఱిఁగించువాఁడు భీష్ముఁడు
మఱి శ్రీహరి పూజ్యుఁ డాశమనసనందనుఁ డి
త్తఱిఁ బూజకుఁ దిప్పనికిం
గొఱఁత గలదె శ్రుతిహితం బగు న్నిక్కముగన్. 876

వ. అనియె నంత నాశిశుపాలుం జూచి శాంతనవుం డోరీ మాతృసంబంధదోషంబున దయాపరుండైన ధర్మరాజు భోజనార్థంబు పిలిచిన వచ్చితివి యథేష్టంబుగా భుజియించిపోఁపుట గాక యులర్కంబు పురోడాశం బపేక్షించునట్లుగ్రపూజంగోరందగునే వృథార్హానార్హగర్హణంబు రాక్షసులకు సహజగుణంబు జన్మగుణచేష్టాదులవలన నీవు రాక్షసుండ వనిన వాఁ డజాతశత్రుని కిట్లనియె. 877

చ. కులబలశీలు లైన నృప
కుంజరులన్ వెలిచేసి దుర్మతిన్
మలసితి ధర్మరా జనున
మాఖ్య నిరర్థక మయ్యె నీకు నీ

రలఁ బిలువంగఁ బంచుట తి
రస్కారణం బొనరింపనొక్కొ యీ
యలఘుబలాఢ్యులైన నృపు
లల్పులె నీమదిలోన నెంచుమా. 378

ఆ. కుమతి వగుచు గోపకునిఁ బూజసల్పితి
బ్రహ్మచారిమాట పాటిచేసి
యేమి గల్గె దీన నీరాజవర్యుల
క్రతువు కనుచుఁ బిలిచి గర్వ మణఁప. 379

వ. ఈగోపాలబ్రహ్మచారులకును నీయనుజు లగు భీమవిజ
యులకును వెఱచువా రిం దెవ్వరు లేరు జరాతనయుఁ
గపటవేషంబున జయించుట యాదిగాఁ దత్పరాక్రమం
బందఱకుఁ దెల్లం బక్కో యని పల్కిన. 380

ఉ. అప్పుడు భీమసేనుఁడు ల
యాంతకుఁడై వడిఁ గ్రోధ మత్తులం
జిప్పిల నిల్చి లేచి గద
చే నమరించినఁ దత్సభాసదుల్
దప్పక చూచి చైద్యుఁడు వృ
థా కలహించె మరుత్తనూభవుం
డిప్పుడు రాజబృందముల
నిందఱఁ ద్రుంచఁగ నున్నవాఁ డొకో.

క. మనము మనదేశమునకుం
జను టుచితం బార్యనింద సల్పెడు నీడు
ర్జనుపల్కులు వినఁగూడు నె
వినినం బుణ్యములు దొలఁగు వేయును నేలా. ౩౩౨

చ. చెలఁగి మహాన్నిగర్హణము
సేయుదురాత్మకుఁ బట్టి యాసభన్
వెలువడఁజేయఁగాఁ దగు వి
వేకసమన్వితు లట్లు సేయఁగా
నలవడదేని కర్ణయుగ
మప్పుడె పాణులఁ గప్పి గ్రక్కునన్
దొలఁగుట మేలు దచ్ఛ్రవణ
దుష్కృతి వాపఁగఁ గోరి రేనియున్. ౩౩౩

వ. అని పలికి రంత. ౩౩౪

తే. పలుమఱును జైద్యుఁ డాడుదుర్భాషణములు
కృష్ణవిద్వేషులకుఁ జాలఁ బ్రియము లయ్యె
నంతఁ గ్రోధాగ్ని కిది వేళ యగునె యనుచు
గంధవహసుతు వారించె గంగపట్టి. ౩౩౫

వ. అప్పు [illegible]పాలుండు భీష్ము నవలోకించి. ౩౩౬

ఆ. వాయుతనయు నేల వారించెదవు భీష్మ
శౌర్యధైర్యధుర్యు జండమునను

వీఁడు బాలుఁ డీవు వృద్ధుండ విద్దఱుఁ
గదనధరణి నెదురఁగలరె నన్ను. 387

ఉ. ఈసున నీసభాస్థితమ
హీతలవల్లభతల్లజౌఘముల్
బాసటగా ననుం దొడరి
బాహుబలంబునఁ బోరఁ జూచెదో
వాసిగ నట్ల సేయు మఁగ
వాఁడవయేని యెయ్యైన నాదుబా
ణాసనముక్తబాణహతి
నంతకుపోలు గనంగఁజేసెదన్. 388

వ. అని పల్కి స్వపక్షక్షత్రియుల నెల్లం గూర్చుకొని యుద్ధసన్నద్ధుండై యుండె నంత భీమార్జుననకులసహదేవులునుం గదనంబునకు నాయితంబై రప్పు డక్కలకల్లం జాలించి ధర్మనందనుం డయ్యాగంబునకు నంతరాయంబు సంధిల్లె నని చింతించిన నాపగానందనుం డతని కిట్లనియె. 389

ఉ. యాగఫలప్రదాయకుఁడు
యాగమయుండును నైన కృష్ణుఁ డీ
యాగముఁ గాచుచుండఁగ నృ
పా యొకవిఘ్నము గల్గనేర్చునే

యాగరుషాంకుఁ డిప్పుడ దు
రాత్మునిఁ జైద్యుని నుక్కడంచి యీ
సాగరమేఖలాభరము
నయ్యనఁ బాపుఁ గలంగ నేఁటికిన్. 890

వ. అని బోధించె నంత దుర్యోధనుండు గర్ణుం జూచి. 891

క. సమయం బబ్బెన్ మనకుం
గ్రిమమున మనసేయ నున్న కార్యంబు నృపుల్
దమపనికై చేసెద రీ
యమితబలుల గెలువ నేరికయినను దరమే. 892

వ. మనబలం బెల్ల నొక్కెడఁ జేర్చికొని శిశుపాలుం గలసి
నిలుతమే యనినఁ గర్ణుం డిట్లనియె. 893

తే. ఇదియె కర్జమ్ము సుమ్ము మహీతలేశ
తొడరి యీరాజసంఘంబుతోడఁ గూడి
పాండవేయుల గెల్చి యఖండమహిమ
నిపుడ తద్రాజ్యము హరింపు మేల దలఁక. 894

వ. అనియె నంత ద్రోణుండు దుర్యోధనుం జూచి. 895

ఉ. ఏల దురూహ సేసెదు మ
హీశ్వర ధర్మపరుండు ధర్మజుం
డేల నలంగు దుష్టనృపు
లెల్లఁ గ్రమంబున నంబుజాక్షుచేఁ

గూలఁగ నున్న వారు హరి
    కుంభినిభారముఁ బాపఁ బూని యీ
పోలికఁ బుట్టెఁ జైద్యనృపు
    పోఁడిమియుం జెడు నీక్షణంబునన్. 396

తే. అని నివారించె నంత శతాపరాధ
పూర్తి యగునంత దమఘోషపుత్త్రుఁ డనుమఁ
దలఁచు వసుదేవనందను తలఁపుబడిన
వచ్చి చక్రంబు తత్పార్శ్వవర్తి యయ్యె. 397

శా. అంతం గృష్ణకరాగ్రముక్తమయి యు
    ద్యద్భానుకోటిప్రభా
క్రాంతానంతదిగంతమై నిగిడి చ
    క్రం బన్యరాజన్యదు
ర్దాంతప్రక్రియ నేఁగి చేదివిభుమ
    స్తంబున్ వెసం ద్రుంచెఁ ద
త్ప్రాంతారాతివసుంధరాధిపులు వి
    భ్రాంతాత్ములై చూడఁగన్. 398

ఆ. విరులవాన గురిసె విన్నును దిక్కులుఁ
దెలివిగాంచె మించెఁ ద్రిదివవేశ్య
లాడి రుచితగతులఁ బాడిరి గంధర్వ
పతులు చైద్యనృపుఁడు పడినయంత. 399

క. ఆయెడ నాశిశుపాలుని
కాయములోనుండి యొక్కఘనతేజము నా
రాయణునిఁ జొచ్చె యాగస
మాయాతసమస్తజనము లచ్చెరు వందన్. 400

సీ. అప్పుడు ధర్మజుం డవనీసురక్షత్త్ర
సంఘముంబునకుఁ బూజ సంఘటించి
యట వసిష్ఠుండు పూర్ణాహుతి గావించి
యాగశేషక్రియ లాచరింప
నవభృథస్నానపూతాత్ముఁడై సన్ముని
గణముల నుచితదక్షిణలఁ దనిపి
యఖిలబంధుజనాళి కగ్గపుఁబూజ లొసర్చి
మెలమి నిజస్థానములకుఁ బనిచె
నట్లు కృతకృత్యుఁ డగు సన్మహామహీశు
క్రతువుచేఁ దృప్తుఁ డగుచుఁ బురందరుండు
పాండునరపాలశేఖరు భవ్యతగ ని
జాసనార్ధంబున నిడి యాదరించె. 410

వ. కృష్ణదేవుండును శిశుపాలదంతవక్త్రాది దుష్టజనంబులఁ ద్రుంచి ధరణీభారంబు వారించుచు బంధుజనపూజితుండై బలభద్రసహితంబుగా నిజపురంబునకుం జనియె నిట్లు. 402

తే. జయవిజయులఁ బ్రసాదభాజనులఁ జేసి
సిద్ధశేగీయమానప్రసిద్ధమహిమ

నలరి ద్వారకలోపల నధివసించె
నఖిలలోకసంరక్షకుండు చక్రాయుధుండు. 403

క. ఋజుమాను లగు జయవిజయులు
ద్విజశాపం బెడలి దివ్యదేహాకలితు లై
నిజసుకృతవశంబునఁ జని
భుజగశయనుపార్శ్వచరతఁ బొలిచిరి మరలన్. 404

క. ఈయుత్తమకథ వినినను
ధీయుతులకు రుజలు తొలఁగుఁ దేజఃకీర్తి
శ్రీయశోభివృద్ధి దనరుం
బాయుం గలుషములు విష్ణుభక్తియు నొసరున్. 405

వ. అనిన విని నైమిశారణ్యవాసులు వ్యత్యస్తరామనామప
రాయణుం డగు చోరుని తెఱం గెట్టి దయ్యె నని యడిగిన.

శా. షట్కంజాంతరతత్త్వవిన్మునిజన
స్వాంతాంబుజానందకృ
త్త్విట్కంజాప్త భవా భవాబ్ధితరణీ
దిఙ్మండలీచేల పా
పృట్కల్లాంబుదనీలకంధర ధరా
భృద్ధుర్యధరిచాపా బల
ద్విట్కుంభి ద్యునదీ సుధానిధి సము
ద్దీప్తావదాతాంగకా. 407

జ. సురవరనరతిర్యక్స్థా
వరనానాజంతుపూర్ణపశుఖగవ్రాంత
స్థిరఫలకలితశరీర
స్ఫురదురుయజ్ఞాంగపుష్పశోభితగంగా. 408

కలహంసవృత్తము.

యమిజనాఘహృదయాబ్జనివాసా
ప్రమథనాథ హిమపర్వతపుత్రీ
రమణ భక్తజనకామితదానో
ద్యమసురాగమ మహాగమవేద్యా. 409

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీడులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కాందపురాణంబున ధర్మఖండం
బను ప్రబంధంబునందు
సప్తమాశ్వాసము.

శ్రీరస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

అష్టమాశ్వాసము

శ్రీ గౌరీపదలాక్షా
యోగాపాతులగు ధ్యానయోగాభ్యాసా
యోగినికురుంబకాంత
ర్యాగార్చిత గగనకేశ హార మల్లేశా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రఖ్యాతుం డగు
సూతుండు శౌనకాదిమునిముఖ్యుల కిట్లనియె నట్లు చో
రుండు తపంబు సేయుచుండ ననేకమన్వంతరంబులు గడ
చినయనంతరంబ తుల్య భరద్వాజ గౌతమ వృద్ధగౌతమ
కౌశికవసిష్ఠాదు లైన మహర్షులు పదివేవురు శిష్యులుం
దారును హిమశైలంబు డిగ్గి యమ్మార్గంబున జను
దెంచుచు. 2

క. ఎడ నెడ శివ శివ యనుచున్
బడి బడి శ్రీరామ రామ పాహి యనుచు నిం
పడరంగ వేదోక్తవిధుల్
గను వేళ్ల జగద్ధితార్థగరిమ వారుపుచున్. 3

ఉ. అంగపరిశ్రమం బడర
సమ్మునిపుంగవు లప్పథంబున౯
జంగమవేదశాస్త్రముల
చందమునం జని కాంచి రొక్కచో
రంగదభంగసౌరభవి
రాజితపుష్పఫలాభినమ్రనా
రంగలవంగలాంగలిక
రంటకముఖ్యమహీజవాటిక౯. 4

ఉ. భృంగమయూరకీరపిక
పేశలసూక్తులు ముక్తికామినీ
సంగతివైఖరుల్ దెలుప
సంయము లత్తరువాటిఁ జొచ్చి త
న్మంగళవృక్షమూలతల
మంజులవేదుల విశ్రమించి రం
తం గడుఁ జల్లనై మలసె
దక్షిణదిక్పవమానడింభముల్. 5

ఉత్సా. పారిజాతమాతులుంగపనసకదళికామ్రమం
దారనారికేళముఖ్యధరణిజాతజాతముల్
సారతరుల కెన యనంగఁ జాలు మేలు వెలయ నిం
పారు తత్ఫలములు చేత నందికోఁగ ననువగు౯. 6

క. తృణగుల్మరహితమై ద
ర్పణసన్నిభవిమలధరణి భాసిల్లుచు నీ
క్షణపర్వనిర్వహణతరు
గణముల నొప్పారు నది జగన్నుతమహిమన్. 7

క. ఆవిజయాహ్వయచోరుత
పోవిస్ఫూర్తికిని వెగడి భూతము లైపుం
శావనమతి సృజియించిన
యావనివిభవంబుఁ బొగడ నజునకుఁ దరమే. 8

ఆ. జాతినైర మెడలి జంతుసంతతి మహా
దార మైత్రి నలరఁ దద్వనంబు
విబుధగణనితాంతవిహరణస్థానమై
యఖిలసౌఖ్యహేతు వగుచుఁ దనరు. 9

తే. దేవవల్లభమహిళాపరిధిష్ఠ మగుచుఁ
బరిబలసుమనోమనోజ్ఞరంభావిలాస
శోభితం బయి యవ్వని చూడ నొప్పు
నందనవనంబుగతిఁ గడు నంద మగుచు. 10

సీ. హరినీలనీలబంభరడింభనికరంబు
చొప్పు పెన్నాతివేణిరొప్పు నెఱప
నరుణారుణస్ఫురదురుపల్లవశ్రేణిఁ
గెంగేలిపోలిక గీలుకొనఁగ

సచ్ఛాచ్ఛతరుసుమగుచ్ఛవిలాసంబు
గబ్బిదన్నుట్టులయుట్టుఁ జెల్వ
మంజులలతికాసమంజసవైఖరి
కిం గైన మునిచెలింగు దోఁప

తే. నసమకుసుమవిలాసంబు పొసలిలఁ
దనర నిశ్శ్రేయసాంగనం దార్చ్యసట్టి
కింబళ్లియుబలె వనలక్ష్మి సంయములకు
సలలితామోదవిస్ఫూర్తి సంఘటించె. 11

సీ. నానాపలాశసంతానాన్వితం బయ్యు
సుమనఃకదంబ విస్ఫురణఁ దనరి
మన్మథవిభ్రమమహిమ రంజిల్లియు
నీలకంఠప్రీతినిరతి వఱలి
పల్లవరాగసంపద్భాసురం బయ్యు
ద్విజవరవ్యాహృద్యమై తేజరిల్లి
యవిరతమధుసఖలాసక్తిఁ జెందియు
సతుల్యదారాగమూర్తిఁ దనర్చి

తే. నవ్యపుష్పితగణికాసనాథమయ్యు
సతతపున్నాగసంగతి సతిశయిల్లి
వెలయు నయ్యాశ్రీమహారామవిభవసరణి
గాంచి మునివర్యులత్యంతకౌతుకులగుచు. 12

ఆ. నందనంబు కర్మబృందానుసారిత
సంఘటించు భోగసముదయంబు
జంతువితతి కిలన సౌఖ్యంబు లొనగూర్చు
నిదియె నందనమున కెక్కు డగుచు. 13

ఆ. నందనంబు జనమనస్థానసంధాన
తారతమ్యభోగదంబు గాని
యివ్వనంబు కరణి నెల్లజంతువులకు
ననిశసౌఖ్యహేతు వగునె తలఁప. 14

మ. అని వర్ణించుచు మౌనిపుంగవులు శి
ష్యవ్రాతముల్ దారు స
ద్వనభూజంబులలోనఁ గూర్చుండగా భా
వంబుల్ మహాశ్చర్యస
ద్వనధిం దేలఁగ పోలి నొక్కెడ నొక స
ర్వర్షిణిలోకైక కమ్రా
హానమాకందమహీజమూలమునఁ జే
ల్వారఁ గ్రమానీనులై. 15

తే. కొండ బండంద ఫలమూలబృంద మర్థి
రాసులుగఁ జేసి రవ్వుడు పేరాసకలిమిఁ
దృష్టి నొందక కొండఱు దిరుగుచుండి
రన్వసీపీతుఁగాపితు యలముకొనఁగ. 16

క. ఆమునిముఖ్యులు గొందఱు
కామక్రోధాదిలోభకలితాత్మకులై
వేమఱు వాదించిరి తా
రామ్యతఫలమూలసంగ్రహావసరములన్. 17

వ. తదనంతరంబ వారలందఱును స్నానసంధ్యాద్యుచితవి
ధులు దీర్చి ఘనసారగంధబంధురంబులును సుధామధు
రంబులు నైన ఫలమూలంబుల నాహారకృత్యంబులు
నిర్వర్తించి పరితృప్తులై పురాణపఠనశ్రవణాదిసర్గసం
బుల నద్దిన శేషంబు గడపి రాత్రి యగుటయు నిద్రించు
చుండి రంత. 18

సీ. మహితతపఃక్రియామహిమచే మూర్తిమ
ద్దీప్తిహోత్రునిభాతి వెలయువానిఁ
జిత్తవాక్కర్మముల్ శ్రీరామునం దిడి
తన్మయత్వంబునఁ దనరువానిఁ
గార్శ్యంబుఁ జెందిన గాత్రంబుచే ద్వితీ
యాచంద్రుకైవడి నలరువానిఁ
బుటపాకమున శుద్ధిఁ బొరసినకనకంబు
గతి నకల్మషలీలఁ గ్రాలువాని

తే. నిర్జితక్రోధకాముఁడై నెగడువాని
నఖిలజీవప్రియంకరుం డైనవాని

మౌనిపుంగవు నొకని సమస్తమునివరులు
స్వప్నమునఁ గాంచి రపుడు సుస్వప్నదృశులు. 19

వ. వెండియు. 20

శా. ఆమానీందుప్రసభు న్వరకం బొనఁగ న
భ్యర్ణక్షితి న్నిల్చు శ్రీ
రాముం డైవతసార్వభౌము దనుజేం
ద్రవ్రాతభీము న్ఘన
శ్యాము న్సర్వగుణాభిరాము రఘువం
శాంభోధిసోము న్బలో
ద్దాముం బావననాముఁ గన్గొనిరి సీ
తారాము నాసంయముల్. 21

సీ. నిరుపమసౌందర్యనిర్జితపంచేషు
హారకిరీటకేయూరభూషు
మందస్మితాంచితసుందరాస్యవిలాసుఁ
బృథులకాంచనమయపీతవాసు
సనకాదిసన్మునిసముదయసంభావ్యు
భరతలక్ష్మణముఖభ్రాతృసేవ్యు
శ్రీరికగభక్తలోకైకరక్షణదక్షు
మందారసుమదామమహితవక్షు

తే. రాము శతకోటిభాస్కరధాముఁ గాంచి
మేలుకొని రామునాము మమ్ములు మనుచు

హర్షపరవశు లగు నమ్మహర్షులకును
క్షణసమానాశులీల నాక్షణద వేగ. 22

వ. అంత స్నానసంధ్యాదికాల్యకరణీయంబులు నిర్వర్తించి సభయై కూర్చుండ వారలకడకు నారదమునీంద్రుం డేఁగుదెంచిన నందఱుఁ బ్రత్యుత్థానంబుచేసి యర్ఘ్యపాద్యాదిసత్కారంబు లాచరించి బహూకరించి సుఖాసీనుం గావించి రందు వసిష్ఠమునీంద్రుం డమ్మునీంద్రునితో ని ట్లనియె. 23

ఉ. ఎవ్వనియాశ్రమం బిది ము
నీంద్ర! మహేంద్రవనంబురీతిఁ బా
నివ్వసుధం గరం బలరె
సీడిత సౌఖ్యగమానసమృద్ధిచే
నివ్వని విశ్వకర్మ రచి
యించెనొ కాక మయుం డొనర్చెనో
యవ్విధ మంతయుం దెలిపి
యందఱ కింపు ఘటింపఁ జేయవే. 24

క. పదునాల్గులోకముల నిం
పు దలిర్పఁగ సంచరించుప్రోడవు నీకుఁ
విదితం బశేషవృత్తం
బది గావునఁ దెల్పు మివ్వనావనిమహిమల్. 25

వ. అని పలికి యంతియ యా వొక్కవింత విను మని యిట్లనియె.

క. అస్వప్నమానివర మా
సుస్వప్నములందు నొక్కశుభచారిత్రున్
భాస్వత్ప్రభుఁ గంటిమి రా
మస్వామిగ మది భజించుమహితాత్మకునిన్. 27

శా. అత్యుచ్ఛస్థితి రామనామజప మ
త్యాసక్తిమైఁ జేయుచున్
సాక్షాదగ్నియపోలెఁ గ్రాలెడు ముని
స్వామిం గృపం బ్రోవఁగా
సాక్షాత్కారముఁ జెందు రాఘవుని వి
శ్వత్రాణపారీణు భ
క్తశ్రేయంకరుఁ గంటి మిందఱము మా
కన్నుల్ గడుం జల్లఁగన్. 28

వ. అని స్వప్నవృత్తాంతం బెఱింగించి వెండియు. 29

ఆ. అనఘ రామ రామ యనుమధురస్వరం
బిపుడు వినఁగ నయ్యె నివ్వనమునఁ
దజ్జపంబు సల్పుధన్యునిఁ బొడఁగాన
మఖిలతరువులందు నరసి యరసి. 30

ఆ. ఆమనోజ్ఞమృదురవాకర్ణనమునఁ బ్ర
మోదవార్ధిఁ దేలి మునులలాము,
యొండుచోటి కరుగ నుల్లంబు గొలుపక
యుండ యున్నవార మిందఱమును. 31

క. ధరఁ బుణ్యక్షేత్రమునకు
నరిగినగతి నలరె మానసాబ్జములు మునీ
శ్వర యిన్వని మును చూచిన
కరణిం గనుపట్టెఁ బ్రీతి గడిరె న్నాకుఁ. 82

వ. ఈకారణం బేమియో యింతయుం దెలియ వివరింపు
మనిన నద్దివ్యముని యిట్లనియె. 83

సీ. ఎఱిఁగింతు మునులార యితిహాస మొక్కటి
శ్రోతల కత్యంతశుభకరంబు
సర్థార్థులకు నిఖిలార్థప్రదంబును
బుత్త్రార్థులకు బహుపుత్త్రదంబు
భుక్తిముక్తిప్రదంబు నపారసంసార
తరణంబు వినుఁడు చిత్తంబు లలర
మున్ను నేఁ గైలాసమునకు మహేశు జ
గత్పతి సభను శంకరునిఁ జూడఁ

తే. గౌరి యరిగితి నరిగి తద్ద్వారసీమ
నతులబలదీప్తులైన శశాంకమకుట
కింకరావళి వారింపఁ గెలన నిల్చి
యుంటి సహర్మ్యాదమున నటు లుండునంత. 84

ఉ. శంకరకింకరాళి యొకట
నత్యుత్తమం గని పూజ సల్పి.ని

క్ష్యంకఁ బ్రదక్షిణించి నుతి
కల్పి నమస్కృతిపూర్వకంబుగాఁ
బొంకములేని సతంపు నౌక
పుష్కరయానవరాధిరూఢుఁడై
శంకరసన్నిభుం డగుచు
శాంతరభూమికిఁ దాల్చె గ్రక్కునన్. ౩౫

మ. అతనిం గన్గొని యాత్రఁ జెట్టిసుకృతం
బార్జించెనో యెట్టిసు
వ్రతముల్ సల్పెనొ శంభుకింకరులు డా
రతిప్రీతి నర్చింప నం
స్తుతిఁ గాంచెం దగు నట్టు సైంబి తదసూ
సస్నిగ్ధతేజోబలో
ద్ధతికిం బ్రీతిని ముక్తి పర్వతి సతాం
తప్రీతి సంధిల్లఁగన్. ౩౬

ఆ. ఓమహాత్మ యెట్టియురుతపం బొనరించి
తేమి పూజ సల్పి తెట్టితీర్థ
యాత్ర సల్పితివి కృతార్థుఁడవై యెట్టి
దాన మిచ్చి తీ వసూనమహిమ. ౩౭

క. * ఏసుకృతమహిమమునఁ గై
లాసావాసుఁడవై చెలంగితి విటు ము

* ఏసుకృతమునం గైలాసావాసుఁడవై చెలంగితి విటు—వ్రా. ప్ర.

ష్ణుసుకృతుల గైన శివా
వాసము దుర్లభము విప్రముఖవర యూహింపన్. 38

క. ఘోరపిశాచనిశాచర
వీరులకుం గ్రూరులకును వీక్షింపఁగ నె
వ్వారిఁగ నంట నశక్యము
తారకశైలంబు ప్రమథతతికిం దక్కన్. 39

వ. నీ వేమి పుణ్యంబునఁ గైలాసయుతుండ వైతి వెఱింగిం
పు మనిన నాకు నతం డి ట్లని చెప్పె. 40

మత్త. ఏను పూర్వభవంబునందు మహీసురుండ ఖలుండ దు
ర్ధానవస్తుతతిప్రతిగ్రహదర్పితుండ నిరాకృతిన్
మానిపుంగవ విప్రకర్మము మాని శూద్రకులోచితం
బైనధర్మమునం జరింతు దురంతదుష్కృతకారి నై. 41

తే. బంధకీతతసురతసంబంధపరతఁ
బతితపాషండదుర్జనప్రతతిఁ గూడి
సతతవృజినదుర్మందవసంతమూర్తి
నగుచు విహరింతు నార్యులు నను నగంగ. 42

క. ఈరీతిఁ గల్మషంబు ల
పారముగా నాచరించి పడపడి నేత
త్కారణమునఁ గిటికరట
ఘోరతరవనజనిశితాస్త్రిఁ గొఱలితి ధరణిన్. 43

మత్త. ఘోరజన్మము లెత్తి యాగతిఁ గుంది కర్మవశంబునన్
దూరసంచరణాతిశక్తియు దూరదృష్టియుఁ గల్గి చె
ల్వారుగృధ్రమనై జనించితి నంత నోమునిముఖ్య త
ద్దారుణాకృతిఁ గాంచి భూతవితానముల్ వెఱఁ గందఁగన్.
న. అంత ననేక కాలంబు గడచినయనంతరంబున. 45
తే. ఆమిషార్థినై ఘోరవనాంతరమున
దిరిగి యచ్చట నాహార మబ్బ కునికి
క్షుత్పిపాసలచేఁ గడుఁ గుంది యంత
నొక్క దేవాలయమునకు నొయ్యఁ జేరి. 46
మాలిని. ధవళఖగవిభాస్వద్వజ్రలేపస్ఫురత్త
ద్భవభవనసమంచ ద్ఘర్మకుంభంబుపైఁ బ్రా
గ్భవకృతసుకృతౌఘప్రాప్తినై నిక్కి యం దా
సవిధవివిధతిర్యక్సంతతిం జూచుచుండన్. 47
ఉ. ఆసమయంబునందు మృగ
యారతిచే నొకలుబ్ధకుండు బా
ణాసనబాణపాణి విల
యాంతకుఁ బోలికి నేఁగుదెంచి యు
ల్లాసదృఢాశుగంబునఁ జ
లంబున నేసె మహేశ్వరాలయా
భ్యాసితశాతకుంభకల
శాగ్రసమాశ్రితతద్విహంగమున్. 48

క. వ్యాధధనుఃప్రేరితశర
బాధఁ గలఁగి పూర్వపుణ్యపరిపాకమునన్
విద్యాధరపుత్రికముఖా
ద్భోగాగారంబుచొచ్చెఁ దిరిగితిఁ గొలువన్. 49

ఆ. అటఁ బ్రదక్షిణత్రయానంతరమున న
వ్యక్షితనువుఁ దొఱఁగి యాక్షణమున
దివ్యతనువుఁ దాల్చి దివ్యగంధాంబర
భూషితుండ నైతి బుధులు పొగడ. 50

వ. ఇట్లు బలాత్కారకృతశివప్రదక్షిణభావంబున నప్సరోగ
ణసంకీర్ణంబైన దివ్యవిమానం బారోహించి తేజఃపుంజ
రంజితసకలదిఙ్మండలుండనై గంధర్వగానంబు వినుచు
విద్యాధరకదంబంబులు గొలువ నాకలోకంబునకుం జని
పురందరాదిబృందారకబృందంబులచేతం బూజితుండనై
చిరాయు వనునామంబున ననేకకాలం బందు వసియిం
చితి ననంతరంబ యొక్కనాఁడు ప్రసంగవశంబున దివ
స్పతి వాచస్పతి కిట్లనియె. 51

మ. అతులానందకరంబు నందనవనం
బారాము, మీదేవతా
ప్రతతుల్ గింకరు, లద్రిభేది పవి శ
స్త్రము, నీశచీదేవి పు

త్పతి, స్వర్గంబు పురంబు, సద్గుణుండ వెం
చ స్నీవు నా కిట్లు శా
శ్వతసామ్రాజ్యయుతుండ నేనక దశే
వా ఖ్యాతిత్రిలోకంబునన్. 52

క. అనవుడు నీయైశ్వర్యం
బనిత్యతా పోతువునఁ గిరిధరాజనితమగా
నను మేయింపం దగినది
ఘనవాహన యనుచు నతఁడు గ్రమ్మఱఁ బలికెన్. 53

వ. అప్పలుకులు విని యైశ్వర్యతారతమ్యగణనాప్రసంగం
బున సభ్యులకు వివాదం బైన నీవివాదశాంతిఁ గోరి
పురోహితబోధితుండై పురుహూతుండు సభ్యులుం
దానును మత్సన్నిధి కేతెంచి తద్వృత్తాంతంబు వివరిం
చిన సకలశాస్త్రసమ్మతంబుగా నే నిట్లంటి. 54

క. పొందుగ విభవంబు క్రియా
బృందజ మస్థిరము శక్ర పృథుచైతన్యా
*నంద మొకటియు నకర్మజ
మిం దనుమేయుంబుగా దక్షిణావ్రతాత్మ. 55

సీ. దృశ్యత్వకారణస్థితిచేత సఖిలంబు
నస్థిరం బగు సురాధినాథ

* (1) నంద మొకటియు కర్మజ, మంద నుమేయుంబు—అని యొక వ్రా. ప్రం.
(2) నందం బొకటియు కర్మజ్ఞ, ఘుంద నుమేయుంబు—అని తక్కిన వ్రా. ప్ర.

పదుముప్పురింద్రుల ప్రకటితైశ్వర్యంబు
  గనుఁగొనినాఁడ నాకన్న లలరఁ
నంతంత కనువయ్యె నవలి కతుప్రిలసిరి;
  యాద్యశక్రుని సతి కైనకబికిఁ
బరిచారికాకృతిఁ బరగ నిప్పటి కబి
  యిది యంతయును నాకు విదిత మయ్యెఁ

తే. గాలయుగధర్మభేదముల్ గలుగు నిట్లు
యప్పుడప్పుడు ప్రాణుల కదియె *యిచటఁ
బరమసౌఖ్యంబుగాఁ గనుపట్టుచుండు
ననుచుఁ బల్కిన విని యిందుఁ డనియె మరల. 56

తే. ఇవ్వివాదంబు శాంతించె నింక నొకటి
యడిగెద శివప్రదక్షిణం బాచరించి
యేఫలము గాంచు మనుజుఁ డహీనఫణితిఁ
దెలిపి యీసంశయం బెల్లఁ దీర్పు మనఘ. 57

వ. అనిన నే నిట్లంటి. 58

ఉ. ఏ మను గృధ్రదేహి నయి
  యీశ్వరమందిరసత్ప్రదక్షిణం
బామెయి వ్యాధబాధితుఁడ
  నై యొనరించితిఁ బానఁ జేసి నే

* యిచట—ప్రా. ప్ర.

నీమెయి దాల్చి యిందు వసి
యించితి నింపమరం జిరాయు వ
న్నామముతోడ శక్ర పదు
నల్వురు శక్రులు దీఱునంతకున్. 59

క. నావిభవము గనుఁగొని శివ
సేవాఫల మెఱుఁగు మనిన జిష్ణుఁడు శితికం
ఠావాసమునకు వలగొను
శివ గడిందిగఁ దలంచె డెందం బలరన్. 60

వ. అని ఇంద్రాదులసంవాదంబు వివరించి వెండియుఁ జిరా
యు విట్లనియె మునీంద్రా యిట్లు త్రిదివలోకంబున
వసియించినకాలంబు నాకొక్కదినం బయ్యె ననంతరంబ
వైకుంఠభవనంబున కేఁగి యచ్చట దివసద్వయంబు
నిలిచితి నంతఁ బుణ్యాగౌరవంబున నీకైలాసంబున కేఁగు
దెంచితి ననిన నే నిట్లంటి. 61

తే. హరునకుఁ బ్రదక్షిణత్రయం బాచరించు
కారణంబునఁ గైలాస గమన మబ్బె
నీకు వైకుంఠభవనాదిలోకములకు
నెట్టిసుకృతంబుచే నేఁగి తెఱుఁగఁ జెపుము. 62

వ. అనినం జిరాయు విట్లనియె. 63

తే. పొసఁగఁ దిర్యక్కులకు భేదబుద్ధి లేదు
దూషణము దానిమూల మాదూషణంబె

యఖిలధర్మవినాశంబు నాచరించుచు
వివిధలోకవిరోధమై విస్తరిల్లు. 64

క. ధర దూషణంబు వెలిగా
సరుఁ డేధర్మంబు చేసిన శ్రద్ధాలతచే
నిర వొందు సర్వలోక
స్థిరగమనము గన కెఱుంగఁ జెప్పితి నీకుఁ. 65

వ. అనియె నని చెప్పి సూతుండు. 66

క. ఈపుణ్యచరిత మెవ్వం
డేపున విను శ్రద్ధ గలిగి యుద్ధరఁ బుణ్య
శ్రీపటిమ వెలయు నాతఁడు
పాపవిముక్తుఁ డయి పరమపదముం జేరుఁ. 67

వ. అని చెప్పి నారదుండును వసిష్ఠాదుల కిట్లను స ట్లచ్చిరా
యువునకు మ్రొక్కి యతం డనుప వెండపద్వారంబుం
బ్రవేశించితి నంత. 68

శా. హీరద్వారకవాటదీప్తములు బం
హిష్ఠాద్భుతముక్తామణి
స్ఫారోల్లాభవిభాసురంబుఁ గుముదా
ప్తప్రస్తరాబద్ధవే
దీరమ్యంబును నై ప్రసంగి ప్రతుఘా
ధిష్ఠానమై యొప్పు న

ద్వారం బింపు ఘటించెఁ గన్గవను సాం
ద్రజ్యోత్స్నాచందనంబునన్. 69

శా. అందు న్వజ్రవిశుద్ధవిగ్రహు విశా
లాత్ము న్మహాబాహుఁ బ
ర్వేందుప్రోజ్జ్వలసుందరాస్యుఁ బ్రమథా
ధీశప్రభావు న్సదా
నందుం జిత్రరథాభిధాను నొకవీ
ణావాద్యవిద్యాధుర్యు నా
డెందం బెంతయుఁ బ్రీతిచేఁ బొదలఁ గం
టిన్ రత్నపీఠస్థితున్. 70

తే. అతఁడు శివనామకీర్తనం బాచరించి
వీణఁ బలికింపఁ దచ్ఛ్రుతివిలసనంబు
నాశ్రుతిపుటద్వయీరంజనం బొనర్చి
యులఘురోమాంచకంచుకితాంగుఁ జేయ. 71

క. నతిచేసి యతనిచే స
త్కృతియు నమస్కృతియుఁ బడసి స్థిరతరనికట
స్థితపీఠమునఁ దదాజ్ఞం
గృతమతి వసియించి యతని కే నిట్లంటిన్. 72

శా. ఈశైలైశ్వర్యమునం జెలంగుటకు నీ
వేదేవునిం గొల్చి తీ

వే యే ధర్మము లాచరించితివి ము
క్త్యంతే ధృతి స్థిరత
స్థాయిప్వల్లకి దాన వచ్చెడి శివాం
చన్నామముల్ చంద్రికా
ప్రాయంబై తగు నీదుమూర్తిఁ గని నా
భావంబు పొంగెన్ రహిన్. 73

వ. ఏసుకృతంబుకతంబున నీకీమహిమంబు గలిగె నెఱింగింపు మనినఁ జిత్రరథుం డిట్లనియె. 74

ఉ. ఏ నును సామదుం డను మ
హీసురుఁడం గడు దుర్వినీతిచేఁ
గామకళాప్రగల్భగణి
కారమణీగృహాసీమలన్ విట
గ్రామణి నై మెలంగుదు ను
కర్మము లెవ్వియు నాచరింప నెం
తే మదలీల నార్యజన
నిందయుఁ జేయుదు నెల్లవేళలన్. 75

వ. మఱియు నాయుర్వినాశకరంబులు నార్యనిందితంబులు నగుదుష్కృతంబు లనేకంబు లాచరించితి నంత నొక్కనాఁడు సహచరులం గూడి కార్యాంతరవ్యాసంగంబునఁ బురవీథి నరుగుచుండి. 76

క. నవలక్షకుసుమములచే
నవనివిభుం డొకఁడు త్రిపురహరుఁ బూన్పఁగఁ బ్రా
గ్భవసుకృతహేతువునఁ ద
ద్భవనంబున కేఁగి యందు భావం బలరన్. 77

తే. అతఁడు కల్పోక్తవిధిఁ బూజ యాచరింపఁ
జూచుచుండితి దృఢతరశుద్ధబుద్ధి
నంత నాయుఃక్షయం బౌట యముని బంటు
లరుగుదెంచిరి నాయిక్క యరసికొనుచు. 78

ఉ. ఆశివపూజ సల్పు నిల
యంబు చొరంగఁ దరంబుగాక కీ
నాశభటుల్ మనంబుల ఘ
నంబుగ భీతి వహించి తన్నృపా
ఖ్యాశమునన్ మదాగమన
మారయుచు న్వసియించి రవిప్రజా
ధీశసమర్చనంబు తెఱఁ
గేను గనుంగొనుచుండు నత్తఱిన్. 79

తే. యక్షజేతాళవితతికి రాక్షసులకు
ఛిద్రమన్వేషణముచేయ చెనఁటులకును
నృపునిసన్నిధి నొక్కింత మెలఁగరామి
వెలుపలన నిల్చి రంతకవీరభటులు. 80

తే. వింటి శివనామపఠనంబు వీను లలరఁ
గంటి శివపూజ సేయుఁ జెంగట వసించి
దాన మృత్యువు దొలఁగ నత్తఱి మునీంద్ర
సజ్జనుల పొందు ధరఁ గల్పశాఖ యగుట. 81

క. నిరతము వైదికనిష్ఠా
నిరతుండై శ్రద్ధ గలిగి నిష్కల్మషుఁడై
పరగినహరపదభక్తుఁడు
స్థిరతరగతి వర్షశతము జీవించు మహిన్. 82

క. భవితవ్యతానుసారిత
భవపూజాపరిసమాప్తపర్యంతము న
బ్భువి వసియించితి నంతం
బావులుఁడు యమభటులు మగిడి పోయిరి లజ్జన్. 83

క. శివనామకీర్తనంబును
శివపూజాదర్శనంబు శివదివ్యకథా
శ్రవణంబు నల్పనియమో
ద్భవ మగు ఫల మనఁగ రాదు పద్మజతనయా. 84

వ. అట్లు శివపూజాదర్శనమాత్రంబున బ్రహ్మాదిదుర్లభం
బైన యీశరీరంబు ధరియించి కైలాసద్వారంబునందు
నుండం గాంచితి నని చెప్పి చిత్రరథుం డనువఁ బ్రమథ
సంకీర్తనంబును విచిత్రమణికుట్టిమంబును నానామణిగణ

బద్ధవేదికంబును నైన తృతీయద్వారంబుఁ బ్రవేశించితి
నందు. 85

తే. తండుభృంగీశ్వరాదు లుద్దండలీల
శివదివ్యశాసనాసక్తిఁ జేరువారి
భవునిదివ్యాజ్ఞ వెలిగ లోపలికి నరుగ
నీరు తద్ద్వారసీమ నెవ్వారి నైన. 86

శా. వేత్రప్రస్ఫురితప్రహారకలనా
విర్భూతిచే నెంతయుం
సుత్రామప్రముఖామరౌఘములఁ సం
శుద్ధాత్ములం జేయుచుం
దత్రత్యుం డగు నంది నుజ్జ్వలమహా
నందిం దగం గాంచి నే
నత్రస్థితి లోని కేఁగితి మహే
శాజ్ఞానుసారంబుగన్. 87

మ. ధరణీభృత్తనయామనోహరు సము
ద్యత్కోటికోటీరజాస్తంబుల
ధురతేజున్ ద్రుహిణాండభాండదమనో
ద్భూతోల్లసద్భూతిను
స్థిరరేఖాకలితుం న్మణిమయమహా
సింహాసనస్థున్ సుధా

సురవంద్యుం బుర వైరిఁ గాంచితి హరున్
సోమార్ధ*కోటీరునిన్. 88

ఉ. కాంచి సమస్కరింప గర
కంజుఁ డకుంఠదయార్ద్రినిష్ఠుఁగాం
గాంచి మదీయసత్ప్రణతిఁ
గైకొని కన్నొలసు సన్నసేయ న
ప్పంచశరారియాజ్ఞఁ దదు
పాంతమునం దగఁ గూరుచుండి రెు
క్కించుక కొంకుచుం గదిసి
యి ట్లని విన్నప మాచరించితిన్. 89

తే. స్వామి రెండవద్వారదేశంబునందు
చిత్రరథుఁ డనుప్రసనుఁగు విచిత్రవేషుఁ
గాంచి ము న్నిట్టిసుకృతంబు గారణముగ
నిట్టివిభవంబు నీ కబ్బె నెఱుఁగఁ జెప్పుమ. 90

వ. అని యడిగిన నతండును నవలక్షకుసుమశివపూజాదర్శ
నంబున నిట్టి యైశ్వర్యం బబ్బె నని చెప్పెఁ దత్పూజా
మహాత్త్వం బానతీయవలయు ననిన నమ్మహాదేవుం డి
ట్లని యానతిచ్చె. 91

క. నను నైనను హరి నైనన్
మునివర యొక్కకరవీరమునఁ దగఁ బూజిం

---

* కోటీరుతిని —పాఠాంతరము.

బినవరుఁడు భద్రములఁ గనుఁ
బునరుద్భవదుఃఖవశత బొందదు వానిన్. 92

తే. కార్తికంబున నైన మాఘమున నైన
ననఘ వైశాఖమున నైన సచ్ఛుకద్య
మృదులపల్లవతోరణపృథువితాన
లలితముగ నొక్కగేహం బలంకరించి. 93

సీ. నియతుఁడై ప్రతి యందు నిల్చి హిరణ్మయ
ప్రతిమ గావించి తత్ప్రతిమయందు
హరి నైన నను నైన నావాహనము చేసి
భాసురాగరుధూపవాసితంబు
రంగవల్లీచిత్రరచితాంచితంబు నై
యెపురున-చోఁప్పటఁ బీఠమున నిల్పి
పటహవీణావేణుపటునిస్వనంబును
బుమ్మలస్తుతిరవంబును జెలంగఁ

తే. గలితపంచామృతాభిషేకంబు చేసి
లకసుమములఁ బూజించి లలితధూప
దీప నైవేద్యములచేతఁ దృప్తి సేయ
వలయు వాక్కర్మనియమప్రవర్తనమున. 94

వ. ఇట్లు ప్రతిదినంబును లక్షకుసుమంబుల శివశంభుమహే
శాదినామంబుల నన్ను నచ్యుతానంతగోవిందాదినా
మంబుల హరిని జతుర్థ్యంతంబులుగా నుచ్చరించుచుఁ

బూజించి నిత్యంబును బ్రాహ్మణులకు భోజనంబు నిడు
నది యిట్లు చేసి నవమదివసావసానంబున. 95

చ. ప్రతి గడు ధర్మనిష్ఠుఁ డయి
వస్త్రయుగాంచితో మైన కాంచన
ప్రతిమ నగణ్యపుణ్యుఁ డగు
బ్రాహ్మణుఁ బూజయొనర్చి దాన మ
ప్రతిహతలీల నీఁ దగు ధ
రాతలదానపురస్సరంబుగా
ధృతి నిటు సేయుమానవుఁడు
దేవుఁడుగాక మనుష్యమాత్రుఁడే. 96

సీ. ప్రథమదినంబునఁ బద్మముల్ రెండవ
వాసరంబునఁ గలువలు తృతీయ
ఘస్రంబునను రక్తకరవీరములు నాలు
గవనాఁడు కుటజంబు లవలినాఁడు
చంపకప్రసవముల్, షష్ఠిదివంబున
మొల్ల లేడవదినమ్మునను దెల్ల
గన్నెరు లష్టమఘస్రంబునను జాజు
లట గాంచననములు, దా నవలినాఁడు

తే. ప్రతిదినంబును ఉత్పుష్పముల నిట్లు
పూజసేయంగవలయు నప్పూజసేయు

నరుఁడు కైలాసవైకుంఠపురముల వసి
యించు శాశ్వతవైభవ మెసఁగ గొనఁగ. 97

వ. ఇది నవలక్షకుసుమపూజాప్రకారంబు మఱియు. 98

క. తులసీదళముల శ్రీఫల
దళనికరములం దిలాక్షతముల న్ననుని
మ్ములఁ బూజించినధన్యుం
డిల జీవన్ముక్తుఁ, డగు నహీనవివేకా. 99

తే. హరిహరులపూజ కంతరాయంబు సల్పు
నరుఁడు నవలక్షవర్షముల్ నరకవాసి
యగు నటులు గాన విష్ణుశివార్చనముల
కంతరాయము సేయఁ గా దనఘమతులు. 100

క. శివపూజ సేయు నరుఁడున్
శివపూజాదర్శనంబు సేయువతండున్
శివపూజాముదితుండున్
శివమతిఁ గైలాసమునకుఁ జేరుదు రనఘుల్. 101

వ. చిత్రరథుండును బూర్వభవంబునఁ బాపాత్ముం డయ్యు
శివపూజాదర్శనమాహాత్మ్యంబునఁ బవిత్రుండై తత్కార
ణంబున నవద్వీపం బనుపురంబునఁ జంద్రవంశంబునఁ
జంద్రాంగదుం డనునామంబున భూపాలుండై ప్రభ
వించి వాసనావశంబున సంతతంబును శివపూజ యాచ
రించుచు నిఖిలభోగభుక్తిం జరితార్థుండై శతవర్షం

బులు జీవించె సంత నతనిం గైలాసంబునకుం దెచ్చు
టకుఁ బ్రమథులచేత సూర్యసంకాశం బగువిమానరత్నం
బనిచితి నవ్విమానంబు నారోహించి గంధర్వగానవినో
దితుం డై యప్సరస్సంఘంబులు గొలువ మత్సాయుజ్య
కలితుండును వీణాపాణియు నై యభ్రవీథి నరుగు
దెంచునప్పుడు. 103

ఉ. ఆయుతకోటిభానుకము
దాప్తరుచిం బొలుపొందుతద్రథ
చ్ఛాయ కృతాంతువీటివయి
జానుగఁ బర్వఁగ నందు దుర్గతిం
బాయక క్రేఁగుమర్త్యులకు
బాధ దొలంగినఁ బొంగి యెవ్వఁడో
యీయనఘాత్ముఁ డిందు నేఁడు
నిందఱు మన్చె నధర్మవృత్తులన్. 108

తే. ఏమహాత్ము రథచ్ఛాయ యిందుఁ బర్వి
యింపుమీఱంగ మము సుఖయింపఁజేసె
నామహాత్ముఁడు మము నారకాలయమునఁ
బాపుఁగా కని పల్కి రప్పాపు లపుడు. 104

ఉ. ఆపలుకుల్ వినంబడిన
యంత నితాంతకృపార్ద్రచిత్తుఁ డై

యాపరమోపకారి రథ
మచ్చటికి న్వరలించి నిల్వ న
ప్పాపులు నారకవ్యథలఁ
బాసి దివంబున కేఁగి రంత ని
ర్వాపితతేజులై యమని
వాసముఁ జేరి తద్భటావళుల్. 105

వ. ఇట్లు చేరి వైవస్వతున కిట్లనిరి. 106

చ. అరదము నెక్కి యొక్క తరు
ణారుణసన్నిభుఁ డైనపూరుషుం
డరుగుచు నారకిప్రతతి
యార్తరవం బొనరింపఁ గాంచి తా
నరుగక నిల్చి నిల్చుటయు
నారథవీథిని మాచరించి యా
నరులు సుఖించి నాకభువ
నంబునకుం జని రద్భుతంబుగన్. 107

క. యమ రాజధాని సీసం
యమనీనగరంబు శూన్య మయ్యెన్ మీ మ
య్యమవంతుఁ డెవ్వఁడో తెలి
యము దీనికిఁ బ్రతివిధాన మలవడుఁ బు మీఁకన్. 108

వ. అని చెప్పిన విని దండధరుండు దండాహతకుండలితేజం
గునఁ గనలి యేతెంచి యద్దివ్యపురుషునిమూర్తిం గాంచి

తద్విశాఖ్వణితశివనామం బాకర్ణించి పిపాసార్తుం డమృత
పానం బాచరించినభంగిం బొంగి సమస్కరించి యతనితో
నిట్లనియె. 109

మ. శివనామామృతవర్షి వై యరుగు నీ
చేఁ బొల్చువీణారవ
శ్రవణానందము నీదునిర్మలరథ
చ్ఛాయాపరీరంభ వై
భవముం గల్గుటఁ జేసి నాయకులు సం
ప్రాప్తామరావాసులై
భవబంధాఘనివృత్తులైరి సుకృత
భ్రాజిష్ణులం బోలుచున్. 110

తే. వెస మదీయాధికారంబు నిట్టిపోవఁ
బ్రమథవర పాదుచేసి తిప్పట్టసంబు
ధర్మమార్గరతుండ వై తనరు దీవు
ధర్మమర్యాద దాఁటంగ ధర్మ మగునె. 111

వ. ఇంక మే మెవ్వరిం దండింతు మెఱింగింపు మనినఁ జిత్ర
రథుం డతనితోడ. 112

సీ. కమనీయతరశివకల్యాణనామంబు
లనిశంబు పలుకనియట్టివారి
భూతియు రుద్రాక్షములు నంగములఁ దాల్ప
కత్యంతదురితాత్ము లైనవారి

ననయంబు భిన్నమర్యాదచేఁ బెంపొంది
హరిహరదూషకు లైనవారి
వైదికాచారంబు వఱదపాలుగఁ జేసి
పాషండవృత్తిచేఁ బరగువారిఁ
తే. దవ్వు తైలకటాహమధ్యమునఁ బ్రేల్చి
కశలఁ బ్రహరించి ముద్గరాఘాతములఁ గ
లంపు మని తెల్పి యపుడ కైలాసమునకు
నరుగుదెంచెఁ గృతాంతుఁడు నరిగెఁ బురికి. 113
క. ఈసత్కథ చదివిన న
త్యాసక్తి న్వినిన మర్త్య లఘునివహములం
గాసి యొనరించి యట కై
లాసంబున నుండుదురు విలాసకలితులై. 114
వ. అని చెప్పిన నద్దేవునితో సర్వధర్మంబులలోన నుత్తమధ
ర్మం బెయ్యది యెఱింగింపు మనిన నయ్యాశ్వరుండు
నాతో నిట్టు లానతిచ్చె. 115
తే. సంయమీశ్వర వినుము సజ్జనులపొందు
తత్సహాభాషణంబు నత్యంతభక్తి
వారి సేవించుటయు వారి భూరిదాన
మహిమఁ బ్రోచుట ముఖ్యధర్మంబు లవని. 116
తే. సాధుసంగతి గౌతమీస్నానమును శి
వార్చనంబును జేయఁగా నగు వరుండు

చెలఁగి సాధుజనాళిఁ బూజించువేని
కలుగు ధర్మార్థకామమోక్షములు వరుస. 117

సీ. సాధుబృందములపార్శ్వప్రదేశముల ముం
దట వెన్క వసియింపఁ దగు నరుండు
సతతంబు సజ్జనసంగతిఁ బెంపొందు
నతఁడు దరించు భవార్ణవంబు
కుజనసంగతి గడుఁ గూల్చు నారకమున
మహా విషసంగతమనువుభంగి
నెట్టియాపద్వశనేనియు సత్సంగ
సంపరిత్యాగంబు సలుపఁ దగదు

గీ. సాధు లెచ్చట నుండు రచ్చోటు సుస్థి
దివ్యతీర్థాస్పదం బయి తేజరిల్లు
వార లెచ్చట శిథిలజీవనులఁ బోలుదు
రచట దుర్భిక్షచోరబాధాదు లడరు. 118

క. మును విదురుఁడు సత్సంగం
బున వైకుంఠంబుఁ బడసె భువి నాసీనం
దనుఁ డెచట మోక్ష మిచ్చుట
యనఘా సత్సంగమహిమ మలవియె పొగడన్. 119

తే. హరిహరులయందు సమచిత్తులైనవారు
వైదికాచారరతు లయిపటలువారు

నాస్తికత గల్గి శ్రద్ధచే నలరువారు
సజ్జనులుసుమ్ము నిర్జరసంయమీంద్ర. 120

వ. అట్టిసజ్జనులం బూజించుట పరమధర్మం బని తెల్పిన
విని యే నిట్లంటి. 121

ఆ. శ్రుతివిరుద్ధకర్మరతు లైన బ్రాహ్మణ
క్షత్త్రవైశ్యశూద్రజాతములకు
నెట్టిగతులు గల్గు నెఱిఁగింపు లోకైక
నాథ శైలజాతనాథ యభవ. 122

వ. అనిన నీశ్వరుం డిట్లనియె. 123

ఉ. వేదవిరుద్ధకర్ము లగు
విప్రులు రాజులు నూరుజన్ములున్
మేదిని శూద్రబుద్ధు లయి
మ్లేచ్ఛజనిన్ జనియింతు రట్లయా
వైదికకర్మనిష్ఠల న
వార్యతపం బొనరించెనేనియుం
బాదభవుండు క్లేశములఁ
బాల్పడు సద్గతి లేదు వానికిన్. 124

వ. ఇట్లు చతుర్వర్ణాశ్రమంబులవారలును విపరీతకర్మంబు
లాచరించి మ్లేచ్ఛులై జనియింపుదు రట్లు గావున నైహి
కాముష్మికఫలప్రాప్తిం గోరి స్వజాతివిహితం బగు
కర్మంబు సేయువలయు నన్యధర్మంబు లొనరించినఁ

గీ. పొందు శూద్రుండు నిజధర్మంబు లైన విప్రసేవాదు
లవలనఁ దరియించు నెందును స్వకర్మకర్తనులు పూజ్య
తము లని చెప్పిన నే నిట్లంటి. 125

క. హరుసన్నిధి దీపం బిడు
నరునకు నెట్టిఫల మబ్బు నగధన్వ మహే
శ్వర విన వేడుక యయ్యెడిఁ
దిరముగఁ గృప యుల్లసిల్లఁ దెలుపఁగవలయున్. 126

వ. అని యడిగిన నప్పరమేశ్వరుం డిట్లనియె. 127

తే. దీపదానమహత్త్వంబు దెలియ వినుము
సురమునీశ్వర యత్యంతశుభకరంబు
తత్ప్రభావంబుచేఁ బిత్రాది వసించు
స్వర్గమున నాగకాలవ్యాప్తిఁ దనర. 128

ఆ. ఏతదర్థమైన యితిహాస మొకటి
గలదు దాని విన్న ఖలులకైనఁ
గలుషసముదయంబు దొలఁగు నిక్కువ మజ
తనయ వినుము సావధానముగను. 129

క. ఆది న్నందరుఁ డనునొక
భూదేవుఁడు గలఁడు క్రూరబుద్ధియుతుఁడు సం
ధ్యాదివిరహితుం డన్య
స్త్రీరతియుతుఁ డకృత్యకరణశీలుఁడు ధాత్రిన్. 130

ఉ. వేమఱు నార్యులం బరిభ
వించుఁ బరాన్నము మెక్కు నెప్పుడుం
బామరత స్మృషాగ్థములె
పలుక్కు నిషాదునిచేత నైనఁ దా
పేమను ప్రేమ సందికొను
నెగ్గుఁ దలంపక జారచోరచూ
డామణి యాద్విజుండు నెఱి
టక్కుఁదనంబున కెల్ల నెల్లయై. 131

శా. ఆవిప్రాధముఁ డక్షకేళినిరతుం
డై యాండి తా నోడియుం
దా విత్తంబున కెందు నైనఁ జుంధా
త్వర్థం బాగిం జేయుఁ గా
మావేశంబునఁ బుల్కసాంగనలతో
నైనం బ్రవర్తించు ని
ష్ఠీవేళం బురిఁ ద్రిమ్మరుం సుజను లెం
తేఁ ద న్విగర్హింపఁగన్. 132

తే. అందఱకు దినవారతారాదికములు
తెలిపి యుపవాసనియతి విధించుఁ గాని
యతఁడు మానఁడు కృష్ణజయంతియందు
హరిదినంబున శివరాత్రి సన్నభుక్తి. 133

తే. హరిదినంబుల వేయింట నైన సుకృత
మొనరు నొక్క కృష్ణాష్టమి నుపవసింప
వేయికృష్ణాష్టములఁ గల్గు శ్రేయ మబ్బు
నొక్క శివరాత్రి మానవుం డుపవసింప. 184

సీ. శివపదధ్యానంబు శివనామపఠనంబు
ననిశంబుఁ జేయుమహాత్ముఁ డొకఁడు
శతరుద్రమంత్రసంగతి శివు నభిషేక
మాచరించినయట్టి యనఘుఁ డొకఁడు
శ్రీఫలదళముల శివుని సహస్రనా
మంబులఁ బూజించుమాన్యుఁ డొకఁడు
లలితప్రదోషవేళల శివదర్శనం
బారూఢిఁ గావించు నార్యుఁ డొకఁడు

తే. నవనిలోన జీవన్ముక్తు లగుట ధ్రువము
నిమిషమైనను మఱి యర్ధనిమిషమైన
శివుని భజియించువానికిఁ జిరతరముగ
నిఖిలలోకాధిపత్యంబు నివ్వటిల్లు. 185

క. ఇల నొకయఖండబిల్వ
దళపూజ గోసహస్రదానఫల మగుం
దులసీదళార్చనంబునఁ
గలుగుం గ్రతుశతము సేయఁగా నగుఫలముల్. 186

తే. హరుని బంధురాఖండబిల్వాక్షతలను
బూజరొనరించు నెవ్వఁ డప్పురుషవర్యుఁ
డఘతతుల డిగ్గఁద్రావి పూతాత్ముఁ డగుచు
సలరి కైలాసపదమున నధివసించు. 137

క. అమితంబుగ సవిషాన్నము
నమలుటయుఁ శోణితంబు నలిఁ ద్రావుటయుం
గ్రిమికీటభక్షణంబుఁ
సమ మగు శివరాత్రిఁ దినినసరసాన్న మిలన్. 138

క. ధరఁ జంబాలాన్నముఁ గు
ర్కురపలలముఁ దినుట మే లగు స్మృతి ప్రో
క్తకురసంత్యాగము మే లగు
హరివాసరమున భుజించు నన్నముకంటెన్. 139

క. కనక స్తేయము గుర్వం
గనఁ గనయుట బ్రహ్మహత్య కాదంబరి క్రొ
వ్వునఁ గ్రోలుట యుర వగు ని
మ్మునఁ గృష్ణజయంతి నన్నము దినుటకంటెన్. 140

ఆ. అట్టివ్రతదినంబులందు భుజించి య
మ్మందరాహ్వయుం డమందహర్ష
పరవశాత్ముఁ డగుచుఁ బరగె బేకములు ధ
నార్జనంబు సేయు నాన గొంటిని. 141

వ. ఒక్కనాఁ డుజ్జయినీనగరంబునకుం జని యందు నలబ్ధా
హారుండై జఠరానలం *బినుమడింప నాసాయాంతం
బును బురవీథులం గ్రుమ్మరి విసివి యద్దినంబు శివ
రాత్రి గావున నుత్సవదిదృక్షాసమాగతతైర్థికజనసం
ఘంబులం జూచుచుఁ దోరణకాయమానవిరాజితంబును
ఘనసార గంధసార కాశ్మీర మృగమ దాద్యనులేపితం
బును సగరు గుగ్గుల ముఖ్య ధూపధూమ గంధ బంధురం
బును దీపమాలికాసమాక్రాంతంబును జంపక కర్ణికార
కరవీర మల్లికా మాలతీ బిల్వదళాద్యనేకపూజాద్రవ్యాస
వ్యంబును భక్ష్య భోజ్య ప్రముఖ నైవేద్య పరిపూర్ణం
బును నానావ్రతిజనసమాకీర్ణంబును సఖండనిభానాభిశో
భితంబు నైన మహాకాళదేవుదేవాలయంబునకుం జని
యమ్మహాలింగమూర్తి సందర్శనంబు చేసి సమస్కరించి
కొండొకదడవు నిల్చి యద్దురితాత్ముం డిట్లని యూహించె.

తే. ఆఁకటికి నాకు నేమియు నబ్బదయ్యెఁ
బ్రాగ్భవంబునఁ జేయుపాపంబుకతన
నహహ సత్పాత్రునకును జన్మాంతరమున
నుపచరింపంగ లేనైతిఁ గపటవృత్తి. 148

క. జల భక్ష్య భోజ్య శాక
స్థల సూనృతభాషణముల సాధుజనుల !

---

* బు మండించు—వ్రా. ప్ర.

మ్ముల౯ దృష్టి సలుప నే న
క్కలుషంబున నిప్పు డిట్టిగతి వాటిల్లె౯. 144

సీ. ఈజన్మమున నైన గృహసమాగతు లగు
నతిథులఁ బూజింప నైతి నకట
యనిశంబు దుర్వ్యసనాభిభూతుండ నై
స్నానసంధ్యాదులు సలుప నైతి
నన్యాంగనాసంగమాసక్తి మసలితి
హరివాసరాదిపుణ్యవ్రతముల
[illegible]కాలయమున క్షౌరమ్ము సలిపితి
నపుడ తైలాభ్యంజనాదికములఁ

గీ. కరనిపీడితచేలంబు గట్టుకొందు
నిట్లు మఱియు దరిద్రతాహేతు. వగు కు
కర్మములు సేయుచుండితిఁ గాని సుకృత
కర్మ మొక్కటియును జేయఁ గాన నైతి. 145

ఆ. అన్నపూర్ణ యైన యవని నే నొకఁడన
యన్నకాంక్ష నగుచు నున్నవాఁడ
పాత్రములకు లేశమాత్ర మైనను దొలు
బామునందు నిడనిపాపి నగుట. 146

వ. ఈజన్మంబునఁ దపోదానపూజాదు లొనరింపనికారణం
బున భవిష్యజ్జన్మంబునందును దరిద్రుండ నగుట తప్ప
దని తలంచుచు నాఁకటిచే నిల్లుఁపలేక శివార్పితం బైన

యీభక్ష్యభోజ్యాదిపదార్థంబు లీజనంబు లేమఱియున్న
తఱి నపహరించి భక్షించెదం గాక యని యద్దుష్టమా
నసుం డాసమీపంబునఁ బొంచియుండె నంత. 147

తే. ఆనిశీథంబు శివపూజ యాచరించి
జాగరణకేలిఁ దేలి యచ్చటిజనంబు
లలసి నిద్రింప దీపంబు లస్తమించె
నవతమస మల్లనల్లన యాక్రమించె. 148

సీ. అప్పుడు ద్విజాభాసుఁ డాశివాభ్యాశప్ర
దేశంబునకు నోదనాశఁ జేరి
యమ్మహేశసమర్పితాన్నము దృష్టిప
థాగోచరంబైన నరయునేచ్ఛ
ప్రబలి తత్ప్రత్యనిర్వాణదశాఘనస్థ
దీపంబు నిజపటాదీప్తవర్తిఁ
బ్రజ్వలింపఁగఁ జేసి పక్వాన్నభక్ష్యభో
జ్యాదులు గైకొని యరుగ నంత

తే. వానిచరణాగ్ర మొక్కనిమను బోఁకఁ
దస్కరుం డని కూయ నత్తఱిఁ గలంగి
యారెకులు జాల రువ్వి బిట్టార్చి చంపి
రవినయనిధాన మైన యయ్యవనిసురుని. 149

ఉ. ఆతఁడు గోటికోటిబలు
జాష్టవిభావిభవాంచితంబు లై

వాల్యకకోటిశిఖరములు
వజ్రముఖానర్ఘసూర్యకాన్తఛవి
స్ఫీతము లై చెలంగు వేళ
చిత్రవితానాంబరంబుల సొమ్ము సేసి
మాలనిం జేసి కెచ్చుటను
నంచితి మింపుగఁ గార్తికదాళిచేఁ. 150
క. ఆహైమగగనయానా
రోహణ మొనరించి యప్సరోగణగాన
శ్రీహర్షితుఁ డై త్రిదశ
వ్యూహము వినుతింప నాతఁ డుజ్జ్వలమహిమన్. 151
వ. వేణువీణాగానముదితుం డై యక్షణంబ కైలాసంబునఁ
గరుగుదెంచె నిట్లు. 152
తే. అతఁడు దీపప్రదానమహాత్మ్యకలనఁ
బతితుఁ డయ్యును నిర్వాణపథముఁ గాంచె
నియతమతు లైన సత్కర్మనిరతు లవని
దీప మిడుసద్గతిమహిమంబు దెలుపఁ దరమె. 153
వ. కావున. 154
తే. దీపదానంబుకంటె నుత్కృష్టపుణ్య
మెయ్యదియు లేదు జగముల నెందుఁ జూడ
నిమిష మాహరిసన్నిధి నిలుపుదీప
ముక్తియుక్తులం బొందంగు నయ్యెడు నరేంద్ర. 155

ఆ. ఒక్కమాస మైన నొకయబ్దమైన న
ఖండదీప మిడునరుండు నిఖిల
దురితసమితి నొడిచి నిరతంబు శివలోక
మున వసించు దేవమునిలలామ. 156

సీ. గ్రహపీడ లడఁగు శాత్రవులు మిత్రతఁ గాంతు
రఖిలకామితసిద్ధి యగుఁ దలంప
నాయువు వర్ధిల్లు నట మనోవాక్కాయ
జము లైనకలుషసంఘములు దొలఁగు
జలగండములు దప్పు వెలయ రోగార్తుండు
దృఢశక్తియుక్తుఁడై తేజరిల్లు
వంధ్యయుఁ బెంతయుఁ బుత్త్రవంతుఁ డౌ దుర్గతుం
డనుపమసంపద నతిశయిల్లుఁ

తే. దీపు బుణ్య మెంతదైన నుదారమహిమఁ
గౌరి హరి యైన హరు డైనఁ గూర్చి యాజ్య
తైలములచేత నొక్కయబ్దం బఖండ
దివ్యదీపంబు నిల్పిన దృఢవివేక. 157

తే. అట్లు వర్షత్రయము దీప మవని నిల్పి
నతఁడు శంభుండు శౌరియు నతఁడు వర్ష
శతము భువి సర్వభోగసంగతిఁ జెలంగి
యంతమున మత్పథంబున నధివసించు. 158

వ. మఱియు దీపదానప్రకారం బెఱింగించెద. 159

తే. మాఘమైనను గార్తికమాసమైన
మొదలు గావించి నాముఖమను నిల్పి
పూజసేయంగవలయు సంపూర్ణభక్తి
ననుదినము నుండ్రకము లుపహార మొసఁగి. 160

వ. ఆవిఘ్నరాజసన్నిధి బ్రాహ్మణులలో నొక్కని నుద్దేశించి
పురుషప్రమాణం బైనదీపదారువుపై మృత్తామ్రపిత్తళ
రజతసువర్ణంబులలో నొక్కపాత్రంబున ఘృతంబును
నించి కార్పాసకృతవర్తి నఖండదీపం బిడునది యిట్లొక్క
వత్సరంబు గడచిన యనంతరంబ యథావిభవంబున
నొక్కసువర్ణప్రతిమ రచియించి యందు నిష్టదేవత
నావాహించి పూజించి. 161

తే. ప్రతిమయును దీపపాత్రంబు వటయుగంబు
ధర్మకర్మాభిరతునకు దాన మొసఁగి
యంత శక్తికొలంది విప్రవరులకు
సరసమృష్టాన్న మిడి తృప్తి సలుపవలయు. 162

క. ఈసద్వ్రతంబు భక్తిం
జేసిన వాంఛితము లెల్ల సిద్ధించుం గా
లాసావాప్తియు నగు జల
జాసనసుత! మానవులకు ననవరతంబున్. 163

వ. మఱి యిక్కథాశ్రవణంబున నిఖిలదురితనివృత్తి యగు
నని చెప్పిన నప్పరమేశ్వరునితో లక్షపూజాప్రకారం

బెట్టెఁగింపు మని యడిగిన సద్దేవుం డిట్లనియె. 164

తే. చైత్రమున నైన మార్గశీర్షమున నైన
శుభదినంబున నేకాంతసుస్థలమున
విష్ణు నైనను సన్నైన జేసి నిలిపి
పూజసేయఁగవలయు సంపూర్ణభక్తి. 165

వ. ఉత్పల శతపత్త్రి కరవీర కాంచన చంపక ద్రోణ కుంద కురువ కాదికుసుమంబుల నైన సఖండ బిల్వ తులసీదళం బుల నైనను శిలాక్షతంబుల నైనను బూజించుచు నిత్యం బును షోడశోపచారవిధులం దనుపవలయుఁ బూజా సమాప్తిపర్యంతంబు నఖండదీపం బిడునది యథాశక్తి నొక్కసువర్ణప్రతిమ రచియించి యుక్తపూజాసంపూర్ణం బైన యనంతరంబ దరిద్రుం డైన విప్రునకుఁ బ్రతి మాదానం బొసంగవలయు. 166

క. తాన వని కేఁగి సూపవి
తానముఁ బత్త్రిములఁ గోయఁ దగు సర్వుకు నిం
పూన నది యుత్తమం బ
న్యానీతసుమంబు లెల్ల నర్థఫలదముల్. 167

తే. యానమునఁ దైర్థికునితీర్థయాత్రిఁ గోరి
పిలిచి తెచ్చినవి యల్పఫలదము లగుఁ
గాన బూజార్థ [illegible] తాన తేర
వలయు నిష్టార్థసంసిద్ధి వలయు [illegible]. 168

తే. శివునిపూజకుఁ గొన్నినల్ సిదుముమువేళఁ
కరపదస్థలముల ముండ్లు గాఁడెనేని
హస్తపాదంబు లూర్ధ్వరేఖాంకితంబు
లగుట కది యాదికారణం బగు ధరిత్రి. 169

ఆ. ఇట్లు లక్షపూజ యింపొందఁ జేసిన
భూసురుండు రాజపుంగవుండు
హరిపదమున నైన హరనివాసంబున
నైన లక్షయేఁడు లధివసించు. 170

వ. అని శివుం డానతిచ్చునవసరంబున. 171

ఉ. వాసవముఖ్యనిర్జరు ల
వారితభక్తి శనిత్రియోదశీ
వాసరపుణ్యవేళఁ జెలు
వంబుగ నద్రిసుతాపహారియు దే
వాసురవంద్యమానచర
ణాంబురుహద్వయు నద్వయుం హరుం
వాసుకికంకణుం సుజన
వత్సలుఁ గొల్వఁగ వచ్చి రిమ్ములన్. 172

వ. ఇట్లు వచ్చి యక్కైలాసద్వారంబున. 173

క. శైలాదియనుమతంబున
నాలోనికి సమ్మదమున నరుదెంచి వెసన్

శూలికి మ్రొక్కి తదాజ్ఞా
లీల సమాసీను లగుచు లేఖవ్రతతుల్. 174

తే. హారుఁడు గట్టిన కరికృత్తి హారువు గాంచి
దీని నేఁటికిఁ దాల్చె నగ్రేవుఁ డనుచుఁ
వత్సభాస్థితు శైవకథారసజ్ఞ
నతిఘుతరు వామదేవుని నడుగుటయును. 175

క. కైలాసనగస్థితియును
ఫాలాక్షునిసన్నిధియును భవునికథలపై
హాళియు నివి యొక్కొక్కటియె
చాలవె యాదివిజవితతి జనిసఫలతకున్. 176

తే. దప్పి గొన్న జనం బమృతంబుఁ గోలె
శివకథాసుధ నజరాళి చెవులఁ గ్రోల
నింపమర వామదేవమునీంద్రచంద్రుఁ
డిట్టు లని తెల్పఁదొణఁగె నహీనఫణితి. 177

చ. గజదనుజుండు నాఁ గలుగు
గాటపురక్కసుఁ డొక్కఁ డుర్వి న
ద్విజాల ముదం బడంచియును
దేవగణంబులడంబు మాన్చియున్
భుజబలశౌర్యసంపదలఁ
భూంపిరిపోవుచు నొక్కనాఁడు వా

రిజభవునొద్ద కేఁగి బెద
రించి కలంచెఁ దదీయలోకముల్. 178

వ. మఱియు. 179

శా. వైకుంఠంబున కేఁగి దానవుఁడు స
ర్వప్రాణిహింసార్థియై
ప్రాకారంబులు రత్నమందిరములుం
బ్రాసాదముల్ గూల్చి త
ల్లోకం బంతయు గాసిచేసెఁ దను నా
లోకింపఁగా నోప క
వ్వైకుంఠాదు లకుంఠభీతిమెయి దు
ర్వారత్వరం బాఱఁగన్. 180

వ. వెండియు. 181

ఉ. ఆ సమదద్విపాసురుఁ డ
హంకృతి నెందును మాఱులేక కై
లాసముఁ జొచ్చి దిక్కరి గొ
లంకునుబోలెఁ గలంచియాడెఁ బా
నాసమయంబునం బ్రమథు
లందఱు నొక్కటఁ గూడి వానిపై
చేసిరి యుద్ధదుర్మదు ల
హీనబలంబున నస్త్రశస్త్రముల్. 182

చ. ముసలగదాముసుంఢిశర
ముద్గరచక్రముఖాయుధౌఘముల్
వెసఁ బరగించి యద్దనుజ
వీరుఁ గలంపఁగ లేక వానిఁ దా
రసదృశవిక్రమంబుఁ గొని
యూఁగిరి వాఁడు శ్రమంబుఁ జెంద క
య్యసమశరారికింకరుల
నందఱ నాజిఁ గలంచె నీమునా. 183

చ. కమలభవాండభాండములు
గాల్చు నవక్రపరాక్రమాన్వితుల్
ప్రమథతతుల్ గజాసురుని
బారికిఁ గాక కలంగి బాఱి ర
య్యమరవిరోధియుం బవనుఁ
డంబుధులం గలఁగించులీల వి
క్రమము మెయిం బరాజితులు
గా నొనరించి యలంచె వారలా. 184

మ. కరిదైత్యేశ్వరుఁ డుగ్రకింకరుల నా
గ్రస్ఫూర్తిం గెల్చి యు
ద్ధురతం గ్రమ్మఱ పట్టణంబులు గిరి
ప్రాంతంబులం గాల్చుచుం

బూరి నేఁగ న్నిజపూర్వజన్మకృతపు
ణ్యపరిపాకంబునన్
వరపాపాశికిఁ బుణ్యరాశికి దయా
వారాశికిం గాశికిన్. 185

క. ఆ కరటిదానవుని ఘో
రాకృతిఁ గని వెఱచి పఱచి యున్నగరి ప్రజా
నీకంబు లుద్ధవిడిఁ జని
శ్రీకంఠున కధికభక్తిఁ జేమోడ్చి వెసన్. 186

వ. ఇట్లని విన్నవించిరి. 187

ఆ. దంతిరూపఘోరదానవుఁ డొక్కఁడు
నవసహస్రయోజనప్రమాణ
తనుఁడు వచ్చి వానిఁ గనుఁగొనునంతన
గుండె లగిలె జనులకును మహేశ. 188

సీ. సచరాచరం బైన జగ మంతయును వాని
చరణయుగ్మం బరయ్యెఁ జంద్రమకుట
తపనీయగిరి వానిదంతాంచలంబునఁ
గందుకాకృతిఁ బొల్చె గరళకంఠ
భవవిష్ణుపద్మసంభవలోకములు వాని
బృంహితధ్వనిఁ బల్కెఁ ద్రిపురదమన
ధరణి యంతయు వానికరశీకరాసార
ధారాహతులఁ గుండె ధరనివేశ

తే. యీదృశాకారదానవు నెన్నఁడైన
విన్నదియుఁ గన్నదియు లేదు విశ్వనాథ
వానిఁ బరిమార్ప నొరులకు వశము గాదు
దేవరకె కాని జగముల దీనరక్ష. 189

చ. వనజభవాండకోటు లని
వారణఫాలదృగగ్ని నేర్చి త
ద్ఘనభసితం బలందుకొను
కాంతతరాంగము గల్గు ప్రోడ వీ
వనయము కల్పవేళ నచ
రాచరమైనజగంబు నీదు కు
క్షిని దగఁ జొచ్చు నూరికిని
జేరదు బాహ్యజలంబునోలికన్. 190

తే. నిఖిలము నడంగునప్పుడు నిలుచు నొకఁడ
వద్వయుం డైనబ్రహ్మంబ వయ్యు నీశ్వ
రాఖ్యఁ జిచ్ఛక్తిరూపిణి యైనకాళిఁ
గలసి క్రీడింపు దానందకాననమున. 191

వ. దేవా ప్రసన్నుండవై యద్దనుజుం ద్రుంచి జగంబులు
మనుపు మని ప్రార్థించిన నాకర్ణించి విశ్వేశ్వరుం డక్షా
శికిం గ్లేశాపేక్ష యగు నప్పిశితాశిం బరిమార్పం దలంచి
యర్ధనారీశ్వరం బైనదేహంబు ధరియించి వెడలె నప్పు
డయ్యసురునకు నత్యంతదారుణం బైనరణంబయ్యె నందు.

క. శుండాలదానవుఁడు నిజ
తుండం బెగయించి పట్టి ధూర్జటిపై రో
షోండుగ నద్దేవుఁడు శిత
కాండంబులు వఱపి వానిగతి మరలించెన్. 193

తే. ఆశరంబులు దైత్యకాయమున నాఁటి
లోమములరీతి నొప్పె నాలోన వాఁడు
తరులు గిరులును సేయ నత్తఱిఁ బురారి
శకలములఁ జేసె సాయకసముదయముల. 194

చ. శిలలు శిలోచ్చయంబులును
జేకొని యద్దనుజుండు వెండియుం
జలమున వైవ శాతకులి
శప్రదరంబుల వాని నెల్ల న
గ్గలిక హరుండు ఖండములు
గా నొనరింపఁ దొణంగె నిట్లు ని
శ్చలగతిఁ బోరి రిద్దఱును
సంగరరంగకళాప్రవీణులై. 195

తే. అర్ధనారీశదివ్యదేహంబు దనకు
మృత్యు వని యాత్మ నెంచి యాదైత్యుఁ డకుదు
ధీరతయు శూరతయు బలసారతయును
ప్రాపుగాఁ బోరె నావిశ్వభర్తతోడ. 196

క. ఉరుబలమును గౌశలమును
గరలాఘవ మశ్రమతయుఁ గదురఁగఁ బోరన్
హరుఁడు గని మెచ్చి వానిన్
వర మొసఁగెదఁ గోరు మని ప్రియంబుగఁ బలికెన్. 197

వ. పలికిన వాఁ డిట్లనియె. 198

క. ఈశా నీ స్మృతి యనెడి యది
శ్రీకంఠుఁడ వైన నీదుచే నెఱ యిది ప్రి
త్యేకమ రయుకొక్కటియె మా
త్సాశలనకుఁ గారణంబు లగుఁ బరమేశా. 199

తే. అనఘ సాయుజ్యమునకంటె నర్థనీయ
వస్తు వెద్దియు లేదు తద్వస్తు వప్ర
యత్నమునఁ గల్గె దాని నే నడుగ నింక
నొక్కవర మిమ్ము దేవ నీ వొసఁగెదేని. 200

మ. అజరస్తుత్యవిలాసభాసురనిశాం
తాపారసౌందర్యమున్
ద్విజగద్విశ్రుతమార్దవంబు నగరు
శ్రీఖండకర్పూరము
ఖ్యజగన్మాన్యమహానుగంధయుతము గ
ల్గంజేసి యొందొంద నా
యజినం బీవు ధరింపఁగావలయు ర
మ్యాచ్ఛాదనప్రక్రియన్. 201

వ. అని కోరి రంత దేవగణంబులు దేవా యివ్విధం బొసంగి
లోకకంటకుం డగు నిద్దానవునిం బరిమార్పు మని పల్కిన
సప్రశ్రాక యని యద్దేవుండు. 202

క. పటుతరశరలాఘవ మ
య్యజరులు వినుతింప నొక్కయాశుగమున న
గ్గజదనుజు నేయు వాఁ డ
క్కజముగఁ గుంభములు పగిలి కడువడిఁ బడియెన్. 203

లయగ్రాహి. భానుహిమభానుపవమాననఖిలోచనుని
చే నిశితబాణహతి దానవుఁడు గూలం
బూని సురదుందుభు లనూనగతి మ్రోసె విరి
వాన గురిసెన్ విబుధమానినులనాట్య
శ్రీ నెరసెఁ జారణులు గాన మొనరించి రపు
డాని దిశ లన్నియు నపీనరుచిఁ బొల్చెన్
మానుగ సమస్తజనమానసము లుబ్బ నస
మానమృదుగంధశిశిరానిలము వీచెన్. 204

తే. అసురవరుకృత్తిఁ దాల్చి యాహరుఁడు కృత్తి
వాసుఁ డయ్యెఁ దత్కృత్తి యవ్వాసుదేవు
మాంసలాంసకయుగళికై మహితమృదుత
రాంశుకాకృతి నలరారె నయశులార. 205

చ. జలరుహసంభవాండచయ
జన్మలయస్థితిహేతుభూతుఁడై

యలరినయాసదాశివుని
హర్తృత్వము దెల్పఁగ నవ్వఁ జాలు న
ద్దళచుఘుకాంబుపుష్పములఁ
దాలిమి నవ్విభుఁ బూజచేసినం
గలుగు నభీష్టసిద్ధిఫల
కాంతఁ గొనర్చినవారి కెన్నఁగన్. ౨౦౬

వ. వెండియు సంకోలార్కద్రోణదుత్తూరపద్మముఖకుసుమం
బులను గపిత్థబిల్వపత్త్రంబులను శివుం బూజించునతండు
సాయుజ్యంబుఁ జెందుఁ దక్కినపత్త్రంబులం బూజించిన
రాజసూయాశ్వమేధఫలంబు గాంచు. 207

ఆ. పత్త్రఫలజలాన్నభక్ష్యభోజ్యాదులు
శివున కర్పణంబు సేయవలయు
నిదియె సుకృతములకుఁ గుదురిట్లు సేయని
యతనిజీవితము నిరర్థకంబు. 208

తే. హరున కతిభక్తి భక్ష్యభోజ్యాదికంబు
లర్పణముసేయక భుజించునధములకును
శ్వానసూకరముఖనీచజంతువులకు
నంతరము లేదు ధారుణి నరసి చూడ. 209

క. కనకమునకుఁ దొడవులకుఁ
ఘనసలిలంబునకు వీచికాతతికిఁ బలెన్

వనజాక్షవిరూపాక్షుల
కనిశము భేదంబు గలుగ దావంతైనన్. 210

క. వారల వేఱుగఁ జూచిన
వారలు సంసారఘోరవారిధిఁ బడి దు
ర్వారవ్యథఁ బొగులుదు ర
ప్పారము గానంగలేక బహుళాబ్దంబుల్. 211

తే. శివుఁడు సర్వంబు దేవుఁడు శివుఁ డొకండ
యవ్యయుం డద్వయుఁడు పరమాత్ముఁ డభవుఁ
డక్షయుతరుఁడు పరంధాముఁ డతనికంటె
నన్య మేమియు లేదు ధన్యాత్ములార. 212

తే. భూతిధారణ మొనరించుపురుషునకును
ధర రహస్యపరిశాశకృతంబు లైన
పాపములు వాయు సంపద పరిఢవిల్లు
సర్వవిద్యలకును వాఁడె జన్మభూమి. 213

వ. విభూతిధారణరహితుండు పతితుం డగుఁ త్రిపుండ్రాం
కితఫాలభాగుండును భూత్యుద్ధూళితతనుండును శివనామ
స్మరణపరుండును జీవన్ముక్తుం డగు మఱియును. 214

చ. శివుకథ వీనుల న్వినుచుఁ
జిత్తమునన్ శివునిం దలంచుచున్
శివభవనాంగణస్థలికిఁ
జేరుచు నాశివుఁ బూజసల్పుచున్

శివునకు నై ద్విజన్ములకుఁ
 తెన్నుగ నన్ను మొఱంగుచుఁగా. శివ
స్తవపఠనాఢ్యుఁడై తొలఁగి
 తాన శివుం డగు మానవుం డిలన్. 215

తే. భూతిరుద్రాక్షధారణంబును శివాల
యాదినిర్మాణమును శివధ్యానమును ద
*దర్చనంబుఁ దదీయనామానుకీర్త
నంబు నవ్యయంబు ఫలంబు గాదు. 216

చ. అలరులు పత్త్రముల్ ఫలము
 లంబులు శంభునివేదితంబులై
నలినదళాయతాక్షులను
 సంచనసుందరనిష్కుటంబులన్
లలితసువర్ణరత్నశుభ
 లక్షణలక్షితసౌధపంక్తులన్
గలుగఁగఁ జేయు మర్త్యులకుఁ
 గామితవస్తుపురస్సరంబుగన్. 217

సీ. రుద్రాక్షములు శిరభద్రాంబువులఁ బోఁగ
 భాగీరథీస్నానఫలము గల్గు
సాయుజ్య వర్ధిల్లు నతిఘోరభూతముల్
 చేరవు రుద్రాక్షధారణమునఁ

* దర్చనంబు—కర్ణాంబు—వ్రా. ప్ర.

గసకవిముక్తిమమధ్యఘటితరుద్రాక్షంబు
సనిశంబు ధరియింప నలరు సిరులు
ప్రభవించు రుద్రనేత్రమున రుద్రాక్షంబు
వివిధపాపావళివిటిసకల

తే. వాని స్తోత్రగణనంబు సేయువాఁడు
బ్రహ్మ, తత్ప్రపంచకర్తృతఁ బరఁగువాఁడు
నన్నుఁ దగు వెండియును నవి వేయుదాల్చు
వాఁడు శివుఁ డగుఁగాక కేవలనరుండె. 218

తే. ధవళభసితంబు నొసల వక్త్రంబునందు
శంభునామంబు రుద్రాక్షసమితి కంఠ
సీమ నెవ్వని కలదుఁ దజ్జీవితంబె
జీవితము వానిశీలంబె శీల మరయ. 219

తే. భసితరుద్రాక్షధరుఁ డైన బ్రహ్మకులజుఁ
డతిపవిత్రుండు లోకత్రయంబునందు
నాతఁ డెయ్యది వీక్షించె నది పవిత్ర
మిరతిఁ జెన్నొందు నిందు సందియము లేదు. 220

తే. భసితరుద్రాక్షభూషణస్ఫురితదేహుఁ
గాంచి యమునికింకరుల్ గదుఁ జలించి
పసులు పులిఁ బోలెఁ గన్గొని పవులఁ బఱచు
వ్యాఘ్రములఁ గాంచి లేఁ బఱతురు మిగులఁ బెగడి. 221

వ. కార్తికసోమవారాదిపవిత్రశివప్రియవాసరంబులను బితృ
దినంబులను బర్వంబులను విష్ణువ్రతదినంబులను మన్వాది
వ్యతీపాతంబులను స్నానదానాదిక్రియ లాచరించి
యుపవసించి బ్రాహ్మణులకు యథాశక్తి భోజనం బిడు
మానవుండు క్రతుకోటిఫలంబువడయు మఱి దరిద్రుండు
తన లేవడికిం జింతించుచు నాశుభదినంబుల స్నానతర్ప
ణాదికర్మంబులు సలిపి తపోనియతాచారుం డైన దాన
ఫలంబు గాంచు నట్లుగాక ధనవంతుం డయ్యు నపుణ్య
కరణశీలుండై దానధర్మాదివిరహితుం డైనయేని తరు
గుల్మలతాదిస్థావరజన్మంబులు వడసి ఛేదనశీతాతప
బాధాదిదుఃఖంబులం బొందుచు నిట్లని తలంచు. 222

మ. మనుజత్వంబున మున్ను గూఢవనధనో
న్మాదంబునం గ్రొవ్వి నే
మనిశంబు న్బుధులన్ హసించియు ధనా
శాయాతదీనాళిఁ జె
ల్చిన మోఘాశులఁ జేసి భోగసుఖలీ
లాలంపటత్వంబునన్
మని క్రూరాశయతన్ వసింపఁ దరుజ
న్మం బబ్బె మా కియ్యెడన్. 223

క. ప్రాక్తనతనువున లోభా
సక్తిమెయిన్ ధర్మవితతి సలుపక భోగా

ద్యుక్తిం దిరిమ్మరుట సుఖ
భుక్తిరహితమైన మాఱినిపుట్టువు గల్గెన్. 224

క. కుజనులము గాన యీగతిఁ
కుజనుల మైతి మిఁక నైనఁ గుసుమఫలదళ
వ్రజములు సుజనుల కిడి మ
ర్త్యజనిం బొరిపింతు మనుచు నాత్మఁ దలంచున్. 225

వ. అని చెప్పి వామదేవుండు. 226

ఆ. పాత్రదానమున విపన్నుఁ డాపదఁ దరి
యించు నమ్మహాత్ము వోచఁ దరము
తరువు లైనఁ దలఁచుఁ డవ్వగ్గారు ఫలదళ
మూలవితతిఁ బాత్రములకు నొసఁగ. 227

వ. ఇత్తెఱంగునం దలంచి. 228

చ. అట ఫలసూనదానకల
నాభ్యుదయంబునఁ బాపముక్తి గా
విటపిలతాకృతుల్ దొలఁగి
వేమఱుఁ గుక్కుటకాకఘూకమ
ర్కటకిటిముఖ్యయోనులఁ ది
రంబుగ నుద్భవ మంది యందుఁ బ్రి
స్ఫుటతరదుఃఖముల్ గడచి
సాంపతి మర్త్యతఁ గాంతు రంతటన్. 229

సీ. దుష్కృతసంఘాతము ల్గోలుతఁ బండాలుఁ డై
పుట్టి యొకానొకపుణ్యమహిమఁ
బశుపక్షిజనితిఁ బ్రాపించు నంతు ని
త్యము విప్రసేవాదిధర్మములన
నట బహువైశ్యజన్మావాప్తిఁ గోలుచుఁ దా
నంతు సత్క్రియాసాధు లలవరించి
పిమ్మట నృపతనుల్ పెక్కులు దాలుచు
మహితసద్విజమహిమఁ దనరి
తే. యందుఁ గర్మచ్యుతుం డైన నవనిసురతఁ
జెందు నందును సత్కర్మశీలుఁ డగుచు
మీఁద నిరతంబు బ్రహ్మవిద్యాలుఁ డైన
నంత నిర్వాణఘనుఁ డగు నింతె నిజము. 230

వ. ఇట్లు దుర్లభం బైన విప్రత్వంబు గాంచి యందుఁ గర్మచ్యుతిఁ బతితుం డైన నిందియు స్థావరజంగమాదిజన్మంబులం బొందు విప్రులు హరిహరులకుఁ బూజనీయులు వేదపారగుం డైనవిప్రుండు సర్వాగురుం డగుచు వందనీయుం డగు. 281

తే. తెలియ వశమానె శివమాయ దేవులకును
దాని శివకృప తే కెట్లు దాఁటవచ్చు
హరుని భజియింపఁ దత్కృప యుదుపు కల్గు
దాన దరియింతు రమ్మాయ ధరణిజనులు. 232

మ. నిరతాచారులు నిర్మలాశయులు ని
ర్ణిద్రాగమోక్త క్రియా
నిరతుల్ దైవతదూషణోక్తి విముఖుల్
నిర్మాయులున్ శంభుస
త్కరుణాపాత్రులు దేవదూషకులు శాం
తస్మార్త ముఖ్యక్రియో
త్కరదూరుల్ ఖలులున్ మహేశకృపకుం
గా రెంతయుం బాత్రముల్. ౨౮౩

చ. అనఘసుగీష్పఁ బొల్చు సన
కాదులు వేదవిశారదుల్ తపో
ధనులు గనంగలేని శివ
తత్త్వము, రాగహతాత్ములై ఫలం
బనయము గోరి కొల్చి ఫల
మందక తక్కిన, నిష్టదేవతా
ఘనముగ నిందసేయు నల
కట్టిఁడిమర్త్యులు గాననేర్తురే. ౨౮౪

మ. హరమాయాంబునిధిం మునింగి ధనకాం
తావర్గ గరంబులన్
వరుసన్ లోఁబడి యంత సంతతరిష
డ్వర్గోగ్రనక్రవ్రజా

తులసిం గుందుచు విష్ణుభక్తి సళవుగా
దూషింతురు స్వాంతి యూ
హరభక్తిన హరి నిందసేయుదు రసూ
యాగ్రస్తులై మానవుల్. 285

తే. భూసురుల దేవతలను తపోధనులను
నిందసం బొనరించిన నీచతముఁడు
శంభుమాయామోహితాత్ముఁడై స్వకృతసుకృత
మహిమఁ గోల్పడుఁ దా నొకమాటమాత్రి. 286

తే. వసుధఁ గార్తికమున నిందువాసరమున
శివుఁ దిలాక్షతములఁ దులసీదళములఁ
బిల్వదళములఁ బూజించి ప్రీణనంబు
సలుపఁ గలుగు నగ్నిష్టోమసవనఫలము. 287

క. తిలదానదీపదానం
బులు నుపవాసంబు హరునిపూజయును వ్రతం
బులు కార్తికమాసంబున
నలరారఁగ నొక్కటొక్కటి యధ్వరసమముల్. 288

ఉత్సా. కార్తికమునఁ గల్యవేళ గాలమిగా మునింగి ని
ర్వర్తితస్వకర్ముఁడైనవాఁడు త్రిదివవాసియై
కీర్తిఁ బెక్కుదివసములు సుఖించి యంత మరలి భూ
భర్త యగుచు నుద్భవించు భవ్యభాతికలితుఁడై. 289

ఆ. కార్తికంబునందు గోతమీస్నానంబు
శశిదినోపవాసనద్వ్రతంబు
నందుఁ బురహారార్పితాన్నదానంబును
దురితచరితులకును దుర్లభములు. 240

సీ. పావనలీలఁ బొల్చు నల
భావహులమాసమురాక గాంచి గో
దావరివారిఁ గ్రుంకుచు ను
భాకరవాసరనువ్రతంబు న
ద్భావనఁ జేయు భావభవ
భంజనుసన్నిధి యెప్పు నరుడు దే
వావళి యుర్విఁ బుట్టుటకు
నాసపడుం దగ నెల్లవేళలన్. 241

చ. అతిథికి నూర్జమాసమున
నన్న మొసంగిన నాకలోకముం
జతురపటం బొసంగిన ని
శాకరలోకము తప్త కాంచనాం
చితమణిభూషణం బొసఁగి
చెన్నుగ నచ్చర లుండులోకమున్
వితరణశాలి గాంచుఁ బృథి
వీచరఖేచరపూజ్యమానుఁడై. 242

తే. వారి గోదావరీతటావాసు లయ్యుఁ
గార్తికంబునఁ గ్రుంకని ఖలజనముల
తనువులు నిరర్థకంబులై తనరుఁ జర్మ
కారకృతయంత్రపుత్త్రికాతతులమాడ్కి. 243

క. గోదావరిమజ్జనమును
శ్రీదయితత్రిపురహరులసేవయు సత్సం
గాదరణంబును దానద
యాదులసంగ్రహము నరుల కఘనాశనముల్. 244

తే. ధనికుఁడై యుండి పుణ్యతీర్థంబులందుఁ
బుణ్యకాలంబులందును బుణ్యతార
లందుఁ బాత్రములకు లేశమైన నిడని
జాల్ముఁడు దరిద్రుఁ డగు జన్మజన్మములను. 245

తే. శైశవంబునఁ దారుణ్యసమయమునను
స్థావిరంబున ధనము పాత్రముల కొసఁగు
వాఁడు రెండవజనిఁ దత్తదవసరముల
నాఢ్యుఁడై భోగభుక్తిచే నతిశయిల్లు. 246

క. యాచకుఁ డడుగుచు నుండఁగ
వాచామాత్రంబు ప్రియము పల్కఁడయే న
న్నీచుఁడు మూఁగయుఁ జెవిటియు
నై చెడుఁ దా నంత వ్యాధుఁ డై జనియించుఁగా. 247

శా. వైవర్ణ్యస్వరహైన్యకార్శ్యనిరతా
వాసంబుఁ దృష్ణాశనా
యావల్లీనికురుంబకోహదము దై
న్యాతాగ్నిసకంపత్రపా
దావాగ్నిన్యదమాతరిశ్వ మురుసం
తాపాదిస్పృష్టిక్రియా
దేవజ్యేష్ఠము యాచకత్వ మది సి
ద్ధించుఁ లఘుత్వం బిలన్. 248

సీ. బ్రతికియుండిన మఱి మృతప్రాయుఁ డగుచు
స్థూలతనుఁ డయ్యుఁ దృణగతిఁ జుల్క నగుచు
సకలజనుల కుపేక్షానిశాంతుఁ డగుచు
యాచకుఁడు సంచరించు ధనార్థి యగుచు. 249

తే. వాని సమర్థదృష్టిఁ గని
ద్వారనిరోధన మాచరించి దు
ర్మానమునన్ హసించుచుఁ ది
రస్కరణం బొనరించి మత్తుఁడై
కానియు నీయ్య లేనియుల
కట్టేడిమర్త్యుఁడు వేయిజన్మముల్
దాను దరిద్రుఁడై మెలఁగి
స్థావరజన్మము దాల్చుఁ బిమ్మటన్. 250

క. దీనత నడుగం జేరిన
మానితధరణీసురులకు మన్నింపని పృ
థ్వీనాథునిరాజ్యంబునఁ
బూను ననావృష్టి దుఃఖములు పెల్లొదవన్. 251

క. శివునకుఁ బ్రియముగ దానము
శివపూజ పరోపకృతియుఁ జేయని క్రూరమా
నవుఁ డతనితనువుకంటెను
భువి మేలగుచుండుఁ దోలుబొమ్మలమునుల్. 252

తే. శివుఁడె తల్లియుఁ దండ్రియు శివుఁడె సఖుఁడు
శివుఁడె బంధుండు ధ్యేయుండు శివుఁడె సేవ్యుఁ
డఖిలము శివాత్మకంబు దదన్య మొకటి
గలుగనేరదు సకలలోకములయందు. 253

ఉ. స్థావరజంగమప్రతతి
సర్వ ముఖర్వశివాత్మకంబుగా
భావమునం దలంచుచును
భక్తి మెయిన్ శివపూజసేయు స
ప్పావనుఁడే శివుండు శివ
భవ్యతరస్మరణాధ్యుఁడైన య
త్కేవలభక్తవర్యునకుఁ
గింకరుఁడౌను కృతాంతుఁ డుర్వరన్. 254

చ. శివుఁ డన నేన కా యనుచుఁ
జిత్తమునన్ శివపూజ సేయుచున్
శివశివ యంచుఁ బల్కుచును
శ్రీశివసత్కథ లాలకించుచున్
శివమయ మిజ్జగం బనుచుఁ
జెన్నుగ నెంచుచుఁ బ్రొద్దుపుత్తు నా
శివుఁ డిఁక నన్ను నెన్నఁటికిఁ
జేర్చిన నొచ్చెముగాదు మే లగున్. 255

తే. అనుచు నేవేళఁ బలికెడు నతఁడు శివుఁడు
సర్వమంగళసంగతు శైలకన్య
కాసహితు గాంగరుచిరధరుఁ గల్యవేళఁ
జింతసేయంగఁ దగుఁ బాపశాంతిఁ గోరి. 256

పృథ్వి. శివస్తవచయంబులున్ శివసహస్రనామంబులున్
శివాంతికతలంబునం జెలఁగి పల్కు రుద్రాక్షముల్
నవాచ్ఛభసితంబు సంతతముఁ దాల్చు సమ్మర్త్యుఁడున్
భవవ్యయవిదూరుఁ డై భవతఁ జెందు నిక్కంబుగన్. 257

సీ. శివనామపఠనంబు సేయక యుఱచిన
రసనికల్ మండూకరసనికాళి
శివమందిరములకుఁ జేరక నడచిన
యంఘ్రులు దారుమయాంఘ్రిచయము

శివలింగసంపూజ సేయక వీక్షించు
చక్షులు మాయూరచంద్రకములు
శివపదార్పితదివ్యసిద్ధవాసన లేని
ఘ్రాణయుగ్మము భస్త్రికాయుగంబు

తే. శివునిసత్కథ లనిశంబుఁ జెలఁగి వినని
కర్ణగోళము ఘటగరాకారతలము
శివునిఁ బూజింపఁ గానని చెనఁటికరము
దారునిర్మితనిస్సారదర్వి యూర్వి. 258

క. శివకథ వినుటయ తొడవగుఁ
జెవులకు, దానంబె తొడవు చేదమ్ములకున్
మిత్రుల భరం బగుచుండున్
భువిఁ గుండలకంకణాదిభూషణచయముల్. 259

తే. దేవదేవుని శివు మహాదేవు మాని
యితరదేవాళిఁ గొల్వఁగ మతిఁ దలంచు
నతఁడు భాగీరథీతటం బాసఁ జేరి
సౌలయుఁ ద్రవ్వంగఁ బూనినచెనఁటి గాఁడె. 260

ఆ. శివుఁడు మానసాబ్జసీమ వసింపంగఁ
దవులుకలుషసమితి దవులఁ బఱచుఁ
బూర్వశిఖరిమీఁదఁ బొలుపొందురవిఁ గని
సంతమసము వేగ పాఱునట్లు. 261

క. స్మరఘస్మరశుభనామ
స్మరణము తద్ధ్యానరతియు మఱి తత్పూజా
దరణము సంసారార్ణవ
తరణులు కలుషాంధతమసతరణులు ధరణిన్. 262

చ. పవలును రేయుఁ జేయు తత
పాతకజాత మడంగఁ జేయుఁ దా
శివ యనుమాట యొక్కపరి
జిహ్వఁ బొసంగు మనుష్యకోటి కీ
యనిని ననేకకోటిదురి
తాళి నడంచు తదీయశక్తిఁ గిం
జివమతిఁ దూఁగుపాతకము
నల్పఁగలండె దురంతపాపియున్. 263

చ. ఒకపరి శంభునామము న
రోన్నతి నాలుకఁ జెందెనేనియుం
బ్రకటితజన్మకోటులకుఁ
బ్రాచితమై విలసిల్లు ఘోరపా
తకయుతుఁడైన శంకరప
దస్మరణంబున ముక్తిఁ జెందు జి
హ్వకు ఫల మెల్లకాలము శి
వస్మరణంబె మనుష్యకోటికిన్. 264

తే. జన్మశతకోటికృతపాపశైలములకు
హరునినామంబు శతకోటి యట్టినాడు
కీర్తనంబును దద్ధ్యానవర్తనంబుఁ
దత్సపర్యయు సంసారతారకములు. 265

క. ఈయాఖ్యానము వినిన న
పాయంబులు వాయు సుకృత మబ్బు ధరిత్రిన్
ఆయువు పెరుగుం బిదప శి
వాయతననివాససిద్ధి యగు మనుజులకున్. 266

వ. అని చెప్పి నారదుం డిట్లనియె నవ్విధమువలన స్వర్గా
పవర్గకారణం బైన యీశ్వరమహిమంబు విని కృతా
ర్థులై యమ్మునిబృందారకబృందంబులు సంతి. 267

చ. దశభుజుఁ బంచవక్త్రుఁ గర
తామరసాత్తపరశ్వధాయుధున్
శశిధరు ఫాలలోచనుఁ బ్ర
సన్నముఖాంబుజు మౌనివందితుం
బ్రశమితదోషు నీలగళుఁ
బర్వతరాజతనయామనోహరున్
విశదశరీరు శంకరుఁ బ
విత్రచరిత్రునిఁ గాంచి మ్రొక్కుచున్. 268

వ. ప్రాంజలులై యిట్లని విన్నవించిరి. 269

చ. భవ భవదీయసన్మహిమ
పన్నుగ వింటిమి వామదేవుచే
దవిలి భవద్భవిష్య దవ
తారకథల్ విన వేడు కయ్యె మా
కవి దయఁ జెప్పఁగా వలయు
నవ్యయభవ్యవచోవిలాసతన్
శివమతి యా మృకండసుతు
చే మును వింటిమి గొన్ని దత్కథల్. 270

వ. అని యడిగిన నద్దేవగణంబులతో నద్దేవదేవుం డాత్మభవి
ష్యదవతారకథావృత్తాంతం బిట్లని చెప్పం దొడంగె. 271

ఉ. రావణనామధేయుఁ డొక
రక్కసుఁ డుక్కునఁ ద్రేతయందు నా
చే వనజాతసంభవుని
చే వరలాభముఁ గాంచి మానులన్
దేవతల న్బలారిముఖ
దిక్పతులం గడు బాధసల్పు దు
ర్భావతఁ గుంభకర్ణుఁ డను
పాపుఁడు వానికిఁ దమ్ముఁడై తగున్. 272

ఉ. ఆదివిజాభిఘాతికి మ
హాగుణశాలి విభీషణుండు నా

సోదరుఁ డొప్పు పొందియును
సోదరి శూర్పణఖాభిధాన యి
మ్మేదినిఁ గల్గుమాయలకు
మేటి యనం జెలుపొందుచుండు మం
దోదరి నాఁగఁ జెల్వగుక
శోదరి రావణుపత్ని యై తగుఁ. 273

ఉ. ఆమహిళాలలామకుఁ బ్రి
యాత్మజుఁ డొక్కఁడు గల్గు నింద్రజి
న్నాముఁడు పొందియుం దనుజ
నాథున కయ్యతికాయముఖ్యు లు
ద్దామబలుల్ జనింపుమగు
దారుణగాత్రులు పుత్త్రపౌత్త్రు లి
ట్లామున వృద్ధిఁ బొంది యుటఁ
డంత వసించును లంక యన్పురిన్. 274

చ. అదియుఁ ద్రికూటశైలశిఖ
రాగ్రమునం దగి హేమవిస్ఫుర
త్సదనముల న్వినూత్నమణి
జాలవినిర్మితసౌధవీథులం
గదియు గభీరనీరపరి
ఘావృతసాలములం దనర్చు నం

వవలకు నాస్పదంబును శు
భ్రప్రకరంబుల కాకరంబు నై. 275

సీ. అందుండి బలగర్వ మడర దశాస్యుండు
ఫలభుగ్గణంబులు బలసి కొలువ
యక్షకింపురుషాహిరాక్షసగంధర్వ
వరుల నిర్జరులఁ గిన్నరుల నరుల
నాహవంబుల గెల్చి యందఱిసంపదల్
గైకొని యీగతి గాసి సేయఁ
దిక్పతులు భీతిల్లి త్రిదివంబు దొఱఁగి మా
యావేషధరు లయి యవని కరిగి

తే. సవలు శాఖామృగాదిరూపములు దాల్చి
యవలఁ బైశాచవేషముల్ సవదరించి
యార్తిఁబడి తద్వధోపాయ మాత్మఁ దలఁచి
శరణము భజింపుదుర మము సమ్మదమున. 276

ఉ. శ్రీమతిఁ బుష్కలస్తుతులు
చేసి దశాస్యకృతంబు లైన బల్
బాములు దెల్పినన్ విని కృ
ప న్సురసంఘముఁ గాంచి యేను శ్రీ
రాముఁడ నై జనించి యుల
రక్కసుఁ ద్రుంచెద నేఁడ కాక య

ప్పాపరు గెల్వ నొండొకఁడు
పాల్పడనోపునె ముజ్జగంబులన్. 277

ఆ. వాఁడు బ్రహ్మదత్తవరగర్వమునఁ గ్రొవ్వు
వాఁడు గాన జగమువాఁడి ద్రుంచు
ధరణి దశరథునకుఁ దనయుఁడై రాముఁ
డనఁగ దనరి వాసియద టపంతు. 278

క. హరి లక్ష్మణుఁడై మతోన్నె
దరతన్ జనియించి నన్నుఁ దగ సేవించున్
హరియించు నింద్రజిత్తున్
హరి దక్కఁగ వాని నొరుల కలవియె త్రుంపన్. 279

ఉ. అవనితనూజ సీత గిరి
జాంశమునం బ్రభవించు రాఘవుం
డవని మదంశసంజనితుఁ
డై తగి దైత్యుల నెల్లఁ ద్రుంచు రా
ఘవుఁడె భవుండు విష్ణుఁడును
గంజభవుండును సర్వదేవతా
ప్రవరులు సీతయే యుమయుఁ
బద్మయు వాణియు దేవకాంతలున్. 280

వ. అని దేవగణంబుల సమ్మతిల్లం జేసి యనుపుదు మని చెప్పి
యీశ్వరుం డిట్లనియె. 281

ఆ. భువనమాత సీత భువిఁ గల్గు స్త్రీరూప
ములు ధరించి లోకముల వసించుఁ
బూరుషాకృతులను బొలుపొంది రాముఁ డ
ఖండభాండములను నిండియుండు. 282

తే. రాముఁడె నిరంజనుఁడు పరబ్రహ్మ మభవుఁ
డాదికారణ మగు జగదావళికిని
సర్వగుఁడు సర్వసాక్షియు సర్వదేవ
వందితుండును కేవలానందమయుఁడు. 283

క. సనకప్రభృతులు విబుధులు
ఘనులు వసిష్ఠాదిమునులు గననేరరు రా
మునితత్త్వ మల్పమతు లగు
మనుజులు గన నెంతవారు మర్త్యములోనన్. 284

చ. అనిలజసేవితాంఘ్రిఁ గన
కాంబరుఁ గోటిమనోజసన్నిభున్
ఘనఘననీలవిగ్రహునిఁ
గౌస్తుభశోభితవక్షుఁ బద్మలో
చను నవనీసుతాయుతుఁ బ్ర
సన్నముఖాంబుజు రాము నెప్పుడున్
వినుతి యొనర్చువారలకు
వెండియుఁ బుట్టువు గల్గనేర్చునే. 285

సీ. ఋష్యశృంగమహర్షికృతసుతకామేష్టి
మహిమచే దశరథమహీభుజునకుఁ
బ్రభవించి రాముఁడు పరమపావననాముఁ
డనుజసమేతుఁడై యరిగి బాహు
కీలితశాతాసిఖేటకుం డాటకఁ
బరిమార్చి క్రోధు సుబాహు దునిమి
కౌశికుసవనంబు గాచి గంగానది
తరణం బొనర్చి గౌతమునిపత్ని

తే. శక్రమోహితయై పతిశాపవశత
దశసహస్రాబ్దములు శిలత్వము భజించి
శ్యామజీమూతసంఛన్నచంద్రరేఖ
యందమున నున్నదానిఁ బూతాత్మఁ జేయు. 286

చ. జనకునిపట్టణంబునకు
జానుగ నేఁగి రఘూద్వహుండు తా
ననువుగఁ గాకపక్షధరుఁ
డయ్యె నృపాలురు మెచ్చ మచ్చరా
ననదళనంబుఁ జేసి యల
జానకిఁ బెండిలియై యయోధ్యకుం
చనుపడ నేగు మార్గమున
భార్గవరాముని గెల్చె నుక్కునన్. 287

క. సీతాయుతుఁడై యట సా
కేతనగరిఁ జేరి సుజనకీర్తితకీర్తి
స్ఫూతిగతిఁ గొన్నియబ్దము
లాతతసుఖకేళిఁ దేలు నతఁ డందుఁ దగన్. 288

వ. అంత. 289

ఉ. రాముఁ గుణాభిరాము యువ
రాజధురంధరుఁ గా నొనర్పఁగాఁ
దా మది నెంచి పౌరజన
తం గని పఙ్క్తిరథుండు పల్కె నీ
రాముఁడు సర్వసమ్మతుఁడు
శాస్త్రవిహితుండును ధార్మికుండు నే
నీమహిభార మీయనవ
ద్యుని ఘటియించి సుఖింపఁ గోరెదన్. 290

చ. జనకునిపోలికం బ్రజ న
జస్రముఁ బ్రోచు సుధాంశుకైవడిన్
జనులకు నెల్లకాలమును
జల్లఁదనం బొనగూర్చు రాముఁ డీ
సనయుఁడు మీకు రా జగుట
సమ్మతమే యన వార లుబ్బి యో
యినకుల మామనోరథము
నిట్టిదె పట్టము గట్టు మీఘనున్. 291

క. అని పల్కు పౌరజనముల
యనుమతిఁ గొని రామదేవు నభిషేకింపం
గనమున నుత్సుకుఁడై య
జ్జనపతి సంభారసమితి సమకూర్చెఁ దగన్. 292

ఉ. ఆనృపుభార్య కైక యను
నంగన యయ్యభిషేకసంభ్రమం
బానతిఁ గాంచి మున్ను వర
మానృపుఁ డిచ్చుటఁ జేసి కోరు న
మ్మానిని యాత్మపుత్త్రు గరి
మంబునఁ బట్టముగట్ట రామునిం
బూని చతుర్దశాబ్దములు
భూరివనాంతరవాసిఁ జేయఁగన్. 293

తే. అతఁడు వరపాశకీలితుం డగుటఁ జేసి
భార్య వేఁడిన నేమియుఁ బలుకకుండు
నట్లు గాదె దృఢవ్రతు లగుమహాత్ము
లాడఁబడినమాట వోఁ ద్రోవ నోర్వఁగలరె. 294

ఉ. ఆయెడ దేవతాగణము
లయ్యభిషేకశుభాంతరాయముం
జేయఁగ నాశ్రయించి నుతి
సేయఁగ గైకయు వారిబోధచేఁ

వాయువ యవ్వరద్వయము
భర్తను వేడఁగ దైవవంచితుం
డై యుశఁ డిచ్చు సత్యరతి
నాత్మకులాంగనవాంఛితార్థముల్. 295

సీ. సురలు విరులవాన గురియింతు రప్పుణ్య
రాశియైన పఙ్క్తిరథునిమీఁద
నతని సత్యమునకు నలరుచు నాత్మీయ
కార్యసఫలతకును గరముఁ బొంగి. 296

తే. పలఁగి రాముఁడు పట్టాభిషేకవేళఁ
గైక యొసఁగినపరుషవల్కలముఁ దాల్చి
యవిగతానందమయుఁడు దా నగుటఁ దెల్పు
భోగయోగసమత్వవిస్ఫురణ దనర. 297

క. ఆగామునిముఖవిలసన
మారసి యాతండు శిష్యుఁడ యగు నిక్కము చె
ల్వార మనుజుండు గాఁ డని
యారూఢి న్నిశ్చయింతు రాపిటిపౌరజల్. 298

ఉ. అతఁడెఁ దండ్రియానతిఁ బ్రి
యావరజుండు సుమిత్రపట్టియున్
సీతయుఁ దోడ రాఁగ నత
నీసుమహాత్ముఁడు రాముఁ డేఁగి గం

గాలటినీతటంబున సు
ఖస్థితి నిల్చి గుహాభిధానవి
ఖ్యాతుని శృంగిబేరనగ
రాధిపుఁ గాంచెఁ గిరాతవల్లభున్. 799

తే. ముందుఁ దా నెక్కి వచ్చిన స్యందనము సు
మంత్రిఁ దనుసూతవరునిచే మగల ననిచి
యమరనది దాఁటి యగ్గుహానుమతమునఁ
జని యతండు భరద్వాజమునికి మ్రొక్కి. 800

ఉ. ఆఋషియాన పూని చని
యారఘువీరుఁడు గాంచె భూరిమం
దారనమేరువీరతరు
దాడిమముఖ్యమహీజవాటముఁ
సారసుధారసాచ్ఛరుచి
సాంద్రఝరాంచితసత్ప్రపీటముఁ
శ్రీరమణీయదేవగణ
సేవితకూటముఁ జిత్రకూటముఁ. 801

తే. అవనిజాలక్ష్మణసమేతుఁ డగుచు రాముఁ
డాధరాధరవరమున నధివసింప
నాథునిఁ బాసి దుఃఖాకులాత్ముఁ డగుచు
స్వర్గమున కేఁగె దశరథక్ష్మావరుండు. 802

మ. ధరణీనాథుఁడు స్వర్గతుం డగుడు సం
తం గైకయీనందనున్
భరతు న్మంత్రులు రాజ్య మేలు మనుచుం
బ్రార్థింప నాసత్యవా
క్పరతుం డొల్లక తల్లి నుల్లమునఁ దా
నిందించి శ్రీరాముఁ డే
పరుగుం బౌరపురోహితార్యజనభృ
త్యామాత్యవర్గంబుతోన్. 303

క. ఈ తెఱఁగునఁ జని యతఁడు గి
రాలపతిం గాంచి యట భరద్వాజునిచే
నాతిథ్యము గొని రాముడు
హీటిలపతివసతి యమ్మునింద్రుఁడు చెలువన్. 304

చ. భరతవిభుండు గాంచు మద
బంభరడింభకగీతనాదమే
దురతరపాటలీవకుళ
తుంగలవంగసుగంధభారభా
స్వరమరువంతుకస్థగిత
సానుచరత్సురయుగ్మరఘూటమున్
స్థగితయవాశ్మకోణము క
చిత్రకూటముఁ జిత్రకూటమున్. 305

సీ. అన్యసింహభ్రమదాత్మబింబాంచిత
 ఘురవారటంకసింహాశాటకంబు
హీరరత్నద్యుతిపూరమిథ్యాజలా
 మితపిపాసామిళన్మృగగణంబు
కంజరాగప్రభాపుంజమృషారక్త
 పానలోలద్వీపిపరివృతంబు
గతపక్షలవలికాతతలతాళికాహి
 ఖాదనవ్యగ్రశిఖావళింబు

తే. నిబిడకాపింఛవనకూటనీలనీర
వాహవార్బిందులోభానపరతవివృత
చంచుసంచయచాతకసముదయంబు
కూటచయబంధురము చిత్రకూటధరము. 806

ఉ. సింధురదానవర్షిసవి
 చిత్రమహీజవిహారిభిల్లపు
వ్రంధయుతై శికాళిముఖ
 పంకజసౌరభ పూనఁ గోరి పు
వ్రంధసంచయంబులు సె
 సల జనుదెంచి తదీయనాసికా
గంధఫలీవిలాసములు
 గాంచి కలంగి తొలంగు నగ్గిరిన్. 807

శా. లంకను స్సీరఘునాథునాథు నరవిం
దాక్షు న్మహాబాహునిం
గందర్పాయుతసుందరు న్వసుమతీ
కన్యాయుతు న్స్మేరని మా
కందారామవసంతు రాఘవుని శత్రు
ఘ్నుం గాంచి కేల్మోడ్చి చె
ల్వొందన్ భూపరిపాలనంబున కలిం
డొప్పారఁ బ్రార్థింపఁగన్. 308

తే. అమ్మహాత్ముఁ డాప్రార్థన నమ్మఁజేసి
మరలఁ బనిచిన భరతుఁ డమాత్యమాత్ర
హితపురోహితసహితుఁడై యేఁగుదెంచి
పురము చేరక నందిగ్రామమున వసించు. 309

తే. భరతుఁ డరిగిన రాముఁ డగ్గిరిఁ దొలంగి
దండకాటవి కేఁగు నీదండ నున్న
మరలఁ గొదలు వచ్చిన మద్రితమున
కంతరాయంబు సంధిల్లు నని తలంచి. 310

వ. ఇట్లు దండకారణ్యంబుఁ బ్రవేశించి యందు. 311

భుజంగప్రయాతము. అనేకాన్వయం[illegible] ప్రగ్రజాంత[illegible]
ఘనోచ్చండ[illegible]
గనత్సంతతక్రోధుఁ గ్రవ్యాద[illegible]
న్వనిర్ఘోషనిర్ధూతసా[illegible]. 312

క. చనిచని రాముఁడు గాంచెఁ
మునివరు శరభంగు యోగముద్రాసంగున్
ఘనతరదురితవిభంగుం
జనసుతవిమలాంతరంగుఁ జరదర్చాంగుఁ. 813

వ. అమ్మునీంద్రునిచేతం బూజితుండై యంత. 814

లయగ్రాహి. ఏముని జగంబులకు సేమము ఘటించుమతి
నాముకొను వింధ్యగిరిభూమి సణఁగించెఁ
దామరససంభవముఖామరులు మెచ్చ నెస
నేమునివరోధి యభిరామగతిఁ ద్రావెఁ
భీమబలు నిల్వలునిబా మడఁచె నేముని త
పోమహిమ ముల్లసిల నేమునివరుల దు
ర్ధామధృతిచే నహుషుఁ బాముగ శపించెఁ దగ
నాముని నగస్త్యు రఘురాముఁ డటఁ గాంచెన్.

సీ. అలఘుపాశసరోజచుళుకితవిషరాశి
హారిదినీలలితజటాంచలుండు
జీవనకలుషవిద్రావణసమ్యక్తి
వక్రీకృతాహార్యవైశత్రుండు
నార్యానురంజనాయత్తలసన్మతి
మహితకామక్రోధమర్దనుండు
జగదఖిలసన్నుతసదక్షిణాఖ్యాతి
శ్రీకరద్విజరాజశేఖరుండు

తే. నవఘనతరశుచిభాస్వదబ్జాంబకుండు
నచలధాముండు ద్వీపిరాడజినచేలి
భవ్యుఁడు దా నైన కుంభసంభవునిఁ జేరి
యారఘుస్వామి వందనం బాచరించు. 316

క. మన్మార్త్యాంతర మగుఘట
జన్ముని వింధ్యాద్రిదమను సన్మునివరు ను
ద్యన్మతి భజియించుచు నా
చిన్మయుఁడు వసించు నతనిచే దీక్షితుఁడై. 317

క. అమ్ముని యక్షయతూణీ
రమ్ములు నైంద్రి మగుచాపరత్నము దివ్యా
స్త్రమ్ములు నిస్త్రింశంబును
సమ్మోదితహృదయుఁడై యొసంగును బడవన్. 318

వనమయూరము. జానుగ నిసర్గబలశౌర్యయుతుఁ డయ్యెన్
మౌనివరదత్తశరమండలి కడంకన్
బూని యురుతేజమున భూపమణి యంతన్
సాన నొరవట్టు మణిచందమునఁ బొల్చున్. 319

తే. అచట నతఁడు వసింపంగ నఖిలమునులు
నసురకృతబాధల నలంగి యరుగుదెంచి
రామ మముఁ గావు మనుచుఁ బ్రార్థన మొనర్చి
విన్నవింపుదు రిట్లు ప్రసన్నఫణితి. 320

ఉ. రక్కసు లాశ్రమంబులకు
రాయిడిసేయఁగ శేవగళ్లు మే
మక్కట చిక్కె నిద్ధరయు
సన్నముగాన కనూనభీతి నీ
చక్కటి కేఁగుదెంచితిమి
స్నానము సంధ్యయు వేదపాఠము
దక్కటికర్మకాండమును
దాలిమిఁ జేయఁగ లే దొకప్పుడున్. 821

వ. స్నానసంధ్యాదిసత్క్రియాకలాపంబు లకాలకృతంబులై యరిష్టం బాపాదించుం గావున నారక్కసుల నుక్కడంచి మమ్ముఁ బ్రోవు మని ప్రార్థించిన నాతపసులకు వీరుండు దేవారులం ద్రుంచుటకుం బ్రతిజ్ఞచేసి వారల ననిచి యచ్చట నుండునంత. 822

క. శూర్పణఖ యనెడిదానవి
దర్పకదర్పార్త యగుచుఁ దనుఁ జేరఁగఁ దెం
పేర్పడఁగ ముక్కు దునుమఁగ
స్వర్పతివినతుఁ డగు రామచంద్రుఁడు గడిమిన్. 823

చ. అదియును నేఁగి తెల్ప ఖరుఁ
డాదిగఁ బెక్కుర యుద్ధదుర్మదుల్
త్రిదశవిరోధు లాజి నెదు
రించిన నప్పుడు నాల్గువేల్పురం

గదనములోనఁ ద్రుంచు లయ
కాలఘనాఘనశంబడంబర
ప్రదరచయప్రయోగమున
రాముఁడు భీమగతిం జెలంగుచున్. 324

ఉ. వారలు మున్ను భూసురు ల
వారితభక్తి ననుంగుఱించి దు
ర్వారతపం బొనర్చి కడు
వక్రతరోక్తుల ముక్తిఁ గోరుటన్
తా రమరారిజన్మములు
దాల్చిరి నే రఘురామునాకృతిన్
ధారుణిఁ బుట్టి వారి నుచి
తస్థితి ముక్తులుగా నొనర్చెదన్. 325

వ. ఇట్లు రఘువీరుండు ఖర దూషణ త్రిశిరఃప్రముఖచతుర్దశసహస్రదానవులం బరిమార్చి మోక్షలక్ష్మీకల్యాణగౌరవంబు సంఘటించుఁ బదంపడి యద్దానవి దేవదానవదుర్జయంబును త్రికూటశిఖరిశిఖరస్థితంబును రత్నసంపూర్ణంబును నవకోటిశివాలయాధిష్ఠితంబును వేదనినాదనాదితంబును ననేకరాక్షససంకులంబును నిత్యమంగళాలంకృతంబును నగు లంకాపురంబునకుం జని నిజాగ్రజుండైన దశగ్రీవునకుఁ దద్వృత్తాంతం బెఱింగించిన నతండును నిజభగినిం జూచి రాక్షసవినాశనంబునకుం బొడమిన

ధూమకేతువుగా నెంచుచు నిట్లని వితర్కించు. 826

మత్త. మంటి నేఁబడిలక్ష లేదు లమర్త్యులం గాఁడఁగంటి ము
క్కంటిపీటను విష్ణుపీటను గంజగర్భునిపీటమున్
గొంటి సంపద లెన్నియేనియుఁ గోరి చంద్రదినేంద్రులం
గంటి సైఁగ మెలంగఁజేసితిఁ గంటి సర్వసుఖోన్నతుల్. 827

ఉ. నందన మంతయుం బెఱికి
నాఁటితి మద్వనసీమఁ దత్తరుల్
బందను బెట్టితిన్ దివిజ
పత్నులఁ దక్షకముఖ్యనాథపా
త్బృందము నాదుపేరు విని
భీతిఁ గలంగు మదీయమందిరా
ళిందమున న్వసింపుదురు
లేఖకులంబును దైత్యవర్గముల్. 828

వ. చతుర్దశలోకాధిపత్యవిరాజితుండ నై త్రిలోకదుర్లా
భం బైన యైశ్వర్యంబు సంపాదించియు ననేకముని
సాధుబృందంబుల బాధించుచు నైశ్వర్యద్విగుణం బైన
పాపంబు భోగలుబ్ధుండ నై యాచరించితి నన్యశోభకర
ణంబు పోలిక నైశ్వర్యంబు సంపాదించ నైతి. 829

తే. అయిన విది వ్యర్థమయ్యె నీయఖిలలోక
జయము దేహంబు నైశ్వర్యసంగ్రహంబు

బంధుహితపుత్త్రపౌత్త్రప్రపౌత్త్రతతియు
జాలములు గాక పోతు మీఁజాలఁగలవె. 330

వ. వారణాసీమరణంబును బ్రహ్మజ్ఞానంబును నిశ్శ్రేయసప్రాప్తి కిం
గారణంబులు దురితచరితుండ నగు నాకు నీరెండును
సిద్ధింపవు రాఘవుండు తండ్రియానతి నరణ్యంబున
కేతెంచి యున్నవాఁ డమ్మహాత్మునిచేఁ గదనంబున
మడిసి ముక్తుండ నయ్యెద నాసత్యసంధుం డనపరాధుల
హింసింపండుగావున నతనికి నొక్కయహితం బాచరించి
తద్బాణహతి నస్మృతిఁ బొంది ముక్తి వడసెద నని నిశ్చ
యించి మారీచుం డనురాక్షసునిం దత్కార్యసహాయా
ర్థం బర్థించిన వాఁ డద్దశగ్రీవున కిట్లను. 331

చ. ఎఱుఁగుదు రామదేవు దను
జేశ్వర పిన్నటనాఁటనుండి మున్
వెఱచితి నమ్మహాత్ము శర
వేగము సైఁపక శైశవంబునన్
గఱచె ననేకదివ్యశర
కాండము లయ్యురువిక్రమాఢ్యుఁ డి
త్తుఁడెఁ దరమౌనె యాఘను న
దగ్రబలున్ రణభీముఁ డాఁకఁగన్. 332

శా. ఏతన్మాత్రమె రాఘవుం డసురలో
కేంద్రా వెసన్ దానవ

ప్రాతంబుం బొలియింప మానినుజన
వ్రాతంబుల నన్యుఁ బ్ర
స్ఫీతపరిక్రియ ధర్మము న్నిలుప నీ
పృథ్విఁ జనించె న్బలో
పేతుం డాహవకర్కశుం డతనితో
నేలా విరోధింపఁగన్. 883

క. రాక్షస! నీజీవితముఁ
రక్షింపుము చెడఁగ నేల రామాగ్ని వెసన్
భక్షించుఁ దృణకణాకృతి
నక్షయశరశిఖల మర్మదానవవితతిన్. 884

తే. అతఁడు బ్రహ్మాండదలయాకర్త యగువిభుండు
గాని కేవలమనుజుండు గాఁడు వినుము
ఖరవిరాధాదిదుష్టరాక్షసుల నెల్ల
సంగరావని నొంచుట సాక్షిగాదె. 885

క. గిరిజాపతియుకరుఁ డగు
సురపతిగతిఁ బురము పేర్చు శూలికరిఁ బ్రా
స్ఫారకులజుం డాలంబున
సురవైరులమద మడంచుసూ దనుజేంద్రా. 886

వ. కావున నాబుద్ధి విని రామదేవునితో విగ్రహింపకు మని
యనేకవిధంబుల బోధించిన గనలి యతండు మండలా
గ్రం బెత్తి దండింపం జూచిన నెఱిఁది యామ్మారీచుండు. 887

ఆ. ఖలుఁడు వీనిచేతఁ బొలిసిన రాక్షస
జన్మ మబ్బు రామచంద్రుచేత
నీల్గ ముక్తి యొదవు నిది మంచి దని యియ్యఁ
కొనును దశముఖుండు పనుచు పనికి. 338

వ. అయ్యవసరంబున నారదుండు రామసన్నిధి కేతెంచు నంత.

ఉత్సా. నారికేళ పనస తినిశ నాగకేసర క్రముక మం
దార కుంద కదళికాది తరులు విరుల వఱలి చె
న్నారు ఫలసమృద్ధి నలరి యతనియాశ్రమస్థలుల్
నారదునకు సంఘటించు నయనకంజపర్వముల్. 340

క. ఎదురేఁగి మ్రొక్కి యానా
రదునకుఁ బూజయొనరించి రఘుపతి యంతన్
వదనేందుజ్యోత్స్నాయుత
సుదరస్మితకాంతిగరిమ శోభిలఁ బలికెన్. 341

తే. అనఘ ! మీరు గృహస్థగృహాంతరముల
కరుగుదెంచుట వారికి నతులభద్ర
సమితిఁ గృపసేయుటకుఁ గాక సర్వధనవి
రక్తు లగుమీకు వేఱె కార్యంబు గలదె. 342

వ. భవదీయపాదరజంబున నాగృహంబు పవిత్రం బయ్యె నని
పల్కిన విని నారదుండు. 343

సీ. హరుఁడవు నీవ బ్రహ్మవు నీవ విష్ణుండ
వీవ శక్రాది దిగీశగణము

గవ్యభుక్తతియుఁ బత్రిశశంఖవాసు
 వ్రిముఖఫణీంద్రులు నమరవరులు
వాలఖిల్యాదిదివ్యమునీంద్రులును సీవ
 కపిలాదులును మహాకచ్ఛపంబు
మండూకపతియును మహి నీదు హృదయమున
 ద్మనముల వసించి భూతముల నెల్లఁ
తే. ద్రిప్పుదువు కీలుబొమ్మలతెఱఁగు దోఁప
సకలమును నీ తెలుంగనియర్థ మెద్ది
పంక్తి నచనుఁడు జగములబాధ సల్పఁ
దెలుపవచ్చితి నవ్వార్త దేవరకును. 844
ఆ. మహతి యను విపంచి వహించియేను గా
నం బొనర్తు దనుజనాథునొద్ద
వేళ దప్పెనేని శాశక దండించుఁ
బదరి వీణ గాయఁ బగులఁ నడఁచు. 845
తే. జలజగర్భుఁడు వేదముల్ సదువుచుండు
దితిజపతియొద్ద వేళ యతిక్రమింపఁ
బరచపేటాహతుల నొంచు నతని సురలు
వెట్టిఁ గొట్టముచేసి సేవింతు రతని. 846
వ. ఇట్లు చతుర్దశభువనంబులకు బాధ గావించుచున్నవాఁ
డద్దురాత్ముని బరిమార్చి జగంబులకు సేమంబు సంఘ
టింపు మని ప్రార్థించిన విని యారామదేవుండు. 847

సీ. శ్రుతిపరాయణు లందఱు సోమయాజు
లందఱును జపహోమక్రియాదినిరతు
లందఱు నహర్ముఖస్నాన మాచరింతు
రష్టదిశాముఖముఖుల నే నట్టులంతు. 348

క. సోమకుఁడు శ్రుతుల్ గొని చనఁ
సామిసి విష్ణుండు దెచ్చె సద్వేదతతుల్
భూమి న్వ్యస్తము లైనన్
శ్రీమతి రావణుఁడు సమము చేసి పఠించెన్. 349

వ. అనిన విని యద్దేవమునిప్రవరుండు. 350

ఉ. వారలు విప్రదేవముని
వర్యవిహింసకు లార్యనిందకుల్
భూరికృపావిహీనులును
బుణ్యవిహీనులు సత్యహీనులున్
దారుణకర్మ లన్యవని
తాధనలోలుపు లద్దురాత్ములం
జోర వధించి యీభువన
ముల్ గృపఁ బ్రోచినఁ బాప మబ్బునే. 351

తే. స్మరహరుండును హరియు బ్రహ్మయును నీవ
దేవకార్యంబుకొఱకుఁ బంక్తిరథునింటఁ
బుట్టినాఁడవు రామ యిప్పొలసుదిండ్లఁ
దునుము లోకంబు లెల్లను మనుపఁ గోరి. 352

వ. నీస్వరూపంబు చింతింపుము రాజనందనునకు దుష్టనిగ్ర
హంబును శిష్టపరిపాలనంబు నవశ్యకర్తవ్యంబు లనిన
రాఘవుం డమ్మునీంద్రుం గనుంగొని. ౩౫౩

సీ. సత్యంబు నీమాట సంయమి! నారూప
మే నెఱుంగుదు లోకహితముకొఱకుఁ
బుట్టితి దశరథుపుణ్యగేహంబునఁ
గ్రవ్యాదవర్గంబుగర్వ మడఁప
సీతాహరణకాంక్షఁ జేరుఁ బౌలస్త్యుండు
నా కనపాయిని లోకవినుత
నవనిజఁ దాఁచి మాయాసీతఁ గల్పించి
తత్కారణంబున దనుజుఁ ద్రుంతుఁ

తే. బాయు దర్పించుమాత్రిన బ్రహ్మహత్య
యట్టిసేతువు జలనిధియందు నిలిపి
యాసుధాకరసూర్య మీయవనిఁ గీర్తి
నిలిచి కుశలంబు సంధింతు నిఖిలమునకు. ౩౫౪

వ. అని పలికి యమ్మునీంద్రుం బనిచి ధనదురలందు మృ
త్యుదేవత నాకర్షించి నీవు లంకాపురంబునకుం జని రావ
ణాదిదానవులం ద్రుంపు మని పంచిన నది యిట్లను. ౩౫౫

ఉ. రావణుఁ జేలు నష్టురవ
తంబు ఘోరంగఁ దరంబె నాకు నా

రావణు నాజ్ఞ లేక సుర
రాక్షస పన్నగ యక్ష ముఖ్యులుం
బోవఁగలారె రాజులకు
భూవర బాధ యొనర్చ నన్యు లి
ద్దేవవిరోధ మున్నతని
దిక్కున కేను నమస్కరించెదన్. 356

తే. వినవె నీయాజ్ఞ గైకొని యప్పురవరి
వేళ యొనరింతు దానవవీరువలనఁ
బ్రాణసంశయ మగు నని పలుక రాముఁ
డిట్టు లను దానితోడ నహీనఫణితి. 357

క. రక్కసిరాయుని వెన నే
నుక్కడఁచెద వాఁడు చేరు నుగ్రాటవికిం
దక్కటి యసురుల నెల్లను
జక్కడఁపుదు వానిపురికిఁ జని నిశ్చయతన్. 358

వ. అని పలికి జానకిం జూచి. 359

తే. కంటివే సీత రావణు కైతవంబు
నీచవర్తనుఁ డైన మారీచుఁ గూడి
మాయచేయుంగఁ దలఁచె మున్నాయ దెలియఁ
గాన కాతండు దౌష్ట్యంబు కారణమున. 360

వ. అనిన సీత యిట్లని పలుక. 361

తే. ఈవు చంద్రశేఖరుండవు నేను గిరిజ
నీవు పంకజనాభుండవు నేను కమల
నీవు కాంచనగర్భుండవు నేను వాణి
నిరుపమము పూజనీయుల సిద్ధచరిత. ౫౯౪

వ. చిదానందమయుల మైన మన కిరువురకును భేదంబు లేదు. సూర్యసోమాన్వయప్రదీపకుల మై రఘువంశంబు లలంకరించి వసిష్ఠశతానందులను మునిపుంగవుల వర్తిల్లుచున్నవారము మేము సీతయుంబోలె నేను వెంట నుండి దేవరకు సేవ యాచరింపుదు నిట్లు సర్వలోకనిర్మాణప్రలయకర్తల మైన మనల నారాధనంబు చేసి సాయుజ్యంబు నొందియు. ౫౯౫

సీ. శతకోటిపద్యవిస్తృత మగు రామాయ
ణంబు జగత్ప్రసిద్ధంబు దాని
నొకయక్షరము విన్న నుర్వి మానవులకుఁ
గలుషసంఘంబులు తొలఁగి పఱచు
నిందు చెప్పుదు దాని విధిశివవిష్ణులు
వాల్మీకి యనుమునివర్యుఁ డదియు
సంకోచముగఁ జేసి జగతిపై వెలయించు
సాహ్యయతుల్యమై యమరు నట్లు
తే. వేదములు తత్కథావృత్తి వెలయుఁ గాన
[illegible]లసంభావనీయమై యలరుచుండు

సారె సత్కథలొసఁ గుళంక సేయు
నరుఁడు దుర్గతిఁ జెందు నింతయు నిజంబు. 864

తే. మును వసిష్ఠుండు వ్యత్యస్తముగ నొసర్చి
రామనామోపదేశంబు ప్రియఁజేయు
నాజనంబున వాల్మీకి యయ్యె శబరుఁ
డితఁడు రామాయణము సేయు నచలనిష్ఠ. 865

క. వ్యత్యస్తరామమునుజప
కృత్యంబున ద్విజతఁ గాంచెఁ గ్రించు బెఱుకు చా
సత్యము ఋజాతరజపి యగు
సత్యత్వము భాగధేయ మడుగఁగ నేలా. 866

వ. ఇట్లు భవదీయచరిత్రంబును భవన్నామమహిమంబును నత్యంతపవిత్రంబులై వెలయు ననిన జానకీదేవిపలుకులకు సంతసిల్లి రాఘవుం డప్పుడ మృత్యుదేవత నొక్కమాయాసీతఁ గా నిర్మించిన నమ్మాయాసీతయుఁ బ్రాంజలియై నిలిచి యమ్మహాత్మునితోడ. 867

శా. స్నానధ్యానజపాదిసత్క్రియలు ని
ష్ఠం జేయుమానీంద్రులుం
గానం జాలని నీపదాంబురుహముల్
గంటిం గనుల్ సల్లఁగా
నే నేపుణ్యము మున్ను చేసితినొకో
నిత్యంబు నీసేవ యు

త్యానందంబునఁ జేయఁ గంటిఁ బనిగొ
మ్మా భూరికారుణ్యలీలా. 868

క. అతిసుందరవిగ్రహుఁ డగు
పతి గలుగుట దుర్లభంబు పడఁతులకు స్వ
త్కృతసుకృతవశతఁ గలిగితి
పతులాకృతి నేను నీకు సమరూపఁగదా. 869

ఆ. పర్ణశాల యలికి పాకంబు సేయుదు
మూలఫలతతిఁ దానమునకు జలము
లందియిత్తు దేవతార్చన కలరులు
దెత్తు నుచితవిధులు దీర్పనిపుడు. 870

క. చతురమతి నన్నదానం
బతిథుల కిడి యారగింపుఁ డనుజుఁడు నీవున్
క్షితి జన్మజన్మములకుం
బతి వీవే కావలయును భార్గవ నాకున్. 871

క. విహరింపుము నాతోడుత
నహరహము స్త్రీకు నిష్టమై యుండు న్గర్ఘుమా
ద్వహ నీసుందరరూపం
బహహా వీక్షింప న్విగుల్ల సభ్యరెం జూడుఁ గల్. 872

తే. వనచరులఁ గూడి లక్ష్మణుఁ డనికి సరిగి
పక్వనవఫలమూలములు తెమ్ము రాముఁడేవ

సేయ జన్మంబు సఫలతఁ జెందు గాత్ర
మతిపవిత్రతరం బగు ననఘులకును. 873

వ. అనుచు మాయాసీత పలికిన విని నిర్వికారుండును స్వ
తంత్రుండును శివాత్మకుండును నైన రాఘవుండు సీతా
దేవిం దనయర్ధదేహంబున నిమిడ్చికొనియె ని ట్లర్ధనారీ
శ్వరుం డైన శరీరంబునం దేజరిల్లియు మాయాయవనికా
ఖిలీనుం డయ్యె నని చెప్పి శివుం డిట్లనియె. 874

ఆ. ఏను రాఘవుండ జానకి శైలజ
గాన నేకగాత్రకలితు లైరి
యట్టిరూపధరుని నారాముఁ దలఁచినఁ
గలుగు నిఖిలపుణ్యకర్మఫలము. 875

మ. భసితోద్ధూళితగాత్రుఁ బాటలజటా
భారు న్ధరానందనో
ల్లసదర్ధాంగు దరస్మితాంచితముఖో
ల్లాసు న్వరాభీతిహ
స్తసముజ్జృంభితుఁ జాపఖడ్గకలితున్
శార్దూలచర్మాంబరున్
రసికుం డై తలఁపం దదాత్మకతచే
రంజిల్లు మర్త్యుం డిలన్. 876

తే. అపుడు రావణుఁ డవనిజ నపహరింపఁ
దలఁచి పనిచిన మారీచదానవుండు

కుటిలమృగరూపధరుఁ డయి కూటనీతి
యుద్ది విహరింప దాని నయ్యువిద గాంచు. 877

సీ. విహరించు నల్లన విహారవసుధ్యోలని
నలవోకఁ గులుకుచు నాన గొలిపి
చరియించు నొద్దున చంచలేక్షణముల
ధవళకాంతులు దిశ దిశలు గులుక
మలయు నుజ్జ్వలహేమమణిమయాంగద్యుతు
లింద్రచాపప్రభ నినుమడింప
నడచు మెల్లన వసుంధరమీఁద ఖురహీర
దీధితుల్ రేయెండ తెరల వఱల

తే. గాలిదేవరమందురఁ గట్టఁ దోఁగి
పాఱుతెంచినవార్వంబుపగిదిఁ బఱచు
నజునినిర్మాణకుశలత యుపహసించి
యందమున నందుఁ దిరిగె మిథ్యామృగంబు. 878

వ. అప్పుడు వినయావనతవదన యై సీత యామృగంబుతోడం గ్రీడింపం గోరి రాముని కిట్లను. 879

తే. పతియె తల్లియుఁ దండ్రియుఁ బతియె తోడు
పతియె బంధుఁడు మిత్రుఁడు సుతులకును
భార్యకును దండ్రియును బ్రాణేశుఁడును నల్పంబు నిత్తు
రమితముగ నిచ్చుఁ భర్త సౌఖ్యమున సతికి. 880

క. కావున నమ్మృగంబుఁ దెచ్చి నాకు మనఃప్రియంబు గా

వింపు మనిన రాముండు తత్క్షణంబ శరశరాసనధరుండై
తదభిరక్షణార్థంబు లక్ష్మణు నియోగించి యమ్మృగంబు
వెనుకొని యతిదూరం బరిగి విసివి. 881

క. ఆ లక్ష్మణాగ్రజుఁడు ప్ర
త్యాలీఢస్థానవసతి నమరి పలాశిన్
వాలమ్మున వేసియుటయున్
హా లక్ష్మణ యనుచు వాఁడు ననువులు దొఱఁగున్. 882

వ. అమ్మృగకళేబరంబు గొనుచు నతండు నిజాశ్రమంబునకుం
జనుదెంచె ననిన విని నైమిశేయు లటమీఁదటికథా
వృత్తాంతం బెట్లయ్యె నని యడుగుటయు, 883

ఉ. కైరవిణీమనోరమణ
ఖండశిఖండ యఖండగర్వదు
ర్వారమతంగజాసురజ
వప్రవిఖండనచండకాండ మా
యూరశిఖండమండనస
ముజ్జ్వలకాండ గవేశకాండ సం
తారకమండలాగ్రదిత
దానవమండల భోగికుండలా. 884

క. కర్మహారిసానుగర్భాం
తర్మగ్నజనౌఘవాంఛితప్రియధనసన

న్నిర్మాణదక్షు దక్షువి
నిర్మితమఖతంత్రిభంగ నిహతానంగా. ౩౮౫

వసంతతిలకము. తారాగిమందిర విధాతృకిరీటకోటీ
స్ఫారాబ్జరాగరుచిబంధురనీపరేఖా
నీరాజితాచ్ఛపదనీరజ దేవవాహా
వారాశితూణ నిధివల్లభసఖ్యలోలా. ౩౮౬

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ
యీదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
స్కాందపురాణంబున ధర్మఖండం
బను ప్రబంధంబునం
దష్టమాశ్వాసము.

శుభమస్తు

అవిఘ్నమస్తు

ధర్మఖండము

నవమాశ్వాసము

శ్రీ లలనాధిపమార్గణ
బాలార్కద్యుతిజటావిభారవినద్ధ
ప్రాలేయకిరణ దిక్చయ
చేలా చిన్మయవిలాస శ్రీగిరివాసా. 1

వ. అవధరింపుము వివిధపురాణకథాకథనప్రఖ్యాతుం డగు
సూతుండు శౌనకాదిముఖ్యులం జూచి హరుండు సుర
గణంబులకుం దెల్పువృత్తాంతం బిట్లని చెప్పందొడంగ
న ట్లమ్మారీచవచనంబులు విని సౌమిత్రిం జూచి సీత
యిట్లనియె: 2

తే. అన్న లక్ష్మణ నిన్ను మీ యన్న దలఁచె
సయ్యనో దైత్యమాయ నే మఱచ నొక్క-
చనుము తోడుగ వేగంబె చూడు మటన్న
యనుడు జనకజఁ జూచి యిట్లను నతండు.

క. జాలి యేల నీకు రాముఁడు
కలికంఠుఁడు గాని నరుఁడు గాఁ డసురతతిఁ గ
నుఱుమాడి వేగ వచ్చుఁ గ
నాలి వగుచే బలిమికలిమి సిక్కఁడ మబలా. 4

తే. అనుచు నాధోరణుఁడు మదహస్తి నంత
శాహతిఁ గలంచుమాడ్కి నయ్యంబుజాక్షి
పరుషవాక్యాఘుముల నొవ్వఁ బలుక నోడి
యగ్రజుం డున్నదిక్కున కరిగె నతఁడు. 5

ఉ. ఆతఁడు భిక్షువేషధరుఁ
డై దశకంధరుఁ డేఁగుదెంచి నా
భూతనుజాత నిక్కపుఁ ద
పోధనుఁ డంచు నమస్కరింపఁగా
నాతఁడు చేతు లిర్వదియు
నాననము ల్పదియుం జెలంగ నా
భీతమృగాక్షి కట్టెదుర
భీమతరాకృతితోడ నిల్చినన్. 6

ఉ. తక్కసుఘోరరూపము ని
రంబుగఁ గాంచి నిమీలితాక్షి యై
యక్కమలాక్షి మూర్ఛిలఁగ
నంటఁగ నోడి త్రిశూలధారచే

ద్రెక్కిన నప్పలాశి తద
 ధిష్ఠితలోష్టము పెల్లగించి సొం
పెక్క రథంబుమీఁద నిడి
 యేఁగె విహాయసవీథి నొక్కఁడున్. 7

ఉ. ఆయెడఁ బక్షివంశమణి
 యైనజటాయువు సత్త్వశాలి య
చ్చాయకుఁ జేరి పంక్తిరథు
 సఖ్యము సమ్మదితోఁ దలంచి నే
నీయఘురాధముం గడపి
 యీసుదతిన్ విడిపింపఁ గల్గు నా
కాయతశుభ్రకీర్తి యని
 యాతనిఁ దాఁకె యకుంఠితోద్ధతిన్. 8

తే. తనముఖతుండమున వానితను వగల్చె
నాతఁ డసిఁ గొని క్రోధరక్తాక్షుఁ డగుచు
వ్రేయ నది తప్పఁ గ్రుంగి యవ్వీరుఁ జేరి
నజ్రిసఖతుండహతిఁ బక్షివల్లభుండు. 9

వ. పరిహారప్వయవిద్ధుండై మూర్ఛిల్లి కొండొకవడికిం దెలిసి
రాక్షసేశ్వరుం దప్పక సీక్షించి యోపక్షి రాక్షసులకు
సంగుప్తపరిదేశంబు మర్మస్థానం బది ఖండింపక మేలు చేసి
తని పల్కిన సమ్యగ్వ్యాపచనంబులు నిక్కంబులుగాఁ
దలఁచి యాశకుంతకాంతుండు. 10

క. అక్షీణము వానిపనువే
లక్షయుజవశక్తిఁ దునుము సరుదేరఁగ నా
రాక్షసుఁడు ఖడ్గమునఁ ద
త్పక్షంబులఁ దునిమె నేలఁబడి తన్నుకొనన్. 11

చ. తను విడిపింపవచ్చి నిహ
తం బగుగృధ్రముఁ గాంచి సీత స
య్యన నిజభూషణప్రతతి
యంశుకఖండమునందుఁ గట్టి తా
నను వుగ వైచెఁ బంప యను
సాపగ చెంతఁ జరించుకీశనా
థుని యెదుటం బడం దనుఃఖ
ధూర్గుఁడు గాసకయుండఁ గ్రుక్కన౯. 12

తే. క్రవ్యభుగ్రాజసీత హైమ గగనపీఠి
నుత్తరీయంబు ముసుఁగిడి యువిద చనఁగ
ద్రవిడదేశాంగనలు సూచి తను హసింప
నరసి యమ్ముగ్ధ రోషతామ్రాక్షి యగుచు. 13

క. పయ్యెద దోలఁగిన నను మీ
రిట్ల్యోడ హసియింపఁ గాదిదే నేఁడు మొద
ల్పయ్యెదలు లేకయుండుఁడు
దయ్యంబులభంగి ద్రవిడతామరసాక్షుల్. 14

వ. అని దుఃఖార్తయై శాపం బొసంగి నారావణుండు వడి నిజ
పురంబు ప్రవేశించి సీతారూపాగతనైజమృత్యుదేవత
నశోకవనమధ్యంబున నునిచె నంత రాక్షసస్త్రీల వైధవ్య
సూచకంబులును, లంకాపురశృంగారవనవినాశపిశునంబు
లును నైనయుత్పాతంబు లనేకంబులు దోఁచినఁ గాంచి
నిమిత్తజ్ఞుండును మహాబలుండును నైనకుంభకర్ణుండు
దశగ్రీవున కిట్లనియె. 15

ఆ. అన్న చిత్తగింపు మవనిజఁ దెచ్చిన
నాఁటఁగోలె నీదునగరసీమఁ
బాపమె దుర్నిమిత్తములు పెక్కు లాసీత
సకలలోకములకుజనని సుమ్ము. 16

క. సత్యము తెల్పెద విను మౌ
ద్ధత్యంబున నవనితనయఁ దగ నంటెదవే
న్నిత్యం బగుతత్పాతి
వ్రత్యానలమేర్చు దనుజవంశస్త్రీలన్. 17

ఉత్సా. ఏల సాహసంబు సేసె దిట్లు దానవేంద్ర నీ
కాలకాంగి నేచటఁ దెచ్చితిచట నిల్పి రమ్మ ది
క్పాలవినుతకీర్తి రామభద్రునంఘ్రి నసురులం
దీలుపఱుప నవతరించె దేవదేవుఁ డిమ్మహిన్. 18

తే. యాగకర్మస్థు విప్రుని సనపరాధి
వేదవిదుఁ ద్రుంపఁ డాధర్మవిదుఁడు రాముఁ

దహాహా ! నీ దగుబాహుళదార్ఢ్యంబు కలన
నణఁగె నుత్తమవిప్రత్వ మమరవైరి. 19

వ. తత్కారణంబున నీకు వినాశంబు వాటిల్లుట సిద్ధం బని
పల్కినఁ గుంభకర్ణువచనంబు లాదరించి ప్రహస్తుండు
రాక్షసులనెల్ల నిరీక్షించి యిట్లనియె. 20

సీ. సోమసుందరవింధ్యహిమనగేంద్రంబుల
బాహులఁ బెకలించి బంతులాడఁ
గలశౌర్యనిధి కుంభకర్ణుఁ డీతనిగాత్ర
మీక్షింపఁగా నోడి హిమగర్భుఁ
డక్షులెల్లను మూసి యక్షణంబున నిష్ట
మగువరం బిచ్చి పొమ్మనుచుఁ బల్కె
నితనిఁ జూడఁగ నోపరింద్రాదు లెదురించి
చివ్వరెయొనర్చుట చెప్ప నేల

తే. యిట్టిబలశాలి నీతివై నిట్లు దెల్పు
టంతకునకైన రామునకైన వెఱచి
కాదు సోదరజీవితకాంక్ష గదుర
బంధుశోకాసహిష్ణుతఁ బలికెఁ గాని. 21

వ. కావున నీమహాత్ముని బుద్ధి యంగీకరించి మీ రందఱు నేలి
కసన్నిధిం దెలుపవలయు ననినఁ బ్రహస్తపలుకులకు సమ్మ
తించి మయుండు రావణున కిట్లనియె. 22

ఉ. ఆర్య ! పులస్త్యవంశమణి
వర్యుడ వేదవిశారదుండవున్
ధైర్యవివేకశాలివి వ్ర
తాపరిశిష్టుఁడ విద్ధశౌర్యగాం
భీర్యధురంధరుండవు న
పేతకళంకుఁడ విట్టిసీ వయో
దార్యవినింద్యదుర్గుణస
మగ్రుఁడ వైతివి వార్ధకంబునన్. 23

తే. వృద్ధుఁడవు గాన నీకు వివేక ముండె
వయసు దిరిగినఁ బరలోకవాంఛచేఁ ది
రిపు నిష్టంబుఁ బూర్తంబుఁ దీర్థయాత్ర
స్నానమును దానము జపంబుఁ జలుపవలెను. 24

సీ. వచ్చునే యిపుడు జవ్వనము వెండియు నీకు
నేల యిత్తెఱఁగున బేల వైతి
వారాముసతి నేఁటి కపహరించితి దండ
కారణ్యవీథిఁ దత్కారణమున
హాతుఁ డయ్యో పూరించుఁ డగుఁగాక యిం కేట్టి
ఫలము నీకును నీకుఁ బలభుగీశ
యాదికాలంబున నడఁగు నధర్మంబు
ధర్మంబు వర్ధిల్లుఁ దరతరంబ

తే. దేవదేవుండు రఘురామదేవుఁ డగుచు
నఖిలలోకహితార్థ మై యవతరించె
నమ్మహాత్మున కపరాధ మాచరించి
లంకఁ జోకార్పఁగల పీవు పొంక ముడిగి. 25

వ. అని పలికి నంత విభీషణుండు రావణున కిట్లనియె. 26

ఉ. రాముఁడె విష్ణుఁడుగా హరుఁడు
రాముఁడె బ్రహ్మయు రాజసేంద్ర యా
రాముఁ డవక్రధైర్యుఁడు ప
రాక్రమధుర్యుఁడు యాగరక్షకై
యామునిఁ గాకపక్షధరుఁ
డై చని కూరబలాఢ్యఁ దాటకన్
జా మడఁగించె దీర్ఘతర
బాహుసుబాహుని ద్రుంచె ద్రెళ్ళఁగన్.

వ. అక్కాలంబున నీమర్మయుమఫలంబునకు మూలం బైన
మారీచుని సంహరింపం డయ్యె నమ్మహాత్మునిపరాక్ర
మంబు వాఁ డెఱుంగు నది నీచేతనుం గొంత గ వినంబ
డినయది యది యట్లుండె కొండియు నారఘుపుంగ
వుండు, 28

ఉ. ఆతపవాతబాధఁ బడి
యూఁకట నన్నహముం గ్రహించు న

గ్గారవముధర్మగేహిని న
కల్మషంగా నొనరించెఁ బాదకం
జాతరజోవిశేషమునఁ
జయ్యన నక్కమాలాట్టియుం బలా
రాతిసుసంగలబ్ధ మగు
పత్రిస్తరభావము వాసి సయ్యెడన్. 29

తే. మిహిరకులనందనుం డంత మిథిల కరిగి
తుంచి బిసకాండమునుబలె ఖండపరశు
చండకోదండదండంబు ఖండములుగఁ
జేసి భూపాలసుందరిఁ జేఁ బొగడ. 30

ఆ. ఆ స్వయంవరోత్సవాలోకనార్థి వై
యరిగి కాంచి తీవు సమ్మహోత్సుఁ
డమరమనుజవిస్మయాపాదిసౌందర్య
నిలయుఁ డగునొ కాఁడొ నిజము సెప్పుమ. 31

సీ. జానకీసహితుఁడై సాకేతనగరికి
నరుగుచుఁ గోత్రధరక్ష్మాంతనయునఁ
[illegible] రాజతాచల
తులితాంగుఁ బ్రళయాగ్నిదుర్నిరీక్షుఁ
గార్తవీర్యభుజావిఖండనపాండిత్య
స్కంధావలంబితశాతపరశు

ధృతచాపు నేకవింశతివారభూరమ
ణాంకురమర్దను యమదగ్నిసూను

తే. యుద్ధసన్నద్ధు భృగురాము నుగ్రధాము
వీరవరుఁ గాంచి రాముఁ డావిప్రవర్యు
బలము లన్నియు నిముఁ గని పలుకఁ దొణఁగ
నెద్ది కారణముగ వచ్చి తెలుపఁగఁ జెపుమ. 32

వ. అనినం బరశురామదేవుండు. 33

తే. విప్రుఁ డని పల్కితివి నన్ను వినుము నీగృ
హాంగణమునకు నన్ను భిక్షార్థి నగుచు
నరుగుదెంచినవాఁడనే ? యూజితీషు
దక్క నొరుచేతఁ గొందునే దాన మనిన. 34

తే. చండగతి రాఘవుండు కోదండకాండ
మెక్కిడి శరంబు సంధింప నుక్కడఁగి
భార్గవుఁడు వీతలజ్జుఁడై ప్రాణభీతి
నతని శరణంబుసొచ్చి యిట్లనుచుఁ బల్కె. 35

ఉ. దేవ! యజాండభాండములు
దీలఁగఁ జేయుచునుండు వీఱ్ఱలో
కావళి నెల్లఁ బ్రోవ మను
జాకృతిఁ బొల్చితి వట్లు గానిచో
భావభవారివి ల్విఱుమఁ
బ్రాజ్ఞుఁ డొరుండు ధరం గలండె ప

న్నాశ్రయము దీనపోష కరుణా
ర్ణవ! శరణాగతుని నెట్టుఁ బాపెదరు. ౩౬

వ. అని పలికినఁ గరుణాకరుండు దైనవాక్యంబు లాకర్ణించుచుం
విడిచి యశ్వత్థం బను మాను గట్టి చేసి యిట్లు
గూఢ్వవాహంబు వనమానంబున యుదితప్యాదయారవిందుం
డై యతనిం దీవించి మహీంద్రమహీధరంబునయం బనిలేదు
నిది యంతయు నే నెఱుంగుదు నిట్టియమానుషవిక్రము
శోభితుం డైనయారాముచేతను సిద్ధుడు సింధుసాగరాదిలం
కాపురనివాసిదనుజవీరులును జేయు నేయుంగల శూర
ముసకు సీత నొసంగి శరణంబు సొరుము శౌర్యధుర్యు
రక్షింపుము దుర్మార్గవర్తి వైనవాని సోదరు లైన వారు
ము రని పల్కిన రావణుండు గనలి విభీషణుం జూచి. ౩౭

స్రగ్ధర. ఓరీ! నాపాపుచే నీ పురుషనశనశ
ప్రోజ్జ్వలద్రత్నరాజ
గారారామాదిసంపత్కలితలలితభో
గంబులం గ్రొవ్వియున్ మ
ద్వైరిం భాషించుచున్ దుర్వచనరచన నా
... గుందించె దారా
పుత్రాద్యుల్లని; *న్నెర్పునఁ దలఁగు గుతి
ద్రోహి నీ వేల మ్మాకున్. ౩౮

---

* ని న్నేఁగుమ తలఁగు; నీ వేఁగుమ తొలఁగు—వా.ప్ర.

తే. సాధనంబు భుజించుచు నాదుశత్రు
పక్షభక్షవర్తి నైతివి పాపకర్మ
యధిపుకార్యంబు విడిచి పరార్థకార్య
ఘటకుఁ డగువానిజన్మంబు గాల్చు టురవు. 39

వ. అని యతనిపై ననుకంప లేశ తృప్పింపం జూచుసనుఁగుం
బున నారావణునియ్యంపుఁదొయ్యలి యైనమండోదరి
యిట్లనియె. 40

తే. ముదుసలితనంబు గదిరిన మునులకైన
మీటఁబోవు సునీతి వివేకసరణి
యనినచో, నెందులకొ వేఱ యరుగ నేల
యీపె దృష్టాంత మిందుల కిందునైరి. 41

క. ధర్మంబు లయాకరంబు న
ధర్మము జయకరము ననుచుఁ దగఁ బలుబుద్ధిన్
దుర్మతి వలికెడుఁగాని య
ధర్మాత్ము వహింపలేదు ధర యెల్లపుడున్. 42

తే. ధర్మ మెచట నుండుఁ దడయక యచ్చట
జయము గల్గు ధర్మసంగ్రహంబు
చెడఁ డధర్మరతుఁడు చెడుఁ దక్రిసంగతి
సార మడఁగు క్షీరపూర మట్లు. 43

ఉ. మానిజనాశ్రమంబులు గ్రి

మంబుగఁ బాడుగఁ జేసి దోరా

మానినులన్ హరించి గిరి
ఘుం తెలిసి బెట్టితి మర్త్యసీతిచే
మానవనాథులం బిలుకు
మార్చితి పేర్చినవిశ్రమంబునం
దానవనాథ యిూగతి న
ధర్మము చేసితి వెల్లవేళలన్. 44

మ. భవదానీతపతివ్రతాతిలకకుం
భచ్చిత్తసంక్షోభనం
భవశోకాగ్ని ధరాత్మజాజపమరు
త్ప్రాప్తిన్ దురాధర్షమై
భవదీయాన్వయసీరసాటవిపయిం
జాటిల్లి యేర్చున్ మనో
భవుఁ బాటించినధర్మదూరులకు సం
ప్రాప్తింపవే యాపదల్. 45

శా. మాయాభిక్షుఁడ వై హరించితివి రా
మప్రేయసిన్ రాముఁ డ
ప్పాయన్ * లేమిని దీన నేమి కలుగున్
జానొంద నీనెమ్మదిన్
మాయాకృత్యవిశారదుండ ననుచున్
మత్తిల్లె దాతాముస

* రామిడి టీ; తామిడి పై.—శాస్త్రి ప్రి.

న్మాయావార్ధికి నీదుమాయలు ధర
న్నాదేయకుల్యాలతలంల్. 46

సీ. అతనిమాయాంబుధి నబ్జగర్భాదులు
మునుఁగుచు నుందురు మోహావశత
పరవర్ణినీధనావర్తద్వయంబునఁ
బడి మును లైనను గడవలేరు
ప్రకృతితమోగుణబద్ధులై పరగుదు
దానవు లవ్వార్ధి దాఁటఁగలరె
రామానపాయిని యామహీసుత శివు
నర్ధాంగమున నుండు నార్యవోలె
తే. భర్తృదేవత గాన యప్పద్మనయన
వల్లభునిలోన చనుదెంచె నవిఁ దత్ప
రోజముఖిఁ దెచ్చి యూరక యున్నవాఁడె
యతనివంచనఁ దెలియుటే జైతి గాక. 47

సీ. బాహుబలాఢ్యు సుబాహుఁ ద్రుంచి మఖంబు
గావంగ జానకిఁ గావలేఁడె
పతిశాపహత యైనసతి నహల్యాదేవి
గావంగ జానకిఁ గావలేఁడె
ఖరవిరాధాదుల ఖండించి మునితతిఁ
గావంగ జానకిఁ గావలేఁడె

శబరికిఁ బతితాంతకబరికి గతు లిచ్చు
కావంగ జానకిఁ గావలేఁడె

తే. మారుఁడు హాటకగర్భుండు హరియు నతఁడ
బహుళమాయావి జనులకుఁ బ్రభుఁ డతండ
యువిద నతఁడు రక్షించియు యున్నవాఁడు
నీవు చెప్పుట మిథ్య యో నిర్జరారి. 48

వ. అని కొట్లుంటేని. 49

తే. మృత్యు వీలంకఁ జొరలేక మిడికి రాము
శరణు భజియింప నమ్మహాపురుషవరుఁడు
నిను సబాంధవముగఁ ద్రుంచుమనును పూని
దాని సీతగ నిర్మించె ననుజవర్య. 50

ఉ. రాముఁడు ధార్మికుం డనఘ
రాధుల సాధుల బాధసేయఁ డా
రామున కీ వొనర్చి తెప
రాధము నీడగు భూసురత్వముం
గాముకవృత్తిఁ బూని పర
కాంతలఁ జెందుటఁ బాడౌ; నయ్యెఁ బో
యీమహిఁ రామకార్యమును
మృత్యుకృత్యకార్యముఁ బ్రాణనాయకా! 51

క. మృత్యువు నిచటికిఁ దెచ్చితి
సత్యం బది సీత గాదు నని రామున కా

మృత్యువు మరల నొసఁగి కృత
కృత్యుఁడ నైతి బంధుజనుల నెల్ల మనుపుమా. 52

వ. అని తెలుపుచుండ దోడఁగిన వచనంబు లాకర్ణించి రామచంద్రుండు
మిక్కుటంబగు సంత సిచ్చెట. 53

తే. రామదేవుండు తమ్మునిరాకఁ గాంచి
యేమిటికి వచ్చితీ వమ్మకీజ డించి
యీమగువ నిన్నుఁ బరుసోక్తులాడె నోకొ-
కామినులపల్కులకు మేర గలదె చెపుమ. 54

క. తముఁ గినిసిన మన్నించిన
సమదృష్టిని మగనిఁ గవయుచానలు నైకుం
ఠమునం గైలాసంబున
నమరావతి నైనఁ గలుగ రవనిం గలదే. 55

తే. తెలివకు విధేయుఁ డగుచు వర్తించువాఁడు
పూరుషాధముఁ డతని సత్పురుషుఁ డోడి
కోరికలఁ దీర్పఁజుండు నిక్కువము ధాత్రి
పతివ యధికార మైన గేహము నశించు. 56

తే. లలన మగవానియందగ దెలియుదేల
ననుచు దుష్కరతర మగువని కైన
స్త్రీవిధేయతచే నేను, తెలఁగి దాన
ధర్మమున నీవు విచట విదర్శనంబు. 57

తోటకవృ. అని లక్ష్మణుఁ బల్కుచు నాయనతోఁ
జనుదేర నిజాశ్రిమశాలకుఁ జ
య్యన నేఁగి ధరాత్మజ యచ్చట లే
మి నలంఁడట పల్కె సుమిత్రిసుతుల్. 58

తే. పద్మమిత్రాభ కంటె ? యిప్పర్ణశాల
విన్ననై యున్న దయ్యలివేణి లేమి
మంజుభాషిణి సీత యమ్మహిషిఁ బాసి
యెలమి విరహానలంబు సహింపఁదరమె. 59

వ. అని వంచనావచనంబులం దమ్ముని మోహపఱుచుచు
నతండునుం దానును సీతాన్వేషణంబునం జని చని గౌత
మీసరిత్తీరంబున నిలిచి. 60

క. రావణుదుశ్చేష్టలు గో
దావరి యెఱిఁగింపదయ్యెఁ దా నిపుడు జగ
త్పావని యనుచుం బలుద
ర్పావిలమతి నగ్ర గణింప దయ్యెం గంటే. 61

తే. గౌతమీ నేఁడుమొదలు నిక్కంబు గాఁగఁ
బావనార్థంబుగా నీదుజీవనముల
స్నాత యగువాఁడు చండాలజాతిఁ బుట్టి
జగతి నస్పృశ్య యాత్మతేజంబుఁ దొఱఁగు. 62

చ. అని శపియింప గౌతమియు

నారఘునాథునినామకీర్తనం

జనితము విధ్రిహార్య మొుత
ద్రైనమహాఘములం దొలంచు న
జ్జనపతిఁ గంటి నెండియును
శాపభయం బికఁ నేల గల్గు నా
ఘనునకు నేఁ దనూజ ననుఁ
గాంచెఁ గారుణికత్వ మేర్పడ౯. 63

వ. అని చింతించి. 64

మ. నళినాస్యంబు మృణాళబాహులతలు
మీనద్వంద్వనేత్రంబు లు
జ్జ్వలహంసీగమనంబు చక్రకుచముల్
సత్ఫేనహాసంబు భ్రూం
గలసత్కుంతలముల్ దరంగవళులుం
గన్పట్ట నాగంగ త
జ్జలమధ్యంబుననుండి వచ్చె సురకాం
తావేష మేపారఁగ౯. 65

క. సనకాదిమానిమానస,
వనరుహకింజల్కపుంజవాసిత మగుదా
మునిచరణద్వంద్వము నా
ఘనచేతి నమస్కరించి గారూహాలతన్. 66

వ. ఇట్లని విన్నవించు. 67

౬౮. విదితద్వంద్వులు కందరాశ్రయులు సం
విద్భుక్త్యా లాబద్ధశా
ధ్యజటాభారులు నైన తాపసులు సము
ద్యన్నిష్ఠ వీరా గాంచిరే
నిజజన్మాంతరపుణ్య మెట్టిదరయన్ నీ
మూర్తిఁ గాంచెం దరు
త్రిజవల్లీతృణగుల్మసన్మృగఖగ
వ్రాతం బరణ్యస్థలిన్. 68

౬౯. అనితరలభ్యమైనభవ
దంఘ్రులఁ జూడ నొనర్చుభాగ్య మి
ప్ప్రాణులకు నబ్బె నీఘనులు
ము న్నొనరించినపుణ్య మెట్టిదో
యనఘు వసిత్రి తాపసఘ
నాశ్రయశోభిత యాట నివ్వనా
వని శివవిష్ణులోకముల
వైఖరి నొప్పు మహత్త్వసంపదన్. 69

౭౦. ఆశాప్రముఖపచ్చరణా
జ్ఞాతాంకిత మగునిజోటజపరిస్థలి నీ
కాతిథ్యము ఘటియించిరి
చేతోమోదమున మౌనిశేఖరు లెల్లన్. 70

ఆ. వనజసంభవాను లనిశంబు నీదర్శ
నంబుఁ గోరి యవసరంబుఁ గాతు
రట్టినీకుఁ బాకయజ్ఞంబు సేయుత
పస్వికాంత లెంతభాగ్యవతులొ. 71

తే. స్వామి భవదీయదర్శనస్పర్శనములు
గాంచి మునులు కృతార్థతాగరిమఁ గాంచి
రమ్మహాత్ములు మత్తీర మాశ్రయించి
నిలుచుటను భాగ్యవతి నేన నిక్కమంబు. 72

తే. రాముఁ డరుదెంచు మన్మందిరంబున భుజి
యించు నేఁ డని మునిసతు లించువేడ్కఁ
గందఖర్జూరవనసమాకందములును
దుగ్ధదధ్యాజ్యములును దెచ్చిరు ముదమున. 73

ఉ. భూమిభరంబు *డించు గురు
బుద్ధి సమస్తజగద్ధితార్థుడై
రాముఁడు దండకాటవికి
రాఁగలఁ డత్రి మత్తటంబునం
జేరి వసించు నాజని య
పేతకళంకతఁ బొల్చునంచు నే
వేమఱుఁ గొల్చుచుండ రఘు
వీర వసించితి వట్ల మత్తటిన్. 74

* తీర్చుటకు—వ్రా. ప్ర.

మ. హరిపాదోద్భవ గంగ యంచు నను స
త్యంతంబు మన్నించి యి
ప్పరమర్షు ల్వసియించి రిత్తటి భవ
త్పాదాబ్జకింజల్కపుం
జరజఃస్తోమపవిత్రితాంగ నగుట౯
సన్మౌనిసంఘంబుల౯
దురితోన్ముక్తులఁ జేయుదు౯ దరదమ
ద్దుర్వారవారాప్లుతి౯. 75

తే. ఇట్టిచో శాపహత లైన నిమ్మునీంద్రు
లహరహస్స్నాన మేగతి నాచరింతు
రనఘ సుస్నానహీనంబు లైనక్రియలు
భస్మవిన్యస్తహవ్యంబు పగిది గాదె. 76

వ. వేదశాస్త్రపురాణపారగులును, సర్వధర్మవిదులును, శాం
తులును, సోమయాజులును, ద్వాదశాహదీక్షితులును,
వాజపేయవ్రతపతులును, పౌండరీకయాజులును, వసంత
యాజులును, చాతుర్మాస్యయాజులును, నిత్యయాగపరు
లును, తపస్స్వాధ్యాయపరులును, జీర్ణపర్ణజలాహారు
లును నైనమునీంద్రులు నాయందు విరక్తులై రొం
డొకచోటికి కరిగిన దండకారణ్యవాసు అగురక్కసుల
నుక్కడంచి మునీంద్రులఁ బ్రోచుటకుం జేసినభవదీయ
ప్రతిజ్ఞావైఫల్యంబు సంభవించుఁ దత్ప్రతిజ్ఞాభంగభీత

నై సీకరణంబుఁ బొచ్చితి ముదియుచు. 77

ఆ. పురుషునింట సర్వభోగాఢ్య యయ్యును
గన్య పుట్టినిల్లు గాంక్షసేయు
నందు నల్పమైన నత్యధికంబుగఁ
గాంచుఁ దండ్రియింటికలిమి. 78

గీ. కన్య నలరించిరేనియుఁ గలిమి మొదలు
ప్రభితఁ గాంచిరేనియుఁ గులము వెలియు
జగతి బాలురఁ గన్యల స్థవిరుల నవ
మాన మొనరించిరేని సంపద దొలంగు. 79

చ. అననియు నాకసం బనలుఁ
దంబులు గంధవహుండు సర్వసం
భువననదీవిహంగపశు
దుష్టమృగావళియు న్నిజస్వభా
వవిధి వసించుఁ గాని నర
వారములో నుతఁ బల్కనేర్చు నే
యువిద నేను భాగ్యవతి
నౌట దివిని గని పల్కనేర్చితిన్. 80

క. కావున నిల్పుత్రి జననం
గావును కలహార్థిపిఠుఁ గాంచును నే భా
వావృత నగుటం జెప్పెద
మావాప్తిం గలఁగుచెలరో మనుమ మహాత్మా! 81

క. అని పల్కు నవసరంబున
వనరుహసంభవుఁడు త్రిదశవర్గము గొలువం
జనుదెంచి రామదేవుని
వినుతించుచుఁ బల్కె నిట్లు విస్ఫుటఫణితిన్. 82

గీ. అనఘ భవదంఘ్రిచిహ్నిత మగుటఁ జేసి
పావనం బయ్యె నీదండకావనంబు
తరువు లామరతరువులవారువు దోఁప
సమితసుమఫలసమితంబు లయ్యెఁ గంటె. 83

క. పూర్వాత్ములైరి మౌని
వ్రాలంబులు నీదుపాదవనజంబులు సం
ప్రీతిం గాంచి భజించుచు
నాతిథ్యముసేయఁ గాంచి రతులితభక్తిన్. 84

క. ఈవు వసియించుభాగ్యం
బీవనికిం గలిగెఁ గాక యిల్లీల యగునా
శ్రీవరునగరికి నైన మ
హావాసంబునకు నైన హరుపురి కైనన్. 85

ఉ. నీపదనీరజాతమున
నీవె సృజించితి పావనార్థ మి
ద్ధ్యావగ నీదుశాపహత
నైనఁ దదీయఘనప్రతీరను

స్థాపితదేవతాయతన
సంచయము నంతయు శావదగ్ధ మై
యేపటి లోకపావనత
యేగతిఁ గల్గు సరిల్లలామకున్. 86

వ. కావున గంగాశాపంబు మరలింపవలయునని ప్రార్థించినఁ
జతురాననుపల్కు లాకర్ణించి రఘువల్లభుండు. 87

తే. శబరి మద్భక్తురాలు సుస్నాన మాచ
రించు నొక్కహ్రదంబున నింతువేడ్కఁ
దజ్జలంబులతోడ నిత్యంబుఁ గలసి
గౌతమీగంగ శాపమోక్షంబుఁ గాంచు. 88

తే. ప్రార్థి శబరీహ్రదంబుసంపర్కలబ్ధి
నఖిలలోకైకపావని యగుచు గంగ
సానఁ దీరినరత్నంబుచంద మొందు
నింద కర్హమె మద్భక్తబృంద మొందు. 89

తే. పతితులకు శూద్రులకు బ్రహ్మబంధులకును
లేదు కర్మాధికారిత లేశమైన
యవిరతము దుష్టకర్మము లాచరించు
వాడబుఁడు బ్రహ్మబంధుఁడు పద్మగర్భ. 90

చ. కొలకులనీరఁ గ్రుంకు లిడి
సంజపము ల్సరల్ప మఠారజం

బలఁదినమూఁడ్కి శుద్ధతరుఁ
డయ్యెను మానవుఁ డన్వహంబు న
గ్గలముగఁ జేయుదుష్క్రియలఁ
గల్గదు నిష్కృతి యున్నభంగులం
దొలఁగుఁజుమీ కృతంబయిన
దోషము దా ననుతాపలబ్ధిచేన్. 91

వ. అని పల్కి నిజకోదండాగ్రంబుచే శబరీమాద్రిజలంబున నగ్గౌతమి నావాహించి శాపవిముక్తం గావించి పరమేష్ఠి ప్రముఖులం బనిచి రాఘవుండు. 92

చ. స్వరుధరలూనపక్షయుగు
శైలముచాడ్పునఁ బడిమూర్ఛచేఁ
ధరపయి రామనామజప
తత్పరతం బడియున్నపక్షిశే
ఖరు నరుణాత్మజున్ విశ్రుత
శౌర్యు జటాయువుఁ గాంచి వానిచే
ధరణిజవృత్తముం దనుజు
ధార్త్యముఁ దెల్లముగా నెఱుంగుచున్. 93

తే. అధిపసఖువిప్రదేవకార్యార్థి యగుచు
దురమునకు నేఁగి యమపురిఁ దొలఁగువాఁడు
పదముపదమున కధ్వరఫలముఁ గాంచు
వంశజుల నందఱను దివిఁ బనుచుఁ జేర్చు. 94

క. అని యతని సత్యసంధుం
డని తలఁచుచు నీయభీష్ట మడుగు మనుడు వాఁ
డును దేవ నిన్నుఁ గాంచితి
ఘనతర సుభాగ్య మింతకంటెం గలదే. 95

క. అని పలికి యమ్మహాత్మునిఁ
గనుఁగొనుచుం దనువుఁ దొఱఁగె ఖగపతి యంతన్
జనకునిగతిఁ గాంచుచు నా
యనఘున్ సురలోకమునకు ననిచెఁ బ్రాణిన్. 96

వ. అంత. 97

తే. యోజనద్వయదీర్ఘబాహుని నురస్థ
వదనగహ్వరు దానవవరుఁ గబంధుఁ
జదిపి నిజభక్తురాలగు శబరిచేత
పర్చఁ గైకొని యాపెఁ బూతాత్మఁ జేసి. 98

శా. కాంచెన్ రాఘవుఁ డిక్షుకాండరసనీ
కాశాంబుసంక్రాంతముం
జంచన్మందమరుత్ప్రహృష్టపథిక
స్వాంతంబుఁ బక్షోత్కరప్రో
దంచత్సారసబృందమత్తమధుప
ధ్వాంతధ్వనోదంతముం
బ్రాంచత్క్రౌంచబకాదినాదవిలస
త్పంపాసరఃప్రాంతముల్. 99

తే. అపుడు గౌతమిసుత మైనయంజనాత
నూజుఁ డనుపమతేజుఁ డనూనసీతి
మంతుఁ డచలితధృతి హనుమంతుఁ డంత
నమ్మహీకాంతుఁ గాంచి యిట్లని తలంచె. 100

మ. భసితోద్ధూళితకాయుఁ డంబుధరశుం
భస్మేచకాంగుండు పా
ణిసరోజాంచితచాపగోపవరుఁ డు
న్నిద్రాంబుజాతాక్షుఁ డు
ల్లసదాజానుభుజార్గళుండు సుమన
శ్శ్లాఘ్యాకృతిమావంతుఁ డీ
యనమస్థైర్యగుణాఢ్యుఁ డెవ్వఁడొ సము
ద్యద్భానుతేజుం డిలన్. 101

శా. సాక్షాన్మన్మథురీతిఁ బొల్చె నితఁ డ
క్షయ్యాకృతిన్ వారిజా
క్షుండో శశభృత్కళామకుటుఁడో
యంభోజసంభూతుఁడో
[illegible] నరమాత్రుఁడే యితఁడు లో
కేశుండు గాఁ గారయన్
సాక్షం బియ్యెడ యిమ్మహాపురుషు స
న్మోహంబునన్ జూచినన్. 102

క. ధైర్యంబున హిమగిరి గాం
భీర్యంబున నుదధి యుపమ పృథివి దలంపన్
స్థైర్యంబున సురగిరి సౌం
దర్యంబున నితఁడు కుసుమధన్వుఁడు జగతిన్. 103

సీ. ఇతనిమాయాంబుధిఁ జతురాననాదులు
తీరంబు చేరక తిరుగుచుండు
రితఁడు జగంబులకెల్ల జనిస్థితి
సంహారకర్త నిస్సంశయంబు
నిర్వికారుండును నిత్యుండు సత్యుండు
సర్వజ్ఞుఁడును నిరంజనుఁడు నితఁడు
సనకప్రముఖులైనమునులకు నీతని
పదదర్శనము దుర్లభంబు దలఁప
ఆ. నీతఁ డలిగెనేని హేమాద్రి తృణ మగు
నితనికరుణ గలుగుతృణము మేరు
వితఁడు పూజనీయుఁ డీతని సేవించి
కమలజాండమునకుఁ గర్త నగుడు. 104

క. ఇతఁ డన్యదివ్యదేవత
గతి నొప్పడు విష్ణురూపుఁ గనుఁగొంటిన్ న
న్నతి మత్పవగర్వ[illegible]మదా
[illegible] హిత మగు [illegible] దాంబర్వన్. 105

తే. అవి తలంచుచు ఫలపాణి యగుచు నాతఁ
డాత్మనామానుకీర్తనం బాచరించి
వెండ్రిక్క రామరఘునందనుపేర్లు నిలిచె
నంజలి ఘటించి వినయానతాంగుఁ డగుచు.   106

మహాస్రగ్ధర.
కసకాద్రీంద్రాభు నుద్యత్కనకమణిపరి
ష్కారు నాషాఢదండా
జినమౌంజీమేఖలారంజితు జితమదనుఁ
జిత్రభానుప్రకాశున్
ఘనశౌర్యుం దీర్ఘబాహార్గళు ననిలజవుం
గామరూపాభిరాము
హనుమంతుం గీర్తికాంతుం హరిపతిప్రభు న
ర్కాన్వవాయుండు గాంచెన్.   107

ఆ. అట్లు గాంచి యద్భుతాక్రాంతచిత్తుఁడై
యేమి గోరి వచ్చి తిట్టుఁగఁ జెపుము
ప్రాణసదృశుఁ డైన బంధునిగతిఁ గను
పట్టి దీవు మాకుఁ బ్లవగవర్య.   108

వ. భవత్సహాయంబు గల్గిన మహావాయుసహాయుండైన
ప్రళయాగ్నిభంగిం బొంగి రక్కసుల నుక్కడంతు మా
ర్గదర్శి యగుపురుషుం డొక్కరుండు లేమిఁ జింతించెడు
మద్భాగ్యానలంబునకు . మేరుమందరాంబరపృథివీసింధువు

లైనను నిలువఁజాలవు మద్భక్తుల ధేనువు వత్సంబులం
బోలె రక్షింపుదు నని పలికి నిజవృత్తాంతం బంతయు
వివరించిన విని సంతసిల్లి రఘునందనునకు వాయునంద
నుం డిట్లనియె. 109

సీ. వాలిసుగ్రీవు లన్వానరుల్ కేశాధి
పులు నన్నదమ్ములు గలరు బలులు
దారానిమిత్తమై వారల కుదయించె
వైరానుబంధం బవార్య మగుచు
నిల మహాత్ములకైన నింతులకతన వై
రము గల్గు నన మర్కటముల కరుదె
శక్రనందనుఁడు నిర్వక్రవిక్రమశోభి
వాలి మహైశ్వర్యశాలి యగుచు

తే. ననుజపత్ని రుమాకాంత నపహరించి
తారఁ గైకొని యచలితవైరకలనఁ
బ్రాణములఁ గొన నల్గినఁ బఱచె నతఁడ
ధర్మవర్తులకడ నుండఁ దగదు గాన. 110

తే. అంబుధిని మున్గుచున్నవా నుడుపంబుకరణి
ధ్వాంతబాధితునకు దివకర్త నుదితుఁడగు
రహి దరిద్రునకును ధనరాశిఁ బోలె
నీవు గల్గితి రవిపుత్త్రునియెడఁ గరుణ. 111

చ. జనకునియాజ్ఞ నివ్వనికి
సన్మతి రాఘవుఁ డేఁగుదెంచె న
య్యనఘుఁ డమేయశౌర్యనిధి
యార్తశరణ్యుఁ డు దుష్టశిక్షణం
బనువుగఁ జేయు సజ్జనుల
నందఱ మన్ను దయార్ద్రచిత్తుఁ డా
ఘను శరణంబు సొత్తు నను
గాచు నతం డని యెంచు నాతఁడున్. 112

వ. త్రిభువననాథుండును, ప్రతిజ్ఞార్థపాలకుండును నఖం
డకోదండపాండిత్యశౌర్యుండును నగునమ్మహాత్మునితోడ
సఖ్యంబు సంఘటింపు మని యాసుగ్రీవుండు పనిచిన
నేఁగుదెంచితి నిట మీఁద దేవరచిత్తం బని పల్కిన విని
రాఘవుండు సుగ్రీవుం దోడ్కొని రమ్మని కభయం
బొసంగితి నని యానతిచ్చిన నమ్మారుతియు నట్లు సుగ్రీ
వుం దోడితెచ్చుచు నుండె నాసమయంబున. 113

క. పరిఫుల్లహల్లకాంబుజ
మరందలహరీప్రమత్తమధుకరషండ
స్వరపూరం బగునంపా
సరోవరముఁ గాంచి రామజనపతి పల్కెన్. 114

తే. పాపసంతాపఘర్మనిర్వాపణాచ్ఛ
సలిలసంపరిపూర్ణమై సన్మునీంద్ర

చిత్తకమలంబు గానడేఁ జెలువు మెఱసెఁ
జూచితే దీని లక్ష్మణా చూడ్కి కెలర. 115

క. రంగత్తరంగసముదయ
సంగతచక్రాంగరేఖ చాలఁగ నొప్పన్
శృంగారార్థముగా నలి
లాంగన ధరియించుతారహారాళి యనన్. 116

వ. అని వెండియు. 117

మ. అనఘా లక్ష్మణ కంటె యొక్కొ బక మీ
యచ్ఛోదతీరంబునన్
మునిలీలం దప మాచరింపఁ దొడఁగెం
జో ధార్మికత్వంబునన్
విను మీక్షేత్రమహత్త్వవిశ్రుతిఁ జమీ
విజ్ఞానసంపత్తిసాం
పునఁ దీర్యక్కతియుం దపంబు సలుపుం
బూజ్యప్రభావంబునన్. 118

వ. అనిన లక్ష్మణుం డిట్లనియె. 119

తే. దీనిశీలంబు దెలియక దేవ యిట్లు
వాగడ నేఁటికి సురమునిసభాసురులను
యతులకైన నంతశ్శుద్ధి యెఱుకపడ కార్య
సంస్తుతించిన దోషంబు సంఘటించు. 120

తే. ఇచటఁ గొండొకదడ వున్న నెఱుఁగవచ్చు
ననఘ దీనిశీలం బనునంతలోన
ననిలు నప్పుడ కదసి మత్స్యపుల మ్రింగి
వెండియును ధ్యానముననరించుచుండఁ గాంచి. 121

క. సౌమిత్రిఁ బోగిదె రాఘవుఁ
డామెయి హనుమత్సమేతుఁ డై రవిజుఁడు న
ద్ధామగతి వచ్చి రాముని
శ్రీమత్పదములకుఁ బ్రణతి చేసి నుతించెన్. 122

వ. ఇంతఁ గుశలప్రశ్నంబు చేసి యమ్మహాత్ముం డిట్లనియె.

క. సుగ్రీవ నీదుశత్రు ను
దగ్రబలుఁ వాలిఁ దునిమి తారను రుమ న
వ్యగ్రమతి నొసఁగి కపిరా
జ్యాగ్రణిఁ గావింతు నిన్ను నళు కేల యిఁకన్. 124

వ. నీసాహాయ్యంబున నేను దశగ్రీవుని సంహరించెద నని యగ్నిసాక్షికంబుగా సఖ్యంబు చేసి యతనితోడన ఋశ్యమూకగిరీంద్రంబునకుం జని యందు వసియించి. 125

చ. హరివర నీవు పోయి కల
హంబొనరింపుము వాలితోడ నేఁ
దరువుమఱుంగున న్నిలిచి
తత్సమయంబున వాని ద్రుంచెదం

దురమున వానితో నెదురఁ
బోఁడను శక్తి దొలంగుఁజూచె హా
వ్వారికయునన్ మునీంద్రకృప
వానికి నట్టివరంబు గల్గుటన్. 126

వ. అని పల్కు-చుండె. 127

చ. అలరులకమ్మదండ యుఱు
జాతనికంధరఁ బ్రత్యభిజ్ఞకై
నిలిచి మహంబు సేయు మన
సెమ్మది నాతఁడు నట్ల వాలితో
బలుకక పోరఁగాఁ దొఁడఁగె
నాసమయంబున నప్పుహొత్కుఁడు
జ్వాలవిశిఖాహతిం దునిమె
శక్రతనూజుఁ బరాక్రమంబునన్. 128

తే. వాలి విక్రమశాలిని లీలఁ జదిపి
తారఁ దారాధిపాస్య నవ్వారిజాప్త
సూనునకును రుమాకాంతతో నొసంగి
మహితవానరరాజ్యసామ్రాజ్య మునఁగ. 129

క. రాముఁడు గిరిగుహ నుండఁగఁ
దామరపెలివట్టి ప్రేమఁ దారావరుఁడై
యామున రామునికార్యం
బేమఱి కామాంధుఁ డగుచు నింట వసించెన్. 130

క. ప్రమదలసన్నిధి నుండిన
సమయజ్ఞానంబు దొఱఁగు సకలజనులకుఁ
క్షమ నరిఁదు గొమ్మమెక మాఁట
యమరఁ బ్రమత్తత వహించుటది యద్భుతమే. 181

ఉ. ఆసమయంబునన్ రఘుకు
లాగ్రణివంపున లక్ష్మణుండు బా
ణాసనశాత బాణధరుఁ
డై విలయాంతకులీల నేఁగి య
వ్వానరరాజనందనుని
వాకిట నిల్చి *యమర్త్యరాడ్రిదృ
గ్భాసురుఁడై కఠోరగతిఁ
బల్కె బలీముఖు లెల్ల భీతిలన్. 182

ఉ. వాలికి భీతిఁ జెంద రఘు
వర్యుఁడు నిన్గృపఁ గాచె ముఖ్యు నా
వాలికిఁ దూపుచే నిపు డ
వారణ నిన్ బరిమార్పఁ గావఁగాఁ
జాలునె యంతకుం డయినఁ
జక్క నజాండవిభేదమైన యా
భీలమదీయసాయకము
భీతులఁ గ్రోఁతుల నొంపఁజాలదే. 183

---

* యమర్త్యశాద్రి — వ్రా. ప్ర.

తే. సత్యహీనుని నిన్నుఁ గావఁజాలు నెవ్వఁ
డనుచుఁ బ్రేరియాగ్నికైవడిఁ గినుకఁ బూనఁ
దార మొదలైన సుగ్రీవురాలిరుఁబోఁడు
లతనిఁ బతిమిఁ జేఁడిరి * యంచ. యంచ. 184

సీ. అప్పుడు సుగ్రీవుఁ డవ్వీరు వెంబడి
సకలశాఖామృగసమితి గొలువఁ
జనుదెంచి యారామజనపాలునకు మ్రొక్కి
యమ్మహామహునాజ్ఞ సవనికన్య
నన్వేషణముసేయ ననుపువో రాముఁ డ
త్యనుభాత్మజుకు నాళవాలు గాఁగఁ
దనయంగుళీయకం బనిలనందనుచేతి
కొసఁగిన నాగంచు నుగ్స్పహించి

తే. పర్వకాలమహాంబుధభంగిఁ బొంగి
సీయసుగ్రీవహాబలముస సగ మముద్ర
లంబుఁ గను మని పెరిగ దేహంబు వోదలఁ
బత్మజాండోపరిస్థకర్పరముఁ గడల. 185

గీ. అంతిరివిక్రముని నాకృతి నభినయించు
నట్లు పెరిగినయతనివిరూడ్యంతకాన్య
మైనరూపంబుపనఁ గాంచి వానరేంద్రు
లందఱును తత్తఱులైరి వందిరి. తబుధు. 186

వ. వెండియు నతండు ప్రాకృతకపిరూపధరుండై నిల్చి రామలక్ష్మణులకు నమస్కరించి యంగదప్లవంగప్రముఖ సేనాపరివృతుండై మాసమాత్రంబున మరలి వచ్చెద ననిచని నగగిరిగుహాప్రదేశంబుల సీత నన్వేషించుచు నతిదూరం బరిగి ఋక్షబిలంబు సొచ్చి యందుఁ గనక రత్నమందిరగోపురపరిపూర్ణం బైనపురంబుం గాంచి తన్మధ్యంబున మాయాబలసమన్విత యగునొక్కయో గినిం గాంచి నంత నక్కపు లిప్పురం బెవ్వరి దని యడి గిన నది యిట్లనియె. 187

క. ఈపుర మింద్రునియది నన్
గాపుంచె నతండు దీనిఁ గడచినవారిన్
శాపాహతులుగఁ జేయుదు
నేపనికిని వచ్చినార లెవ్వరు మీరల్. 188

క. అనవుడు సీతాన్వేషణ
మొనరింపఁగ వచ్చినార మోభామిని రా
మునిబంటుల మన నరయో
గినియును రామునిఁ దలంచి [illegible] దగన్. 189

చ. ఫలకుసుమాభినమ్రితరు
పంక్తులఁ [illegible]
కిలకులచంచరీకశుక
కేకిక [illegible]

త్మలవలదీప్తి కాళతప
మంజసతం బోలుపారుదాని న
జ్జలజదళాక్షియాజ్ఞ నొక
సద్వనవాటికఁ జొచ్చి రాకపుల్. 140

ఉ. తేనియు గ్రోలి సోలి యటఁ
దియ్యనిపంటల మెక్కి తేటని
రాని సుఖోన్నతిం జెలఁగి
యాఁకలియుం దృషయుం ద్యజించి యు
ద్యానిని వెల్వరింపఁగఁ గ్రి
మంబున నగ్గుహ నిర్గమించి యం
భోనిధితీర ధారుణికిఁ
బోయి వసించి కపీంద్రు లందఱుగా. 141

క. తమలోఁ బలుకుచునుండెడు
సమయంబున నచటఁ దిరుగుసంపాతి యనం
గా మనఁ రైనపక్షి సీతా
విమతేక్షణ లంక నున్న విధ మెఱిఁగించెన్. 143

క. ఎఱిఁగించిన విని వా రం
దఱు నీసాగరము దాఁట దక్షుం డెవ్వం
డెఱిఁగింపుఁ డనిన నంగదుఁ
డఱసేయక తెలుపఁడొకఁగా నాత్మజవంబుల్. 148

ఆ. నవతియోజనములు జవగతి లంఘింతు
వటలుబలిమిఁ గలిమి వారిరాశి
యంత విశ్రమించి యవతల నిన్నూఱు
యోజనములు గడతు నోజ మెఱసి. 144

వ. అని పలికిన జాంబవంతుం డిట్లనిరి. 145

తే. అమరగిరికిఁ బ్రదక్షిణం బాచరించు
నాఁడు తద్గిరిశిఖరంబు నాఁటుకొనియె
తాదితం బయి నాజానుతలమునందు
ఖంజతావాప్తి యయ్యెఁ దత్కారణమున. 146

వ. అయినను శతయోజనంబులు లంఘింప నోపుదు మరలి
వచ్చుట సందియం బని పలికిన హనుమంతుం డిట్లనియె.

తే. సప్తజలధులు దాఁటి యత్నము వచ్చు
నట్టిజంఘాలుఁడను లంక యనఁగ నెంత
యవనిసుతఁ జూచి వేవేగ యరుగుదెంతు
మఱి త్రికూటాచలం బైనఁ బెఱికి తెత్తు. 148

వ. అని లంకాభిముఖుం డై

క. అనిలజుఁ డనిలగతి నరిగి యంబుధిమధ్యం
బున ఛాయాగ్రాహిణిఁ ద్రుంచి
జననిఁ సురసాఖ్య గెలిచి చనియెం బెలుచన్. 149

వ. మైనాకగిరీంద్రంబును మన్నించి కడచి చని లంకాప్రాం

తంబుం జేరి తద్ద్వారపాలిక యగులంకిణి వారించిన దాని
కి ట్లనియె. 150

తే. అల్పబలు వానరుని నేల యడ్డపెట్టె
దేను గనుఁగొన్న యంతన యిప్పురంబు
గాలిపోవునొ వనమెల్ల గాసియగునొ
మడయుదురొ దైత్యు లక్షకుమారముఖులు. 151

చ. అని పలుకంగ రక్కసియు
నయ్యనిలాత్మజుఁ డక్కుఁ జూచి యొ
య్యనఘుఁ డలంతి యయ్యును భ
యంకరశక్తులు పల్కెఁ డీ సురల్
వనిచిరొ వీని రాఘవుఁడు
వంచెనొ కాకల నందికేశుఁ డీ
నున శపియింప నిన్నగరి
సొంపు *దహింపఁగఁ జేరుకొనుఁడో. 152

క. పలుకులచేఁ దెలియఁగ నగు
కులమును దేజంబు బలము గుణమును ధీమం
తులు వీనిపలుకు నూడఁగఁ
జాలుపఱు నీలంక వీనిభుజశక్తి మెయిన్. 153

తే. వీఁడు సామాన్యకపుండు గాఁ డటంచు
కాలమున దైవ సాలఁ జాకాలమునన

* దహింపఁగ ; జరింపఁగ—పా. ౧.

టంగణగన్క సీఁ బగిమార్చి లంక సాధ్చి
యుండు సీతామహాదేవి సరయుఁడాణఁగ. 154

ఉ. వేదనినాదితంబు లగు
విప్రగృహంబుల గోపురంబులన్
వేదుల రచ్చకొట్టముల
వీథుల రాజగృహంబులందుఁ బ్రా
సాదతలంబులం దివిజ
సద్మములన్ వనసీమలందుఁ గ్రి
వ్యాదని కేతనంబులను
నారయుచుం జని యాతఁ డొక్కచోన్.

చ. దివిజవిరోధి జానకిని
దెచ్చుట యాదిగ దుర్నిమిత్తముం
గని సిను నేఁట రేపటని
లంక వినాశము నొందు శక్రినం
భవు సని గెల్చి రాఘవుఁడు
భానుతనూభవు నేలి భూమిసం
భవ వెదకం గపీశ్వరులఁ
బంపినవాఁడు సహస్రసంఖ్యలన్. 156

ఉ. వారలలోనఁ జేరుకల
వాఁ డతురాచలసన్నిభాంగుఁ డా

మారుతనందనుండు హను
మంతుఁడు వారిధి దాఁటి యప్పుర
ద్వారముఁ గాచుదానవి న
వారితశక్తి వధించి సీతఁ దా
నారయు సంచుఁ జారజను
శ్లాఘఁ గొనన్ విని సంతసిల్లుచున్. 157

తే. అనిలజుఁడు దానవేంద్రునియంతిపురము
ప్రాంతఁ జెలువొందు నొక్కవనాంతరమున
క్షితితనూభవఁ గని నమస్కృతి యొనర్చి
ముద్రిక యొసంగి విశ్వాసముదయి దవర. 158

వ. నిజవృత్తం బెల్ల నెఱింగించి నమ్మంబల్కి మదాగమనంబు
రాక్షసులకు నెఱుక గావించెద నని యప్పుడు. 159

ఉ. పావని యావనిం జెఱిచి
పాఱఁగఁ ద్రైచి తదీయపాలురం
జేవడఁ ద్రుంచి గర్జనము
సేయునెడన్ దారశేషదానవుల్
రావణుసమ్ముఖంబునఁ ది
రంబుగఁ జెప్పిన నాతఁ డుల్కి యు
ద్భావిలచిత్తుఁడై పనిచె
శక్రకుమారు నుదగ్రు మారుపై. 160

తే. లంకలోఁ గల్గునట్టి బలంబునందు
నాలుగవపాలు గొల్వ నప్పాలనుండు
చక్కటికిఁ జేరఁ దోరణ స్తంభపాతులు
గీటకముఁబలె నద్దైత్యు గీటడంచె. 161

తే. ఇట్లు సబలంబుగా వానియేపడంపఁ
గికవల్లభుపైఁ జాలఁ గినుక వొడమి
తనతనూభవు నింద్రజిద్దనుజుఁ బనిచె
నతనిఁ బట్టంగ రావణుం డుగ్రుఁడంబ. 162

సీ. మేఘనాదుండు సమీరనందనుఁ గాంచి
యుగ్రుఁడై సాహసాస్త్రక వీక్షరుండై
బ్రికయాగ్ని కైవడి భాసిల్లుచున్నవాఁ
డని యనేకాస్త్రంబు లడరఁజేయ
నవియు భాస్కరునిపైఁ గవియుమేఘౌఘక
ణంబులగతి విఫలంబు లైన
నలిగి పద్మజబాణ మడరింప నిజతంత్రు
బద్ధమ్ముగొందఁబింబువగిది దానఁ

తే. గట్టువడి వీతభీతుఁడై కపివరుండు
దానవులు చేర రావణాస్థాని కరిగె
తుఁ దుదాంతకసంభవు నతనిఁ గాంచి
[illegible] ంభక్కుచుచు. 163

తే. ఈనిశావేళ లంకను నేఁగుదెంచి
తేమిగారణమున నిన్ను నెవ్వఁ డనిపెఁ
దన్న_దుండవు వానర దండనంబు
సేయఁదగుఁగాక నినుఁ గృపసేయ నగునె. 164

వ. అనిన. 165

మ. నిను వాలంబునఁ గట్టి నీరధుల ని
ష్ఠిద్రిస్థితిం ద్రిప్పి యుం
చినశాత్రిత్మజు నొక్క_బాణమున సు
స్థిమోన్నతిం బిట్టు గూ
ల్చిన యారామునిబంట వాయుజుఁడ నే
సీత న్విలోకించితిం
హనుమంతుం డనువాఁడ నీసుతుని గ
ర్వాంధుఁ జెనం దుంచితిం. 166

ఉ. హైహయవంశసంజనితుఁ
డర్జునుఁ డాజి జయించె నిన్నుఁ ద
ద్బాహుసహస్రముం దునిమె
భార్గవరాముఁడు దద్భుజాబలో
త్సాహముఁ గుంచె రాఘవుఁడు
దాదృశవిక్రమశాలితో దురన్
సాహసవృత్తి విక్రమము
సల్పెద వెవ్వఁడు గాచు నిన్నుఁ గా. 167

ఉ. జీవిత మిష్టమేనియును
శ్రీరఘురాముని వే భజింపు మే
యీవిధి బుద్ధిదెల్పుటకు
హీనబలుం డగుమేఘనాదుచేఁ
జావఁ దొలంగి పట్టువడి
చేరితి నాదగుపాణిఘట్టనన్
దేవగిరిం బగుల్తు నిఁక
దేవవిరోధులు నాకు నడ్డమే. 168

తే. లంక నిశ్శంక నీయచలంబులోన
నెటులఁ రామునిసన్నిధిఁ బెట్టువాఁడ
నోరి రావణ శల్యాయకోరుహతుల
నీవు పరిశుద్ధిఁ జెందెద విది నిజంబు. 169

చ. అనవుడు దానవాగ్రణి య
హంకరణంబున నీనిఁ బట్టి వే
తునుముఁ దనన్ విభీషణుఁడు
దూతలు వధ్యులు గా రటంచు నే
ర్పున [illegible] నాల్గవగ
[illegible] శిరోటులగా
[illegible]
[illegible]. 170

తే. దానవులు చేలములు చుట్టి వాలకెందుఁ
వాల మభివృద్ధిఁ బొంది యావాలిలగకి
నలరె ముప్పదియోజనంబులపొడవునఁ
వరుసఁ బదియోజనంబులవలముఁ గల్గి. 171

క. ఆలంకాపురిఁ గల్గిన
చేలము లన్నియును శేలిచేఁ దదుపుచుఁ ద
ద్వాలమునఁ జుట్టి వహ్ని
జ్వాలానంయోజనంబు సల్పిరి దనుజుల్. 172

ఉ. అంశుకము ల్హరించి వరిభ
యావద పౌరులకుం ఘటింపుచుం
బాంశుశరీరుఁడై తనదు
బంధము లన్నియుఁ ద్రెవ్వఁజేసి యా
వ్వింశతిబాహుపోలు కపి
వీరుఁడు కాల్చెఁదొడంగెఁ బూర్ణకీ
శాంశునిలీల వాలమున
శాఖి చల్లఁదనంబుఁ గూర్చఁగన్. 173

చ. సలలితరామపాదజల
జాతము లాత్మఁ దలంచుపాంటె స
చ్ఛలియుని కగ్ని చల్లనయి
భాసిలె శీతలచందనక్రియం

చెలువుగ రామనామసుధ
చేకొని త్రావఁడువానికిఁ హాలా
హలవిలయాగ్నిమృత్యువడ
నామృతుఁడైనను భీతి గల్గునే. 174

సీ. హనుమంతుఁ డీగతి నాలంక యంతయు
హవ్యవాహార్పణం బాచరింపఁ
బౌరజనంబు లాబాలవృద్ధాతుర
సహితులై పురబహిఃస్థలి వసించి
కట్టినపుట్ట మొక్కటి దక్క నిఖిలముఁ
గాలమయ్యె ననుచు దుఃఖించువారు
గ్రొవ్విన పోకార్చ నిక్కఁటంతి యిట్టివి యని
నెట్టన శాపములు దిట్టువారు

తే. నగ్నికిని రామదేవున కనిలజునకు
మొనసి చేదోయి మొగిడించి మ్రొక్కువారు
నైరి యారాత్రి శివరాత్రియపఁబమున న
ఖర్వజాగరణక్రియ గదురఁజేయ. 175

తే. హరుఁడు పురములుబోలె నవ్వాడ దహించి
కదలి వాలాగ్నిఁ జల్లార్చి కపివరుండు
మహిసుతాదత్తమగుశిరోమణి గ్రహించి
యుదధి లంఘించె హరివీరు లెదురుకొనఁగ. 176

క. వనచరులకు సుగ్రీవుని
వనిఁ జూఱయొసంగి భక్తవత్సలుఁ డగురా
మునిసన్నిధికిం జని కం
టిని సీత నటంచుఁ బల్కె డెందం బలరన్. 177

తే. అట్లు చేసినయుపకృతి కాత్మ మెచ్చి
కపివరుని రామచంద్రుండు కౌఁగిలించి
యాజలధిమధ్యమున శతయోజనంబు
లనఘ యేగతి దాఁటితి వనుచు నతఁడు. 178

తే. రామ నీనామ మొకపరి రహిఁ జపించి
జాల్ములైనను భవవార్ధి సంతరింప
భద్రభవదంగుళీయకముద్రికలిమి
యంబునిధి దాఁటి గడచుట యద్భుతంబె. 179

క. అని నిజవృత్తాంతంబును
వనధిగభీరతయు లంకవైభవముం జ
య్యన విన్నవించుటయు న
య్యనఘుఁడు లంకపయిఁ జనఁగ నత్యుత్సుకుఁడై. 180

తే. అంగదుని నెక్కి లక్ష్మణుం డరుగుదేర
తాను మారుతిపై నెక్కి తరతరంబ
సకలవానరయూథపసమితి గొలువ
నరిగి మలయాద్రియును సహ్యగిరియుఁ గడచి. 181

మహాస్రగ్ధర.

కనియెం భూపాలుఁ డంతన్
ఘనతరముదితాఖండకూలంకషాలిం
గనమాద్యద్భంగబాహా
ర్గళదళితలసత్కాంకణోన్నిద్రముద్రిన్
స్వనితాంతస్వనలీలా
శమితపృథుదిశాసామజాతోద్రినిద్రిన్
జనతావజ్ఞాతిదక్షా
సమదినమణిరుక్సాంద్రభద్రున్ సముద్రున్.

తే. ఆసముద్రవేలాతటం బధివసించె
వానరబలంబు రెండవవార్ధివోలె
రాజధర్మక్రమంబుఁ బురస్కరించి
యుదధిఁ బ్రార్థించె నపుడు రఘూద్వహుండు. 183

ఉ. రంగదభంగభంగరవ
రాజితమై చెలరేఁగి నింగికిం
బొంగుచునుండెఁ గాని రఘు
పుంగవునిన్ గణియింప దయ్యె న
త్యంగలివార్ధి యట్లు పృథి
విన్ సుజనున్ హసియించుచున్ నిజా
మంగళవైభవంబె పలు
మారును జూపు జడాత్ముఁ డుద్ధతిన్. 184

తే. అంత రఘుపతి క్రోధరక్తాంతనయనుఁ
డగుచు వారిధియాలేప మడఁచఁ దలఁచి
శరము సంధించునాలోన శరధి తద్భ
యాగ్రమున మూర్తియగుచు సంటికొనుచు. 185

క. శరణము వేఁడిన శరధిం
గరుణించి తదీయవచనగౌరవమున న
య్యురుభూజము గిరులఁ దరులన్
స్థిరసేతునిబంధనంబు సేయించె వెసన్. 186

ఉ. ఆవిభుఁ డాశ్రితావనము
నైన గుణంబున నైన గంబుధిం
దా వెసఁ గట్టి వానరుల
దాఁటఁగఁ జేయు నలంతి యయ్యె ను
ర్విపతి లోకరక్షణము
సేయుటకై తనుధారి బ్రహ్మహ
త్యావినివారణార్థమున
నై వనధిం ఘటించెఁ సేతువున్. 187

తే. అధికబలుఁ డైన దుర్బలుఁ డైన ధనికుఁ
డైన నిర్ధనుఁ డైన భాగ్యంబు కలిమి
సేతు వారసి చూచి వీక్షించెనేని
[illegible] 188

క. సేతువు శ్రీశైలము శ్రీ
త్ర్యగ్ని శిలాచలంబుఁ గాశీశ్వరు సం
ప్రీతిన్ సందర్శించిన
పూతమతికి వాంఛితార్థములు సిద్ధించున్. 189

తే. అన్నఁ దొలఁగి విభీషణుం డన్నకెందు
శరణము భజించె నాలోన శరధి దాఁటి
యతిరసమధీరుఁడై సువేలాద్రి యెక్కి
లంక వీక్షించె వీతకళంకుఁ *డతఁడు. 190

వ. రావణుండును నౌకట్రమహోత్సవశాఖల నారోహించి
వానరవాహినిం గాంచి రామదేవుని గుఱుతుగా నెఱుం
గం దలంచి శుకసారణు లనుచారణులం బనిచిన వారలు
సేనాసాగరంబుం బ్రవేశించి యరసి వచ్చి యి ట్లనిరి. 191

సీ. అచ్ఛభల్లాధిపుఁ డగుజాంబవంతుండు
నీల మైందుఁడు పూర్వ మొగి నిలుచు
ననిలపుత్రాంగదు లంచిత్రికంబున్నెడ
సేదిక్కులలు నిలిచి కొలుతు
రినుజుండు సౌమిత్రియును సంజతి కుదిరించి
ప్రాఙ్ఞుఁ గార్యము విన్నపంబునేయు
నంశుకసంధానితాయుధుఁడై చెవిడుండు
వసువిభీషణుండు వంతనము చాలునే

తే. కూటమున మృగకృత్తిపైఁ గూరుచున్న
యసితవర్ణుఁ డాజానుబాహార్గళుండు
రాముఁ డతఁడు రాక్షసరాజవర్య
వాహినిపై నిర్వదేసెండ్లవయసువాఁడు. 192

క. ఘోరాకారులు వానర
వీరులు గోటానకోట్లు చుట్టుం గొలువన్
మేరుధరాధరధీరుం
డా రాముఁడు నిన్ను గెలువ నరుదెంచె వెసన్. 193

వ. ఇందులకుఁ బ్రతివిధానం బాచరింపు మని తెల్పునవస
రంబున. 194

తే. ఆ సువేలాద్రిపై నుండి యర్కసూనుఁ
డెగసి వచ్చి రావణునిపై గల్గి విఱిచి
ముష్టిఘాతాహతుల నొంచి మురువడంచి
చనియె వెండియు రామునిసన్నిధికిని. 195

వ. ఆసమయంబున రావణుండు పురప్రాకారరక్షణార్థంబునే
క దైత్యదానవవీరుల నియోగించి తాను ననేకాక్షౌహిణీ
మూలబలసమేతంబుగా యుద్ధంబునకు నిర్గమించె నద్దా
నవుల నెదుర్కొని వానరవీరు లత్యంతదారుణం బైనర
ణంబు సేయందొడంగి రందు దశగ్రీవు రాఘవుండును,
మేఘనాదుని లక్ష్మణుండును, ప్రహస్తుని సుగ్రీవుండును,
మహాకాయుని జాంబవంతుండును, నతికాయుని శరభుం

డును, మఱియు ననేకు లనేకులతోఁ దొడరి ద్వంద్వ
యుద్ధం బొనరింప నంత రామబాణాహతిచేతం జై భిన్నశ
రాసనుండును, నిహతారంభుండును నై రావణుండు
మరలి లంకకుం బఱచె జనకునిపలాయనంబుఁ గాంచి
మేఘనాదుం డత్యంతక్రోధంబునం గపిబలంబుల నెల్ల
నమయించి సౌమిత్రియుం దానును బోరొనరించుచు
నుండె నంత. 196

ఉ. ఆయుధధైర్యధుర్యనిశి
తాశుగవేగము నైపలేక నై
మాయనవీథి నిల్చి కపి
నాథుల గీటణఁగించి మించి య
చ్ఛాయకుఁ జేరి రాఘవుల
ఘోరశరావళి నాత్మమాయలం
బాయఁగఁ జేసి గూఢరఫణి
పాశనిబద్ధులఁ జేసె వారలన్. 197

ఉ. ఆసటి రాములక్ష్మణుల
నిద్దఱి గాసి యొనర్చి లంకకున్
దానవనందనుం డరిగి
తద్విజయప్రద మైనహోమముం
బూని యొనర్ప నంత రఘు
పుంగవు లున్న తెఱంగుఁ గాంచి య

ణ్యాసరు లెల్లఁ జింతిలఁగ
వారలశాతి శద్భుతంబుగన్. 198

తే. నారదుఁడు వచ్చి యారఘువీరుతోడ
స్వామి నీవాహనం బైన పైన తేయుఁ
దలఁపు మన నట్లు తలఁచినఁ దార్క్ష్యుఁ డరుగు
దెంచి పన్నగబంధముల్ దీలుపతిచె. 199

క. అవినతాసుతుఁ డహిబం
ధావళి వో మీఁటి పైన నారాకామరుల్
పావనిచే సంజీవితు
లై వెలసినకపులు గొలువ నలరిరి గడిమిన్. 200

శా. అంతన్ వేలిమి దీర్చి రావణి కరాం
గారూఢుఁ డై వచ్చి దు
ర్దాంతానంతబలాఢ్యు లక్ష్మణు నము
ద్యల్లోల్గ్రీధుఁ డై తాఁకి క
ల్పాంతాగ్నిస్ఫుటసాయకవ్రతతు లే
తన్ వాని జొరించి వి
క్రాంతిం [illegible] వాజులన్ శకలము
[illegible] సౌమిత్రియున్. 201

[illegible] డై [illegible] మరిగి
[illegible] దంపతిల

సమర మొనరించె దాను లక్ష్మణుఁడు నరుఁడు
వృత్రవాసవు లని సేయువిధము దోఁప. 202

(వ. ఆ రౌనరింపం దొడంగి రంత.) 203

మ. శరసంధానము మాత్రఁ ణంబు యుగప
త్సంప్రాప్తిఁ జెన్నొంద నా
హరిశౌర్యంబు సుమిత్రపట్టి యని నే
ర్పుం గాంచి యుమాధవబ్రహ్మహో
శరవేగంబు సుపర్వసంతతికి ర
క్షఃశ్రేణికిం గల్గ దీ
యురుతేజం గెలువంగఁబోల దని తా
నూహించి వాఁ డత్తఱిన్. 204

క. సురవరులు నసురయోధులు
హరివీరులు గనఁగ రాఘవానుజు నెమ్మై
శరవృష్టిఁ ముంచిన న
య్యురుభుజుఁ డబ్జశరము వింట యోజించి వెసన్. 205

తే. అనఘుఁ డీరాముఁడు పరాత్ముఁ డయ్యెనేని
యవని మాతల్లి తా సాధ్వి యయ్యెనేని
దశరథున కేను సుతుఁడ నై తగుదునేని
మ్రిహీణసాయక మీదైత్యుఁ దునుముఁగాక. 206

చ. అని తెగ వాపఁ దత్ప్రదర
మాదనుజుం దెగటార్చి పేర్చి నా

ఘనువలయిఁ బుష్పవర్ష మతి
గాఢముగా గురియించి దేవతల్
వినుతి రొనర్చి రంతఁ గపి
వీరులు నృత్యము సల్ప మేఘనా
దునినిధనంబు దానవులు
దోడన తెల్పిరి దైత్యభర్తకున్. 207

ఆ. అతఁడు క్రోధదీప్తుఁడై కుంభకర్ణునిఁ
బనిచె రాముతోడ బని యొనర్ప
సమ్మహోన్నతాంగుఁ డప్పరవరణంబు
గడవ దాఁటుమాడ్కిఁ గదలి చనియె. 208

శా. అరక్షోవరు ఘోరకాయము ప్లవం
గానీక మ్మీక్షించి యు
త్కృష్టగ్రావము మందరంబొ యిటు
లిమ్మేఁ దాల్చి శిలావళిన్
సారోదారత నొంప వచ్చె నని దు
స్తారవ్యథం గుందు దు
ర్వారాహంకృతి వానిమీఁదఁ దరులుం
గ్రావంబులుం వైచినన్. 209

చ. వనచరహస్తముక్త తరు
శాఖములుం ధరణీధరంబులుం

వేనువులసై పడంగుజల
బిందులచందము నొంది వందెన
ద్దనుజనురంబుఁ దాఁకి యట
తత్కపివీరుల మ్రింగఁజొచ్చి వాఁ
డనువుగ నిత్తుఖండములు
వాలి మెసంగుగజేంద్రుకై వడిన్. 210

తే. వాలికుఁడు వాలముల మీనసమితిఁబోలె
హస్తములఁ బట్టి వదనగుహాంతరమునఁ
జొనుప సద్దైత్యునాసికాశ్రుతిబిలముల
వెడలి వచ్చిరి గొందఱు ప్లవచరులు. 211

క. సుగ్రీవముక్త భూమిరు
హాగ్రనిపాతజర్జరాంగుం డై వాఁ
డుగ్రత గదఁ గొని వైచెన్
సుగ్రీవుఁడు మూర్ఛచే వసుంధర వ్రాలన్. 212

క. ఇనజునిఁ దనభుజమున నిడి
కొని దైత్యుం డరిగె లంకకుం జెచ్చెర న
వ్వనచరపతిచందముఁ గని
హనుమత్ప్రముఖులు గలంక నందుచుఁ దమలోన్. 213

[illegible] కడాను నుకము
[illegible] న్వానాదాన మానశాలి యా

యునడఁ డవజ్ఞ గాఁగ మది
నెంచును దాన కడంగి దానవుం
డునుమఁగలం డవార్యబల
ధుర్యుఁడు ధైర్యధురంధరుం డితం
డని తలపోసి రంత నమ
రారియుఁ గ్రుక్కన నేఁగ నీటికిన్. 114

తే. అపుడు పౌరులు గంధసారాంబువులును
మందమకరందబిందునిష్యందికుసుమ
దామములు గుంభకర్ణుపైఁ దోఁచు నిలిచి
రతనివిజయంబునకు హార్దిశాంత్యు లగుచు. 115

సీ. శీతలహిమజలసేచనక్రియ మూర్ఛఁ
దెలిసి శాఖామృగాధీశ్వరుండు
కరదంతములఁ గుంభకర్ణుకర్ణంబులు
ఘ్రాణంబు ఛేదించి గగనవీథిఁ
జనియె సద్యానవుంజమను లజ్జితుం డయి
క్రమ్మఱ నరుదెంచి కపులఁ గలిసి
నిజకర్ణనాసాప్రనిర్ఝరధారలు
జాఁడి మత్తగజంబురహిఁ దిరుగుచు
తే. నట విభీషణుఁ గాంచి రోయన్న తొలఁగు
మనుచు వంశక్షయమునకు నీవ కారణంబ

వసఘునే నిజశోణితం బానుకతన
నొరుల నాత్మీయుల నెఱుంగ కున్నవాఁడ. 216

తే. అనుచుఁ బల్కి విభీషణుం డట్లు తొలఁగ
నంత నద్దైత్యుపై రాముఁ డంపవాన
గురిసె శైలంబుపై వానగురియులీల
నది యతనిమేన రోమంబులట్ల యమరె. 217

మ. కదనం బీగతిఁ జెల్ల రాఘవుఁడు దో
ర్గర్వం బఖర్వంబుగా
గడు సారించుచు నేఁగుదేరఁ గని యా
క్రవ్యాదుచేదోయియుం
బదయుగ్మంబును గంఠమున్ నఱికె శుం
భద్బాణధారాహతిం
ద్రిదశుల్ విస్మితచిత్తులై నిలిచి సం
ప్రీతిం బ్రశంసింపఁగన్. 218

ఆ. ఇట్లు కుంభకర్ణుఁ డీల్గిన హతశేష
బలములోడఁ దాన బవరమునకుఁ
జనియె నాపదబ్ధి మునిఁగియు ధైర్యంబు
కలిమికలిమిఁ బంక్తికంధరుండు. 219

[illegible]విలసితము.
రథులును గి[illegible] పత్తులరవిరుల్
[illegible]

ఖరపరశువులును *(గదలును) దాఁగో
త్కరముఁ జల్లిరి గడుఁగుచువారల్. 220

క. ఈరీతి నుభయబలములుఁ
ఘోరాజిఁ దనరు నెదురుపొలదిండిపయిం
ధీరత రామక్షితిపతి
మారుతిపై నెక్కి పఱపె మార్గణవితతుల్. 221

తే. రామకార్ముకముక్తనారాచనమితి
నిటలమున నాఁటి మూర్ఛిల్లె నిర్జరారి
యల్లఁ సారథి యరదంబుఁ దొలఁగఁ జేయ
నంతఁ దెలివొంది కినుక నిట్లనుచుఁ బలికె. 222

క. ఓరీ నను దొరఁగి వి
చారించి రథంబు దేరఁ జనునే నీకుఁ
వైరులు గని నవ్వఁగ దు
శ్చారిత్ర యపయశంబు సంధించితిగా ! 223

తే. అనుచుఁ గ్రోధింప వాఁడు నద్దనుజుఁ గాంచి
దేవ యిది సూతకృత్యంబు దీని గలుగ
నగును రాముని గెలువు మీవనుచుఁ (బలికె)
నట్లు సన్నద్ధుఁడై యతఁ డనికి నడిచె. 224

క. వృషచరవీరు లాలో
వృక్షంబుల శైలములును వివిధాస్త్రములన్

* [illegible]

రక్షోబలములఁ గడపిన
వీక్షించి యతండు రోషవివశుం డగుచున్ 225

ఉ. రాముఁ డెదిర్చి ఘోరశర
రాజి నిగుడ్చిన నారఁ దల్లి యు
ద్ధాముగతిం దదశ్వములఁ
దద్రథసూతుఁ దదీయచాపమున్
భీమశరంబులం దునిమి
పెల్లుగ * సాయకవృష్టి ముంప న
గ్గాధిపరక్కసుండు భయ
కంపితుఁడై పలాయనరయంబునన్. 226

వ. ఇట్లు రామబాణకృతవేదన సహింపలేక రణంబు విడిచి
లంకాపురంబునకుం బఱచుచు నారావణుండు. 227

ఉ. కులశైలోపమనావనీరుహలతా
కుంజంబులన్ ఖేయసం
స్థల సాలాంతరసీమలన్ మఱి బహి
ర్ద్వారంబులన్ లంకలోఁ
గలసౌధంబుల వీథులన్ నిజగృహా
గారంబులన్ రాము ను
జ్జ్వలబాణాంచితచాపపాణిఁ గనియెన్
సంత్రస్తభావంబునన్. 228

మ. ప్రళయాంభోదనినాదమేదురధను
ర్జ్యాటంకృతుల్ మీఱ ను
జ్జ్వలకాండంబులు పెల్లుగాఁ గురియుచుం
జానొంది రక్తాంతవ
*ర్త్మలసల్లోచనుఁ డై పురంబు లలుకన్
మర్దించు శంభుండు నాఁ
‡జెలు వా రామునిఁ బంక్తికంధరుఁడు గాం
చెన్ సర్వదిగ్భిత్తులన్. 229

క. జగమంతయు రామాత్మక
ముగఁ గని రావణుఁడు దీర్ఘముగ రోఁజె సభన్
బొగడొందుచుఁ గల గని భయ
ము గదుర నరునిగతి మిగుల మోహాతురుఁ డై. 230

క. తరుణులును సభాసదులును
గర మాశ్చర్యంబు నొందఁ గడు భీతుం డై
దురితతరుఁ డైనదనుజుఁడు
పొరి నుబ్బుఁ దొఱంగి వగలఁ బొగులుచు నుండెన్. 231

వ. అంత నారాఘవుండు నిజవిశ్వరూపంబు శాంతింపఁ గా
వించినం బ్రకృతిస్థుం డై రావణుండు లజ్జావనతుండును
మందోదరీసమేతుండును నై యంతఃపురంబున కేఁగి
చింతించుచుండె నంత. 232

* వర్త్మ; ‡ జెలఁగుం రాముని—వ్రా. ప్ర.

ఉ. రామునిఁ జంపె సీతనని
రాఘవుఁ డంపెను నిల్వఁగల్గఁగాఁ
నేనిఁ జేయునాఁడ నని
బిల్లిమునం దలపోసి రావణుం
డావిలగల సుగ్రీవిల
దుఃఖము సేయఁ గదియమ్ముగాను
శ్రీవిభవ ప్రదేశమునఁ
జేయఁ దొణంగెను హోమ మద్రిజా. ౩౮౩

తే. అట్లు పాతాళగుహ హోమ మాచరింప
ఘనవిమానస్థుఁ గమ్మునఁ రామునకు వి
భీషణుం డెఱింగించె దద్విధహోమ
విఘ్న మొనరించుటకుఁ గపివిభుల నంపె. ౩౮౪

తే. ధర్మమార్గస్థుఁ గుపితుఁగా నాచరింపఁ
బూనుదుష్కృతి నిధనంబుఁ బొందుఁ గాదె
జగతి మర్త్యస్థుఁ దగువిధిమునఁ విడుచు
రావణుచరిత్ర మది నిదర్శనము గాదె. ౩౮౫

చ. అగచరవీరు లంతట ద
శాననుఁ డున్నగుహాంతరాళ మి
మ్ముగ గతిఁ జొచ్చి హోమమును
గాయత మై తగుసాధనాళి గా

సిగ శిఖలోన వైచియును
చెన్నుగ నాతనికామినీమణికిన్
సిగ దగఁ బట్టి యీడ్చియును
చేసిరి విఘ్న మవార్యశౌర్యులై. 233

వ. అయ్యవసరంబున విగళితభూషితయును, విధ్వస్తకంచుకిత
యును, విశీర్ణవేణీబంధయును, పృథుతరముష్టిఘాతతాడితాం
గయును నై మందోదరి యమందశోకంబునం జను
దెంచి రావణున కిట్లనియె. 287

తే. భామినీమణి పరులచే భంగపడఁగ
మానమున నేమి ఫల మబ్బు మానహీన!
సత్త్వహీనత హాస్యంబు సల్పి నీవు
గెలుతువే రామభద్రుండు గెలుచుఁగాక. 288

వ. రామునకు జయంబును నీకుఁ బరాజయంబును సిద్ధంబు
భవద్వ్యాపారితయుక్తశక్తిప్రహారంబున లక్ష్మణుండు
మూర్ఛితుండైన హనుమంతుం డనువానరేంద్రుండు
ద్రోణగిరీంద్రంబు దెచ్చి యతని సంజీవితుం గావించె
వినుము తెల్పెద. 280

సీ. ప్రత్యాహారుఁడైన పలలాశి యుగకాల
సేమి సుక్కడఁగించె నిముషమునను
జలచరం బయి మునిశాపంబుచేఁ గుండు
ధాన్యమాలిని సతిధన్యఁ జేసె

గడిమ మందులగట్టు గాచి యేమఱకున్న
సురసంఘముల నెల్ల నురుఁగఁజేసె
ద్రోణాద్రిఁ దెచ్చెనో * దోలివేలుపుల వార్థి
సమయఁ బదాహతిఁ బాఱ వఱంచె
తే. వానరులగాత్రములు పమువ్రమున నైచి
నిఖుల లక్ష్మణు బ్రదికించి శ్రమ్మఱంగ
ద్రోణధాత్రీధరము నిల్పెఁ దొంటిచోట
వాయువేగంబుచేత నవ్వాయుసుతుఁడు. 240

వ. యామత్రితయకాలమాత్రంబున నియ్యుద్యోగం బతండు
గావించెఁ గుంభకర్ణమేఘనాదాతికాయాదియోధులు
నిహతులైనను వెండియు సమరంబుసేయ నుద్యోగిం
చెదవు రాజ్యతృష్ణం బాగులక సీతాదేవి నైనమ్రుత్యు
జీవిని విసర్జించి యవశిష్టబంధుజనంబులం బ్రతికింపు
మని తెలిపిన నమ్మందోదరివచనంబులు విని యనాదరంబు
సేసి యారావణుం డప్పుడ సేనాపరివృతుండై వెడలి
రామచంద్రుతో ఘోరసంగ్రామం బొనర్చుచుండినంత.

తే. రాఘవుఁడు భువి రథముపై రావణుండు
నిలిచి యనిసేయఁ గనుఁగొని బలవిభేది
ఘనతురగాశ్వధనుశ్శరకలిత మైన
రథము మాతలిచేఁ బంచె రాఘవునకు. 242

దోలివేలుపులు—రాక్షసులు.

ఉ. అయురదంబు నొక్క- విల
యాగ్నిసముద్రముఁ బై గొనుచున్నహాంబు
దాయసుగేంద్రమస్త్రకము
లన్నియు నొక్కటఁ ద్రుంచివైచె దా
నాతఁడు నాదశాస్యుతల
లప్పుడ పెంచియు మొల్చె మొల్చిరం
దోయజబంధువంశజుఁడు
దోఁచిన మ్రింగెను వాని నెన్నికన్. 343

క. శిరములు తెరుగం బెరుగం
ధరణీశుఁడు దునుమఁ దునుమఁ దస్త్రకముల్
గిరులగతి రాను లయ్యెను
సురవరులును నరుచరులును జోద్యము నొందన్. 344

వ. అనుటయుంబున నగస్త్యమహామునీంద్రుం డరుగుదెంచి
శత్రుభంజనార్థంబు రామునకు నాదిత్యహృదయం బుప
దేశించె నంత. 345

మ. శరవేగంబునఁ గోర దైత్యుశిరముల్
ఖండించి ఖండించి య
హృదయం బేరి [illegible]ంబు చెలుఁగఁ ద
ల్గ విక్రమోల్లాసుఁడై
[illegible]హారి [illegible]సుధధా
రన్ [illegible] రాజేంద్రుఁ డం

ఖు దలిర్చి నిల్చి ఘటించె నాశుగతి నం
భోజాతజాతాస్త్రముల్. 246

వ. అద్దారుణ భాగంబున జగద్విద్రావణుం డగురావణుండు
నిహతుం డయ్యె నయ్యవసరంబున. 247

ప్రహరణకలిత. తిరముగ గెలిచిన దిశలు సెలఁగ భా
స్కరరుచి దనరెం గపిబల మలరెం
నరసకుసుమవర్షము సెరయఁగ బం
ధురగతి సురదుందుభు లులిసె దివిన్. 248

చ. రణమున రావణుఁ జిక్కరణి
రాజిలు గెల్వఁగ నిర్జరావళుల్
పణితి యొనర్చి రచ్చరల
పాటలు నాటలు గాట మయ్యె వి
ఘ్నాణుఁడును రామునానతి ని
ఎంచల వైఖరి లంకలో విభీ
షణు నభిషిక్తుఁ జేసి కపి
సంఘము లచ్చెరు వొంది చూడఁగన్. 249

తే. రవియు శశియును భువియును రామకథయు
నెంతవఱకుండు నంతదనుక
నెలను నిష్కళంక నీలంక నేలు మనుచు
నతని దీవించి దానిఁ బట్టాభ్యమున నిల్చె. 250

సీ. అపుడు రాముని యాన నగచరవరు లశో
*కారామమున నున్న యవనిజాతఁ
దోడ్తేర నాతఁ డత్తొయ్యలిఁ గనుఁగొని
ప్రీత్యయం బొనరింపఁ బనుప నదియు
సీతాంగనాకృతిచే లంకఁ జొచ్చితి
నే మృత్యుదేవత నిక్క మరయ
నే మహామహానిమాయామహాబ్ధి మునింగి
పారంబుఁ గనలేరు పద్మజాదు
తే. లట్టి రామునిచేఁ బరమాత్ముచేత
ననుపమప్రీతి నాకార్య మయ్యె ననుచు
సకలలోకంబులు వినంగఁ జాటిచెప్పి
చనియె మృత్యువు తనరూపు సవరించి. 251

తే. సకల దైవతవిమతుల సంహరించి
సమరహతు లైన కాననచరుల మనిచి
యసురవిభీషణాదిసమేతుఁ డగుచు
నపుడు రాముఁ డయోధ్యకు నరుగఁ దలఁచి. 252

క. నిజసీతాసంగతుఁ డై
యజరులు [illegible] బుష్పకారూఢుం డై [illegible]
ప్రజవగతి నరిగెఁ [illegible]
ధ్వజినీసముదయ [illegible] 253

* కారామమున నున్న [illegible]

తే. కామగమ మైన యాపుష్పకము రయమున
నరిగి కిష్కింధఁ జేరఁ దారాదివనచ
రాంగనల నందు నెక్కించి యర్థి సరణిఁ
జని యతండు భరద్వాజమునికి మ్రొక్కి. 254

క. నందిగ్రామమునకుఁ జని
యనుజున్ భరతాదిసహితుఁ డై నిబిడజటా
బృందము విడిచి యమందా
నందమతిం జెలఁగుచు రఘునందనుఁ డంత౯. 255

సీ. సమలంకృతం బయి సంతుష్టరాజన
వాన్వితం బగునయోధ్యాపురంబు
మహిమఁ బ్రవేశించి మణిమయసింహాస
నారూఢుఁ డై యమాత్యానుమతిని
బట్టాభిషిక్తుఁ డై భరతశత్రుఘ్నుల
లక్ష్మణధరానందనాసహితుఁ డగుచుం
నిలఁ బదునొకొండువేలేండ్లు నిష్కంట
కంబుగా నేలి భోగములఁ దనిసి

తే. వివిధసుఖములు పెక్కు గావించి సుతుల
రాజ్యమున నిల్పి సద్ధర్మరతి జెలంగ
వెనుక నాసన్నిధికి వచ్చు వినుతకీర్తి
రామచంద్రుండు సుగుణాభిరాముఁ డగుచు. 256

వ. అని చెప్పి యీశ్వరుఁడు. 257

గీ. మన్మఖోత్పత్తి యైన యీమహితదివ్య
కథ పఠించిన శుభములు గలుగుఁ గలుష
వితతు *లెల్ల నాశఁ దప్పరోవితలి గొలువ
నంతమున ముక్తిపదంబున నధివసించు. 258

ఆ. వేదసమ్మితము పవిత్రంబు దురితఘ్న
మైనరామచరిత మనఘమూర్తి
వామలూరుభవుఁడు వాల్మీకి యనుముని
రచనసేయఁగలఁడు ప్రచురఫణితి. 259

తే. అతఁడు మును పుళిందుఁ డయ్యు వసిష్ఠోప
దేశమునఁ జెలంగి ద్విజతఁ గాంచి
యాదికవి యనంగ నలరు మహామహి
పుట్టలోనఁ బుట్ట భూనుతముగ. 260

వ. అని యానతిచ్చి శివాసమేతుం డై శివుండు నిజధామం
బు ప్రవేశించె నిక్కథ నద్దేవునివలన నాకర్ణించితి నని
చెప్పి నారదుండు వసిష్ఠాదుల కిట్లనియె. 261

క. మును నే వాల్మీకాంతిక
మునఁ జరియించుచును వింటి మునులారా రా
ముని నామ మిపుడు మీరున్
ఘనగతి వింటి రది యరయఁగాఁ దగు నిచటన్. 262

[illegible] అనిన వసిష్ఠాదు లిట్లనిరి. 263

[illegible]—వ్రా. ప్ర.

క. నవరాములచారిత్రము
దివిజముని శ్రేష్ఠ నీవు దెల్పఁగ వినుటన్
భవములు సఫలతఁ జెందెన్
శ్రవణానందంబు మాకు సంధిల్లెఁ గదన్. 264

వ. అని యగ్నేయమునిం బూజించి యతండును దారును ఖనిత్రప్రముఖసాధనంబులు గొని వల్మీకప్రాంతంబునకు నరిగి చిరకాలావృతం బైన యప్పుట్టం గ్రొచ్చి యుండు. 265

సీ. పుటపాకశోధితభూరిప్రభాసాంద్రు
నతిసనల్పకనిచయావృతాంగుఁ
బాటలస్ఫుటజటాపటలాళిశోభితు
రామనామాసక్తరమ్యరసను
సద్గురువరపాదజలజార్చితేయుఁడు
దీవ్యమానానలదివ్యతేజు
నవిదితబాహ్యలోకానీకవర్తను
శ్రీరామచరణాబ్జచింతనాత్ము

తే. బద్ధపద్మాసనస్థుఁ దపఃప్రదీప్తు
మునివరు నొకనిఁ గాంచి యమ్మునులు వివిధ
విధుల బోధించి విసివి రాద్విజుఁడు వారి
పలుకు వినఁ డయ్యె నిశ్చలభావమునను. 266

ఉ. ...నవముఖ్యనిర్జరులు
వారిజనాభుఁ డుమావిభుండు బ
...స్యానముఁ బూర్ణ దిగీశ్వరులు
సచ్చారికిం జనుదెంచి యూరిపఁ
...నముఁ జేసు బ్రహ్మ రియున
రింపఁగఁ బాలక విస్మితాత్ము లై
...నము తుంబురుల్ మునిను
లాగ్రిని యైనవసిష్ఠుఁ వాగ్మలోలా. 267

ఆ. ...న్న వనచరత్వమున నుందుచును గురు
పాదపద్మభక్తిఁ బ్రబలునితని
...టి ధర్మ మిచటి కెఱిగెదుఁ దివ్యుఁ
...లుప_మానులకును ధీరుఁ డితఁడు. 268

వ. అని యూహించి నిజాంతేవాసు లనుసరింప వసిష్ఠుడు
నిచంద్రుని డిన్ముఖేందుని నిరీక్షించి. 269

క. దేశసంచారా జనుదెంచితి
నోశిష్యుఁడ పూజసేయు మొగి భద్రము నీ
కాశుగతిఁ గల్గు నాయువ
దేశమునను బుధము సల్పితివి నిష్ఠమొయిన్. 270

క. అని పల్కిన సత్కృతియు న
...యనయుగళము దెలిది లేచి యభివాదన..ము

బ్బునఁ జేసి యోగుమాత్ర ము
ఘనపుణ్యుఁడ నైతి మిమ్ముఁ గాంచుటకతనన్. 271

వ. అని పల్కి నానమయుంబున భగనంతుం డైన వసిష్ఠము
నీందుఁ బ్రిందరివిం బ్రిచేతనునిచేత వేదోక్త క్రియుంబుగ
జాతకర్మాద్యఖిలసంస్కారంబులు సేయించి శ్రీపూర్వ
కంబుగా రామనామముంత్రిం బుబదేశించిన సదాశ్రీర్ష
యుం దపోవినిహతపూర్వదేహ యుండును, కృతకృత్యుం
డును నై నిర్మలత్వంబునం దేజరిల్లి సురమునిగణంబు
సన్నిధి నవ్వసిష్ఠునకు గురుదక్షిణ యొసంగి యిట్లనియె. 272

గీ. అనఘ నేఁడు కులీనుండ నైతి నీదు
శిష్యుఁడను ముస్తరోజ్జీవనసిద్ధిమహ్య
మగ్ను నను నుద్ధరించితి మానితర్య
కృత్య మెయ్యది నాకింక నెఱుఁగఁ జెపుము. 273

వ. భవదీయకింకరుండ నను బనిగొనుమని పల్కునవసరంబున.

దోదకము. అచ్చరముద్దియ లాడిరి పేర్కొం
గ్రిచ్చలఁ జల్లనిగాడుపు వీచెం
బొంచ్చి వ్రినూనసువృష్టులతో నై
యచ్చరగమందుభు లచ్చుగ మ్రోసెన్. 275

మ. సిరి విద్యుల్లతభంగి రం గమరఁగాఁ
దేవమ్ము * శార్ఙ్గంబు నుం

* శర్గంబు నుం,—బ్రా. ప్ర.

*దరళశా్రియుధరిల నొందఁ గృద *యు
వ్యద్వ్యప్తి గా సన్నుని
శ్వరసారంగము లుబ్బ నీలజలద
శ్యామాభిరామాంగుఁ డై
నరసీశేషుఁ డమ్మునీంద్రునెదుటన్
సాక్షాత్కరించెం దగన్. 27

వ. అట్లు సాక్షాత్కరించి దేవగణంబులును, మునిసంఘంబు
లును విన నవ్విష్ణుం డిట్లని యానతిచ్చె. 27

మ. శ్రీరమణుఁ డిమ్మహామహుఁడు
సేయుతపంబున కెంద్రియుఖ్యాతా
నాకనివాసముఖ్యులు మ
నంబుల భీతిగి రిమ్మునీశ్వరుం
డాకమలాసనాండ మొకఁ
డాల సృజింపఁగఁ బ్రోవ నేర్చు న
స్తోకతపఃప్రభావమున
సొంపలఁ జేసి జగంబులం గడున్. 27

క. వల్మీకమున జనించుట
వాల్మీకి యనంగ నితఁడు వర్ధిలు నతని
వ్యాల్మషతపమ్ము నలువుట
కల్మిం బ్రహ్మర్షి యై జగంబున వెలయున్. 27

*తరళభ్రాయుధలీల... — ప్రా. ప్ర.

క. శుభఋషిరసనాగ్రంబున
భారతి నటియింప మధురభణితి నిరతము దా
శ్రీరామాయణదివ్యక
థారచన యొనర్చు సుకవితానిధి యగుచున్. 280

ఆ. వేదవేద్యుఁ డైన విష్ణుండ నేను శ్రీ
రామరూపమునఁ గరం బలరఁగ
వసుధ వేద మితనివదనాంబుజమున రా
మాయణాఖ్యచేత నవతరించు. 281

వ. రామాయణశ్రవణపఠనంబు లాచరించినమానవులు బ్ర
హ్మహత్యాదిసకలపాపనిర్ముక్తులై చంద్రునిచందంబు
నొంది జీవన్ముక్తుం డగు వెండియు నిమ్మహర్షీంద్రునకు
సకలలోకసంచరణపాటవంబు గలుగు నని వరం బొసంగె
నంత నతని వాల్మీకిమహాముని యని యుండఁ గాని
యాది ఋషి లబ్ధవరుం డైన యావాల్మీకి యవ్విష్ణుదేవుని
నిట్లని స్తుతియించె. 282

క. విశ్వాత్మ విశ్వరూపక
శశ్వద్వైకుంఠనిలయ చక్రధర విహం
గేశ్వరతురంగ శశిహరి
తశ్వేక్షణ నతి యొనర్తు నచ్యుత నీకున్. 283

గూఢచతుర్థపాది.

చ. దరధర సేవకేష్టఫలదా కమలాక్ష మునీశకోటిం
ధుర మణిహార భూషణ దోర్విజితామర ...
దర *సరసన్నుతాంచితపదా గ్రదళగా శివకేశ ముఖ...
దర కమలా... నీము తామరసోదర సన్నుతా గావవే.

భాస్కరవిలసితము.

వారిజనయన విహార రమేశా
స్వర్ణవసన సవనసధరసీలా
సారసభవముఖసర్వసురాళి
స్ఫారమకుటమణిచయరుచిపాదా
భూరుహ మునిజనపూజిత దుర్గా
భూనిధి... విపుల...
దాలితవినుత గిరా... భ...
ధార మనుపు నను దయ చెలువార

లాటీవిటవృత్తము.

అవతారసహస్రము దాలిచి య
త్యంతానసక్తిం బ్రోతువు ధాత్రిన్
భవవారిధి దాటంగఁ జేయుచు న
వ్యక్తిభుంబుగ సాత్త్విక సిద్ధి
వివిధస్థితి నుండుదు లోన వెలిన్

* సుర; గ్రదళగారదళకేశ; ◆ ... — ...

పే లోకాళి న్నిల్పితివు వేడ్కన్
వనవారిదవర్ణ జనార్దన స
న్నవ్యాంభోజాక్ష ఖగవాహా. 286

గీ. నీ కనంతరూపంబులు నివ్వటిల్లి
నైన రామరూపమున నాయాత్మ నుండు
మిాప్రుల విలసిల్లుదువు నీదుమృదుపదములు
గంటి నాకోర్కె ఫలియించె నంటి సఫల. 287

సీ. దశరథనందన తాటకామర్దన
నవపాల మునిసతిశాపభంగ
భవచాపఖండన భార్గవమదహార
ఖరవిరాధాదిరాక్షసవిదార
వాలివిమర్దన వనజాప్తసుతపాల
సింధుబంధన కుంభకర్ణహారి
పంక్తికంధరదర్పభారభంజన విభీ
షణరాజ్యదాయక సాధుసేవ్య
భూసుతాయుక్త సాకేతపురనివాస
యమలిసన్స్వర్ణసింహాసనాధిరూఢ
పారిజ్యసామ్రాజ్యధౌరేయ రామభద్ర
నీకు వేవందనంబులు నిష్కళంక. 388

అరవిందజముఖుల కగో
చరముగు సిరిగ్వ మున్న యోగముచే యు

...ధర సరయు... పలుకులు
గురుఁ దమరగ్గి వినుతిగ్గు గొను నానాతులన్. 2..

క. మానసవాక్కాయముల...
...నగరిఁ జేయు సకలాఘములం
బూని ప్రేమింపుమి సమఁ జై
లావిని గరుణించియు జేలు ముఖ్యాంభవతీ. 29..

పుష్పమాలికాబంధము.

క. కనకనయనహార ధర నగ
వసవనయన సుదగరహార వరవసుకర శ్రీ
జనజలజవారిరథగకర
ఘన యమునలినవారిజనేత్రనాగనిలయా. 2..

గోమూత్రికాబంధ... పుష్పమాలికాబంధాట వెలఁది.
శ్రీవరాదవాదరామాసూదవరద
శ్రీదపాదనేతవానవారద
కాదశ్రేదమూనవావకీదర్పద
భేదవాదసూదనాదనాద. 30..

ఖడ్గబంధోత్పలమాలావృత్తము.
హేమవాస వాసవాద్యఖిల సురాదిశేఖరా
రామ పైత్రి నీలజలదసన్నిభాంగకాంతిభాసురా
రామ నీరజాతనేత్ర ... లామ...
రామ మామక స్తోత్రము రాజరాజ ...శ్వరా. 30..

ధరఁ దనయుతోక్తపలుకులఁ
గురుఁ డనురక్తి వినుచుఁ గొను నానుతులన్. 289

క. మానసవాక్కాయములన్
జ్ఞానాజ్ఞానగతిఁ జేయు సకలాఘములం
బూని క్షమియించి నన్నుఁ జె
ల్వారం గరుణమెయి నేలు మఖిలాధిపతీ. 290

పుష్పమాలికాబంధము.

క. కనకనయనహర ధరధర
వనజనయన సురదరహర వరదరకర ధీ
జనజలజవారఖరకర
సనయనలినజాతగీతశాతనిలయా. 291

గోమూత్రికాబంధపద్మబంధపుష్పమాలికాబంధాటవెలఁది.

శోదశాదభేదరాగమోదవరద
శ్రీదపాదవేదవాదమోద
నాదభేదయాదవాదకీదర్పద
భేదవాదసూదనాదవాద. 292

ఖడ్గబంధోత్సాహవృత్తము.

హేమవాస వాసవాద్యధీశ మానిశేఖరా
రామచైత్రి నీలజలదరమ్యకాంతిభాసురా
రామ నిరతనేత్రి రక్షితాఖిలామరా
రామ మమ్ముఁ బ్రోవు రాజరాజ కైకలీశ్వరా. 293

క. శ్వేతద్వీపంబున బద
రీతరుషండమున మానిహృదయములన్ వి
ఖ్యాతిగ క్షీరోదంబున
నాతత వైకుంఠనగరి నలరుదు వీశా. 294

వ. అని యిట్లు వివిధవిధుల నొనరించుస్తోత్రంబు లంగీక
రించి యవ్వాల్మీకిమహామునికి వెండియు ననేకవరంబు
లొసంగి యద్దేవుండు దేవగణసమేతుండై నిజధామంబు
ప్రవేశించె నంత. 295

క. ధీరుండగువాల్మీకియు
గౌరవ మొప్పార రామకథ యఖిలంబున్
నారదమునివలన న్విని
శ్రీరామాయణ మొనర్చెఁ జిత్రఫణితులన్. 296

వ. అని చెప్పి సూతుండు రామనామప్రభావంబు నాకుఁ
దోఁచినకరణి వర్ణించితి నని వెండియు శౌనకాదులం
జూచి. 297

చ. కొమరుగ రామనామ మొక
కోటి జపించిన మానవుండు దా
నమరఁగ రాఘవుండె యగు
నం దొకలక్ష జపించు చంత భూ
మ్యమరుల దక్షిణం దనిపి
యన్న మొసంగఁదగున్ మహామతిం

గ్రిమమున జాపకుండు భవ
శర్ధిం దగ్గింపు వర్ధించు సంపదలు. 298

గీ. ప్రథమకోటి జపించిన బ్రహ్మసదన
మంత రెండవకోటిచే హరనివాస
మట్లు మూఁడవకోటిచే నబ్జనాభ
పదముఁ గను రామనామజాపకుఁడు నియతి. 299

వ. యావజ్జీవజాపకుల కైనను సంఖ్యానియమంబు లేక
శుభంబు నొందదు మఱియును. 800

మ. శివనామంబు త్రికోటిజాపకునకుం
జేకూర్చుఁ దల్లోక మా
శివరామాఖ్య త్రికోటిజాపకునకున్
శ్రీశాభ్రికేశాత్మతా
దివిశేషంబులఁ జేర్చు వెండి భగవ
ద్గీతాజపాసక్తుఁడున్
శివగీతాపఠనాపరుండును సుఖ
శ్రీ దాఁటు జన్మాంబుధిన్. 801

వ. మఱియు శివవిష్ణుసహస్రనామంబులును, దేవీమాహా
త్మ్యంబును సంతతంబును జపియించువాఁడు జీవన్ముక్తుం
డగు నని చెప్పిన విని శౌనకాదులు భగవద్గీతాపఠన
ప్రభావం బెఱింగింపు మని యడిగిన సూతుం డిట్లనియె. 801

సీ. మున్ను యుగాంతరంబునఁ గాలమందరు
లను భూసురాత్మజు లనఘచరితు
లన్యోన్యహితమిత్రు లఖిలధర్మజ్ఞులు
తీర్థయాత్రకు నేఁగి ధృతి సశేష
పుణ్యాపగాస్నానపూతాంగులై [illegible]
యగ్రహారస్థవిప్రాలయమున
నవ్విప్రుచేతఁ గృ*తాతిథ్యులై తప
యాలయవేదిక నధివసించి
గీ. దేశకాలపరిసంగంబు దిగిచి యందుఁ
దగఁ బరస్పరమును వివాదంబు సల్పి
శాస్త్ర మిదుకొని పైశాచరూపధారు
లై వసించిరి యొకరావి నాశ్రయించి. 302
వ. అంతం గొంతకాలం బరిగిన యనంతరంబ వారలజనకులు
పుత్రాన్వేషణతత్పరులై పెక్కుదేశంబులు గ్రిమ్మరి
జాడ లరయుచు నయ్యగ్రహారంబు చేరి యతిథిపూజా
పరుం డగు నవ్విప్రునింట నాతిథ్యంబు గొని వితర్దికాత
లంబునం గూర్చుండి రయ్యవసరంబునఁ బ్రసంగవశంబున
నవ్విప్రుండు వారల కిట్లనియె. 303
చ. ఇనసనిభతేజు లైన యొక
యిద్దఱు భూసురు లేఁగుదెంచి ప్రా

---

* శాటిద్యు. వై.—వ్రా. ప్ర.

మినుకుల సత్ప్రసంగమున
మిన్నక పో త్రోసరించి రోషముల్
పెనఁగొన శాపతప్తు లయి
పిప్పలవృక్షము నాశ్రయించినా
రెనయఁ బిశాచవేషముల
నెచ్చటివారలొ యన్యమోహముల్. 804
గీ. అనిన వారు నిజాత్మజు లగుట దప్ప
దనుచు నిశ్చయ మొనరించి యనుగుణించి
యుగ్రతప మాచరింప సద్యోగ్రలీల
సతఁడు ప్రత్యక్షమై వరం బడుగుఁ డనుడు. 805
వ. నిజపుత్త్రుల నొసంగు మనుటయు సంభోజసంభవుం డి
ట్లనియె. 806
ఉ. వటతరుమూలవాసి యగు
వాఁ డొకశూద్రుఁ డవంతి యను పురిని
జటి యనువధూతవేషమున
సంచరణం బొనరించు వానికిం
బటుతరశిష్యసంచయము
పంచశతంబు సెలంగు సమ్మహా
నటనముఁ జేగుదేర నిజ
నందనలాభము గల్గు మీ కిలన్. 807
వ. వాని నశ్వత్థతరుప్రాంతంబునకుం దెచ్చుయత్నం బొన

రింపుఁ డని బ్రహ్మ చనిన వారలు నట్ల యజ్జయినీ
పురంబున కేఁగి యిక్కడ యరసి యస్థిమాలికాధరుం
డైన యాయవధూతం గాంచి చిరకాలంబు ప్రార్థించి
తమయింటం గుడువ రమ్మని తోడి తెచ్చి యక్కుంజ
రాశనభూజంబు సమీపంబున నిల్చిన. 808

వానిఁ గనుమాత్రి భూసుర
సూనులు నిజరుచిరరూపశోభితు లగుచుం
బూన చను దెంచి యనిరి మ
హానందాంబునిధిఁ దేలి ప్రాంజలు లగుచున్. 809

అనఘ నీదర్శనము సేయు నంతమాత్రి
శాపము దొలంగి విగతపైశాచవిగ్ర
హతఁ జెలంగుచు జన్మదేహములు దాల్చి
యరుగుదెంచితి మేము మహానుభావ.

అనిన నజ్జటాధరుం డత్యంతవిస్మితుండై వారలం జూచి.

స్నానసంధ్యావిహీనుఁడ మేన భసిత
మలఁది చరియింతు నేను శూద్రాన్నప్రియుండ
మీపిశాచాంగములు వోవ మీ కెట్లు
యెట్టిమహిమంబుచే నాకు నెలసెఁ జెప్పుఁడ. 811

అనుడు వారిజనకు లజునాజ్ఞచే నిన్నుఁ
జేరవలసె నొండు తెలుఁగు గాదు

జండదీధితి జగముల బెండుపఱుప
నిండె వేసవి పాంథులగుండె లగల. 331

వ. అక్కాలంబున. 332

క. బహులాతపోష్మభీతిం
మహిసురుఁడు నదీతటమున మహనీయగతిం
స్నుహివృక్షద్వయికుఱఁగట
సహరహము జదువుకొనుఁ దదధ్యాయంబుల్. 333

వ. ఇట్లు నదువుచునుండఁ దత్పాఠశ్రవణప్రభావంబున నావృ
క్షంబులు సంత్యక్తదురితంబులై రాజకులంబున రాజులై
జనియించి సర్వలక్షణలక్షితులును, [illegible]
లు నై రాజ్యంబు సేయుచు (శ్రీమద్భగవద్గీతామహ్య
గతాధ్యాయద్వయనిరంతరపఠనుండును) విష్ణుసమానుం
డును నగు నవ్విప్రపుంగవుం గాంచి నమస్కరించి యిట్లనిరి.

ఉ. ఓ ధరణీసురాన్వయప
యోనిధిపూర్ణసుధాముయూఖ నీ
వీధరఁ బూజనీయుఁడవ
హీనగుణాఢ్యుఁడ విద్ధబుద్ధి మా
మాధవమాసవేళ [illegible]
మా స్నుహివృక్షయుగంబునీడ [illegible]
వ్బోధను విశ్వరూపమ [illegible]
భాతియు నీవు పఠింపఁ జెప్పఁదుస్. 335

గీ. మును దదధ్యాయయుగళంబు వినుటఁజేసి
జెముడుమాఁత్రులు రెండుఁ బాపము దొఱంగి
భవ్యభూతివివేకసంపదఁ జెలంగి
యవనివిభులై జనించె ధరామరేంద్ర. 327

క. ఆమ్మహీభుజులము మేమే
చుమ్మీ వితరణగుణంబు శూరత యశముం
గొమ్మలుఁ గరితురగమ్ములు
నిమ్మగుసంపదలుఁ గలిగె నిదె నీకరుణన్. 328

గీ. స్వామి జాతిస్మృతియు మాకు సంఘటిల్లె
ప్రాప్తరాజ్యులమై ధర్మరతిఁ జెలంగి
యుద్ధగోదావరియు సంగ్రహింపఁ గంటి
మిన్నిపుణ్యంబులకు నీవె హేతు వరయ. 329

క. అని యతని సబాంధవముగఁ
గొని చని తమధరకు నరిగి గురుతరభక్తిన్
మన మలరఁ బూజఁ దనుపుచు
నొనరఁగ సుఖవంతు లగుచు నుండిరి వరుసన్. 330

వ. అని చెప్పి సూతుండు. 331

క. గాయత్రియు మఱి రుద్రా
ధ్యాయముఁ జండీస్తవంబు హరిహరగీతా
ధ్యాయంబు లొకటి కొకటియు
సాయుజ్యం బొసఁగు నిరతజపశీలునకున్. 332

వ. వాల్మీకిచరిత్రం బయిన యీపుణ్యాఖ్యానంబు వేదవ్యాస
విరచితంబు మీకు సవిస్తరంబుగా నెఱింగించితి దీనిని
శ్రద్ధాభక్తిసమన్వితులై పఠించువారలు వినువారలును
విప్రహత్యాదికల్మషంబులం దొలంగి సకలకామంబు
లం బొంది శతవర్షంబులు జీవింతురు. ౩౩౩

సీ. హరిహరామేయమహత్త్వశోభితమును
సకలధర్మవితానసంగ్రహంబు
సర్వవేదమయంబు సర్వోపనిషదాత్మ
కము నగు నీధర్మఖండ మర్థి.
స్వార్థులకు నిఖిలార్థప్రదంబును
పుత్రకాములకు సుపుత్రదంబు
నాయుష్యకరముఁ బుణ్యాస్పదంబును యశ
స్కరముఁ జతుర్వర్గసాధనంబు
ఘోరసంసారసాగరతారకంబు
నగు నిరంతరభక్తిసమంచితముగ
వినిన చదివిన వ్రాసిన మనుజులకును
బ్రహ్మవిదులార యిది వ్యాసభాషితంబు. ౩౩౪

గీ. పొత్తమున వ్రాసి యిక్కథ పూజసేయు
నన్నిలయంబున వర్ధిల్లు నచలభూతి
యఖిలతీర్థాస్పదంబు శుభాకరంబు
నగుచు విలసిల్లు తద్గేహ మనఘులార. ౩౩౫

సీ. అవని నధ్యాయ మైనఁ దదర్ధ మైన
నందు శ్లోకార్ధమయినఁ దదర్ధ మైన
వ్రాళ్లిఁ జదివిన రాజసూయాశ్వమేధ
ఫలము గలిగించు స్కాందంబు ప్రాజ్ఞులకును. 886

శా. దేవా నీకరుణాకటాక్షమున ను
ద్దీపించు విద్వన్నుత
శ్రీవాగ్వైఖరి ధర్మఖండ మను నీ
చిత్రప్రబంధంబు నా
భావప్రౌఢిని గద్యపద్యములచేఁ
బాటించి యర్పించితిఁ
శ్రీవాల్లభ్యమునం గ్రహించు కులమున్
శ్రీశైలమల్లేశ్వరా. 887

శా. గంగాతుంగతరంగసంగతదళ
*త్కంజభ్రమన్మత్తసా
రంగీగానవిలోలకర్ణయుగళీ
•రంగద్విలాసాత్త త
ద్గంగామంగళదూతికాభ్రమనమా
తంగాకృపవ్యాత్మయవా
మాంగా‡దీంద్రసులోపలాలనపరా
హారీకృతాహీశ్వరా. 888

* కంజాతమన్మత్త; • రంగద్విలాసంత; ‡ దింద్ర—పా. ప్ర.

క. పత్త్రీకృతమాహాప్రియ
పత్త్రిప్రభువాహబాణ పాలితబాణా
పాత్రీకృతవిధిమస్తక
సత్త్రాశనవంద్యమానచరణాబ్జాతా. ౮౩౯

మంగళమహాశ్రీవృత్తము.
శ్రీకర నిశాకరణశేఖర యమమారమణ
సింధుతనయారమణబాణా
పాశపరిపంథిమణిభాగళ మనీషిమణి
బాంధవ పతంగాధిమణినేత్రా
ప్రాకటశుభాచరణ పన్నగపతాభరణ
భక్తజనతారణ(వి)లోలా
శ్రీశధరవాస వరచిన్మయవిలాస హార
సిద్ధనుత మంగళమహాశ్రీ. ౮౪౦

గద్య. ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితాసామ్రాజ్య
యాదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజన
విధేయ భవానీశనామధేయప్రణీతంబైన
ధర్మఖండం బనుప్రబంధమునందు పూర్తి
న వ మా శ్వా స ము.

సవరణపట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
492	15	తేరి	తేటి
493	20	సాత్వ్వక	సాత్త్వక
[illegible]	10	శాపని	శాపని
519	2	రదియుంతు	పదియుంగు
555	14	కమునాకా్క	గలిమునా
567	8	ముఖ్య	ముఖ్యముఖ్య
576	8	తత్త్వర్మంబు	ధర్మకర్మంబు
611	9	సంయమి	సంయమి
612	7	గందుర	కందుర
621	8	యుగ్రిల	నిగ్రల
689	5	స్థాన	స్థావ
748	15	డోలంగి	డొలంగి
784	8	వహార్శ్వతిని	వహార్శ్వతి
807	12	గాడ	గాఢ

(ఇట్టివే కొన్ని, అర్ధబిందువులు)

ముఖ్య పాఠభేదములు

పుట.	పంక్తి.	పాఠభేదము.
482	11	సీ. శ్శునియందు (ప్రతులన్నిట నిట్లే)
577	8	భక్తయశస్కరాయ
674	7, 8	పూజితులగుమ, బాలుతురిచట
691	2	గాంచిరప్పుడస్వప్న
697	10	ధవళకరవిభాసద్వ్రజ
799	17	చాయన్ డాయుడు
800	18	డించి యూరక
801	1	బ్రహ్మాస్త్రబాధచే బలుచుకానొనురః
806	18	డించుటకు బుట్టి
821	10	యమర్త్యా ప్రము
848	4, 5	రక్తాంతప, ద్మలసత్
852	20	సుధ వాఖ
858	12	మాన పొదలు
862	4	నిరగా వరశ్లేష

866 వ పుట, 800 పద్యమునకు దిగువ నీక్రిందిపద్యమున్నది.

క. [illegible] బాల్యకౌమారయౌవనవార్ధ
[illegible] నెంధు దాసుననాదును జపింప
[illegible] తో సంఖాంధ పూవి
[illegible] ము.